# సాక్షి

సత్యమేవ జయతే

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+20+40 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹6.00

సంపుటి: 11
సంచిక: 2

ఆదివారం 25-3-2018

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'



**పతాకధారిగా పీవీ సింధు**

- కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభోత్సవంలో భారత బృందానికి సారథ్యం
- తెలుగు క్రీడాకారిణికి అరుదైన గౌరవం

– స్పోర్ట్స్‌లో



**మిషన్ ఇంగ్లండ్...**

- సన్నాహాల్లో భాగంగా కౌంటీ క్రికెట్ ఆడనున్న కోహ్లి
- సర్రే తరఫున బరిలోకి దిగనున్న కెప్టెన్.. అఫ్గానిస్తాన్‌తో టెస్టుకు దూరం

– స్పోర్ట్స్‌లో

అనూహ్యం... అసాధారణం... ఒక అగ్రశ్రేణి జట్టు కెప్టెన్ తాము కావాలనే బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డామని, ఇదంతా వ్యూహంలో భాగంగా తాము తీసుకున్న సమష్టి నిర్ణయమని ప్రకటించడం! క్రీడాస్ఫూర్తి అనే పదానికి ఎప్పుడూ మైళ్ల దూరంలో ఉండే ఆస్ట్రేలియా మరోసారి తన అథమ స్థాయి తెలివి తేటలను బయట పెట్టుకుంది. ప్రత్యర్థిని కట్టడి చేసేందుకు తప్పుడు పని చేయాలనుకోవడమే నేరం కాగా... ఒక యువ ఆటగాడిని అందుకోసం బలి పెట్టే ప్రయత్నం చేయడం నిజంగా క్షమించరానిది. పైగా తాను బాధ్యత తీసుకుంటున్నానని, అయితే కెప్టెన్సీ నుంచి మాత్రం తప్పుకోనంటూ మళ్లీ బుకాయింపు కూడా. సరిగ్గా ఏడాది క్రితం భారత్‌తో టెస్టులో డ్రెస్సింగ్ రూమ్ నుంచి రివ్యూ విషయంలో రచ్చ చేసి 'తన బుర్ర పని చేయలేదని' అంగీకరించిన స్మిత్, కోచ్ లీమన్ మార్గనిర్దేశనంలోనే ఇప్పుడు అలాంటి సీక్వెల్ తయారు కావడం క్రికెట్ ప్రపంచంలో పెద్ద సంచలనం.

# 'తప్పు'డు నాయకుడు

## బాల్ ట్యాంపరింగ్‌ను అంగీకరించిన స్మిత్

**వ్యూహంలో భాగంగా చేశామన్న ఆసీస్ కెప్టెన్ • క్షమాపణలు కోరుతున్నానని ప్రకటన**

**కేప్‌టౌన్:** అంతర్జాతీయ క్రికెట్‌లో బాల్ ట్యాంపరింగ్ వివాదాలు కొత్త కాదు. రివర్స్ స్వింగ్‌ను రాబట్టేందుకు ఉద్దేశపూర్వకంగా బంతి ఆకారాన్ని దెబ్బ తీసేందుకు ప్రయత్నించిన ఘటనలు అనేకం. అయితే అవన్నీ ఒక ఎత్తు. తాము కావాలని చేయలేదనే వివరణ ఇస్తూ ఒక క్షమాపణతో, చిన్నపాటి శిక్షతో వారంతా బయటపడిపోయారు. కానీ తాజా ఘటనకు ఆ పాపాల జాబితాలో అగ్రస్థానం దక్కుతుంది. క్రికెట్‌ను శాసించిన ఆస్ట్రేలియా దిగ్గజం బ్రాడ్‌మన్‌వంటి ఆటగాళ్ల ఆత్మలు కూడా సిగ్గుతో తలదించుకునే స్థితి ఇది. ప్రత్యర్థిని అడ్డుకోలేక ఒక కెప్టెన్ అంత పచ్చిగా ట్యాంపరింగ్‌ను ఆశ్రయించడం ఊహకు అందనిది. పైగా ఇలాంటి తప్పుడు పనికి పాల్పడమంటూ తన సహచరుల్లో ఒకరిని పురమాయించాడు. ఇదంతా తమ సామూహిక పాపమేనని స్మిత్ ఒప్పుకున్నాడు. 'మా ఆటగాళ్ల బృందానికి దీని గురించి తెలుసు. లంచ్ విరామ సమయంలో మేం దీనిపై మాట్లాడుకున్నాం. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని తెలుసు. ఇది నేను బాధపడాల్సిన విషయం. నాకు, మా జట్టుకు ఇది చాలా చెడ్డపేరు తీసుకొచ్చే విషయం. ఇక ముందు ఇలా జరగనివ్వను' అని స్మిత్ మీడియా సమావేశంలో వ్యాఖ్యానించాడు. అతని ప్రతీ మాటలో అపరాధ భావం కనిపించింది. వీడియో ఫుటేజీలో తాము పట్టుబడకపోయినా జరిగిన సంఘటన పట్ల తాను బాధపడేవాడినని అతను చెప్పాడు. 'మేమందరం కలిసి తీసుకున్న సమష్టి నిర్ణయమిది. ఇందులో కోచ్‌ల పాత్ర ఏమీ లేదు. కానీ ఇది చాలా తప్పుడు ఆలోచన. నా నాయకత్వంలో ఇలాంటిది మొదటిసారి జరిగింది. ఇది చాలా కీలకమైన మ్యాచ్ అని తెలుసు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు బంతి బాగా రివర్స్ అయింది. కానీ ఇక్కడ మాత్రం అలా జరగలేదు. అందుకే అలాంటి ప్రయత్నం చేశాం. నిజంగా చాలా బాధగా ఉంది. ఇంకెప్పుడూ ఇలాంటిది జరగనివ్వను' అని స్మిత్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశాడు. అయితే ప్రస్తుతం కెప్టెన్‌గా తన అవసరం ఆసీస్ జట్టుకు ఉందని, కాబట్టి రాజీనామా చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు. తాను చేసింది చాలా పెద్ద తప్పని, అయితే మున్ముందు దీని నుంచి తాను నేర్చుకుంటానన్న స్మిత్... ఫలితాన్ని అంచనా వేయడంలో ఘోరంగా విఫలమైనట్లు చెప్పుకొచ్చాడు.

> లంచ్ సమయంలో మేం దీనిపై చర్చించాం. ట్యాంపరింగ్ చేసేందుకు నాకు అవకాశం కనిపించింది. అయితే నా ప్రయత్నం పని చేయలేదు. బంతి ఆకారంలో మార్పు రాలేదు. దాంతో అంపైర్లు బంతిని మార్చలేదు. నేను బంతిని చేత్తో రుద్దుతున్న దృశ్యాలు మైదానంలో భారీ స్క్రీన్‌పై కనిపించాయి. దాంతో కంగారుపడి ఆ టేపును నా ప్యాంట్ లోపల దాచేశాను. పర్యవసానాలను నేను ఎదుర్కోక తప్పదు. – బెన్‌క్రాఫ్ట్



అంపైర్లకు వివరణ ఇస్తున్న బెన్‌క్రాఫ్ట్, కెప్టెన్ స్మిత్

## దాచినా దాగదులే!

- బాల్ ట్యాంపరింగ్ చేసిన బెన్‌క్రాఫ్ట్
- మరో వివాదంలో ఆస్ట్రేలియా



ఇలా చేసి..



...ఇలా చూపాడు

**కేప్‌టౌన్:** అద్భుతమైన ఆట, అదే స్థాయి రచ్చతో పోటాపోటీగా సాగుతున్న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్‌ను మరో కొత్త వివాదం ముంచెత్తింది. ఆసీస్ ఆటగాడు కామెరాన్ బెన్‌క్రాఫ్ట్ బాల్ ట్యాంపరింగ్‌కు ప్రయత్నించడం తీవ్ర వివాదాన్ని రేపింది. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ సమయంలో అతను చేసిన పనులు వీడియోలో బయట పడ్డాయి. ముందుగా ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో బెన్‌క్రాఫ్ట్ తన కుడి చేతి వేళ్ల మధ్య టేపును ఉంచి బంతి ఆకారాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత అతను దానిని తన జేబులో వేసుకున్నాడు. ఇదంతా టీవీలో ప్రసారమైంది. వెంటనే ఆసీస్ కోచ్ లీమన్ అదనపు ఆటగాడు హ్యాండ్స్‌కోంబ్‌కు వాకీటాకీ ద్వారా ఇదే విషయాన్ని చెప్పాడు. దాంతో ఓవర్ల మధ్య మైదానంలోకి వెళ్లిన హ్యాండ్స్‌కోంబ్, బెన్‌క్రాఫ్ట్‌కు ఈ సమాచారం చేరవేశాడు. విషయం తెలుసుకున్న ఫీల్డ్ అంపైర్లు నైజెల్ లాంజ్, ఇల్లింగ్‌వర్త్ ఈ విషయంపై బెన్‌క్రాఫ్ట్‌ను వివరణ అడిగారు. అయితే అప్పటికే ఆ వస్తువును జేబులోంచి తీసిన ఆసీస్ క్రికెటర్ దానిని అండర్‌వేర్‌లో వేసుకున్నాడు. అంపైర్లు దగ్గరకు వచ్చి అడిగినప్పుడు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ జేబులోంచి సన్‌గ్లాసెస్ క్లాత్‌ను తీసి చూపించాడు! ఆ సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయిన అంపైర్లు బంతిని మార్చకుండా, పెనాల్టీ పరుగులు విధించకుండా ఆటను కొనసాగించారు.

**ఇదీ ప్లాన్...** మనం సాధారణంగా వాడే టేపులో జిగురు భాగంతో పిచ్ సమీపంలో నేలపై రాయాలని బెన్‌క్రాఫ్ట్ భావించాడు. అప్పుడు అక్కడ ఉండే తేలికపాటి కంకర రాళ్లు టేపుకు అంటుకుంటాయి. అప్పుడు ఆ గరుకుతనంతో బంతిని రుద్దితే ఆకారం దెబ్బ తిని రివర్స్ స్వింగ్‌కు అనుకూలంగా మారుతుంది. అయితే అతను అనుకున్న రీతిలో అది ప్రభావవంతంగా పని చేయకపోగా... వీడియోలో మాత్రం పట్టుబడిపోయాడు.



## పతాకధారిగా పీవీ సింధు

- కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభోత్సవంలో భారత బృందానికి సారథ్యం
- తెలుగు క్రీడాకారిణికి అరుదైన గౌరవం

**న్యూఢిల్లీ:** గత రెండేళ్లుగా అంతర్జాతీయస్థాయిలో నిలకడగా రాణిస్తోన్న భారత బ్యాడ్మింటన్ స్టార్ పూసర్ల వెంకట (పీవీ) సింధుకు అరుదైన గౌరవం లభించింది. వచ్చే నెలలో ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్ నగరంలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభోత్సవంలో ఆమె భారత బృందానికి పతాకధారిగా (ఫ్లాగ్ బేరర్) వ్యవహరించనుంది. ఏప్రిల్ 4న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో సింధు త్రివర్ణ పతాకం చేతబూని భారత క్రీడాకారులను ముందుకు నడిపించనుందని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) శనివారం ప్రకటించింది. భారత్‌కే చెందిన మరో బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్... మేటి మహిళా బాక్సర్ మేరీకోమ్ పేర్లు కూడా పరిశీలనకు వచ్చినా... 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం, 2017 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రజతం నెగ్గిన 22 ఏళ్ల సింధువైపే ఐఓఏ మొగ్గు చూపింది. గత మూడు కామన్‌వెల్త్ గేమ్స్‌లో షూటర్లే భారత బృందాలకు పతాకధారులుగా వ్యవహరించడం గమనార్హం. 2006 మెల్‌బోర్న్ గేమ్స్‌లో రాజ్యవర్ధన్ రాథోడ్... 2010 ఢిల్లీ గేమ్స్‌లో అభినవ్ బింద్రా... 2014 గ్లాస్గో గేమ్స్‌లో విజయ్ కుమార్ ఫ్లాగ్ బేరర్‌లుగా పాల్గొన్నారు.

## పట్టు బిగించిన దక్షిణాఫ్రికా

- రెండో ఇన్నింగ్స్‌లో 238/5
- ఆస్ట్రేలియాతో మూడో టెస్టు

**కేప్‌టౌన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో మరో విజయం సాధించి ఆధిక్యం అందుకునే దిశగా దక్షిణాఫ్రికా అడుగులు వేస్తోంది. న్యూలాండ్స్ మైదానంలో జరుగుతున్న మూడో టెస్టులో సఫారీలకు పట్టు చిక్కింది. మ్యాచ్ మూడో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. మార్క్‌రమ్ (84; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక అర్ధ సెంచరీతో ఇన్నింగ్స్‌ను నడిపించగా, ఏబీ డివిలియర్స్ (51 బ్యాటింగ్; 6 ఫోర్లు, ఒక సిక్స్) మరో సారి తన విలువను ప్రదర్శించాడు. కమిన్స్‌కు 2 వికెట్లు దక్కాయి. తొలి ఇన్నింగ్స్‌లో దక్కిన 56 పరుగుల ఆధిక్యం కలుపుకొని ప్రస్తుతం దక్షిణాఫ్రికా ఓవరాల్‌గా 294 పరుగులు ముందంజలో ఉంది. క్రీజ్‌లో డివిలియర్స్‌తో పాటు డి కాక్ (29 బ్యాటింగ్; 2 ఫోర్లు, ఒక సిక్స్) ఉన్నాడు. ఇప్పటికే నిలదొక్కుకున్న వీరిద్దరు నాలుగో రోజు చెలరేగితే ఆధిక్యం మరింత పెరిగే అవకాశం ఉంది. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 245/9తో ఆట కొనసాగించిన ఆస్ట్రేలియా మరో పది పరుగులు జోడించి తొలి ఇన్నింగ్స్‌లో 255 పరుగులకు ఆలౌటైంది. మోర్కెల్, రబడ చెరో 4 వికెట్లు పడగొట్టారు.

## పంకజ్ ఏడోస్సారి...

**ఆసియా బిలియర్డ్స్ టైటిల్ సొంతం**



**యాంగాన్ (మయన్మార్):** ఆసియా బిలియర్డ్స్ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ ప్లేయర్ పంకజ్ అద్వానీ టైటిల్ నిలబెట్టుకున్నాడు. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన ఈ బెంగళూరు ప్లేయర్ ఫైనల్లో 6–1 ఫ్రేమ్‌ల తేడాతో భారత్‌కే చెందిన బాలచంద్ర భాస్కర్‌ను ఓడించాడు. ఓవరాల్‌గా పంకజ్‌కిది ఏడో ఆసియా బిలియర్డ్స్ టైటిల్ కావడం విశేషం. గతంలో 2017, 2012, 2010, 2009, 2008, 2005లలో విజేతగా నిలిచాడు.

**అమీ కమాని అద్భుతం:** ఇదే వేదికపై జరిగిన ఆసియా మహిళల స్నూకర్ చాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారిణి అమీ కమాని విజేతగా నిలిచింది. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఇండోర్‌కు చెందిన అమీకమాని ఫైనల్లో 3–0తో సిరిపపోర్న్ (థాయ్‌లాండ్)పై విజయం సాధించింది.

## సాహా...వహ్వా!

**1,4,4,6,4,6,6,4,6,6,1,6,6,6,6,6,6,6,6,6...**

**20 బంతుల్లో 102 నాటౌట్ (14 సిక్స్‌లు, 4 ఫోర్లు)**



**కోల్‌కతా:** భారత క్రికెటర్ వృద్ధిమాన్ సాహా స్థానిక లీగ్ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు జేసీ ముఖర్జీ ట్రోఫీలో భాగంగా టి20 ఇంటర్ క్లబ్ మ్యాచ్‌లో సాహా 20 బంతుల్లోనే సెంచరీ పూర్తిచేసుకున్నాడు. మోహన్ బగాన్ జట్టు తరపున బరిలోకి దిగిన సాహా... బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్ (బీఎన్ఆర్) జట్టుతో శనివారం జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అతని 20 బంతుల ఇన్నింగ్స్‌లో 14 సిక్సర్లు, 4 ఫోర్లు, 2 సింగిల్స్ ఉన్నాయి. తాను ఆడిన చివరి ఓవర్లో 6 బంతుల్లో సాహా ఆరు సిక్సర్లు బాదడం విశేషం. ఈ మ్యాచ్‌కు అధికారికంగా గుర్తింపు లేకపోయినా... బెంగాల్ క్రికెట్‌లో బీఎన్ఆర్ పటిష్టమైన జట్టు కావడం, వేదికైన కాళీఘాట్ మైదానం కూడా పెద్దది కావడాన్ని బట్టి చూస్తే సాహా ఇన్నింగ్స్‌ను ప్రత్యేకమైనదిగా చెప్పవచ్చు. ముందుగా బ్యాటింగ్ చేసిన బీఎన్ఆర్ 151 పరుగులు చేయగా మోహన్ బగాన్ 7 ఓవర్లలోనే 152 పరుగులు చేసింది. మరో ఓపెనర్ శుభోమయ్ దాస్ 22 బంతుల్లో 43 పరుగులు చేయడంతో 10 వికెట్లతో విజయం సాధించింది. టెస్టు స్పెషలిస్ట్‌గా గుర్తింపు ఉన్న సాహాకు 2014 ఐపీఎల్ ఫైనల్లో మెరుపు సెంచరీ సాధించిన రికార్డు ఉంది. ఈసారి అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున బరిలోకి దిగుతున్నాడు.

## మళ్లీ మెరిసిన మను

**రెండు స్వర్ణాలతో సత్తాచాటిన యువ షూటర్**



**సిడ్నీ:** భారత షూటింగ్ నయా సంచలనం మను భాకర్ మరోసారి స్వర్ణంతో మెరిసింది. ఇటీవల మెక్సికోలో జరిగిన సీనియర్ వరల్డ్‌కప్ షూటింగ్‌లో రెండు బంగారు పతకాలతో సత్తా చాటిన మను జూనియర్ ప్రపంచకప్‌లో మరో రెండు స్వర్ణాలతో ఆకట్టుకుంది. శనివారం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో బరిలో దిగిన 16 ఏళ్ల మను 235.9 పాయింట్లు స్కోర్ చేసి బంగారు పతకం కైవసం చేసుకుంది. కన్యకోర్న్ హిరున్‌ఫోమ్ (థాయ్‌లాండ్–234.9 పాయింట్లు) రజతం... కైమన్ లూ (చైనా–214.2 పాయింట్లు) కాంస్యం గెలిచారు. టీమ్ విభాగంలో మను, దేవాన్షి, మహిమ అగర్వాల్ బృందం బంగారు పతకం దక్కించుకుంది. 10 మీటర్ల జూనియర్ ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లో గౌరవ్ రాణా రజతం, అన్‌మోల్ జైన్ కాంస్యం చేజిక్కించుకున్నారు. టీమ్ విభాగంలో అర్జున్ సింగ్ చీమా, గౌరవ్ రాణా, అన్‌మోల్ త్రయం కూడా స్వర్ణం చేజిక్కించుకున్నారు. ఇదే విభాగంలో భారత్‌కే చెందిన ఆర్య, ఆదర్శ్, అన్హద్ జవాండా కాంస్యం దక్కించుకున్నారు.

## హామిల్టన్‌కు 'పోల్'



**మెల్‌బోర్న్:** గతేడాది కనబరిచిన జోరును ఈ సీజన్‌లోనూ కొనసాగించాలనే లక్ష్యంతో మెర్సిడెస్ జట్టు డ్రైవర్, ప్రపంచ చాంపియన్ లూయిస్ హామిల్టన్... అతనికి గట్టిపోటీ ఇవ్వాలనే ఉద్దేశంతో ఇతర ప్రత్యర్థులు... ఈ నేపథ్యంలో 2018 ఫార్ములావన్ సీజన్‌కు ఆదివారం తెరలేవనుంది. 21 రేసుల ఈ సీజన్‌లో భాగంగా తొలి రేసు ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రి నేడు జరుగుతుంది. శనివారం జరిగిన క్వాలిఫయింగ్ సెషన్‌లో హామిల్టన్ అందరికంటే వేగంగా ల్యాప్‌ను ఒక నిమిషం 21.164 సెకన్లలో ముగించి 'పోల్ పొజిషన్' సంపాదించాడు. ఆదివారం జరిగే ప్రధాన రేసును ఈ బ్రిటన్ డ్రైవర్ తొలి స్థానం నుంచి ప్రారంభిస్తాడు. హామిల్టన్ కెరీర్‌లో ఇది 73వ పోల్ పొజిషన్ కావడం విశేషం. ఫెరారీ జట్టుకు చెందిన కిమీ రైకోనెన్ రెండో స్థానం నుంచి... మాజీ ప్రపంచ చాంపియన్ సెబాస్టియన్ వెటెల్ మూడో స్థానం నుంచి రేసును మొదలుపెడతారు. భారత్‌కు చెందిన ఫోర్స్ ఇండియా డ్రైవర్లు పెరెజ్, ఒకాన్ వరుసగా 13, 15వ స్థానాల నుంచి రేసును ఆరంభిస్తారు.

## కేవలం 17 బంతులే...

**ఆక్లాండ్:** న్యూజిలాండ్, ఇంగ్లండ్‌ల మధ్య జరుగుతోన్న తొలి టెస్టును వరణుడు వదిలేలా లేడు. రెండో రోజు వర్షం కారణంగా 23.1 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యం కాగా... శనివారం మూడో రోజు కూడా భారీ వర్షం పడటంతో కేవలం 17 బంతుల ఆట మాత్రమే సాగింది. న్యూజిలాండ్ గడ్డపై జరుగుతోన్న తొలి డే–నైట్ టెస్టులో ఓవర్‌నైట్ స్కోరు 229/4తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన కివీస్ శనివారం ఆట నిలిచిపోయే సమయానికి 233/4తో నిలిచింది. నికోల్స్ (52 బ్యాటింగ్) అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. 6 వికెట్లు చేతిలో ఉన్న కివీస్ ప్రస్తుతం 175 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంలో ఉంది.

## మిషన్ ఇంగ్లండ్...



**సన్నాహాల్లో భాగంగా కౌంటీ క్రికెట్ ఆడనున్న కోహ్లి**

**సర్రే తరపున బరిలోకి దిగనున్న కెప్టెన్ • అఫ్గానిస్తాన్‌తో టెస్టుకు దూరం**

ప్రపంచాన్ని గెలిచిన భారత స్టార్ విరాట్ కోహ్లి కెరీర్‌లో 2014 ఇంగ్లండ్ పర్యటన ఒక చేదు జ్ఞాపకం. 5 టెస్టుల సిరీస్‌లో 10 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లి కేవలం 134 పరుగులే చేయగలిగాడు. సగటు 13.40 కాగా అత్యధిక స్కోరు 39 మాత్రమే. ముఖ్యంగా అండర్సన్, బ్రాడ్‌లు ఆఫ్‌స్టంప్‌పై వేసిన బంతులను ఎదుర్కొనడంలో కోహ్లి ఘోరంగా విఫలమయ్యాడు. ధోని నాయకత్వంలో ఆ సిరీస్‌ను భారత్ 1–3తో కోల్పోయింది. ఆ తర్వాత తన టెక్నిక్‌ను మార్చుకున్న కోహ్లి... ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాలలో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు ఇంగ్లండ్‌లో తన రికార్డు మెరుగుపర్చుకోవాలని పట్టుదలగా ఉన్న విరాట్... అందుకు కౌంటీ క్రికెట్ ఆడటమే సరైన సన్నాహకంగా భావిస్తున్నాడు.

**ముంబై:** ఇటీవల దక్షిణాఫ్రికాలో త్రుటిలో టెస్టు సిరీస్ చేజార్చుకున్న అనంతరం సన్నాహాల ప్రాధాన్యతను బీసీసీఐ గుర్తించింది. సఫారీ జట్టుతో తొలి టెస్టుకు కేవలం వారం ముందు మాత్రమే అక్కడికి చేరిన టీమిండియా ప్రాక్టీస్ మ్యాచ్‌లను కూడా వద్దనుకుంది. చివరకు సిరీస్ ఓడాక మరికాస్త ముందుగా వెళితే బాగుండేదని కోచ్ సహా అందరూ అభిప్రాయపడ్డారు. ఇప్పుడు ఇంగ్లండ్‌తో అలాంటి పొరపాటుకు అవకాశం ఇవ్వరాదని భావిస్తున్న బోర్డు... సాధ్యమైనంత ఎక్కువ మంది భారత క్రికెటర్లు ఇంగ్లండ్‌లోని పరిస్థితులకు అలవాటు పడేలా సిద్ధం చేయాలని నిర్ణయించింది. ఈ జాబితాలో ఇప్పుడు విరాట్ కోహ్లి కూడా చేరుతున్నాడు. రాబోయే జూలై–సెప్టెంబర్‌లో ఇంగ్లండ్‌లో జరిగే ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు కోహ్లి అక్కడి కౌంటీల్లో ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఇందు కోసం కోహ్లికి బీసీసీఐ అనుమతి ఇచ్చింది. కౌంటీల్లో సర్రే జట్టుకు విరాట్ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఆ జట్టు తరపున కోహ్లి మూడు మ్యాచ్‌లు ఆడతాడు. ప్రధానంగా ఇంగ్లండ్ వాతావరణ పరిస్థితులు, స్వింగ్‌తో పరీక్ష పెట్టే డ్యూక్ బంతులకు అలవాటు పడేందుకు కౌంటీ క్రికెట్ కోహ్లికి ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు.

**ఐపీఎల్ తర్వాత... :** 'ఏ జట్టుకైనా సన్నద్ధత అనేది చాలా ముఖ్యం. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లకు కొద్ది రోజుల ముందుగా అక్కడకు వెళ్లే అవకాశం వస్తే బాగుంటుంది. నేను కూడా దాని గురించే ఆలోచిస్తున్నాను. సమయం లభిస్తే తప్పకుండా వెళ్లి ఆడతాను' స్వదేశంలో ఇంగ్లండ్‌ను చిత్తు చేసిన తర్వాత 2016లోనే కోహ్లి చెప్పిన మనసులో మాట ఇది. ఇంగ్లండ్ గడ్డపై కూడా బాగా ఆడాలనే కసి అతని మాటల్లో కనిపించింది. ఇప్పుడు దానికి సిద్ధమయ్యాడు. భారత జట్టు ఇంగ్లండ్ పర్యటన జూన్ 27 నుంచి ప్రారంభమవుతుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే విరాట్ కౌంటీలు ఆడేందుకు వెళతాడు. ఈ క్రమంలో జూన్ 14–18 మధ్య బెంగళూరులో అఫ్గానిస్తాన్‌తో జరిగే ఏకైక టెస్టు నుంచి కోహ్లితోపాటు ఇషాంత్, పుజారా, అశ్విన్ తప్పుకోవడం ఖాయమైంది.



పుజారా



ఇషాంత్



అశ్విన్

**'ఎ' జట్టులో సీనియర్లు...**

ఈ సీజన్‌లో కోహ్లికి ముందే భారత ఆటగాళ్లు చతేశ్వర్ పుజారా (యార్క్‌షైర్), ఇషాంత్ శర్మ (ససెక్స్), అశ్విన్ (వార్విక్‌షైర్) కౌంటీల్లో ఆడేందుకు ఒప్పందాలు చేసుకున్నారు. మరోవైపు జూన్‌లో భారత 'ఎ' జట్టు ఇంగ్లండ్‌లోనే నాలుగు రోజుల మ్యాచ్‌లు రెండు ఆడనుంది. ఈ టీమ్‌లో కూడా టెస్టు జట్టు సభ్యులైన సీనియర్లను చేరిస్తే వారికి మంచి ప్రాక్టీస్ లభిస్తుందని బోర్డు భావిస్తోంది. కోహ్లి, రవిశాస్త్రి, బోర్డు సీఈఓ జోహ్రి, జనరల్ మేనేజర్ సబా కరీమ్, 'ఎ' జట్టు కోచ్ ద్రవిడ్‌లతో చర్చించి సీఓఏ ఈ నిర్ణయం తీసుకుంది. 'దక్షిణాఫ్రికా పర్యటనతో మేం పాఠం నేర్చుకున్నాం. కీలక సిరీస్‌కు ముందు ప్రాక్టీస్ ప్రాధాన్యత గుర్తించాం. అందుకే కోహ్లితో పాటు ఇతర సీనియర్లు కూడా కౌంటీల్లో ఆడేందుకు అనుమతినిచ్చాం. మరికొందరు సీనియర్లు 'ఎ' జట్టు సభ్యులుగా ఇంగ్లండ్‌కు వెళతారు' అని సీఓఏ చీఫ్ వినోద్ రాయ్ వెల్లడించారు. మరో వైపు 'ఎ' జట్టు తరపున నిలకడగా ఆడుతున్న అనేక మందికి అఫ్గానిస్తాన్‌తో జరిగే టెస్టులో అవకాశం దక్కనుండగా... పటిష్టమైన జట్టునే బరిలోకి దింపుతామని అఫ్గాన్ క్రికెట్‌కు సీఓఏ హామీ ఇచ్చింది.

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM


'ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి గొంతు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి'

పేజీలు: 14+4+20+40 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹6.00

సంపుటి: 11
సంచిక: 2

SUNDAY Special

ఆదివారం 25-3-2018

## సత్యాన్ని సమున్నతంగా ఆవిష్కరించాం

**'సాక్షి' దశాబ్ది ఉత్సవాల్లో సంస్థ చైర్‌పర్సన్ వైఎస్ భారతీరెడ్డి**

- పత్రిక ప్రారంభమే చరిత్ర సృష్టించింది.. సమాజం నమ్మకాన్ని పొందింది
- రాజకీయ దురుద్దేశాల కారణంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంది
- అయినా నిర్భయంగా విలువలకు కట్టుబడి నిలిచింది
- సిబ్బంది, పాఠకుల అండదండలే దీనికి కారణమని వెల్లడి
- ప్రధాన కార్యాలయంలో కన్నుల పండువగా వేడుకలు

5 లో



SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

# నాయుడుగారూ.. న్యాయమేనా?



**మీ ప్రభుత్వం వైపు నుంచి** తీవ్రమైన పొరపాట్లు జరిగిన విషయాన్ని గమనించాలి. అభివృద్ధి నిమిత్తం మంజూరు చేసిన నిధులకు సంబంధించిన ఖాతా, వినియోగ వివరాలను మీరు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించలేదు.

**ఖర్చు చేసిన ప్రతి రూపాయికి** ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఖర్చుచేసిన వివరాలను కేంద్రానికి సమర్పించాల్సిన అవసరం లేదని మీరు ప్రకటించడం మీ అవకాశవాదాన్ని, పాలనా లోపాన్ని తెలియజేస్తోంది.

**మొదటి మూడేళ్లలో** ఏపీలోని ఏడు వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి సాయం కింద రూ.1,050 కోట్లు అభివృద్ధి గ్రాంట్ల రూపంలో కేంద్రం విడుదల చేసింది. వీటిలో 12 శాతమే వాడుకున్నారు. 88 శాతం ఉపయోగించుకోకపోవడం ఆశ్చర్యకరం.

**ప్యాకేజీ మీ ఘనతేనని డబ్బా కొట్టుకున్నారు!**

**ఇప్పుడు యూటర్న్ తీసుకుని 'హోదా' పల్లవి అందుకున్నదీ మీరే?**

**స్వప్రయోజనాల కోసమే ఎన్డీయే వీడారు**

**చంద్రబాబుకు అమిత్‌షా ఘాటుగా బహిరంగ లేఖ**

- ఎస్పీవీ ఏర్పాటుచేయాలన్న సూచనను ఎందుకు గాలికొదిలేశారు?
- నిధులు మళ్లించేందుకు మీ పప్పులు ఉడకవనేగా మీ ఉద్దేశ్యం..
- గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేపై మాట మార్చారు
- ఈఏపీ నిధుల కోసం మీరు వెంటనే ఎందుకు స్పందించలేదు?
- మీ ప్రభుత్వం నుంచి తీవ్రమైన పొరపాట్లు జరిగాయి
- రెవెన్యూ లోటులో రుణమాఫీ, పెన్షన్లను ఎలా చేరుస్తారు?
- కేంద్రం రూ.2,44,271 కోట్లు ఇస్తోంది..
- రూ.1,050 కోట్ల అభివృద్ధి గ్రాంట్లలో 88 శాతం ఉపయోగించలేదు
- రాజధాని నిధుల్లో 8 శాతానికి మాత్రమే యూసీ ఇచ్చారు
- రాయితీలు అందుకోకపోవడం మీ అసమర్థత కాదా!

సాక్షి, న్యూఢిల్లీ

'ప్రత్యేక హోదావల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలకు సమానంగా ఉండేలా 2016 సెప్టెంబరులో ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి రూపకల్పన జరిగింది. ప్యాకేజీని మీ ఘనతగా కూడా ప్రకటించుకున్నారు. రెండేళ్ల తరువాత ఒక్కసారిగా మీరు యూటర్న్ తీసుకుని 'ప్రత్యేక హోదా' పల్లవిని అందుకున్నారు'.. అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని తీవ్రంగా విమర్శించారు. ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన సందర్భంలో చంద్రబాబు అమిత్ షాకు లేఖ రాసిన

మిగతా 2వ పేజీలో ▶



## హోదా నుంచి తప్పుకోవడమేంటి? బాబు ఒప్పుకోవడమేంటి?

**ఆంధ్రప్రదేశ్‌కి ఎంతో చేశామని బీజేపీ.. ఏమీ చేయలేదని చంద్రబాబు.. ఏమిటిది?**

**ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ప్రశ్న**

- ప్యాకేజీ ఏ విధంగా హోదాకు సమానమని చెబుతారు.. హోదా ఇస్తేనే రాష్ట్రం బతుకుతుంది.. అది మా ఊపిరి
- ప్యాకేజీలతో మోసం చేయొద్దు.. ప్రత్యేక హోదా మా హక్కు
- హోదా సాధించే వరకు మా పోరాటం ఆగదు

సాక్షి, అమరావతి

'ఆంధ్రప్రదేశ్‌కి ఎంతో చేశామని బీజేపీ.. ఏమీ చేయలేదని చంద్రబాబు ఏమిటిది? ఆ చర్చలోకి పోయేదానికన్నా.. ప్రత్యేక హోదా ఇస్తేనే మా రాష్ట్రం బతకగలుగుతుంది.' అని ప్రతిపక్షనేత, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుకు బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా లేఖ, ఆ లేఖపై అసెంబ్లీలో చంద్రబాబు స్పందన నేపథ్యంలో జగన్ ఈవిధంగా వ్యాఖ్యానించారు. హోదా నుంచి అసలు పక్కకు మళ్లడమేమిటి? దానికి చంద్రబాబు ఒప్పుకోవడమేమిటి? ప్యాకేజీకి హోదా సమానమని ఏ విధంగా చెబుతారు? అని ఆయన ప్రశ్నించారు. 'హోదాయే మా ఊపిరి అని, హోదా సాధించే వరకు మా పోరాటం కొనసాగుతుంది' అని జగన్ స్పష్టంచేశారు. ఈ మేరకు శనివారం నాడు ఆయన మీడియాకు ఓ లేఖను విడుదల చేశారు. ఇంకా ఆ లేఖలో జగన్ ఏమన్నారంటే..

**హోదాకు ప్యాకేజీ సమానమని ఎలా చెబుతారు?**

''ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా

మిగతా 2వ పేజీలో ▶

## అమిత్‌షా లేఖ తప్పుల తడక



**బీజేపీ జాతీయాధ్యక్షుడిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపాటు**

- నా పాలనను తప్పుబట్టడం అంటే రాష్ట్ర ప్రజలను అవమానపర్చడమే..
- లేఖలో వక్రీకరణలు, అబద్ధాలు.. కేంద్రం నేరుగా నిధులిచ్చామనడం దౌర్భాగ్యం
- ప్యాకేజీ కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు
- కేంద్ర ప్రాయోజిత పథకాలపై నాకు అబద్ధాలు చెప్పారు
- విమానాశ్రయాలకు విలువైన భూములు ఇచ్చాం
- నాకు అవినీతిని అంటగడతారా?
- హోదా కాకపోయినా.. ఈశాన్య రాష్ట్రాలకిచ్చిన రాయితీలు ఇస్తే ఓకే..

2 లో

## గునపాలు చాలవు

**మీ అవినీతిని వెలికి తీయాలంటే పొక్లెయినర్లు కావాలి**

**మీ అవినీతికి పరాకాష్ట పట్టిసీమ పథకం**

- చంద్రబాబుపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ధ్వజం
- మరుగుదొడ్ల నిధులనూ నాకేశారు
- అవినీతిని కార్యకర్త దాకా తీసుకెళ్లిన పార్టీ దేశంలో టీడీపీ ఒక్కటే
- మీ అవినీతి నిర్మూలనకు సంపూర్ణ విప్లవం రావాలి..



5 లో

## హోదాను తాకట్టు పెట్టండని ప్రజలు చెప్పారా?

- ఆత్మగౌరవాన్ని అమ్మేయండని చెప్పిందెవరు చంద్రబాబూ?
- నరసరావుపేట సభలో నిప్పులు చెరిగిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

6 లో



గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగిన బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం. ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

**ఆ కథలో దొంగ.. చంద్రబాబు ఒక్కటే**

అనగనగా ఒక దొంగ ఉండేవాడట. ఆ దొంగ నిత్యం తప్పుడు పనులు చేసేవాడట. ఒక రోజు తప్పుడు పని చేస్తూ అడ్డగోలుగా దొరికిపోయాడట. ప్రజలు, వ్యవస్థలు ఆ దొంగను ప్రశ్నించాయట. అప్పుడు ఆ దొంగ 'నన్ను అరెస్టు చేస్తే పోయేది మన ఊరి పరువే.. మన ఊరిని బలహీన పరచినట్లే' అన్నాడట. ఈ మధ్య చంద్రబాబు ఇదే విధంగా అంటున్నాడు. ఆయన్ను బలహీనపరిస్తే రాష్ట్రం బలహీనమవుతుందట. తెలుగు ప్రజలు బలహీనపడతారట. చంద్రబాబు తప్పు చేసినప్పటికీ, ఆ కథలో దొంగలాగే.. తనను ఎవరూ దండించకూడదని అన్యాయంగా మాట్లాడుతున్నారు.

*- ప్రతిపక్ష నేత వైఎస్ జగన్*





## లాలూకు మరో 14 ఏళ్ల జైలు

- దమ్‌కా ఖజానా కేసులో సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పు
- దాణా స్కాం కేసులో ఏడేళ్లు, అవినీతి నిరోధక చట్టం కింద మరో ఏడేళ్ల శిక్ష విధింపు
- రూ. 60 లక్షల జరిమానా

11 లో

## రెండు లక్షలు దాటిన ఎంసెట్ దరఖాస్తులు

ఈ నెల 29తో ముగియనున్న గడువు

- వివరాలు 5లో

## 'అపోలో' ప్రతాప్‌రెడ్డికి గుండెపోటు

చెన్నై అపోలోలో చికిత్స

- వివరాలు 11లో

## దత్తతకు తాజ్‌మహల్

- వివరాలు 11లో

# సాక్షి రౌండప్

విజయవాడ

ఆదివారం | మార్చి | 25 | 2018


## 2

ఈ ఫొటోలో ఉన్న యువతి పేరు లిన్సీ లిండ్‌బర్గ్. అమెరికాకు చెందిన ఈమె ఒక్క నిమిషంలో మహిళా విభాగంలో అత్యధికంగా 5 టెలిఫోన్ డైరెక్టరీల (ఒక్కోటి వెయ్యి పేజీ లు)ను చించేసి గిన్నిస్ రికార్డు ల్లోకెక్కింది.



## మీకు ఇక్కడ భోంచేసే దమ్ముందా?

ఈ ఫొటోలో మీకేం కనిపిస్తోంది..? అదేదో విదేశాల్లో శ్మశానం మాదిరిగా ఉందే అనుకుంటున్నారా..? మరోసారి చూడండి.. ఏమైనా మీ అభిప్రాయంలో మార్పు వచ్చిందా..? ఇది ఓ హోటల్.. ఇప్పటివరకు రకరకాల హోటళ్లను చూసి ఉంటారు కానీ ఇలాంటి ఓ ప్రదేశం గురించి మీరు ఎక్కడా విని ఉండకపోవచ్చు. ఎందుకంటే శ్మశానం మాదిరిగా ఈ హోటల్‌ను నిర్మించారు. దీని పేరు కిడ్ మాయ్ డెత్.. ఇది ఎక్కడుందంటే థాయ్‌లాండ్‌లో. ఇక్కడి ప్రతి ఏరియా శ్మశానం మాదిరిగా కనిపించేలా డిజైన్ చేశారు. అంతెందుకు అందులో ఉన్నంత సేపు మనం ఓ హోటల్‌లో ఉన్నామనే అనుభూతి కన్నా ఓ శ్మశానంలో ఉన్నట్లు భయంగా ఉంటుందట. ఆఖరికి అక్కడి పూలను కూడా మృతదేహాల మీద పెట్టే పూల బొకేలతో అందంగా తీర్చిదిద్దారు. పైగా అక్కడ ఉన్న బోర్డులపై కూడా చాలా భయానకమైన వాక్యాలు రాసి ఉంటాయట. అయితే




ఇదంతా ఇలా ఎందుకు చేశారంటే.. చావు గురించి తెలుసుకోవడమే కాకుండా జీవితాన్ని మరింతగా ఆస్వాదించాలనే సూక్తిని తమ కస్టమర్లకు తెలియజేసేందుకేనని చెబుతున్నారు హోటల్ యజమానులు.

## పచ్చ బొట్టేసినా..

ఈ ఫొటోలో ఉన్నది ఫొటోనా లేదా నెగెటివా అని చిన్న అనుమానం కలుగుతోంది కదూ.. అయితే ఇది నిజంగా ఫొటోనే.. పైగా దీన్ని ఏ కొత్త కొత్త ఫొటో ఎఫెక్ట్‌లతో మారి ఫ్లింగ్ వంటివి అస్సలే చేయలేదు. ఎందుకంటే అందులో ఉన్న వ్యక్తి నిజంగా అలాగే ఉన్నాడు. అదేంటి హోలీ ఆడిన మరుసటి రోజు ఉన్నట్లు ఆ ముఖం ఏంటి అలా ఉందనుకుంటున్నారా..? అదో పెద్ద కథ.. అతడి పేరు ఆడమ్ కర్లీకలే. వయసు 32 ఏళ్లు. కళ్లను కూడా వదలకుండా శరీరం మొత్తం పచ్చబొట్లు పొడిపించుకుని ఇలా తయారయ్యాడు. పలు రకాల రంగులతో ఈ పచ్చబొట్లు పొడిపించుకున్నాడు. గడ్డం, మీసాలు, కనుబొమ్మలు, కంటిరెప్పలకు తెల్ల రంగు వేసుకోవడంతో చివరికి ఇలా మారిపోయాడు. 22 ఏళ్ల వయసులో ఆడమ్‌కు కేన్సర్ వచ్చింది. చికిత్సలో భాగంగా కీమోథెరపీ.. ఆ థెరపీ చేయడంతో అతని చర్మం రంగును కోల్పోయింది. పోలెండ్‌లోని స్వగ్రామంలో అతడి రూపం చూసి ఎవ్వరూ తన దగ్గరికి రాకపోయేవారట. ఒంటరితనంతో మనస్తాపానికి గురైన ఆడమ్ ఒకనొక సమయంలో ఆత్మహత్య కూడా చేసుకోవాలనుకున్నాడట. అప్పుడే ఈ పచ్చబొట్లు తనను కాపాడాయట. తనకంటూ ఓ ప్రత్యేక రూపాన్ని సృష్టించుకోవడానికి ఈ పచ్చబొట్లు చూపించాయడంటాడు ఆడమ్. ఎవరెన్ని విమర్శలు చేసిన తాను పట్టించుకోనని, ఈ రూపంలో తన అందం, ఆనందం చూసుకున్నానంటున్నాడు.



## మెడ్‌టెక్ జోన్‌పై ఏసీబీ విచారణ

### లావాదేవీల వివరాలివ్వాలని డైరెక్టర్లకు నోటీసులు

**సాక్షి, అమరావతి:** విశాఖపట్నంలో వైద్య పరికరాల తయారీ కోసం ఏర్పాటు చేసిన మెడ్‌టెక్ జోన్ పార్క్ (మెడ్‌టెక్ జోన్)లో జరిగిన అవినీతిపై ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ సంస్థకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ఉన్న ప్రైవేట్ కన్సల్టెంట్, ఆరోగ్యశాఖ సలహారు జితేంద్రకుమార్ శర్మ నేతృత్వంలో భారీగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు అవినీతి నిరోధక శాఖతోపాటు పలు దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించినట్లు సమాచారం. లావాదేవీల వివరాలు ఇవ్వాలని మెడ్‌టెక్ జోన్‌లోని పలువురు డైరెక్టర్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. 2015లో ప్రారంభమైన మెడ్‌టెక్ జోన్ పార్కుకు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సమీపంలో 208 ఎకరాల భూమిని కేటాయించారు. తొలుత మెడ్‌టెక్ జోన్ అభివృద్ధి పనులను ల్యాంకో సంస్థకు అప్పజెప్పారు. ల్యాంకోకు నిధుల కేటాయింపు వ్యవహారంలో అవినీతి ఆరోపణలు రావడంతో కొద్దిరోజులకే ఈ సంస్థకు ఎస్క్రో ఖాతా లేదని పక్కనపెట్టారు. మళ్లీ టెండర్లు పిలిచారు. ఆ తర్వాత ఏ సంస్థకు పనులు అప్పగించారు? ఇప్పటివరకూ ఎన్ని కంపెనీలు వచ్చాయి? ఏ కంపెనీకి ఎంత భూమి కేటాయించారు? వంటి వివరాలను గోప్యంగా ఉంచారు. ఇప్పటికే మెడ్‌టెక్ జోన్ నిధులు సుమారు రూ.50 కోట్లకు లెక్కలు లేకపోగా.. తాజాగా బడ్జెట్‌లో రూ.270 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టుపై పలు ఆరోపణలు, ఫిర్యాదులు రావడంతో విచారణకు ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.

# హోదా నుంచి తప్పుకోవడమేంటి?

▶ మొదటి పేజీ తరువాయి

రాసిన లేఖలో.. 'ప్రత్యేకహోదా వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలకు సమానంగా ఉండే విధంగా ప్యాకేజీ రూపకల్పన జరిగింది. ప్యాకేజీని తమ ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకటించుకుంది. రెండు సంవత్సరాల తర్వాత ఒక్కసారిగా యూ టర్న్ తీసుకుని ప్రత్యేక హోదా పల్లవిని అందుకుంది. కేంద్ర ప్రభుత్వం అందించిన, అమలుచేసిన ఆర్థిక హామీలతో ప్రత్యేక హోదా అంశం ప్రస్తావనార్హం కాని అంశం అయినది' అని పేర్కొన్నారు. అమిత్‌షా లేఖలోని ఈ అంశాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ప్రత్యేక హోదా రాష్ట్రాలకు ఇచ్చే ప్రత్యేకమైన పారిశ్రామిక రాయితీలు ఇవ్వకుండా, రాష్ట్రం అప్పులు 60 ఏళ్లలో రూ.97వేల కోట్లనుంచి నాలుగేళ్లలో రూ.2.25 లక్షల కోట్లకు చేరాయన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా.. ప్యాకేజీ ఏరకంగా ప్రత్యేక హోదాకు సమానమని చెబుతారు? మీరు ప్రత్యేక హోదానుంచి పక్కకు మళ్లడం ఏమిటి? దానికి చంద్రబాబు ఒప్పుకోవడం ఏమిటి? పైన పేర్కొన్నట్టు ప్రత్యేక పారిశ్రామిక రాయితీలను, నాలుగేళ్లలో రూ.2.25లక్షల కోట్లకు చేరిన అప్పులను దృష్టిలో పెట్టకోకుండానే, చంద్రబాబు ప్యాకేజీకి ఒప్పుకున్నారని చెప్పడం ఏమిటి?

### ప్రత్యేక హోదాయే మా ఊపిరి

ఇప్పుడు.. ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో చేశామని బీజేపీ, ఏమీ చేయలేదని చంద్రబాబు అంటున్నారు. అసలు ఆ తరహా చర్చలోకి పోయేదానికన్నా... ప్రత్యేక హోదా వస్తేనే మా రాష్ట్రం బతకగలుగుతుంది. రాష్ట్రం విడిపోయేనాటికి దాదాపు రూ.97వేలకోట్ల అప్పు ఉందని, ఈ నాలుగేళ్లలోనూ ఈ అప్పులు రూ. 2.25లక్షల కోట్లకు పెరిగాయని, ప్రత్యేక హోదాతో వచ్చే ప్రత్యేకమైన పారిశ్రామిక రాయితీలు లేకుండా రాష్ట్రం బతకలేదని, మా పిల్లలకు ఉద్యోగాలు రావన్న విషయాన్ని విస్మరించవద్దు. 'ప్యాకేజీతో మోసం వద్దు – హోదా మా హక్కు'.. హోదా లేకపోతే మేం బతకలేం. ప్రత్యేక హోదా అన్నది మా శ్వాస, మా ఊపిరి. అది లేకపోతే మా రాష్ట్రం బతకదు. కాబట్టి, అవిశ్వాసం నుంచి రాజీనామాల వరకూ, రాజీనామాల తర్వాత కూడా ప్రత్యేక హోదా వచ్చేదాకా మా పోరాటం కొనసాగుతుంది.'' అని జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు.

### హోదా లేకపోతే పరిశ్రమలు, ఉద్యోగాలు ఎలా?

ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వచ్చే ప్రత్యేక పారిశ్రామిక రాయితీలు, 100 శాతం ఇన్‌కంట్యాక్స్ మినహాయింపు, జీఎస్టీ మినహాయింపులు, కరెంటు ఛార్జీల్లో రిబేటు ... తదితర ప్రయోజనాలు ఎక్కడ ఉన్నాయి? ఇవన్నీ లేకుండా కర్ణాటకలోని బెంగళూరు, తమిళనాడులోని చెన్నై, తెలంగాణలోని హైదరాబాద్‌తో ఏవిధంగా పోటీపడతాం? ఈ నగరాలు అభివృద్ధిచెందడానికి దాదాపు 60 ఏళ్లుపట్టిన విషయం మన అందరికీ తెలియంది కాదు. ఈ ప్రత్యేకమైన రాయితీలు అన్నీ లేకపోతే ఒక ఐటీ హబ్ పెట్టాలన్నా, ఒక పరిశ్రమ పెట్టడానికైనా, ఒక ఆస్పత్రి పెట్టడానికైనా, ఒక హోటల్ పెట్టడానికైనా హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలను కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎవరు వస్తారు? ఇవి రాకపోతే మన పిల్లలకు ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఈ రాష్ట్రాన్ని విడగొట్టేముందు అప్పటి అధికార, ప్రతిపక్షాలు రెండూ ఒప్పుకుని, ముందస్తు షరతుగా, పార్లమెంటు సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి- రాష్ట్రాన్ని విభజించారు. ప్రత్యేక హోదా ఇస్తామని బీజేపీ, టీడీపీ కూడా చెప్పింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా తిరుపతిలో మోడీగారు కూడా హామీ ఇచ్చారు. ఇదే అంశాన్ని బీజేపీ-టీడీపీ మేనిఫెస్టోలో కూడా పెట్టారు.

# నాయుడుగారూ.. న్యాయమేనా?

▶ మొదటి పేజీ తరువాయి

విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానికి బదులిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రికి శనివారం ఘాటుగా బహిరంగ లేఖ రాశారు. ప్యాకేజీ కింద రూ.8,991.18 కోట్ల ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టుల (ఈఏపీ)కు ఒప్పందం పూర్తయిందని.. రూ.17,236 కోట్ల విలువైన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ప్యాకేజీ కింద నిధుల విడుదల ఆలస్యమవుతోందని నిందించడం మీ చిత్తశుద్ధి లేమిని సూచిస్తోందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. 'కేబినెట్ ఆమోదించిన ప్యాకేజీ ప్రకారం ఈఏపీ కోసం మీరెందుకు వెంటనే స్పందించలేదు? ప్రజాహితమే మీ ప్రాధాన్యత అయితే మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవడానికి ఎందుకు తొందరపడలేదు? నాబార్డు నుంచి నిధులను నేరుగా తీసుకోవడానికి వీలుపరిచే స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పివి)ను ఏర్పాటుచేయాలన్న కేంద్ర సూచనపై ఎందుకు స్పందించలేదు? 'ఇతర' అవసరాల కోసం నిధులు మళ్లించడంలో సమస్యలు వస్తాయన్నదే మీ సమస్య కదా?..' అని అమిత్ షా ఆ లేఖలో చంద్రబాబుపై తీవ్రమైన ప్రశ్నలను సంధించారు. ఇంకా ఆ లేఖలో ఆయన ఏమన్నారంటే..

### ఇది రాజకీయ జాణతనం కాదా?

'2014–15 సంవత్సరానికి మీరు చూపుతున్న రూ.16 వేల కోట్ల లోటులో రైతు రుణమాఫీ, పెన్షన్ వంటివి కూడా కలిసినందున మీ వాదన సరికాదు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు కూడా రైతు రుణమాఫీ చేసినప్పటికీ అవి తమ సొంత వనరుల నుంచే ఖర్చుపెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటువంటి వ్యయాలను భరిస్తుందని ఆశించకూడదు. అన్యాయమైన, అసంబద్ధమైన ఆర్థిక డిమాండ్లను కోరి నెరవేర్చలేదన్న నిందారోపణ చేయడం రాజకీయ జాణతనం కాదా?'.. అని ప్రశ్నించారు.

### మీ అసమర్థత కాదా?

'ఏడు వెనుకబడిన జిల్లాలకు వర్తించేలా పారిశ్రామిక రాయితీలను అందించాం. వాటిని అందుకోలేదని మీరు వాదించడం మీ అసమర్థత కాదా? మొదటి మూడేళ్లలో ఆ ఏడు జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి సాయం కింద రూ.1,050 కోట్లు అభివృద్ధి గ్రాంట్ల రూపంలో కేంద్రం విడుదల చేసింది. వీటిలో 12 శాతం వాడుకుని 88 శాతం ఉపయోగించుకోకపోవడం ఆశ్చర్యకరం. పైగా ప్రధాని కార్యాలయం అనుమతి లేకుండా నిధులు విడుదలయ్యాయని, అందువల్ల ఆ నిధులను కేంద్రం తిరిగి ఇచ్చివేయాలని కోరినట్టు మీరు చెప్పడం ఊహాజనితం, అసంబద్ధం. 2009–14 మధ్య రైల్వే ప్రాజెక్టులకు రూ.5,100 కోట్లు దక్కగా.. 2014–19 మధ్య రూ.14,151 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇది 219 శాతం అధికం. ఏపీ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం అంకితభావానికి ఇది నిదర్శనం..' అని అమిత్‌షా వివరించారు.

### రాజధాని నిధుల్లో వినియోగం 8 శాతమే..

'కొత్త రాజధాని కోసం కేంద్రం రూ.2500 కోట్లు విడుదల చేసింది. ఇందులో రూ.1,000 కోట్లు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇందులో 8 శాతం మాత్రమే వినియోగించుకుంది. ఇచ్చిన నిధులను వినియోగించుకోలేని రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కోరడం సమంజసమేనా? స్వచ్ఛ భారత్ అభియాన్, ఉజ్వల యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజనలకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేస్తోంది. ఈ పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి గుర్తింపు రాకుండా వాటివల్ల తాను మాత్రమే లబ్ధి పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం బాధాకరం'.. అని పేర్కొన్నారు.

### లెక్కలు సమర్పించలేదు..

'మీ ప్రభుత్వం వైపు నుంచి తీవ్రమైన పొరపాట్లు జరిగిన విషయాన్ని ఇక్కడ గమనించాలి. అభివృద్ధి నిమిత్తం మంజూరు చేసిన నిధులకు సంబంధించిన ఖాతా, వినియోగ వివరాలను మీరు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించలేదని నాకు తెలిసింది. వెనకబడిన జిల్లాల అభివృద్ధికి 2016–17లో మంజూరైన గ్రాంట్లలో కేవలం 12 శాతానికి.. అలాగే రాజధాని ప్రాంతానికి మంజూరు చేసిన రూ.1,000 కోట్లకు గాను కేవలం 8 శాతానికి మాత్రమే వినియోగ పత్రాలు అందాయి. మరిన్ని వాయిదాల్లో నిధులను విడుదల చేయాలంటే కేంద్రం వద్ద వివరాలు ఉండడం తప్పనిసరి. ఖర్చు చేసిన ప్రతి రూపాయికి ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఖర్చుచేసిన వివరాలను కేంద్రానికి సమర్పించాల్సిన అవసరం రాష్ట్రాలకు లేదని మీరు ప్రకటించడం మీ అవకాశవాదాన్ని, పాలనా లోపాన్ని తెలియజేస్తోంది'.. అని అమిత్ షా ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని ఎండగట్టారు.

### మీ వాదన అవాస్తవం, నిరాధారం..

'ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షలపై కేంద్రం నిర్లిప్తతతో ఉందని, విభజన చట్టంలోని హామీలను నెరవేర్చలేదని మీరు చేసిన వాదన పూర్తిగా అవాస్తవం, నిరాధారం. కేంద్ర ఆదాయంలో రాష్ట్రాలకు పంపిణీ చేసే వాటా గతంలో 32 శాతం ఉండగా ఇప్పుడది అత్యధికంగా 42 శాతంగా ఉంది. ఏపీపై మా ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని మీరు చేస్తున్న ఆరోపణ, వాస్తవాలకు దూరమైందని దీనిని బట్టి అర్థమవుతోంది. చట్టం ప్రకారం జాతీయ ప్రాధాన్యత కలిగిన 11 విద్యా సంస్థలను 2022 వరకు ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ కేవలం మూడేళ్లలోనే తొమ్మిదింటిని సాకారం చేసిన కేంద్రం.. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలపై నిర్లిప్తంగా ఉందని, మొండిగా వ్యవహరిస్తోందని ఎలా ఆరోపిస్తారు? అమరావతి నుంచి అనంతపురం వరకు నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకు తొలుత భూమిని ఉచితంగా ఇస్తామన్న మీరు ఆ తర్వాత మాటమార్చి 50 శాతం భూ వ్యయాన్ని సమకూర్చుకోగలమని బదులిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో రాష్ట్రానికి నిధులు, గ్రాంట్ల రూపంలో ఇచ్చింది కేవలం రూ.1,17,967 కోట్లు మాత్రమే. ఈ మొత్తంతో పోలిస్తే బీజేపీ ప్రభుత్వం 107 శాతం అధికంగా రూ.2,44,271 కోట్లు ఏపీకి ఇస్తోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై ఎంత బాధ్యతగా ఉందో చెప్పడానికి ఈ అంకెలు సరిపోతాయనకుంటా నాయుడు గారూ..' అంటూ అమిత్ షా తన లేఖలో వ్యాఖ్యానించారు. 'స్వప్రయోజన రాజకీయాల కోసం మీరు ఎన్డీయేను వీడిపోవడం బాధాకరం. ఏపీ పురోగతి కోసం మేం నిరంతరం శ్రమిస్తాం'.. అంటూ ఆయన ముగించారు.



ప్యాకేజీని మీ గొప్పగా చెప్పకుని.. రెండేళ్ల లోనే యూటర్న్ తీసుకుని 'ప్రత్యేక హోదా' పల్లవిని అందుకున్నారు.

నాబార్డు నిధులు పొందేందుకు వీలుగా స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పివి)ను ఏర్పాటు చేయాలన్న కేంద్ర సూచనపై ఎందుకు స్పందించలేదు?

కేంద్ర ఆదాయంలో రాష్ట్రాలకు పంపిణీ చేసే వాటా గతంలో 32 శాతం ఉండగా ఇప్పుడది అత్యధికంగా 42 శాతంగా ఉంది.

రూ.16వేల కోట్ల రెవెన్యూ లోటులో మీరు కలిపిన రైతు రుణమాఫీ, పెన్షన్‌లను కేంద్రం భరిస్తుందని ఆశించకూడదు.

రూ.1,000 కోట్లు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇందులో 8 శాతం మాత్రమే వినియోగించుకుంది. ఇచ్చిన నిధులను వినియోగించుకోలేని రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కోరడం సమంజసమేనా?

## 'మత్తు' ముఠా నేతల ఆస్తుల్ని సీజ్ చేస్తాం

### హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** మత్తు పదార్థాల రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. వారి ఆస్తులను స్తంభింపజేయటంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నియంత్రణ విభాగం(ఎన్‌సీబీ) నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇందుకుగాను ఇతర దేశాలతో, ముఖ్యంగా పొరుగు దేశాలతో ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చి పుచ్చు కోవాలన్నారు. మత్తు పదార్థాల విక్రయం ద్వారా సంపాదించిన డబ్బు దేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశించకుండా అన్ని విభాగాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.



## అభివృద్ధి మాది.. ఆదాయం మీదా?

### కేంద్రానికి సీఎం చంద్రబాబు ప్రశ్న


**సాక్షి, అమరావతి:** అన్ని రాష్ట్రాల నుంచి భారీగా ఆదాయాన్ని పొందుతున్న కేంద్రం.. రాష్ట్రాలపై శీతకన్ను వేస్తోందని సీఎం చంద్రబాబు విమర్శించారు. అభివృద్ధి మాది.. ఆదాయం మీదా అని కేంద్రాన్ని ప్రశ్నించారు. శనివారం ఆయన ఉండవల్లిలోని తన నివాసం నుంచి టీడీపీ ఎంపీలు, ముఖ్య నాయకులతో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో ఒక పరిశ్రమ పెడితే కేంద్రానికి ఎంతో లాభమని.. జీఎస్టీ, ఐటీ రూపంలో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతుందని చెప్పారు. భూమి, నీళ్లు, విద్యుత్ ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వమైతే.. ఆదాయంలో అధిక భాగం మాత్రం కేంద్రానికి వెళుతోందని, ఈ పరిస్థితి మారాల్సిన అవసరముందన్నారు. హామీల అమలు కోసం పార్లమెంట్‌లో పోరాటం ఉధృతం చేయాలని ఎంపీలకు సూచించారు. కాగా, దక్షిణాది రాష్ట్రాల ఆర్థికమంత్రుల సమావేశానికి వెళ్లేందుకు ఆర్థిక మంత్రి యనమలకు సీఎం అనుమతిచ్చారు.

### 2020 నాటికి 'క్షయ' నిర్మూలన

రాష్ట్రంలో 2020 నాటికి క్షయ వ్యాధిని నిర్మూలించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన సచివాలయంలో అధికారులతో మాట్లాడారు. వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా రూ.500 పెన్షన్ ఇస్తామని చెప్పారు. దీన్ని పర్యవేక్షించేందుకు సూపర్‌వైజర్లకు 725 ట్యాబ్‌లు ఇవ్వనున్నట్టు తెలిపారు. వ్యాధిగ్రస్తులకు పూర్తిగా క్షయ నయమయ్యేవరకూ చికిత్స అందించాలని సూచించారు. ఇందుకుగానూ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# అమిత్‌షా లేఖ తప్పుల తడక

### బీజేపీ జాతీయాధ్యక్షుడిపై సీఎం చంద్రబాబు మండిపాటు



**సాక్షి, అమరావతి:** బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా రాసిన లేఖ అంతా తప్పులతడక అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ నుంచి వైదొలిగిన తరువాత అమిత్‌షాకు సీఎం చంద్రబాబు లేఖ రాసిన విషయం తెలిసిందే. దానికి ప్రతిగా అమిత్‌షా శనివారం సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. అమిత్‌షా లేఖలోని అంశాలపై ముఖ్యమంత్రి అసెంబ్లీలో సుదీర్ఘంగా మాట్లాడారు. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఇచ్చిన నిధులను కేంద్రం ఇచ్చినట్లు లేఖలో పేర్కొనడం దౌర్భాగ్యమన్నారు. కేంద్రం ఇస్తాననన్నా తీసుకోకుండా తనేతప్పు చేసినట్లు అమిత్‌షా చెప్పడం దారుణమన్నారు. తన పాలనను తప్పుబట్టడం అంటే రాష్ట్ర ప్రజలను అవమానపర్చడమేనని చెప్పారు. ప్రత్యేక హోదా విషయం తేల్చాలన్న ముఖ్యమంత్రి.. ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా ఈశాన్య రాష్ట్రాలకు ఇస్తున్న తరహాలో పారిశ్రామిక రాయితీలు.. కేంద్ర ప్రాయోజిత పథకాలకు, విదేశీ ఆర్థికసాయం ప్రాజెక్టులకు 90:10 నిష్పత్తిలో నిధులిస్తామంటే స్పెషల్ పర్పస్ వెహికల్‌పై ఆలోచిస్తామన్నారు. ప్రత్యేక ప్యాకేజీ కింద ఇప్పటి వరకూ ఒక్కపైసా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో హోదా ఉద్యమాలు, పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానాలు ఇస్తున్న సమయంలో ఈ నెల 21న ఈశాన్య రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీల అమలును పొడిగించారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చినందున మన రాష్ట్రానికి అదే తరహాలో రాయితీలు కోరుతున్నామన్నారు.

### లేఖలో తప్పుడు సమాచారం..

అమిత్‌షా లేఖ తప్పుడు సమాచారంతోను, వక్రీకరణలతోనూ, ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉందని చంద్రబాబు అన్నారు. జీఎస్టీ రాయితీలు ఎవ్వరికీ ఇవ్వడం లేదన్నారని, అయితే ఈశాన్య రాష్ట్రాలకు బడ్జెట్‌లో పెట్టి మరీ రాయితీలిచ్చారని, అవే రాయితీలు రాష్ట్రానికి వచ్చి ఉంటే ఈ పాటికి చాలా పరిశ్రమలు వచ్చేవన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఇచ్చిన పారిశ్రామిక రాయితీలు ఎందుకు పనికిరానివన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 90:10 నిష్పత్తిలో ఎవ్వరికీ లేదని తనకు చెప్పారని, అయితే ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చారని, దీన్ని బట్టి చూస్తే తనకు అసత్యాలు చెప్పినట్లే కదా? అని బాబు ప్రశ్నించారు. రాష్ట్రానికి పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేశామని అమిత్‌షా చెప్పడం అబద్ధమన్నారు. విభజన చట్టంలోని అంశాలు, రాజ్యసభలో అప్పటి ప్రధాని ఇచ్చిన హామీలను సమీక్ష చేయాలని కోరితే దానిని వక్రీకరిస్తూ అమిత్‌షా లేఖ రాశారని బాబు విమర్శించారు. చట్టంలో అంశాలు, హామీలను సమీక్షించి వాస్తవాలు చెప్పే ధైర్యం ఉందా లేదో చెప్పాలని అమిత్‌షాను బాబు డిమాండ్ చేశారు. అమిత్ షా బాధ్యత లేకుండా రాష్ట్రంపై దాడి చేసేలాగ లేఖ రాశారన్నారు. రాష్ట్రాన్ని కించపరుస్తూ, అవమానించేలాగ లేఖ ఉందన్నారు. నిధులిస్తామన్నా రాష్ట్ర ప్రభుత్వమే వేగంగా చర్యలు తీసుకోలేదంటూ తప్పుపట్టారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు.

### వినియోగ పత్రాలన్నీ సమర్పించాం..!

అమిత్‌షా లేఖలోని అంశాలు దుర్మార్గంగా ఉన్నాయని చంద్రబాబు విమర్శించారు. తనకు అవినీతి అంటగడతారా అంటూ బాబు ధ్వజమెత్తారు. స్పెషల్ పర్పస్ వెహికల్‌కు రాజీపడేలా చేసి దెబ్బతీయాలని చూస్తున్నారా? తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టాలా? అంటూ ప్రశ్నించారు. వెనుకడిన జిల్లాలకు, రాజధానికి ఇచ్చిన నిధులను దారి మళ్లించినట్లు అమిత్ షా పేర్కొనడాన్ని బాబు తప్పుపట్టారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో డ్రైనేజీ కోసం ఇచ్చిన నిధులను ప్రస్తావించారు. విమానాశ్రయాలకు కేంద్రం ఇచ్చిన దాని కన్నా ఎక్కువ విలువైన భూములిచ్చామన్నారు. లేఖలో అమిత్ షా కొన్ని దాచడానికి, కొన్ని ఎక్కువగా చూపించడానికి ప్రయత్నించారన్నారు. తనను, ప్రభుత్వాన్ని తప్పుపట్టడానికే ప్రయత్నం చేశారు కానీ, రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోలేదన్నారు. వినియోగ పత్రాలన్ని సమర్పించామని, వాటిని ఆన్‌లైన్‌లో పెట్టామన్నారు. పథకాల్లో ప్రధాని ఫొటోలు పెట్టడం లేదని అమిత్‌షా లేఖలో ప్రస్తావించారని, గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఫొటోలు పెట్టారా? బాబు ప్రశ్నించారు.

## కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాక్‌కు చెందిన ఇద్దరు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వీరిద్దరూ జైషే మొహమ్మద్ ఉగ్రసంస్థకు చెందినవారని ఓ పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. ఉగ్రవాదుల కదలికలపై పక్కా సమాచారం అందుకున్న భద్రతా బలగాలు.. శుక్రవారం రాత్రి డోరూ ప్రాంతంలోని సిస్రాగమ్ గ్రామాన్ని చుట్టుముట్టాయన్నారు. దీంతో తనిఖీలు చేపడుతున్న బలగాలపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారని వెల్లడించారు.



# గీతం వర్సిటీకి స్వయంప్రతిపత్తి హోదా




మాట్లాడుతున్న గీతం వీసీ ఎం.ఎస్. ప్రసాదరావు, ప్రో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు తదితరులు

**సాగర్‌నగర్ (విశాఖ తూర్పు):** ఉన్నత విద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీకి అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదా కల్పించింది. అదేవిధంగా కేటగిరీ–1 విద్యా సంస్థగా గుర్తింపు ఇచ్చిందని గీతం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం.ఎస్. ప్రసాదరావు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 60 విద్యా సంస్థలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించగా డీమ్డ్ విశ్వవిద్యాలయాల్లో గీతం కేటగిరీ–1 కింద స్వయంప్రతిపత్తి హోదా పొందిందని చెప్పారు. 2007లో డీమ్డ్ విశ్వవిద్యాలయం హోదాను పొందిన గీతం విశాఖతోపాటు హైదరాబాద్, బెంగళూరుల్లో ప్రాంగణాలను నెలకొల్పిందని, మొత్తం 190 యూజీ, పీజీ కోర్సులను నిర్వహిస్తోందని తెలిపారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, లా, మెడిసిన్, నర్సింగ్, ఇంటర్నేషనల్ బిజినెస్, సైన్స్, సోషల్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో 21 వేల మందికి పైగా విద్యార్థులు అభ్యసిస్తున్నారని వివరించారు. దూరవిద్య విభాగం ద్వారా 80 వేల మంది వివిధ కోర్సులు చదువుతున్నారని పేర్కొన్నారు. బార్క్, డీఆర్‌డీవో, డీబీటీ, డీఎస్‌టీ వంటి వాటి సహకారంతో 150కి పైగా పరిశోధన ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామన్నారు. అటానమస్ హోదాతో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రారంభించొచ్చని, యూజీసీ అనుమతుల కోసం వేచిచూడాల్సిన పరిస్థితి ఉండదని తెలిపారు. అటానమస్ హోదాతో ఇతర రాష్ట్రాల్లో గీతం ప్రాంగణాలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తామని, పరిశోధన కేంద్రాలు, ఇంక్యుబేషన్ సెంటర్‌లను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో రష్యాలోని సెయింట్‌బర్గ్ మెరైన్ టెక్నికల్ విశ్వవిద్యాలయంతో కలసి నౌకా నిర్మాణం, సముద్ర వాహక నౌకల తయారీపై కోర్సులు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

# జవాబు చెప్పలేక పారిపోతున్నారు

**చంద్రబాబుపై బీజేపీ అధికార ప్రతినిధి జీవీఎల్ ధ్వజం**

- ఎన్డీయే నుంచి బయటకు రావడం రాజకీయ లబ్ధికోసమే
- నాలుగేళ్లకాలంలో కేంద్రం నుంచి ఎంతో సాధించామని గొప్పలు చెప్పింది మరిచారా?
- ఇప్పుడేమో కేంద్రం వివక్ష చూపుతోందనడం ఏమిటీ?
- మళ్లీ గెలవలేమని తెలిసే.. వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు



శనివారం ఢిల్లీలో మాట్లాడుతున్న జీవీఎల్

సాక్షి, న్యూఢిల్లీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సాయం విషయంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సీఎం చంద్రబాబు పారిపోతున్నారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు విమర్శించారు. రాష్ట్ర సమస్యలపై ఎలాంటి అవగాహన లేకుండా చంద్రబాబుకు అమిత్ షా లేఖ రాశారంటూ టీడీపీ చేస్తున్న విమర్శలపై ఆయన స్పందించారు. ఢిల్లీలోని పార్టీ కార్యా లయంలో శనివారం మీడియాతో మాట్లా డుతూ.. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయట్లేదు కాబట్టి ఎన్డీయే నుంచి బయటకు వచ్చామని టీడీపీ చెప్పడం పూర్తిగా రాజకీయ లబ్ధికోసమేనన్నారు. ఏపీకి ఐదేళ్ల కాలపరిమితిలో గత యూపీఏ హయాంతో పోలిస్తే 107 శాతం అధిక నిధులివ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. దీంతోపాటు అదనంగా ప్యాకేజీ ప్రకటించిందని చెప్పారు. ప్యాకేజీ ప్రకటించినప్పుడు దాన్ని స్వాగతించ డమేగాక.. ఇదంతా తమ కృషి ఫలితమేనని ప్రచారం చేసుకున్న చంద్రబాబు ఇప్పుడు యూ టర్న్ తీసుకోవడానికి రాజకీయ కారణాలే తప్ప రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధితో కాదని మండిపడ్డారు. గత నాలుగేళ్లకాలంలో కేంద్రం నుంచి ఎంతో సాధించామని గొప్పలు చెప్పుకొని ఇప్పుడు ఏపీపై కేంద్రం వివక్ష చూపుతోందని 40 ఏళ్ల రాజకీయ అనుభవ మున్న చంద్రబాబు చెప్పడం దేనికి నిదర్శన మని నిలదీశారు. అసలు ఇచ్చిన నిధులనే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. రాజధానికిచ్చిన రూ.1,000 కోట్ల నిధుల్లో 8 శాతం కూడా ఖర్చు చేయలేదని, వెనుకబడిన జిల్లాలకిచ్చిన రూ.1,050 కోట్లలో 88 శాతం నిధులు ఖర్చు చేయలేదన్నారు. అసలు ఈ నిధులను ఏం చేశారని ప్రశ్నించారు.

## మళ్లీ గెలవలేమని తెలిసే..

వచ్చే ఎన్నికల్లో తిరిగి గెలవలేమని తెలిసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందని జీవీ ఎల్ విమర్శించారు. కేంద్రం లెక్కలతోసహా చెబుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేత ధోరణి అవలంబి స్తోందన్నారు. రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి ప్రధానిని కలవడంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలమీద జీవీఎల్ స్పందిస్తూ.. సీఎం స్థాయి వ్యక్తి బాధ్యత మరిచి సినిమా డైలాగులు చెబుతున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ గరుడ పేరుతో రాష్ట్రంలో బీజేపీ ఏదో చేయబోతోందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఆపరేషన్ గరుడ అనేది అభూతకల్పన అని, ఇది టీడీపీ సొంతంగా ఆడుతున్న డ్రామా అని పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలూ అమలు చేయరా?

**అమిత్ షాకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ**

**సాక్షి, అమరావతి:** పార్లమెంటులో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకపోవడం దారుణమని.. ఇది ప్రజాస్వామ్య విలువలకు గొడ్డలిపెట్టని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మండిపడ్డారు. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాకు రామకృష్ణ శనివారం బహిరంగ లేఖ రాశారు. గత నాలుగేళ్లుగా ప్రతి కేంద్ర బడ్జెట్‌లోనూ ఏపీకి అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 ఎన్నికలకు ముందు ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చిన బీజేపీ.. మాట తప్పి రోజుకో ప్రకటన చేస్తూ కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు.



# హోదాపై పట్టువీడం

**కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి**

- అవినీతిని వెలికి తీస్తారనే భయంతో చంద్రబాబు నీచరాజకీయాలు



ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ అవినాష్‌రెడ్డి

**పులివెందుల:** ప్రత్యేక హోదా సాధనపై పట్టువీడే ప్రసక్తే లేదని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన వైఎస్సార్ జిల్లా బాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంపై అవిశ్వాస తీర్మానానికి నోటీసులిస్తే సభ ఆర్డర్‌లో లేదంటూ లోక్‌సభ స్పీకర్ ఆరుసార్లు తిరస్కరించారని చెప్పారు. అవిశ్వాసానికి మద్దతు తెలపాలని ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలను కోరామన్నారు. ఇతర రాష్ట్రాల ఎంపీలు వారి సమస్యలను ప్రస్తావిస్తూనే అవిశ్వాసానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రత్యేక హోదాపై రాష్ట్ర ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా సీఎం చంద్రబాబు నాలుగేళ్ల పాటు బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకుని తిరిగారని విమర్శించారు. కోడలు మగబిడ్డను కంటే అత్త వద్దంటుందా అని అవహేళనగా మాట్లాడిన ఆయన ఇప్పుడు హోదా కావాలనటం రాజకీయ లబ్ధి కోసమేనన్నారు. చంద్రబాబు ఒకవైపు కేంద్రంపై పోరాటం అంటూ మరోవైపు టీడీపీ ఎంపీల ద్వారా కేంద్ర మంత్రులతో లాలూచీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆయన అవినీతిని వెలికి తీస్తుందనే భయంతో నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

సాక్షి
విజయవాడ
ఆదివారం | మార్చి | 25 | 2018
www.sakshi.com



అన్నా హజారే (సామాజిక కార్యకర్త)

## రాయని డైరీ

మాధవ్ శింగరాజు

రామ్‌లీల మైదానంలో దీక్ష రెండో రోజుకు చేరుకుంది. రాత్రంతా చల్లగా ఉంటోంది. పగలంతా వేడిగా ఉంటోంది.

"ఎందుకు పెద్దాయనా ఈ వయసులో! చెయ్యగలిగినవాళ్లే ఏమీ చెయ్యడం లేదు. ఏమీ చెయ్యలేనివాళ్లం.. మనం చేయించగలమా?" అన్నాడు ఒకాయన వచ్చి.

"చెయ్యగలిగినవాళ్లు మౌనంగా ఉంటున్నారని, చేయించవలసినవాళ్లం మనమూ మౌనంగానే ఉండిపోదామా? చెప్పండి" అన్నాను.

వచ్చి, నా పక్కనే కూర్చున్నారు ఆయన.

డెబ్భైఏళ్ల వయసుకీ, ఎనభై ఏళ్ల వయసుకీ దీక్షలో కూర్చోవడంలో తేడా ఏమీ ఉండదు. ఏ వయసు వాళ్లు దీక్షలో కూర్చున్నా యూపీఏకి, ఎన్డీయేకి కూడా ఏమీ తేడా ఉండదు!

దీక్షకు కొద్దికొద్దిగా జనం జమ అవుతున్నారు. జనం జమ కాకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయిస్తోంది. రామ్‌లీలకు రెండు మూడు కిలోమీటర్ల పరిధిలో నీటి చుక్కన్నది దొరక్కుండా జాగ్రత్త పడుతోంది. హజారే ఆమరణ దీక్ష చేస్తున్నాడు కాబట్టి, ఆయన కోసం వచ్చేవాళ్లకూ అన్నమూ నీళ్లు అక్కర్లేదనుకున్నట్లుంది.



ఆకలికో ఏమో, రాత్రంతా ఒకటే కలలు.

మొదట కేజ్రీవాల్ వచ్చాడు కలలోకి.

'మీరేమీ చిక్కిపోలేదు హజారేజీ' అన్నాడు!

'ఒకరోజు దీక్షకే నేను చిక్కి శల్యం అయిపోవాలని ఎలా ఆశిస్తావు కేజ్రీ' అన్నాను.

'అయ్యో.. నా ఉద్దేశం అది కాదు హజారేజీ. ఏడేళ్ల క్రితం మనిద్దరం కలిసి దీక్ష చేశాం. అప్పటికీ, ఇప్పటికీ మీరేం చిక్కిపోలేదని అంటున్నాను' అన్నాడు. అతడివైపు చూశాను. చాలా చిక్కిపోయి ఉన్నాడు! 'నువ్వేంటి కేజ్రీ అలా అయిపోయావ్?' అని అడిగాను.

'నా కిందివాళ్లెవరూ పని చేయడం లేదు హజారేజీ. వాళ్ల చేత పని చేయించలేక.. రోజూ ఆమరణ దీక్ష చేస్తున్నట్లే ఉంది నాకు' అన్నాడు.

'అవినీతిపై ఏం చెప్పావు? ఏం చేస్తున్నావు కేజ్రీ' అని అడిగాను.

టప్పున కల చెదిరిపోయింది. కేజ్రీవాల్ మాయమై, మోదీ ప్రత్యక్షమయ్యాడు. ఆయన చేతిలో గ్లాసు ఉంది. అందులో నిమ్మరసం ఉంది.

'తాగండి హజారేజీ. చల్లగా ఉంటుంది. ఎండకు బాగుంటుంది' అన్నాడు.

'నన్ను చల్లార్చడానికా? దీక్షను చల్లార్చడానికా మోదీజీ?' అన్నాను.

'ఎవరు చేయని దీక్ష చెప్పండి హజారేజీ?! చూస్తూనే ఉన్నారు కదా. పార్లమెంటులో రోజూకో దీక్ష అవుతోంది. ఆ దీక్షలు తప్పించుకోడానికి పార్లమెంటుకు వెళ్లకూడదనే దీక్షలో ఉన్నాను నేనిప్పుడు' అన్నాడు మోదీ.

'అవినీతిపై ఏం చెప్పావు? ఏం చేస్తున్నావు మోదీజీ' అన్నాను.

టప్పున కల చెదిరిపోయింది.

మోదీజీ మాయమై, మెలకువ వచ్చింది.

రామ్‌లీలా మైదానంలో ఈ పీడకలలేంటో!

# నిజాలు నిగ్గు తేలాలి!

త్రికాలమ్



కె. రామచంద్రమూర్తి



'చంద్రబాబునాయుడు 29 విడతలు ఢిల్లీ వచ్చినట్టు పదేపదే చెబుతున్నారు. ఒక్క పని కూడా కాలేదంటున్నారు. నిజమే. కానీ ఆయన వచ్చిన ప్రతిసారీ మూడే మూడు విషయాలు అడిగేవారు. ఒకటి, ప్రతిపక్ష నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిపైన ఉన్న కేసుల విచారణ వేగం పెంచి, దోషిగా నిర్ధారించి జైలుకు పంపాలి. రెండు, శాసనసభ స్థానాల సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలు సత్వరం తీసుకోండి. మూడు, పోలవరం ప్రాజెక్టుకు తాను అడుగుతున్న నిధులన్నీ ఒక్క విడతలోనే ఇచ్చేయాలి. అంతే కానీ, ప్రత్యేకహోదా గురించి ఆయన ప్రస్తావించనేలేదు. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ చేసిన ప్రత్యేక ప్యాకేజీ ప్రతిపాదనకు ఆయన ఆనందంగా అంగీకరించారు. పైగా రాష్ట్రానికి గొప్ప మేలు చేశానంటూ చెప్పుకున్నారు కూడా. అటువంటి వ్యక్తి మంత్రులను ఉపసంహరించుకోవడం, మన ప్రభుత్వంపైన అవిశ్వాస తీర్మానం పెట్టాలంటూ నోటీసు ఇవ్వడం విడ్డూరం.' ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేతల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా ఈ మాటలు అన్నారని సమావేశంలో పాల్గొన్న ఒక నాయకుడు చెప్పారు. ప్రత్యేక ప్యాకేజీని చంద్రబాబునాయుడు చాలా సమర్థవంతంగా 'మార్కెటింగ్' చేశారని (ప్రజలు ఒప్పుకునే విధంగా వివరించారని) బీజేపీ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు శనివారం మీడియా ప్రతినిధులతో అన్నారు.

కేంద్ర ప్రభుత్వం దగ్గర అన్ని రాష్ట్రాల నాయకులకు సంబంధించిన సమాచారం ఉంటుంది. ఎన్డీఏ కావచ్చు. యూపీఏ కావచ్చు. కేంద్ర ప్రభుత్వం కోసం పని చేసే నిఘా విభాగం తన పని తను చేసుకుంటూ పోతుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యక్రమాలపైన కూడా కేంద్రానికి అవగాహన ఉంటుంది. ప్యాకేజీతో చంద్రబాబునాయుడు సరిపుచ్చుకున్నారనే మొన్నటి వరకూ ఎన్డీఏ ప్రభుత్వంలోని పెద్దల అభిప్రాయం. అందుకే ఆయనకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎన్డీఏ సర్కార్ వ్యవహరించింది. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ టిక్కెట్టుపైన గెలిచిన ముగ్గురు లోక్‌సభ సభ్యులు పార్టీ ఫిరాయించారు. వారిపైన అనర్హత వేటు వేయాలంటూ వైఎస్సార్‌సీపీ లోక్‌సభ స్పీకర్‌కు పిటిషన్ ఇచ్చి నాలుగేళ్ళు అవుతున్నా ఇంతవరకూ ఆ పిటిషన్‌పైన స్పీకర్ చర్య తీసుకోలేదు. ఓటుకు కోట్ల కేసు వివరాలు ప్రధాని నరేంద్రమోదీకీ, అమిత్‌షాకీ ఆంధ్రప్రదేశ్ బీజేపీ నాయకులు కొందరు అప్పుడే చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 23 మంది శాసన సభ్యులను కొనుగోలు చేసి వైఎస్సార్‌సీపీ నుంచి తెలుగుదేశం పార్టీకి ఫిరాయింపజేసిన వైనం సైతం కేంద్ర నాయకత్వానికి తెలుసు. చీటికీమాటికీ ప్రత్యేక విమానంలో విదేశాలకు చంద్రబాబునాయుడు వెళ్ళిరావడం కూడా కేంద్రం దృష్టిలో ఉంది. పోలవరం పనులలో అక్రమాలూ, అవినీతీ జరుగుతున్న సమాచారం కేంద్ర మంత్రులకు తెలుసు. మసూద్ కమిటీ నివేదిక కోసం ఎదురు చూస్తున్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించినా, రాజకీయ, నైతిక విలువలకు పాతరేసినా ముఖ్యమంత్రిని కేంద్రం ఒక్క మాట అనలేదు. నిజానికి అది ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యం. దాన్ని 'మిత్రధర్మం' అని పిలవడం ఆత్మవంచన, పరవంచన. మిత్రులు కలసి ప్రజలకు మేలు చేయాలి కానీ ద్రోహం చేయకూడదు. 'కేవలం రాజకీయ కారణాల వల్ల మీరు ఎన్డీఏ నుంచి నిష్క్రమించారు కానీ రాష్ట్ర అభివృద్ధికోసం మాత్రం కాదు,' అంటూ అమిత్ షా ముఖ్యమంత్రికి రాసిన లేఖలో నిష్టురమాడారు. అమిత్ షా లేఖ కలకలం సృష్టించింది. లేఖాంశాలు బట్టబయలు కాగానే చంద్రబాబునాయుడి కుమారుడు లోకేశ్ స్పందించారు. అమిత్ షాకి రాష్ట్రానికి సంబంధించిన అవగాహన ఏమాత్రం లేదంటూ ధ్వజమెత్తారు. మధ్యాహ్నం రెండున్నరకు శాసనసభలో చంద్రబాబునాయుడు ఉపన్యాసం ప్రారంభించి సుదీర్ఘంగా రెండున్నర గంటలు సాగించారు. అమిత్‌షాను ఏకిపారేశారు. మర్యాద, మన్నన లేకుండా లేఖ రాశారంటూ తప్పుపట్టారు. ఉన్నత స్థాయిలో ఉన్నవారు అసత్యాలు చెప్పరాదంటూ ప్రబోధించారు.

### ఎందుకోసం ఎదురుదాడి?

ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఎన్డీఏ చివరి బడ్జెట్ ప్రతిపాదనలు పార్లమెంటులో సమర్పించిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిపోతోందంటూ చంద్రబాబునాయుడు హడావుడి చేయడం వెనుక ఒక గుర్తింపు ఉన్నది. ఒక పథకం ఉన్నది. తాను ఊహించని విధంగా ప్రత్యేక హోదా ఉద్యమం ఊపందుకున్నది. ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి, వామపక్ష నాయకులూ, మేధావి వర్గాలూ ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించాయి. ప్రత్యేకహోదా ఇవ్వకపోవడం తెలుగువారిని అవమానించడమే అన్న అభిప్రాయం జనసామాన్యంలో బలపడింది. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రత్యేకహోదా ప్రధానమైన నిర్ణాయకాంశం అవుతుందనే భయం పట్టుకుంది. కేంద్రంలోని నేషనల్ డెమొక్రాటిక్ అలయెన్స్ (ఎన్డీఏ) సర్కార్, ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం (టీడీపీ) ప్రభుత్వం కలసి ప్రత్యేకహోదా ఇవ్వకుండా ఆంధ్రులకు ద్రోహం చేశాయనే వాస్తవం ప్రజలకు అర్థమైపోయింది. వారిలో ఆవేశం, ఆగ్రహం పెల్లుబుకుతున్నాయి.

తాను రూటు మార్చకపోతే వచ్చే ఎన్నికలలో దారుణంగా దెబ్బతినడం ఖాయమని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలను అమలు చేయడంలోనూ, ప్రత్యేకహోదా సాధించడంలోనూ తాను విఫలమైన సంగతి గమనించారు. ఈ వైఫల్యాలు తనను వెంటాడి ఎన్నికలలో ఓడిస్తాయని గ్రహించారు. ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి ఒక పథకం రచించారు. తన వైఫల్యాలన్నింటికీ ఎన్డీఏ ప్రభుత్వ సహాయ నిరాకరణ ధోరణి కారణమనే ఒక అభిప్రాయాన్ని సానుకూల మీడియా ద్వారా, అసెంబ్లీలో తన సుదీర్ఘ ప్రసంగాల ద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్రబలంగా నిర్మించాలని నిర్ణయించారు. తనపైనా, తనయుడిపైనా వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయడం కోసం విచారణ సంస్థలను పురమాయించకముందే ఎదురుదాడికి దిగడం శ్రేయస్కరమని చంద్రబాబునాయుడు భావించి ఉంటారు. ఇప్పుడు కేసులు పెడితే ఎదురు తిరిగారు కనుక కేసులు బనాయించారని ప్రచారం చేయడం ద్వారా ప్రజల సానుభూతి సంపాదించవచ్చు, ఎన్నికలలో గట్టెక్కవచ్చు. కేసులు పెట్టిన తర్వాత ఎదురు తిరిగితే కేసు పెట్టారు కనుక ఎదురు తిరిగారని ప్రజలు అనుకుంటారు. అప్పుడు చంద్రబాబునాయుడికి సానుభూతి రాదు. అందుకని సమయజ్ఞత పాటించి చంద్రబాబునాయుడు కేంద్రంపైన దాడి ప్రారంభించారు. కానీ మోదీ నైజం తెలిసిన ఢిల్లీ పెద్దలు చంద్రబాబునాయుడికి హితవు చెబుతూనే ఉన్నారు. మోదీతో పెట్టుకుంటే కష్టమంటూ హెచ్చరించారు. పైకి గంభీరంగా తర్జని చూపిస్తూ గట్టిగా మాట్లాడుతున్నప్పటికీ లోలోన భయం పీడిస్తూనే ఉంది. అందుకే తడబాటు. అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చిన తర్వాత కూడా కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరిని అరుణ్ జైట్లీ దగ్గరికి పంపించింది ఈ కారణంగానే.


### అటు తానే, ఇటు తానే

చంద్రబాబునాయుడికి ఒక అరుదైన లక్షణం ఉన్నది. తన ప్రత్యర్థులతో ప్రతి రోజూ పోల్చుకుంటారు. ప్రతి రోజూ ప్రత్యర్థిపైన ఆధిక్యం సాధించాలని తపిస్తుంటారు. అధికారంలో ఉంటూనే ప్రతిపక్ష నాయకుడి పాత్ర కూడా పోషించాలని ప్రయత్నిస్తారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో మాట్లాడుతున్నప్పుడు తాను ముఖ్యమంత్రిగా ఏమి మాట్లాడారో ఆయనకు గుర్తు ఉండదు. ముఖ్యమంత్రి హోదాలో మట్లాడే సమయంలో తాను ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఏమన్నారో మరచిపోతారు. ఉదాహరణకు ప్యాకేజీని పొగిడిన సంగతి ప్రత్యేక హోదా అడిగే సమయంలో గుర్తు ఉండదు. నాలుగేళ్ళ తర్వాత హోదా కోసం అడగడం ప్రారంభించినప్పటికీ నాలుగేళ్ళుగా హోదా కోసం పోరాడుతున్నట్టు ప్రజలను నమ్మించాలని ప్రయత్నం. నాలుగేళ్ళుగా నిజంగా పోరాడుతున్న పార్టీలనూ, నాయకులనూ పూర్వపక్షం చేసి తానే అగ్రగామినంటూ చాటుకోవాలన్న ఆరాటం. ఏ పాత్ర పోషించే సమయంలో ఆ పాత్రలో లీనమైపోతారు. ఆ పాత్రను పండించడానికి శతవిధాలా కృషి చేస్తారు. ప్యాకేజీని సమర్థిస్తూ ఎంత సమర్థంగా వాదించగలరో, ప్యాకేజీని వ్యతిరేకిస్తూ అంతే బలంగా వాదన వినిపించగలరు. ఇటువంటి వ్యక్తులకు సత్యాసత్య విచక్షణ కానీ ధర్మాధర్మ వివేచన కానీ ఉండవు. తమ వాదనను గెలిపించుకోవడానికీ, తమ ప్రయోజనం నెరవేర్చుకోవడానికీ ఏది అవసరమో అదే చెబుతారు. తాము చెప్పిందే సత్యం. తమపైన దాడి చేస్తే యావదాంధ్రులపైనా దాడి చేసినట్టే. 14వ ఆర్థిక సంఘం వద్దని చెప్పింది కనుకనే కేంద్రం ప్రత్యేకహోదా ఇవ్వలేకపోయిందనీ మొన్నటి వరకూ చంద్రబాబునాయుడు చెప్పుకొచ్చారు. ఆర్థిక సంఘం ప్రత్యేకహోదా గురించి మాట్లాడనే లేదని, సంఘంలో సభ్యుడిగా పని చేసిన వ్యక్తి ఈ విషయం స్పష్టంగా చెప్పారనీ ఇప్పుడు వాదిస్తున్నారు. గత మూడేళ్ళుగా ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి, వామపక్ష నాయకులూ, మేధావులూ, నాబోటి పాత్రికేయులూ చెబుతూ వస్తున్నది అదే. ఆర్థికసంఘం అధ్యక్షుడు వై. వేణుగోపాలరెడ్డి స్వయంగా ఒక టీవీ చానల్ ఇంటర్వ్యూలో, మంథన్ వేదికపైనా ఆ విషయం స్పష్టం చేశారని కూడా చెప్పాం. ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు అభిజిత్‌సేన్ లిఖితపూర్వకంగా ఈ విషయం నిర్ధారించారని కూడా తెలియజేశాం. అప్పుడు మా మాట వినిపించుకోకుండా అడ్డంగా దబాయిస్తూ, ప్రత్యేకహోదా సంజీవిని కాదని బుకాయిస్తూ, ఇప్పుడు అదే వాదన మనకు వినిపించడం అదరగండం కాకపోతే ఏమిటి? ప్రత్యేకహోదా కలిగిన 11 రాష్ట్రాలకూ జీఎస్టీ నుంచి మినహాయింపులను 2027 వరకూ పొడిగిస్తూ కేంద్రమంత్రిమండలి నిర్ణయం తీసుకున్నది 2017 ఆగస్టులో. ఈ నిర్ణయాన్ని సిఫార్సు చేసిన జీఎస్టీ మండలిలో ప్రతి రాష్ట్ర ఆర్థిక మంత్రికీ సభ్యత్వం ఉంది. ఈ అంశంపైన చర్చ జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సభలో ఉన్నారు. ఈ నిర్ణయం గురించి ఆయనకు పూర్తిగా తెలుసు. ముఖ్యమంత్రికి ఈ విషయం అప్పుడే చెప్పి ఉంటారు. 2017 ఆగస్టు నుంచి 2018 ఫిబ్రవరి వరకూ ఈ సంగతి ముఖ్యమంత్రి ప్రస్తావించనేలేదు. 2018 జనవరి 12న మోదీని కలుసుకున్నప్పుడు సైతం ఈ అంశం గురించి చంద్రబాబునాయుడు మాట్లాడలేదు. ఇప్పుడు అదే అంశంపైన కేంద్రాన్ని నిలదీస్తున్నట్టు స్వరం పెంచి మాట్లాడుతున్నారు. నాటకీయతకేమీ కొదవ లేదు.

### సుదీర్ఘ ప్రసంగాలు

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభిస్తూ గవర్నర్ నరసింహన్ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానంపైన చర్చకు సమాధానం ఇస్తూ మార్చి 7న చంద్రబాబునాయుడు రెండు గంటల సేపు మాట్లాడారు. అప్పటి నుంచి దాదాపు ప్రతి రోజూ సగటున రెండు గంటల సేపు మాట్లాడుతూనే ఉన్నారు. శనివారంనాడు అమిత్‌షా లేఖను ఆసాంతం చదివి వినిపిస్తూ ప్రతి వాక్యాన్నీ ఖండించారు. లేఖలో పేర్కొన్న వాస్తవాలని సైతం అంగీకరించకుండా దాడి చేశారు. ఆ లేఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్నే కాకుండా ఆంధ్రులందరినీ అవమానించిందనీ, చులకన చేసిందనీ ఇటీవల సంభవించిన పరిణామాలను ఉటంకిస్తూ విమర్శించారు. ఈ ఘటనలన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రజలను తీవ్ర గందరగోళంలో పడవేశాయి. చంద్రబాబునాయుడి ప్రభుత్వంపైన బీజేపీ నాయకుడు వీర్రాజు చేసిన ఆరోపణలూ, లోకేశ్‌పైన పవన్‌కల్యాణ్ చేసిన అవినీతి ఆరోపణలూ, 'ఆపరేషన్ ద్రవిడ'లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 'ఆపరేషన్ గరుడ'ను బీజేపీ అమలు చేయబోతున్నదంటూ నటుడు శివాజీ టీవీ చానళ్ళలో చేస్తున్న హడావిడి ప్రజలను తికమకపెడుతున్నాయి. ఎవరి వెనుక ఎవరు ఉన్నారో, ఎవరి బంటు ఎవరో, ఎవరి ఎజెండా ఏమిటో తెలియక ప్రజలు అయోమయంలో పడి కొట్టుమిట్టాడుతున్నారు. ఆరోపణాస్త్రాలు అన్ని వైపుల నుంచీ దూసుకొని వస్తున్న వాతావరణంలో ఏది సత్యమో, ఏది అసత్యమో తెలియక, పరిపాలన పైనా, అభివృద్ధిపైనా పాలకులు దృష్టి కేంద్రీకరించలేని అస్తవ్యస్త పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. రకరకాలుగా వేలకోట్ల రూపాయల కైంకర్యం జరిగిందనే ఆరోపణలన్నిటిపైనా విచారణ జరిపించి నిజం నిగ్గు తేల్చడం అందరికీ మంచిది.

# పశ్చాత్తాపం కూడా క్షమాపణలో భాగమే!



కరణ్ థాపర్

నమ్మండి.. నమ్మకపోండి, నేను అరవింద్ కేజ్రీవాల్‌ను ప్రశంసించడం ప్రారంభిస్తున్నాను! గతంలో తాను పదే పదే దూషించిన, నిందలు మోపిన పలువురు వ్యక్తులకు ఇప్పుడు కేజ్రీవాల్ వరుస క్షమాపణలు చెబుతుండటం గుర్తించదగిన పరిణామం. కేజ్రీవాల్ తన తప్పును ఏమాత్రం అంగీకరించలేరని నేను భావించిన మాట నిజం. కాని కేజ్రీవాల్ ఆ పనిచేశారు. అదీ ఒకసారి కాదు.. రెండుసార్లు కాదు... అనేకసార్లు క్షమాపణ చెప్పడం మరీ విశేషం.

మనలో చాలామందికి, క్షమాపణలు చెప్పడం అనేది అత్యంత కష్టమైన పనుల్లో ఒకటి. బహిరంగంగా క్షమాపణలు వ్యక్తపర్చడం మరీ కష్టమైన పని. అందులోనూ మీరు సుపరిచితులై ఉండి క్షమాపణ చెబితే అది విస్తృతంగా జనంలోకి పోతుందన్న ఆలోచనే మీ వెన్నులో వణుకు తెప్పించే పరిస్థితిలో క్షమాపణ చెప్పడం విశేషమైనది. ఇలాంటి స్థితిలోనూ కేజ్రీవాల్ అంతపనీ చేశారు. తాను తీవ్ర ఆరోపణలు గుప్పించిన ముగ్గురు ప్రముఖుల్లో ప్రతి ఒక్కరికీ తాను ఇప్పుడు క్షమాపణ చెప్పారు.

వాస్తవానికి క్షమాపణ అనేది చాలా చిన్న పదం. కానీ ఆ పదాన్ని ఉపయోగించడానికి మన అహం చాలావరకు అనుమతించదు. క్షమాపణ చెప్పాలంటే మనం చాలా పెద్దవారిమని, సీనియర్లమనీ, కీలకమైనవారిమనీ లేదా సామాజికంగా అధికులమనే ఆలోచనలు మనకు వస్తుంటాయి. అందుకనే మనం తప్పు చేశామని గ్రహింపు కలిగినప్పటికీ, తప్పుచేయలేదనే మనం నటిస్తుంటాం. పైగా అదేమంత పెద్ద విషయం కాదనేలా వ్యవహరిస్తుంటాం. మన వ్యాఖ్యల ద్వారా ఇతరులకు మనం కల్గించిన బాధను, అలా వ్యాఖ్యానించడం ద్వారా మనం ఎదుర్కొనాల్సిన సంకట పరిస్థితిని కూడా మనం లెక్కబెట్టం.

ఇప్పుడు, తానెదుర్కొంటున్న పరువు నష్టం కేసులనుంచి ఏదోవిధంగా బయటపడటానికి కేజ్రీవాల్ తన గత వ్యాఖ్యలపట్ల క్షమాపణ చెప్పడానికి సిద్ధపడి ఉండవచ్చునని నాకు తెలుసు. పరువు నష్టం కేసుల్లో కొన్నింటిలో కేజ్రీవాల్ దొరికిపోయే ప్రమాదం కూడా ఉండవచ్చు. ఆ కేసుల్ని ఎదుర్కోవడంలో మనకు సంక్రమించే ఆర్థిక ఖర్చు అపరిమితం కావచ్చు. అయినా సరే, క్షమాపణ చెప్పే దమ్ము కేజ్రీవాల్‌కి ఉందన్న వాస్తవాన్ని ఇవేవీ పక్కదారి పట్టించలేవు.

దీనితో పోలిస్తే, మనలో చాలామందికి క్షమాపణ చెప్పే బలమైన వ్యక్తిత్వం ఉండకపోవచ్చు. నావరకు అయితే నేను కచ్చితంగా క్షమాపణ చెప్పే విభాగంలో ఉండను గాక ఉండను. నేను సందర్భవశాత్తూ సారీ చెప్పి ఉండవచ్చు కానీ నిజంగా క్షమాపణ చెప్పవలసిన సందర్భంలో నేను అరుదుగా మాత్రమే ఆ పని చేసి ఉంటాను. సన్నిహితంగా ఉండే, బాగా తెలిసిన వ్యక్తులకు క్షమాపణ చెప్పడం నాకు మరీ కష్టంగా ఉంటుంది. నాకు తెలిసిన వ్యక్తులకు క్షమాపణ చెప్పాలంటే నోరు రాకపోవచ్చు. పైగా అది చాలా కష్టంగా అనిపిస్తుంది కూడా. నా విషయంలో అయితే అలా క్షమాపణ చెప్పడం జరగదు.

**ఆదిత్య హృదయం**



అయినా సరే.. సారీ చెప్పడం పరిస్థితిని పూర్తిగా మార్చివేస్తుందనే చెప్పాలి. అలా చెబితే ఎదుటి పక్షాన్ని అది నిరాయుధం చేస్తుంది, మిమ్మల్ని అత్యున్నత నైతిక శిఖరంపై కూర్చుండబెడుతుంది. మీరు సంబంధిత వ్యక్తులకు మీ వ్యాఖ్య ద్వారా కలిగించిన బాధను కాస్త తగ్గించే అవకాశాన్ని కూడా మీ క్షమాపణ కల్పిస్తుంది. మీరు నిజాయితీగా క్షమాపణ చెప్పలేదనిపించినప్పటికీ ఒకసారి క్షమాపణ అందుకున్న వ్యక్తి దాన్ని ఆమోదించకపోవడం చాలా అరుదుగా జరుగుతుంటుంది.

నిజానికి, మీ సొంతతప్పులు సృష్టించిన తీవ్ర ఇబ్బందికరమైన పరిస్థితులనుంచి బయటపడేందుకు క్షమాపణ చెప్పడం అనేది తెలివైన ఎత్తుగడ. బహుశా ఢిల్లీ ముఖ్యమంత్రి మనసులో ఇదే ఉండవచ్చు. కానీ అసలు విషయం ఏదంటే ఆయన క్షమాపణ పనిచేసింది. కేజ్రీవాల్ చెప్పిన క్షమాపణను ఆమోదించకపోవడం దయారాహిత్యం అని ప్రత్యర్థులకు తెలుసు మరి.

ఏదేమైనా ఒక స్వల్పమాత్రపు వివరణతో దీన్ని ముగించనివ్వండి. అరవింద్ కేజ్రీవాల్ కేవలం పశ్చాత్తాపం మాత్రమే వ్యక్తపరిచారు. నితిన్ గడ్కరీ కేసుకు సంబంధించి తాను సారీ అనే పదం ఉపయోగించలేదు. అయితే పశ్చాత్తాపాన్ని కూడా మనం క్షమాపణగా ఆమోదిస్తాం. అయినా, బాధాకరమైన వాస్తవాన్ని చెప్పి ఎవరినైనా బాధించిన సందర్భంలో కూడా మనం పశ్చాత్తాపం ప్రకటించినప్పటికీ క్షమాపణ చెప్పడం జరగలేదు.

ఒక స్థాయిలో ఇది వివాదాస్పద అంశమే కావచ్చు. క్షమాపణ చెప్పకుండానే కేజ్రీవాల్ తాను క్షమాపణ చెప్పినంత అభిప్రాయాన్ని కలిగించారు. మరోవైపున ప్రతి ఒక్కరూ ఆయన క్షమాపణ చెప్పారని అంగీకరించారు. అదే సమయంలో కేజ్రీవాల్ తన స్థాయిని కాస్త తగ్గించుకున్నారంటూ ఆయన పార్టీలో చాలామంది నిరాశ చెందారు. మొత్తంమీద చెప్పాలంటే, మీరేం అర్థం చేసుకున్నారన్నదే ముఖ్యం కానీ మీరేం చెప్పారు అన్నది ముఖ్యం కాదని ఈ ఉదంతం నిరూపిస్తోంది. అయితే క్షమాపణ చెప్పడం మీ ఉద్దేశం కాకపోయినట్లయితేనే అది చాలా చెడ్డ విషయం.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు
ఈ–మెయిల్ : karanthapar@itvindia.net

## మాకు తెలియదే!

కొస్త ముందుగా గుర్తిస్తే కచ్చితంగా నివారించగలిగిన వ్యాధి రొమ్ము క్యాన్సర్. కానీ గ్రామీణ భారతంలో ప్రతి ముగ్గురు మహిళలలో ఒకరు ఇంతవరకు ఈ ప్రాణాంతక వ్యాధి గురించి అసలు వినలేదట. భారత దేశంలో చాలా ఎక్కువగా కనిపించే వ్యాధి రొమ్ము క్యాన్సర్. తరువాత ఊపిరితిత్తుల క్యాన్సర్. ఈ రెండింటి తరువాత ఎక్కువగా కనిపించేది గర్భాశయ క్యాన్సర్. ఈ వ్యాధి లక్షణాలు ఏమిటో తమకు తామై పరీక్షించుకోవడం ఎలాగో కూడా 90 శాతం మంది గ్రామీణ భారత మహిళలకు అవగాహన లేదు. స్వీడన్‌లోని ఉమియా విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థి నితిన్ గంగానే (భారత సంతతికి చెందినవాడు) ఈ పరిశోధనాంశాలను వెల్లడించారు. ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించేందుకు భారత్‌లో వెంటనే జాతీయ రొమ్ము క్యాన్సర్ నిరోధక కార్యక్రమం చేపట్టవలసిన అవసరం ఉందని ఆయన చెబుతున్నారు.

# హక్కుల పరిరక్షణ చట్టాలను నీరుగార్చొద్దు!

శిక్షల రేటు తక్కువగా ఉన్నదన్న కారణంతో ఒక చట్టం దుర్వినియోగమవుతున్నదని నిర్ధారించడం సబబు కాదు. అపహరణలు, ఫోర్జరీ, మోసం, బలవంతపు వసూళ్ల కేసుల్లో శిక్షల శాతం తక్కువగా ఉంటున్నది. కనుక ఆ చట్టాలు దుర్వినియోగమవుతున్నట్లేనా? దుర్బల వర్గాల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టాలు మాత్రమే దురుపయోగమవుతున్నాయని నిర్ణయించడం సబబేనా?

అవలోకనం



ఆకార్ పటేల్

చట్టాల 'దుర్వినియోగానికి' వ్యతిరేకంగా మన సుప్రీంకోర్టు తీసుకుంటున్న చర్యలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈమధ్యే జస్టిస్ ఏకే గోయెల్, జస్టిస్ యుయు లలిత్‌ల నేతృత్వంలోని ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ(అత్యాచారాల నిరోధక) చట్టం 'అడ్డూ ఆపూ లేకుండా దుర్వినియోగం' అవుతున్నదని చెప్పి దాన్ని నిరోధించడం కోసం మార్గదర్శకాలు జారీచేసింది. వీటి ఫలితంగా...దళితులు, ఆదివాసీల హక్కుల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న చట్టం కాస్తా బలహీనపడుతుంది. తీర్పులో చాలాభాగం నిష్పాక్షిక విచారణ జరగాలని కోరడానికి నిందితులకుగల హక్కును కాపాడటానికి ఉద్దేశించిందే.

కానీ ఈ తీర్పు విచిత్రమైన తర్కం చేసింది. కొన్ని హైకోర్టుల తీర్పుల్ని, జాతీయ క్రైం రికార్డుల బ్యూరో గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటూ ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం 'దోపిడీ, అణచివేత' శాసనంగా మారిందన్న నిర్ణయానికొచ్చింది. ఇది 'బ్లాక్‌మెయిల్ చేయడానికి, వ్యక్తిగత ప్రతీకారాన్ని తీర్చుకోవడానికి' ఉపయోగపడటంతో పాటు కులతత్వాన్ని శాశ్వతీకరిస్తున్నదని భావించింది. వాటికి విరుగుడుగా అనేక మార్గదర్శకాలిచ్చింది. అందులో అన్నిటికన్నా విధ్వంసకరమైనది కుల వివక్షకు సంబంధించి వచ్చిన ఫిర్యాదు విషయంలో ఎఫ్ఐఆర్ దాఖలు చేసే ముందు 'ప్రాథమిక విచారణ'ను తప్పనిసరి చేయడం. ఈ న్యాయమూర్తులిద్దరూ పరిరక్షణ చట్టాల దుర్వినియోగంపై ఆదేశాలివ్వడం ఇది తొలిసారి కాదు. గత జూలైలో భారత శిక్షాస్మృతిలోని 498ఏ సెక్షన్ (వరకట్న వేధింపుల నిరోధక చట్టం) 'దుర్వినియోగం' కాకుండా ఆదేశాలిచ్చారు. వరకట్న వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులొచ్చినప్పుడు వాటిని పరిశీలించడానికి 'కుటుంబ సంక్షేమ సంఘాలు' ఏర్పాటు చేయాలని, ఆ తర్వాతే నిందితులను అరెస్టు చేయాలని ఆదేశించారు.

ఎలాంటి చట్టాలు దుర్వినియోగమవుతున్నాయని ఫిర్యాదులొస్తాయో ఆలోచించండి. వాటిలో–లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పని స్థలాల్లో మహిళల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టం), వరకట్న నిరోధక చట్టం (వివాహితల పరిరక్షణకోసం వచ్చిన చట్టం), కుల వివక్షనూ, అఘాయిత్యాలనూ నిరోధించే చట్టం ( దళితులు, ఆదివాసీలకు ఉద్దేశించింది) ఉన్నాయి. చిత్రమేమంటే దుర్బల వర్గాల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టాల విషయంలోనే దుర్వినియోగం ఆరోపణలు వస్తాయి. ఇంత క్రితం ప్రస్తావించిన రెండు తీర్పుల విషయంలో నాకు రెండు ప్రశ్నలున్నాయి.



ఒకటి–ఇతర చట్టాలకంటే ఇవే దుర్వినియోగానికి అనువుగా ఉన్నాయా? రెండు–ధర్మాసనం సూచించిన చర్యలు నిష్పాక్షిక విచారణకు దోహదపడేవేనా? మొదటి ప్రశ్నలోకి వద్దాం. ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టానికి సంబంధించిన తీర్పులో ధర్మాసనం ఉటంకించిన గణాంకాలు చూద్దాం. 2015 జాతీయ క్రైం రికార్డుల బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) ప్రకారం ఎస్సీ కేసుల్లో 5,347, ఎస్టీ కేసుల్లో 912 తప్పుడు కేసులని నిర్ధారణ అయింది. దళిత సంఘాలు చెబుతున్న ప్రకారం ఆధిపత్య కులాలకు చెందిన పోలీసు సిబ్బంది దళితుల ఫిర్యాదులను స్వీకరించడానికి విముఖంగా ఉంటారు. అది తప్పుడు ఫిర్యాదని అప్పటికప్పుడే తేల్చేస్తారు. 2016 నాటి ఎన్‌సీఆర్‌బీ నివేదికలోని గణాంకాలను పరిశీలిద్దాం. ఆ ఏడాది మొత్తంగా ఎస్సీలకు సంబంధించి 56,299, ఎస్టీలకు సంబంధించి 9,096 ఫిర్యాదులు రావడమో, దర్యాప్తు పెండింగ్‌లో ఉండటమో జరిగిందని ఆ నివేదిక తెలిపింది. అంటే మొత్తం కేసుల్లో 10 శాతం లేదా ప్రతి పది కేసుల్లో ఒకటి తప్పుడు కేసు అని అనుకోవచ్చు. దానర్థం పదిలో తొమ్మిది నిజమైన కేసులేనన్నమాట! దీన్ని 'అడ్డూ ఆపూ లేకుండా దుర్వినియోగం' అవుతున్నట్టు భావించడం సబబేనా?

ఈ గణాంకాలను ఇతర నేరాలతో పోల్చి చూద్దాం. కిడ్నాపింగ్ కేసుల్లో 9 శాతం, ఫోర్జరీ కేసుల్లో 12 శాతం తప్పుడువని పోలీసులు చెబుతున్నారు. అంత మాత్రాన కిడ్నాపింగ్, ఫోర్జరీల నిరోధానికి ఉద్దేశించిన చట్టాలను రద్దు చేయాలని ఎవరైనా అంటారా? 2015లో న్యాయస్థానాలు మొత్తం 15,638 కేసుల్లో తీర్పునిస్తే అందులో 11,024 కేసుల్లో నిందితులు నిర్దోషులని తీర్పులొచ్చాయని, 495 కేసుల్ని ఉపసంహరించుకున్నారని, 4,119 కేసుల్లో శిక్షలు పడ్డాయని సుప్రీంకోర్టు ధర్మాసనం ఉటంకించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పు ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం కేసుల్లో 'కేవలం' 26 శాతం కేసుల్లో మాత్రమే శిక్షపడిన సంగతిని గుర్తు చేసింది. వాటి ఆధారంగా ఆ చట్టం దుర్వినియోగమవుతున్నదని అభిప్రాయపడింది.


దర్యాప్తు, విచారణల్లో చోటు చేసుకుంటున్న జాప్యం.. బాధితులు, సాక్షుల వేధింపు.. దళితులకు, ఆదివాసీలకు న్యాయం లభించడానికి ఎదురవుతున్న వ్యవస్థాపరమైన అడ్డంకులు... ఫలితంగా తగ్గుతున్న శిక్షల రేటు గురించి కాసేపు మరిచిపోదాం. వీటిని 'దుర్వినియోగానికి' ప్రమాణంగా తీసుకోదల్చుకుంటే ఎన్‌సీఆర్‌బీ తాజా గణాంకాల ప్రకారం మోసం కేసుల్లో 20 శాతం, బలవంతపు వసూళ్లలో 19 శాతం, దహనకాండల్లో 16 శాతం మేరకు మాత్రమే శిక్షలు పడుతున్నాయి. ఈ చట్టాలు దుర్వినియోగమవుతున్నాయని ఎవరూ చెప్పినట్టు లేదు. కానీ కేవలం కొన్ని చట్టాల పనితీరుపైనే దృష్టిపెట్టి అవి మాత్రమే దుర్వినియోగమవుతున్నాయనడం సబబేనా. ఇక న్యాయబద్ధమైన విచారణ కోసం ధర్మాసనం జారీచేసిన మార్గదర్శకాలను పరిశీలిద్దాం. మన దేశంలో బాధితులు లేదా సాక్షుల పరిరక్షణకు సంబంధించిన విధానమేదీ లేదు. కనుక ఇలాంటివారు నిందితుల నుంచి వేధింపులు, బెదిరింపులు ఎదుర్కొంటారు. దీనికితోడు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుకు సిద్ధపడరు. ఇలాంటి స్థితిలో కుటుంబ సంక్షేమ సంఘాల ఏర్పాటు, ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు 'ప్రాథమిక విచారణ' ఇప్పుడున్న పలురకాల అడ్డంకులకు అదనంగా వచ్చి చేరతాయి. నిరుడు ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్ ఆదివాసీలు వంద మంది ఎదుర్కొన్న సమస్యను ఉదహరిస్తాను. కొన్ని ప్రైవేటు సంస్థలు ఏజెంట్ల ద్వారా బెదిరించి తమ భూములు కబ్జా చేయడంపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద వారు ఫిర్యాదు చేశారు. రాయ్‌గఢ్ పోలీసులు ఆ ఫిర్యాదు తీసుకుని 'ప్రాథమిక దర్యాప్తు' పేరిట జాప్యం చేసి కొన్ని వారాల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదుకు నిరాకరించారు. తప్పుడు కేసుల నుంచి రక్షణకు మన చట్టాల్లో ఇప్పటికే పలు ఏర్పాట్లున్నాయి. ఎవరికైనా హాని కలిగించే ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టిన వ్యక్తికి ఏడేళ్ల వరకూ జైలు శిక్ష విధించవచ్చు. తప్పుడు సాక్ష్యాలు, వాటిని తారుమారు చేయడం నేరపూరిత చర్యలు. వీటిని పోలీసులు, న్యాయవ్యవస్థ సమర్థవంతంగా ఎదుర్కొంటే తప్పుడు ఫిర్యాదులు ఆగిపోతాయి. దుర్బల వర్గాల కోసం పార్లమెంటు చేసిన చట్టాలను మొద్దు బార్చే మరిన్ని తీర్పులు మనకు అవసరం లేదు.

వ్యాసకర్త కాలమిస్టు, రచయిత | a a

## గ్రహం అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం వసంత ఋతువు, చైత్ర మాసం, తిథి శు.అష్టమి ఉ.7.30 వరకు, తదుపరి నవమి తె.5.13 వరకు నక్షత్రం ఆరుద్ర ప.2.01 వరకు, తదుపరి పునర్వసు వర్జ్యం రా.1.10 నుంచి 2.38 వరకు, దుర్ముహూర్తం సా.4.30 నుంచి 5.18 వరకు, అమృతఘడియలు ఉ.4.08 నుంచి 6.10 వరకు.

## నమాజ్ వేళలు



| | | |
|---|---|---|
| ఫజర్ | : | 5.04 |
| జొహర్ | : | 12.22 |
| అసర్ | : | 4.45 |
| మగ్రీబ్ | : | 6.28 |
| ఇషా | : | 7.40 |

సూర్యోదయం : 6.05
సూర్యాస్తమయం : 6.07
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

# సత్యాన్ని సమున్నతంగా ఆవిష్కరించాం

**'సాక్షి' దశాబ్ది ఉత్సవాల్లో సంస్థ చైర్‌పర్సన్ వైఎస్ భారతీరెడ్డి**




సాక్షి, హైదరాబాద్

ఉన్నత ప్రమాణాలు, అత్యున్నత ఆశయాలతో ప్రారంభమైన 'సాక్షి'దినపత్రిక సత్యాన్ని సమున్నతంగా ఆవిష్కరించిందని.. అనేక ఆటుపోట్లు ఎదురైనా విలువలకు కట్టుబడి నిలిచిందని 'సాక్షి'చైర్‌పర్సన్ వైఎస్ భారతీరెడ్డి పేర్కొన్నారు. ఎన్నో కుట్రలు, కుతంత్రాలకు ఎదురొడ్డి నిలిచిందని చెప్పారు. 'సాక్షి'దినపత్రిక పదో వార్షికోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంతోపాటు అన్ని ఎడిషన్ సెంటర్లలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భారతీరెడ్డి 'సాక్షి'పది వసంతాల లోగోను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలిపి, ప్రసంగించారు. ''23 ఎడిషన్లతో 'సాక్షి'ప్రారంభమే చరిత్ర సృష్టించింది. 30 ఏళ్ల నుంచి వేళ్లూనుకున్న పత్రికను తొలిరోజునే దీటుగా ఎదుర్కొంది. ఈ క్రమంలో ఎన్నో ఆటుపోట్లను, సవాళ్లను ఎదుర్కొంది. సీబీఐ కేసులు పెట్టారు. ఈడీ కేసులు పెట్టారు. ప్రజల అభిమానాన్ని చూరగొన్న 'సాక్షి'పై అనేక రకాల వివక్ష కొనసాగింది. మనం దేనికీ భయపడలేదు. ఎక్కడా వెనుకడుగు వేయలేదు. 2014 తరువాత కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. పత్రికకు ప్రకటనలు ఇవ్వకుండా చేశారు. పేపర్ వేయించుకోవద్దంటూ ప్రచారం చేశారు. ఆఖరికి 'సాక్షి'విలేకరులను పత్రికా సమావేశాలకు రాకుండా అడ్డుకొనేందుకు యత్నించారు. దాడులకు కూడా పాల్పడ్డారు. అయినా సంస్థ దేనికీ భయపడకుండా ముందుకు నడిచింది..''అని భారతీరెడ్డి చెప్పారు.

**ఈ జైత్రయాత్ర కొనసాగాలి: కె.రామచంద్రమూర్తి**

'సాక్షి'కి బీజం వేసినవారు గొప్ప దార్శనికులని ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి పేర్కొన్నారు. ప్రజలకు సత్యాలు చెబితే, వాస్తవాలు తెలియజేస్తే.. వారు సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. 'సాక్షి'జైత్రయాత్ర వందల ఏళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు.

**విలువలకు కట్టుబడ్డ 'సాక్షి': సజ్జల**

అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నా.. నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, విలువలకు కట్టుబడి 'సాక్షి'ముందుకు సాగుతోందని వ్యవస్థాపక ఎడిటోరియల్ డైరెక్టర్ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఈ విలువలే శ్రీరామరక్షగా నిలుస్తాయని, వచ్చే రెండు మూడేళ్లలో అత్యధిక సర్క్యులేషన్ ఉన్న తెలుగు పత్రికగా 'సాక్షి'అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ వై.ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, మార్కెటింగ్–అడ్వర్టైజింగ్ డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డి, ఆపరేషన్స్ డైరెక్టర్ పీవీకే ప్రసాద్, కార్పొరేట్ ఎఫైర్స్ డైరెక్టర్ రాణిరెడ్డి, ఎడిటర్ వర్ధెల్లి మురళి, సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్, కొమ్మినేని శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

నిజాల్ని నిర్భయంగా రాయడంలో వెనుకంజ వేయకుండా 'సాక్షి'తన ప్రయాణాన్ని కొనసాగిస్తోందని భారతీరెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ దురుద్దేశాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రోజుల్లోనూ 'సాక్షి'గట్టిగా నిలబడిందని.. ఉద్యోగులు, పాఠకుల సహకారం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. సాక్షి పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన సందేశంలోని మూడు అంశాలను ఆమె వివరించారు. ''మనం ఉన్నత ఆశయాలతో పత్రికను ప్రారంభించాం. నంబర్ వన్‌గా నిలవాలన్నది మన తొలి ఆశయం. ఈ ప్రయాణం కొంత దూరం ఉండవచ్చుగానీ కచ్చితంగా లక్ష్యాన్ని చేరుతాం. ఇక నిజాన్ని నిజంగానే చెప్పాలని, సత్యాన్ని చెప్పడంలో ఎలాంటి వక్రీకరణలు లేకుండా చెప్పడంలో 'సాక్షి'ఎప్పుడూ ముందుండాలన్నది రెండో ఆశయం. ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడాలి, ప్రజల బాణిని మాత్రమే వినిపించాలన్నది మూడో ఆశయం. ఈ లక్ష్యాలతోనే 'సాక్షి'ముందుకు సాగుతుంది..''అని పేర్కొన్నారు. మొత్తం సమాజం 'సాక్షి'ని నమ్మకానికి చిహ్నంగా భావిస్తోందని, రాబోయే వంద తరాలు కూడా 'సాక్షి'ఇలాగే నిర్భయంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు.

**నిర్భయంగా ముందుకు..**

**కన్నుల పండువగా సంబరాలు**

'సాక్షి'ప్రధాన కార్యాలయంలో, ఎడిషన్ కేంద్రాల్లో దశాబ్ది ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సాక్షి పదేళ్ల ప్రస్థానాన్ని చూపేలా ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

# గునపాలు చాలవు

- మీ అవినీతిని వెలికి తీయాలంటే పొక్లెయినర్లు కావాలి
- పట్టిసీమే కాదు అన్ని ప్రాజెక్టుల్లోనూ దోచుకుంటున్నారు
- చంద్రబాబుపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ధ్వజం
- జన్మభూమి కమిటీల ద్వారా దోచుకోవడమేనా జపాన్ తరహా పాలన?
- మీ అవినీతిపై ప్రజాకోర్టులో తేల్చుకుంటాం
- రాష్ట్రంలో రూలింగ్ జరుగుతోందా? ట్రేడింగ్ జరుగుతోందా?
- ప్రజల సొమ్ము పప్పు బెల్లాల్లా దోచుకుంటున్నారు..
- టీడీపీ అంటే తెలుగు డ్రామా పార్టీ

**సాక్షి, అమరావతి:** 'పది టైర్ల లారీ మట్టి తవ్వి తీయడానికి రూ.4 లక్షలు ఖర్చయిందట! మట్టి తవ్వి తీయడానికే రూ.67 కోట్లు ఖర్చు చేశారు. రాష్ట్రంలో అవినీతికి పరాకాష్ట పట్టిసీమ ఎత్తిపోతల పథకం. అంతేకాదు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ అవినీతి జరిగింది. ఈ అవినీతిని పెకిలించడానికి గునపాలు సరిపోవు, భారీ పొక్లెయినర్లు, బుల్డోజర్లు కావాల్సిందే'' అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తేల్చి చెప్పారు. ఆయన శనివారం బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో కిందిస్థాయి కార్యకర్త వరకూ అవినీతిని తీసుకెళ్లారని ఆరోపించారు. పట్టిసీమ అవినీతి గురించి ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారంటూ కొందరంటున్నారని, ఈ విషయాలన్నీ పీఏసీ సమావేశాల ద్వారా ఇటీవలే వెలుగులోకి వచ్చాయని వీర్రాజు గుర్తుచేశారు. పట్టిసీమ తరహాలో రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల్లోనూ అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా పేదలు లబ్ధి పొందాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చుకోవాల్సి వస్తోందన్నారు. చంద్రబాబు చెబుతున్న జపాన్ తరహా ఉద్యమం ఇదేనా అని ప్రశ్నించారు. టీడీపీ అంటే తెలుగు డ్రామా పార్టీ అని విమర్శించారు. టీడీపీ నేతలు రకరకాల డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. సోము వీర్రాజు ఇంకా ఏం అన్నారంటే... ''ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి. సీఎం కన్నా ఎక్కువ అధికారం ఉన్న వ్యక్తులు ఎమ్మెల్యేలు. వాళ్ల అవినీతిని కంట్రోలు చేసే పరిస్థితి లేదు. అసలు ఈ రాష్ట్రంలో రూలింగ్ జరుగుతోందా? ట్రేడింగ్ జరుగుతోందా? మరుగుదొడ్ల నిర్మాణానికి కేటాయించిన నిధులను సైతం స్థానిక టీడీపీ నేతలు నాకేస్తున్నారు. నీరు–చెట్టు పథకానికి రూ.4,000 కోట్లు ఖర్చు పెట్టారు. అందులో మట్టి అమ్ముకొని రూ.10,000 కోట్లు కొట్టేశారు. నీరు–చెట్టు పథకం కింద ఖర్చు పెట్టిన రూ.4,000 కోట్లతో పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే నిర్మించవచ్చు.

**నిధులు ఎత్తిపోయడమే!**

వర్మి కంపోస్టు పిట్‌లు కట్టామని తుని నియోజకవర్గంలో రూ.3 కోట్లు స్వాహా చేశారు. ప్రతి ఇసుక లారీ నుంచి రూ.2 వేల చొప్పున వసూలు చేస్తున్నారు. ప్రతిరోజూ రూ.వందల కోట్లు దండుకుంటున్నారు. పోలవరం ప్రాజెక్టు భూసేకరణ, పునరావాస చెల్లింపుల్లో ఒక్కొక్క ఊరిలో రూ.30 కోట్ల దాకా నిధులు పక్కదారి పట్టాయి. చింతలపూడి, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాల్లో అంచనాలను విపరీతంగా పెంచేశారు. ఎత్తిపోతల పథకం అంటే నిధులను ఎత్తేయడమే అన్నట్టుగా మారింది.

**ప్రతి దాంట్లోనూ పొంతన లేని లెక్కలే**


హుద్‌హుద్ తుఫాన్ వల్ల రూ.25 వేల కోట్లు నష్టం జరిగిందని ముఖ్యమంత్రికేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి నిధులు కోరారు. ఆంధ్రా యూనివర్సిటీలో అద్దాలు పగిలితే రూ.250 కోట్లు నష్టం అని చూపారు. ప్రధానమంత్రి రూ.1,000 కోట్లు ఇస్తామంటే రూ.700 కోట్లు ఖర్చుచేసి యుటిలైజేషన్ సరిఫికెట్లు(యూసీలు) ఇచ్చారు. రూ.25 వేలు కోట్లు అడగడం ఏంటి? రూ.700 కోట్లు సరిపోవడం ఏంటి? రాష్ట్రంలో ప్రతి దాంట్లోనూ ఇలాంటి పొంతన లేని లెక్కలే. తాత్కాలిక సచివాలయం నిర్మాణానికి చదరపు అడుగుకి రూ.9 వేలో, రూ.10 వేలో లెక్క కూడా లేదు. తెలంగాణ సీఎం కేసీఆర్ అక్కడి సచివాలయానికి రూ.150 కోట్లు అంటే, ఇక్కడ ఏపీలో రూ.900 కోట్లు అని ప్రభుత్వ పెద్దలు అంటున్నారు. ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలి. రాష్ట్రంలో ప్రజల సొమ్మును పప్పులు బెల్లాలుగా పంచుకు తింటున్నారు. ఏదైనా అడిగితే ఎదురు దాడి చేస్తున్నారు.

**సంపూర్ణ విప్లవం రావాలి**

రాష్ట్రంలో అవినీతిని రూపుమాపడానికి సంపూర్ణ విప్లవం రావాలి. ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతున్న వారికి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి కనిపించడం లేదా? కేంద్రం రూ.16 వేల కోట్ల ప్యాకేజీ ఇస్తుంది. మరి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతికి ఎవరు సమాధానం చెబుతారు? పాఠశాలల్లో దాతలు మరుగుదొడ్లు నిర్మిస్తే.. తామే నిర్మించామంటూ జన్మభూమి కమిటీలు బిల్లులు చేసుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్తాం, ప్రజాకోర్టులోనే తేల్చుకుంటాం.

**అబద్ధాల ప్రచారానికే అసెంబ్లీ**

''ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలను ప్రచారం చేసుకోవడానికే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలను ఉపయోగించుకుంటున్నారు. రాష్ట్రంలో జరుగుతోంది అబద్ధాలు, అవినీతి పాలనే. అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి గంటలు గంటలు అబద్ధాలు చెప్పేస్తున్నారు. జనం సొమ్ముతో నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో వారి సమస్యలపై చర్చ జరగడం లేదు. కేవలం అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే అసెంబ్లీ, కౌన్సిల్‌ను వాడుకుంటున్నారు'' అని సోము వీర్రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.




**119వ రోజు**

24–03–2018, శనివారం
నరసరావుపేట, గుంటూరు జిల్లా

## ఇలాంటి పరిస్థితి ఏ రైతన్నకూ రాకూడదు

ఈ రోజు పాదయాత్ర సాగిన చిలకలూరిపేట, నరసరావుపేట నియోజకవర్గాల్లో అడుగడుగునా అధికార పార్టీ నాయకుల అరాచకాలు, అవినీతి గురించి ప్రజలు ఆందోళన వెలిబుచ్చారు. టీడీపీ నాయకుల దౌర్జన్యాలకు, రాక్షసత్వానికీ ఎదురొడ్డి, అలుపెరుగని పోరాటం చేస్తున్న ఒక మహిళా సర్పంచ్ కథ నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. గంగన్నపాలెం సర్పంచ్ మన్నవ నళినమ్మ నాతో మాట్లాడుతూ 'అన్నా.. పంచాయతీలో పూర్తి మెజారిటీ వైఎస్సార్ సీపీదే. అయినా ఏం ప్రయోజనం.. మమ్మల్ని డమ్మీలను చేశారు. పూర్తి పెత్తనం జన్మభూమి కమిటీలది.. టీడీపీ నాయకులదే. ప్రజల కోసం ఒక చిన్న పని కూడా చేయనీయడం లేదు. దాదాపు 70 మందికి పింఛన్లు తీసేయించారు. నాలుగు సార్లు నా చెక్ పవర్ రద్దు చేయించారు. మేము కౌలుకు చేసుకుంటున్న పంట పొలాలను ధ్వంసం చేశారు. ఏ అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టకుండా అడ్డుపడ్డారు. ఇదంతా సహించలేక తొమ్మిదిసార్లు కోర్టుకెళ్లాం.. విజయం సాధించాం. అయినా కూడా కోర్టు ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తూ దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారు. మమ్మల్ని రాజకీయంగా, వ్యక్తిగతంగా దెబ్బతీయడం కోసం పంచాయతీ ప్రజలందరినీ బలిచేస్తున్నారు. పోరాడి పోరాడి అలసిపోతున్నామన్నా' అని చెప్పింది. ఇదీ.. మన రాష్ట్రంలోని పంచాయతీరాజ్ వ్యవస్థ దయనీయ స్థితి. ఇదీ.. మహిళా సాధికారత గురించి ఊదరగొట్టే మన పాలకులు ఒక మహిళా సర్పంచ్‌కి ఇస్తున్న విలువ, గౌరవం. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికయిన ఒక మహిళా ప్రజాప్రతినిధిని రాజకీయంగా ఎదుర్కోలేక.. అధికారబలంతో గ్రామం మొత్తంపై కక్ష సాధించడం ఈ టీడీపీ నాయకుల అరాచకాలకు పరాకాష్ట.

ఈ రోజు ఉదయం పాదయాత్ర సాగిన చిలకలూరిపేట నియోజకవర్గంలో ఓ అన్నదాత ఆత్మహత్య మనసును కలచివేసింది. ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతన్న శివసూర్యనారాయణకు సేద్యం అంటే ప్రాణం. కానీ ఈ నాలుగేళ్లుగా ఆయన కష్టం ఆవిరై నష్టమే మిగులుతోంది. ప్రకృతి కన్నెర్ర ఓ వైపు, పాలకుల కర్కశత్వం మరోవైపు యమపాశాలై ఉసురు తీశాయి. ఆ అన్న ఓ కౌలు రైతట. గత నాలుగేళ్లుగా వ్యవసాయ నష్టాలను ఓర్చుకుంటూ సేద్యం సాగిస్తూ, మరోవైపు.. గడ్డనపడేందుకు అప్పు చేసి రెండు లక్షల రూపాయలతో గొర్రెలు కొని ప్రత్యామ్నాయ ఆదాయంపై ఆశపడ్డాడు. కానీ ఇక్కడా దురదృష్టం వెంటాడింది. వ్యాధులతో అవన్నీ చనిపోయి నష్టపోయాడు. ఎదురుచూసిన ప్రభుత్వ సాయం ఎండమావైంది. 15 ఎకరాల భూమిలో పోయినయేడు మిర్చి పండిస్తే.. గిట్టుబాటు ధరలేక మళ్లీ నష్టపోయాడు. ఈ సంవత్సరం పదెకరాల పత్తికి గులాబీరంగు తెగులొచ్చి పంటంతా పోయింది. బ్యాంకులో తీసుకున్న రూ.రెండు లక్షల రుణం మాఫీ కాక, వడ్డీలకు వడ్డీలు పెరిగిపోయి, బయట తెచ్చిన అప్పులు గుదిబండగా మారి, చేయూత కరువై, బతుకు బరువై.. తాను ప్రాణంగా ప్రేమించే పొలంలోనే పురుగుల మందు తాగి చనిపోయాడని తెలిసి మనసంతా కలచివేసినట్టయింది. ఇలాంటి పరిస్థితి ఏ రైతన్నకూ రాకూడదు. వ్యవసాయాన్ని కచ్చితంగా లాభసాటిగా మార్చితీరాలి. గిట్టుబాటు ధరలేకాదు.. అన్ని రకాలుగా రైతన్నల బాగుకోసం కృషిచేయాలన్న నా సంకల్పం మరింత బలపడింది.

**ఈ రోజు ఉదయం కోణంకి పల్లవి అనే సోదరి తన ముగ్గురు ఆడబిడ్డలను తీసుకుని వచ్చి నన్ను కలిసింది. పార్టీ రంగులతో కుట్టిన ఆ పిల్లల బట్టలపై నాన్నగారు అమలు చేసిన సంక్షేమ పథకాలు, నేను ప్రకటించిన నవరత్నాలు మెరుస్తూ కనిపించాయి. ఆ ముగ్గురు పిల్లల్ని చూస్తే ముచ్చటేసింది. వారిలో నాగవర్ధిని అనే చిన్నారికి నాన్నగారి ఆరోగ్యశ్రీ పథకం చేయూతతో ఉచితంగా ఆపరేషన్ జరిగిందట. నాన్నగారిలా మీరూ గొప్పగా ప్రజలకు సేవ చేస్తారన్న గట్టి నమ్మకం మాకుందన్నా.. అని ఆ చెల్లెమ్మ చెబుతుంటే.. ఇలాంటి ప్రజా విశ్వాసమే కదా నన్ను నడిపిస్తోందనిపించింది.**

ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. '73వ రాజ్యాంగ సవరణను తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేస్తుంది.. 11వ షెడ్యూల్‌లోని పంచాయతీరాజ్‌కు చెందిన 29 అంశాలను స్థానిక సంస్థలకు ఆచరణాత్మకంగా బదిలీచేస్తుంది' అని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చారు కదా.. అందుకు భిన్నంగా రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నీరుగార్చడం నిజం కాదా? మీరు సృష్టించిన జన్మభూమి కమిటీలు రాజ్యాంగేతర శక్తులై రాక్షసమూకల్లా ప్రజా వ్యవస్థలపై పడి పీడించుకు తినడం వాస్తవం కాదా?

వై.ఎస్. జగన్.

ప్రజా సంకల్ప యాత్ర — మరిన్ని చిత్రాలు టాబ్లాయిడ్‌లో

## ఎంసెట్‌కు దరఖాస్తులు 2 లక్షలకుపైగానే

**ఈ నెల 29తో ముగియనున్న గడువు**

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఎంసెట్‌కు శనివారం నాటికి రెండు లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. ఇంజనీరింగ్ కోర్సులకు 1,41,408 దరఖాస్తులు అందాయి. అగ్రికల్చర్, తదితర కోర్సులకు 58,680 దరఖాస్తులు వచ్చాయి. ఇక రెండింటికీ కలిపి 800 మంది దరఖాస్తు చేసుకున్నారని అధికార వర్గాలు వివరించాయి. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 29 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ తర్వాత దరఖాస్తు చేసుకోవాలంటే నిర్దేశిత అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

**ధ్రువపత్రాల పరిశీలన ఆన్‌లైన్లోనే**

కాగా, ఈసారి దేశంలో తొలిసారిగా రాష్ట్రంలో ధ్రువపత్రాల పరిశీలనను ఆన్‌లైన్లో నిర్వహించేలా ఎంసెట్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వివిధ ధ్రువపత్రాలను జారీ చేసే సంస్థల నుంచి సమీకరించి వాటిని తమ వెబ్‌సైట్ ద్వారా పరిశీలనకు వీలుగా అనుసంధానం చేస్తున్నట్లు ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ సీహెచ్.సాయిబాబు తెలిపారు.

## ఆర్‌యూ పీజీ సెట్ నోటిఫికేషన్ విడుదల

**కర్నూలు (గాయత్రీ ఎస్టేట్):** రాయలసీమ విశ్వవిద్యాలయంలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న ఆర్‌యూ పీజీ సెట్–2018 నోటిఫికేషన్‌ను వర్సిటీ వైస్ చాన్సలర్ వై.నరసింహులు శనివారం విడుదల చేశారు. ఆర్‌యూతో పాటు, అనుబంధ కళాశాలల్లో పీజీ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆర్‌యూ పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య వి.విజయకుమార్ వెల్లడించారు. ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.1000 అపరాధ రుసుముతో మే 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.600, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.400 ప్రవేశ రుసుం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## ఘనంగా వెటర్నరీ వర్సిటీ స్నాతకోత్సవం

**28 మందికి బంగారు పతకాలు**

**యూనివర్సిటీ క్యాంపస్ (తిరుపతి):** తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో శనివారం ఏడో స్నాతకోత్సవం నిర్వహించారు. కర్ణాటక వెటర్నరీ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ శ్రీనివాసగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోపన్యాసం చేశారు. రైతుల జీవితంలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తోందని, పశువుల ఉత్పత్తితో పాటు ఉత్పాదకత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గవర్నర్ నరసింహన్ హాజరుకాకపోవడంతో వెటర్నరీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ హరిబాబు చాన్సలర్ హోదాలో డిగ్రీలు ప్రదానం చేశారు. 306 మందికి వివిధ రకాల కోర్సులకు సంబంధించిన డిగ్రీలు ప్రదానం చేశారు. 28 మందికి బంగారు, ఒకరికి రజత పతకంతో పాటు.. మరొకరికి నగదు బహుమతి అందజేశారు. పరిశోధన రంగాల్లో యూనివర్సిటీ సాధించిన ప్రగతిని వీసీ హరిబాబు వివరించారు. తిరుపతి వెటర్నరీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.సుజాతకు ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు, ప్రొద్దుటూరు వెటర్నరీ కళాశాల యానిమల్ న్యూట్రిషియన్ విభాగ ప్రొఫెసర్ వై.రమణారెడ్డికి ఉత్తమ వెటర్నరీ సైంటిస్ట్ అవార్డును అందజేశారు. రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, వెటర్నరీ డీన్ చంద్రశేఖర్ రావు, డెయిరీ డీన్ పద్మనాభరెడ్డి, పిషరీ డీన్ రమణ పాల్గొన్నారు.




ఉత్తమ వెటర్నరీ సైంటిస్ట్ అవార్డు అందుకుంటున్న ప్రొఫెసర్ వై.రమణారెడ్డి

### గర్జించిన వెటర్నరీ విద్యార్థులు

**స్నాతకోత్సవాన్ని అడ్డుకునే యత్నం**

రాష్ట్రంలోని 1207 గ్రామీణ పశువైద్య కేంద్రాలను పశువైద్య కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ వెటర్నరీ విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు శనివారం 24వ రోజుకు చేరాయి. వారు శనివారం తిరుపతిలోని వెటర్నరీ యూనివర్సిటీ క్యాంపస్‌లో జరుగుతున్న స్నాతకోత్సవాన్ని అడ్డుకునే యత్నం చేశారు. వర్సిటీ ప్రధాన ద్వారానికి అడ్డంగా కూర్చుని ఎవరినీ లోపలికి వెళ్లనివ్వలేదు. కొందరు విద్యార్థులు ఆర్చ్ ఎక్కి నిరసన తెలిపారు. తాము 24 రోజులుగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు నచ్చజెప్పడంతో స్నాతకోత్సవానికి అనుమతించారు. ఆందోళనలో భాగంగా శనివారం ఎండలో నుంచుని రిలే నిరాహార దీక్ష చేసిన వెటర్నరీ విద్యార్థులు పవన్, మురళీ సొమ్మసిల్లడంతో వారిని క్యాంపస్‌లోని హెల్త్‌సెంటర్‌కు తరలించి వైద్యం అందించారు.

## నిధులు ఎందుకు తీసుకోవడం లేదు?

**రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్సీ మాధవ్**

**సాక్షి, అమరావతి:** కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ కింద ఈఏపీ నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదో చెప్పాలని బీజేపీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ప్రశ్నించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. విభజన చట్టంలో పేర్కొనని వాటికి కూడా నిధులు ఇస్తుంటే కేంద్రంపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అమిత్ షా లేఖ రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని, రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి కావాల్సిన నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, ఇచ్చిన నిధుల్లో 8 శాతం మాత్రమే ఖర్చు చేశారని, మిగిలిన నిధులు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన నిధులకు సంబంధించి వినియోగ పత్రాలు జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీకి ఇచ్చారు కానీ కేంద్రానికి ఇవ్వలేదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కంటే రాష్ట్రానికి 107 శాతం అధికంగా నిధులు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాజ్యసభ సభ్యులు ప్రతి ఒక్కరికీ పీఎంవోలోకి వెళ్లే అధికారం ఉందన్నారు.

● తెలంగాణ


## 'అసైన్డ్' చట్ట సవరణ!

**తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, పేదల అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ**

**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ శనివారం ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. ఇందులో అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లు, రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో తెలుగును తప్పనిసరి చేసే బిల్లు, డీజీపీ ఎంపిక, నియామకం బిల్లు, న్యాయవాదుల సంక్షేమ నిధి చట్ట సవరణ బిల్లు, న్యాయవాదుల గుమస్తాల సంక్షేమ నిధి సవరణ బిల్లు, మెడికల్ ప్రాక్టిషనర్ల రిజిస్ట్రేషన్ల చట్ట సవరణ బిల్లు ఉన్నాయి. దళితులు, గిరిజనులు, పేదలు కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అసైన్డ్ భూములు(మార్పిడి నిషేధం) చట్ట సవరణ బిల్లును తెలంగాణ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ శాసనసభలో ప్రవేశపెట్టారు. కేవలం ఎస్సీ, ఎస్టీ, పేదలు కొనుగోలు చేసిన 2.5 ఎకరాల వరకు ఆరుతడి, 5 ఎకరాల వరకు మెట్ట భూములను మాత్రమే క్రమబద్ధీకరించేందుకు ఈ బిల్లును తెచ్చామని తెలిపారు. ధనికులు కొనుగోలు చేసిన అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించమని, హెచ్‌ఎండీఏ పరిధిలోని అసైన్డ్ భూములను సైతం క్రమబద్ధీకరించబోమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 20,13,863 ఎకరాల అసైన్డ్ భూములుంటే అందులో 2,41,126 ఎకరాలు వివాదాల్లో ఉన్నాయన్నారు. వీటిని పరిష్కరించడం కోసమే ఈ బిల్లును తెచ్చామన్నారు.

## జాతీయ పార్టీలకు రోగాలు వచ్చేశాయి

**కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు**



**విజయనగరం రూరల్:** జాతీయ పార్టీలకు రోగాలు వచ్చేశాయని కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతి రాజు విమర్శించారు. కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి మొదటిసారిగా జిల్లాకు శనివారం వచ్చిన ఆయనకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం అశోక్ బంగ్లాలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రానికి పలుమార్లు రాష్ట్ర సమస్యలు వివరించినా స్పందన లేదని, బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపు లేకపోవడం, పునర్విభజన చట్టంలోని హామీల అమలుకు కేంద్రం చేతులెత్తేయడంతోనే ఎన్డీయే నుంచి బయటకు వచ్చేశామన్నారు. ప్రత్యేక హోదా అడిగితే కేంద్ర ప్రభుత్వ పెద్దలు వ్యంగ్యంగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్డీయే నుంచి టీడీపీ రాజకీయ కారణాలతో బయటకు వెళ్లిందన్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టానికి మినహాయింపులొద్దు


**సుప్రీం తీర్పుపై అప్పీల్‌కు వెళ్లాలని కేంద్రానికి సీపీఐ సూచన**

**సాక్షి, అమరావతి:** దేశంలో ముస్లింలు, దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్న నేపథ్యంలో 1989– షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తరగతుల (అత్యాచార నిరోధక) చట్టానికి మినహాయింపులు ఇవ్వొద్దని సీపీఐ జాతీయ సమితి కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ చట్టం కింద నమోదైన నిందితులను కాపాడేలా సుప్రీంకోర్టు తాజా నిర్ణయం ఉందని సీపీఐ శనివారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని అడ్డం పెట్టుకుని కొన్ని వర్గాలు ప్రత్యేకించి అధికారంలో ఉన్న పార్టీలు, వ్యక్తులు మరింత రెచ్చిపోయి పేదలపై మరిన్ని దాడులు చేసే ప్రమాదం ఉందని అభిప్రాయపడింది. సుప్రీం తీర్పుపై తిరిగి అప్పీల్‌కు వెళ్లాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి సీపీఐ విజ్ఞప్తి చేసింది.

## ఎంబీబీఎస్ ఫలితాల విడుదల

**విజయవాడ(హెల్త్ యూనివర్సిటీ):** డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ గత నెలలో నిర్వహించిన ఎంబీబీఎస్ ఫైనలియర్ పార్టు–2 పరీక్షల ఫలితాలను శనివారం విడుదల చేసింది. మార్కుల రీటోటలింగ్ కోసం ఏప్రిల్ 7 లోగా దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మేజర్ ఎంవీ భీమేశ్వర్ తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ నెల 28 నుంచి ఇంటర్న్‌షిప్ ప్రారంభమతుందని పేర్కొన్నారు. ఫలితాలు యూనివర్సిటీ ( http:// ntruhs. ap. nic. in) వెబ్‌సైట్‌లో పొందవచ్చు.

## వైఎస్సార్ జిల్లా వాసికి జాతీయస్థాయి నామినేటెడ్ పదవి



**రాజంపేట టౌన్:** వైఎస్సార్ జిల్లా రాజంపేట మండలం వైబీఎస్‌పల్లెకు చెందిన ఏబీవీపీ జిల్లా అధ్యక్షుడు పోతుగుంట రమేష్‌నాయుడుకు జాతీయ స్థాయిలో నామినేటెడ్ పదవి లభించింది. కేంద్ర మానవవనరుల శాఖలోని 'మానిటరింగ్ కమిటీ ఫర్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ డిసేబుల్డ్'లో సభ్యునిగా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసినట్టు రమేష్‌నాయుడు శనివారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వికలాంగుల అభ్యున్నతికి వీలుగా విద్య అందించేందుకు అనుసరించాల్సిన విధానంపై కేంద్రానికి సూచనలు చేయడం ఈ కమిటీ ముఖ్య బాధ్యత అన్నారు. రమేష్‌నాయుడుకు జాతీయ స్థాయిలో నామినేటెడ్ పదవి రావడం పట్ల ఏబీవీపీ సీనియర్ నాయకులు డాక్టర్ టి.పెంచలయ్య, పి.సురేష్, వై.నరసింహారెడ్డి, అందిరాజు గుణవర్మ, ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక హోదాపై విశాఖ జెడ్పీలో తీర్మానం

**సాక్షి, విశాఖపట్నం:** రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ఇచ్చి తీరాలంటూ విశాఖ జెడ్పీ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హోదా హామీని నిలబెట్టుకోవాలంటూ కేంద్రాన్ని కోరింది. చైర్‌పర్సన్ లాలం భవాని అధ్యక్షతన శనివారం జరిగిన ఈ సమావేశంలో ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్‌తోపాటు విభజన హామీలు అమలు చేయాలని తీర్మానించారు.

ప్రజాసంకల్ప యాత్ర
119 రోజు

ఇప్పటి వరకు నడిచిన దూరం
**1,586.2**
కిలో మీటర్లు

119వ రోజు నడిచిన దూరం } **14** కిలో మీటర్లు

**ప్రారంభం:** ఉ. 7.30 గంటలకు కావూరు శివారు
**ముగింపు:** సా. 6.30 గంటలకు నరసరావుపేట

**ముఖ్యాంశాలు**
- కావూరు శివారు, కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెం, ఇర్లపాడు క్రాస్, అమీన్‌సాహెబ్ పాలెం, బసికాపురం, కేసానుపల్లిలో ప్రజలతో మమేకం.
- నరసరావుపేటలో బహిరంగ సభ.

**నేటి పాదయాత్ర షెడ్యూల్**
**ప్రారంభం: ఉ. 7 గంటలకు నరసరావుపేట**

**ముఖ్యాంశాలు**
- నరసరావుపేటలోని బర్మాపేట, బీసీకాలనీ, నరసరావుపేట రూరల్ మండలం ఇసప్పాలెం, ములకలూరు, సత్తెనపల్లి నియోజకవర్గంలోని గోళ్లపాడు, ముప్పాళ్లలో జనంతో మమేకం.
- ములకలూరులో జెండా ఆవిష్కరణ


నరసరావుపేట కూడలిలో నిర్వహించిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న జగన్
గుంటూరు జిల్లా నరసరావుపేట బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం


ఇర్లపాడు క్రాస్ వద్ద వడ్డెరల సమ్మెటతో జగన్


చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న జననేత

# హోదాను తాకట్టు పెట్టండని ప్రజలు చెప్పారా?

**మన రాష్ట్రంలో వ్యాపారం చేసే వారు జీఎస్టీతోపాటు అదనంగా టీఎస్టీ చెల్లించాల్సి వస్తోంది. టీఎస్టీ అంటే తెలుగుదేశం సర్వీస్ టాక్స్. జన్మభూమి కమిటీల నుంచి ప్రాజెక్టుల దాకా ఏది జరగాలన్నా కూడా టీఎస్టీ కడితే తప్ప ముందడుగు వేయలేని పరిస్థితి.**

- ఆత్మగౌరవాన్ని అమ్మేయండని చెప్పిందెవరు బాబూ?
- నరసరావుపేట సభలో నిప్పులు చెరిగిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్
- హోదా వద్దని చెప్పి, అడ్డగోలుగా ప్యాకేజీ తెచ్చుకుంటారా?
- తప్పుడు పనులన్నీ జనామోదంతోనే చేశారా?
- ఎన్నెన్నో తప్పులు చేసిన మిమ్మల్ని ప్రశ్నించకూడదా?
- మీ బాగోతాలు బట్టబయలు చేస్తే నింగి కదులుతుందా?
- రాష్ట్ర ప్రజలు జీఎస్టీతో పాటు టీఎస్టీ కట్టాల్సివస్తోంది..
- ఇలాంటి నాయకుడిని నమ్మకండి..
- పేదల తలరాత మార్చాలన్నదే నా లక్ష్యం

**ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి:** 'అయ్యా.. చంద్రబాబూ.. ప్రత్యేక హోదాను ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెట్టమని ఏ ప్రజలు చెప్పారు? హోదాకు బదులు ప్యాకేజీ తీసుకోండని మీకు ప్రజలు చెప్పారా? తమ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో అమ్మేయండని వారు చెప్పారా? అవినీతి సొమ్ముతో అడ్డగోలుగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొనమని, ఆడియో వీడియో టేపులతో దొరికిపొమ్మని ప్రజలే చెప్పారా? ఇన్ని తప్పుడు పనులు చేసిన మిమ్మల్ని ప్రశ్నిస్తే రాష్ట్రమే బలహీనపడుతుందంటారా?' అని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా 119వ రోజు శనివారం గుంటూరు జిల్లా నరసరావుపేట బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో చోటుచేసుకున్న అవినీతిని తూర్పారబట్టారు. అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు సాగిస్తున్న నాటకాలను ఆయన ప్రజలకు పూసగుచ్చినట్టు వివరించారు. చేయాల్సిందంతా చేసి ప్రజల కోసమే చేశానని చెప్పడం దారుణం అన్నారు. ఈ సభలో జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..

## నాలుగేళ్లుగా వరి పంటకు దూరం..

''నరసరావుపేట నియోజకవర్గంలో అడుగు పెడుతూనే కష్టాలకు రకరకాల పేర్లు వినబడుతున్నాయి. రైతన్నలు నాదగ్గరకు వచ్చి 'అన్నా.. మా ప్రాంతంలోని నాగార్జునసాగర్ కుడి కాలువ కింద 11 లక్షల ఎకరాల ఆయకట్టుకు 140 టీఎంసీల నికర జలాలున్నాయి. అయినా మా ఖర్మ. నాలుగేళ్లుగా వరి వేసుకునే పరిస్థితి లేదు. నాగార్జున సాగర్ పూర్తి నిల్వ సామర్థ్యం 310 టీఎంసీలు అయితే, 2017 నవంబరు1న సాగర్‌లో 274 టీఎంసీల నీరు (576 అడుగులు) ఉన్నప్పటికీ కుడికాలువ కింద వరి పంట వేసుకునేందుకు నీళ్లు ఇవ్వడం లేదు' అని బాధపడ్డారు. ఇప్పుడు ఆ దివంగత నేత, ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డి గారి పాలనను ప్రతి రైతు గుర్తు చేసుకుంటున్నాడు. నాన్నగారి పాలనలో సాగర్‌లో 524 అడుగులు ఉన్నప్పుడు కూడా కుడి కాలువకు నీరందించారని రైతులు కొనియాడుతున్నారు. పక్కనే తెలంగాణలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ పోతుంది. నాలుగేళ్లుగా ఆ కాలువ కింద అక్కడి రైతులు వరి పండిస్తున్నారు. అక్కడ కేసీఆర్ నీళ్లు పారిస్తుంటే, ఇక్కడ చంద్రబాబు ఎందుకు నీరు పారించలేకపోతున్నారన్నా.. అని రైతులు అడుగుతున్నారు. చంద్రబాబు.. అడ్డగోలుగా అవినీతితో సంపాదించిన సొమ్ముతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ ఆడియోటేపులు, వీడియోటేపులతో అడ్డంగా దొరికిపోయారు. ఆటేపులు, ఆఫోరెన్సిక్ రిపోర్టులు అన్నీ కేసీఆర్ దగ్గర ఉండటంతో చంద్రబాబు గారు పూర్తిగా ఇరుక్కుపోయి.. కేసీఆర్ గారిని అడిగే దమ్ము, ధైర్యం లేని పరిస్థితుల్లో ఉన్నారు. దీంతో మనకు నీరు రాక మాగాణి భూముల్లో మెట్ట పంటలు వేసుకునే పరిస్థితి. కందులు, మినుములు, మొక్క జొన్న, పత్తి, మిర్చి, సుబాబుల్, జామాయిల్ వంటి పంటలు పండిస్తున్నారు. పత్తి, మిర్చి లాంటి పంటలకు తెగుళ్లు రావడంతో ఉత్పత్తి తగ్గిపోయి అరకొరగా దిగుబడులు వచ్చాయి.

**ఈ (నరసరావుపేట) నియోజకవర్గంలో అయితే జీఎస్టీ, టీఎస్టీ కాకుండా కేఎస్టీ అని ఇంకో టాక్స్ కూడా ఉంది. రైల్వే కాంట్రాక్టర్ల దగ్గర నుంచి రైతుల భూములు కొట్టేసేదాకా.. అన్నీ టాక్స్‌లే. విద్యుత్ కాంట్రాక్టర్లు, కోటప్పకొండ కాంట్రాక్టర్లు.. ఇలా అందరు కాంట్రాక్టర్లు కమీషన్‌లు ఇవ్వందే పనులు జరగని పరిస్థితి. అపార్టుమెంట్లు కట్టాలన్నా కేఎస్టీ కట్టాల్సిందే. మద్యం షాపుల నుంచి ఆటోలు, తోపుడుబండ్ల వరకు.. కొత్త సినిమా రిలీజ్ అయినా కేఎస్టీ కట్టాల్సిన పరిస్థితి.**

## పంట అమ్ముకోవాలంటే కూడా లంచం ఇవ్వాలా?

నాలుగేళ్లుగా రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఇవాళ పత్తి పరిస్థితి చూస్తే క్వింటాల్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు రూ. 5,200లైతే కనీస మద్దతు ధర రూ.4,380 కూడా దక్కడం లేదు. ఈ జిల్లా మంత్రులు రైతన్నలకు కనీసం రూ.3 వేలు కూడా ఇవ్వకుండా కొనుగోలు చేయించిన పరిస్థితిని మనమంతా చూశాం. మిర్చి ఉత్పత్తి ఖర్చు దాదాపు రూ.7 వేల నుంచి రూ.8 వేలవుతుంది. మిర్చి యార్డులో క్వింటా రూ.2,500కు కూడా అమ్ముకోలేని పరిస్థితి. రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిగా నేనొచ్చి నిరాహార దీక్షలు చేస్తే తప్ప ఈ ప్రభుత్వం నిద్రలో నుంచి మేలుకోలేదు. మినుములు ఉత్పత్తికయ్యే ఖర్చు రూ.5,600. కనీస మద్దతు ధర రూ.5,400. రైతన్న మార్కెట్‌కు తీసుకుపోతే రూ.4 వేలు కూడా రాని పరిస్థితి. పెసలు కనీస మద్దతు ధర రూ.5,575 అయితే రూ.4 వేలు కూడా దక్కని పరిస్థితుల్లో రైతన్న ఉన్నాడు. మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ.1,425 అయితే, మార్కెట్‌కు పోతే రూ.1,150 కూడా దక్కని పరిస్థితి. శనగ కనీస మద్దతు ధర రూ.4,400 అయతే, రైతన్నకు రూ.3 వేలు కూడా రాని పరిస్థితి. కంది కనీస మద్దతు ధర రూ.5,450 అయితే రైతన్నకు రూ.4 వేలు కూడా రాని పరిస్థితి. వరికి కనీస మద్దతు ధర రూ.1,550 అయితే రూ.1,400కు కూడా అమ్ముకోలేని పరిస్థితుల్లో రైతులు ఉన్నారు. ఇలా ఏ పంట తీసుకున్నా రైతన్నకు గిట్టుబాటు ధర లేని పరిస్థితి ప్రతిచోటా కనిపిస్తోంది. ఇదే నియోజకవర్గంలోకి నేను రాగానే.. దారిపొడవునా ఎంతో మంది అర్జీలు ఇస్తూ వచ్చారు. 'అన్నా.. మెడికల్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ కావాలని అడిగినా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నా. నరసరావుపేట నుంచి చీరాల రోడ్డు వరకు నాలుగు లైనులుగా రోడ్డు విస్తరణ కార్యక్రమాలు గట్టిగా అడుగుతున్నా పట్టించుకోలేదన్నా..' అన్న మాటలు వినిపిస్తున్నాయి. పెరిగిన జనాభా దృష్ట్యా మంచినీటికి ఇంకో రిజర్వాయర్ కావాలని అడుగుతున్నా పట్టించుకోలేదట. విప్పర్ల వద్ద మంచి నీటి చెరువు ఉంది. ఆ చెరువును రిజర్వాయర్‌గా మారిస్తే మంచినీటి కొరత కాస్తో కూస్తో తగ్గే పరిస్థితి ఉంటుందని చెబుతున్నా పట్టించుకోని పరిస్థితి. పరిపాలన ఎలా సాగిస్తున్నారో చెప్పడానికి ఈ ప్రాంతంలో ఇవి ఉదాహరణలు.

**చంద్రబాబు పాలనలో రాష్ట్రం పురోగతిలో ముందడుగు వేసిందో లేదో నాకైతే తెలియదు. లంచాలు పుచ్చుకోవడంలో మాత్రం రాష్ట్రం త్రిపుల్ డిజిట్ గ్రోత్‌కు చేరిందని కచ్చితంగా చెబుతా.**

## పేదల ఉన్నత చదువు బాధ్యత నాది

ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే నా ఆశయం. అందుకే నవరత్నాలు ప్రకటించాను. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతీ పేద విద్యార్థిని ఉన్నత చదువులు చదివించాలన్నదే నా కోరిక. మనమిప్పుడు మన పిల్లలను ఇంజినీర్లు, డాక్టర్లు.. పెద్ద పెద్ద చదువులు చదివించే స్థితిలో ఉన్నామా? ఇంజినీరింగ్ చదవాలంటే ఫీజులు లక్షల్లో ఉన్నాయి. ప్రభుత్వం మాత్రం ముష్టి వేసినట్లు రూ.35 వేలు ఇస్తోంది. చంద్రబాబు ఎన్నికలు వచ్చినప్పుడే బీసీలపై ప్రేమ అంటాడు. బీసీలపై నిజమైన ప్రేమ చూపిందెవరైనా ఉన్నారా అంటే అది నాన్నగారే. ఆయన ఎప్పుడూ ఒకటి చెబుతుండేవారు. పేదవాడు అప్పులపాలయ్యేది వైద్యం, పిల్లలను చదివించుకునేందుకే అని. ఈ పరిస్థితి మార్చాలని ఆయన చిత్తశుద్ధిగా పనిచేశారు. పేదవాడు తన పిల్లలను పెద్ద పెద్ద చదువులు చదివించేందుకు అప్పులపాలవ్వకుండా తోడుగా ఉన్నారు. ఆ మహానేత చనిపోవడంతో మళ్లీ కష్టాలు వచ్చాయి. పేదల కోసం నాన్నగారు ఒక్క అడుగు ముందుకు వేస్తే ఆయన కొడుకుగా నేను రెండు అడుగులు ముందుకు వేస్తాను. మీ పిల్లలను ఏం చదివిస్తారో మీ ఇష్టం. ఎన్ని లక్షలు ఖర్చైనా నేను భరిస్తాను. ఫీజులు కాకుండా వారు హాస్టల్‌లో ఉండేందుకు అయ్యే ఖర్చుల కోసం ప్రతి పిల్లాడికి ఏడాదికి రూ.20 వేలు ఇస్తాను. ఏ పేదవాడి పిల్లలైనా ఉన్నత చదువులు చదవాలంటే పునాదులు చిన్నతనం నుంచే పడాలి. అందుకే బిడ్డలను బడికి పంపిన ప్రతి తల్లికీ ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం. అబద్ధాలు చెప్పేవారిని, మోసాలు చేసే వారిని బంగాళాఖాతంలో కలిపే పరిస్థితి తీసుకురావాలి. అప్పుడే ఈ చెడిపోయిన రాజకీయ వ్యవస్థలో విశ్వసనీయత, నిజాయితీ అనే పదాలకు అర్థం వస్తుంది. చెడిపోయిన రాజకీయ వ్యవస్థను మార్చేందుకు బయలుదేరిన మీ బిడ్డను ఆశీర్వదించాలని, తోడుగా ఉండాలని కోరుతున్నాను' అని జగన్ అన్నారు. ఈ సభలో ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ముస్తాఫా, పార్టీ నేతలు అంబటి రాంబాబు, బాలశౌరి, కాసు మహేశ్వరరెడ్డి, మర్రి రాజశేఖర్, బి.బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ రాజకీయ కక్ష సాధింపును పరాకాష్టకు తీసుకుపోయింది. మార్కెట్ యార్డులను అవినీతి కేంద్రాలుగా మార్చేశారు. పంట అమ్ముకోవడానికి వెళ్లిన రైతులను.. ఏ పార్టీ అని అడుగుతున్నారు. లంచాలు ఇవ్వకపోతే పంట అమ్ముకునే పరిస్థితి లేదు. సబ్సిడీపై వస్తున్న వ్యవసాయ పరికరాలు తీసుకోవాలంటే కూడా లంచాలు ఇవ్వాలి. లంచం ఇస్తే తప్ప రైతన్న ట్రాక్టర్ కొనుగోలు చేసే పరిస్థితిలో లేడు. చివరకు పురుగుల మందు చల్లడానికి వాడే స్ప్రేయర్లు తీసుకోవాలన్నా లంచాలు ఇవ్వాల్సిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి.**

## మోసం చేయండని ఎవరు చెప్పారు?

- తప్పుడు పనులు, మోసాలు, అన్యాయం చేయండని ఏ ప్రజలు చెప్పారు?
- ప్రత్యేక హోదాను ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెట్టి.. హోదాకు బదులు అడ్డగోలు, అన్యాయమైన ప్యాకేజీ తీసుకోమని ఏ ప్రజలు చెప్పారు?
- తెలుగు వారి ఆత్మగౌరవాన్ని అమ్మేయండని ఏ ప్రజలు చెప్పారు?
- కేంద్రం కట్టాల్సిన పోలవరం ప్రాజెక్టును కమీషన్ల కోసం నీ చేతుల్లోకి తీసుకోమని ప్రజలే చెప్పారా?
- ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అంచనాలు పెంచి లంచాలు తీసుకోండని కూడా ప్రజలే చెప్పారా?
- ఇసుక, మట్టి, మద్యం, బొగ్గు.. కరెంటు కొనుగోళ్లు, రాజధాని భూములు, గుడి భూములను మేయండని ఏ ప్రజలు చెప్పారు?
- 23 మంది ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరికి రూ.30 కోట్లిచ్చి సంతలో పశువుల్లా కొనమని ప్రజలు చెప్పారా?
- రుణమాఫీ పేరుతో రైతులు, పొదుపు మహిళలను దారుణంగా మోసం చేయండని ప్రజలు చెప్పారా?
- ఉద్యోగం, ఉపాధి చూపకపోతే రూ.2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఎగ్గొట్టండని ప్రజలే చెప్పారా?
- ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను పూర్తిగా నీరుగార్చండని, బెల్టు షాపులు తొలగించ వద్దని, మద్యాన్ని ఏరులై పారించమని కూడా ప్రజలే చెప్పారా?
- రేషన్ షాపుల్లో బియ్యం తప్ప ఏమీ ఇవ్వొద్దని, కరెంటు చార్జీలు పెంచి బాదండని ప్రజలే చెప్పారా?
- ఎక్కడా లేని విధంగా పెట్రోల్, డీజిల్ మీద లీటర్‌కు రూ.7 భారం వేయండని, పండగ రోజుల్లో ఆర్టీసీ బస్సుల్లో బ్లాక్ టికెట్లు అమ్మమని ఏ ప్రజలు చెప్పారు?
- రైతులకు గిట్టుబాటు ధర కల్పించవద్దని కూడా ప్రజలే చెప్పారా? ఇన్ని తప్పుడు పనులు చేసిన ఈ పెద్దమనిషిని ఎవరూ ప్రశ్నించకూడదట. ఈయన్ను బలహీన పరిస్తే రాష్ట్రమే బలహీనపడుతుందట!

## ప్రజల గొంతుకగా నిలిచిన సాక్షి

### ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


పాత్రికేయుల మధ్య కేక్ కట్ చేస్తున్న వైఎస్ జగన్

**సాక్షి, అమరావతి బ్యూరో/చిలకలూరిపేట టౌన్:** సాక్షి దిన పత్రిక సమాజంలోని అన్ని వర్గాల ప్రజల గొంతుకగా నిలిచిందని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మీడియా మొత్తం ఒకే వర్గానికి కొమ్ము కాస్తూ నాణేనికి ఒకవైపు మాత్రమే చూపిస్తున్న తరుణంలో సాక్షి పత్రిక నాణేనికి రెండవ వైపును ప్రజలకు వివరించిందన్నారు. సాక్షి పత్రిక పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం కావూరులో తాను బస చేసిన శిబిరం వద్ద కేక్‌ను కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పదేళ్లుగా సమాజంలోని ప్రజలందరికీ అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని అన్యాయాలు, అక్రమాలపై నిబద్ధతతో యుద్ధం చేస్తోందన్నారు. 'సాక్షి' కుటుంబ సభ్యులు విలువలు, విశ్వసనీయతతో పనిచేస్తూ.. ఆధారాలతో కూడిన వార్తలు రాస్తూ జర్నలిజం విలువలను అత్యుత్తమ స్థాయికి తీసుకువెళ్లారన్నారు. దేవుడు సాక్షికి తోడుగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

## చంద్రబాబును నమ్మం.. నమ్మం

**ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి:** 'ఎన్నికలొస్తున్నాయి.. మోసగాళ్లు వస్తారు.. చిన్నా చితకా అబద్ధాలు చెబితే నమ్మరని అలవిగాని అబద్ధాలు చెబుతారు. మీరు నమ్ముతారా?' అని సభలో ప్రజలను ప్రతిపక్ష నేత అడిగినప్పుడు.. 'నమ్మం.. నమ్మం' అంటూ పెద్ద ఎత్తున స్పందిస్తూ సమాధానం ఇచ్చారు. 'ఎంత పెద్ద అబద్ధాలు చెబుతారో తెలుసా?' అని జగన్ ప్రశ్నించినప్పుడు జనం ఆసక్తిగా ఎదురు చూశారు. 'ప్రతి ఇంటికి కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తామంటూ మీ ముందుకు వస్తారు.. నమ్ముతారా?' అని జగన్ మళ్లీ ప్రజలను ప్రశ్నించినప్పుడు.. 'నమ్మం.. నమ్మం' అంటూ గట్టిగా కేకలు వేశారు. 'మీరు నమ్మకపోతే అంతటితో వెనక్కిపోతారనుకున్నారా? ప్రతి ఇంటికి మనిషిని పంపిస్తారు. మనిషికి రూ.3 వేలు ఇస్తారు.. అప్పుడు నమ్ముతారా?' అని మళ్లీ అడిగారు. ప్రజలు రెట్టించిన స్వరంతో 'నమ్మం... నమ్మం' అంటూ చేతులు పైకెత్తి సమాధానం ఇచ్చారు. 'రూ.3 వేలు ఇస్తే తీసుకోండి. రూ.5 వేలు కావాలని అడగండి. ఆ సొమ్మంతా మన జేబుల్లో నుంచి కొట్టేసిందే. ఆ డబ్బులు తీసుకుని మీ మనస్సాక్షి మేరకు ఓటు వేయండి.' అని ప్రతిపక్ష నేత వివరించినప్పుడు జనం నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. ఈలలు, అరుపులు, కేకలు వేయడంతో సభా ప్రాంగణం మార్మోగింది. మోసం చేసిన వారిని, మళ్లీ మోసం చేయడానికి ప్రయత్నించే వారిని బంగాళాఖాతంలో కలిపేయండి అని జగన్ పిలుపునిచ్చినప్పుడు కూడా జనం అదే రీతిలో స్పందించి కేకలు వేశారు.


కోమటినేనివారిపాలెం వద్ద అవ్వతో ఆప్యాయంగా..


కేశానుపల్లిలో జగన్‌కు అక్కచెల్లెమ్మల అభివాదం


గంగన్నపాలెం వద్ద దివ్యాంగుడితో జననేత ఆప్యాయ పలకరింపు

# సాక్షి పెళ్ళిచూపులు

ఆదివారం 25-3-2018

**గమనిక**

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

## వధువు కావలెను



SC మాల హిందు/B.Tech / 28Y / 5' 11" Height / DELL Company/ SWE / 13 Lakhs Per Annum / చాలా అందమైన వరునికి తగిన వధువు కావలెను. 9705960270 [H-675334]

బెంగాలి Boy/Age 35yrs/Height 6ft 3inch/ Colour Medium/No Parents/Working Hyundai Car Company/Caste No Bar/Well Settled/ Hyd/Urgent marriage. MB: 8639436821 [HA-53401]

ముదిరాజ్ 28y/5'10"/B.Tech / Govt. Irrigation Dept A.E. / 60,000/- PM / వెల్ సెటిల్డ్ అయిన వరుడుకి వధువు కావలెను. 8008050350 [HA-461]

కుల పట్టింపులేదు/28y/5'4"/B.Tech / EEE / C. Govt. JE in Power Grid / 50,000/- PM / వెల్ సెటిల్డ్ అయిన వరుడుకి వధువు కావలెను. 8142220817 [HA-461]

పద్మశాలి/29/5'10"/B.Tech /MBA/ SWE / 1 Lak PM / వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వరునికి తగిన వధువు కావలెను. 9951022798 / 7673939882 [HA-675523]

క్రిస్టియన్ మాదిగ/28/5'9"/B.Tech /MBA/ SWE / 1 L PM / వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వరునికి తగిన వధువు కావలెను. 9676968974 /9951049449 [HA-675523]

రెడ్డి/విడోయర్/45/5'11"/Fair/డిగ్రీ/ Own ఇండస్ట్రీ/ 6 L PM / 20 కోట్ల ఆస్తిగల వరునికి కుల, కట్న ప్రసక్తిలేని వధువు కావలెను. (నో బ్రోకర్స్) 7731867654/8142079654 [H-675334]

వైశ్య/లేట్ మ్యారేజ్/40/5'10"/Fair/ B.Tech / అమెరికాలో జాబ్/5 L PM / 10 కోట్ల ఆస్తిగల వరునికి వధువు కావలెను. (అర్జెంట్) 7702638664/9703247793 [H-675334]

బ్రాహ్మణ/6N / 33/5'8"/ MBA/ Job / 50,000/- PM / White గల వరునకు మంచి సాంప్రదాయ Any PG/ MBA / MCA / వధువు కావలెను. శాఖా బేధము లేదు 8125088748 / 9246331689 [H-675479]

కాపు/ డైవర్సీ/57 Yrs / 5'3" ఎత్తు/ డిగ్రీ / గవర్నమెంట్ ఉద్యోగం గల వరుడికి సాంప్రదాయ కుటుంబం నుండి వధువు కావలెను. (నో బ్రోకర్స్ డైరెక్ట్‌గా సంప్ర॥ 9032337310) [H-675479]

కుల, కట్న ప్రసక్తిలేదు (2వ పెళ్ళి)/38 Y / 5'9" / B.Tech / సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయి/ 60,000/- సొంత ప్రాపర్టీస్ గల పిల్లలు లేని వరుడికి తగిన వధువు కావలెను. 9550296562 [H-675479]

★★

రిచ్, జాబ్, S.W, వృత్తిఃబిజినెస్, ఇళ్ళు, ఆస్తి, సెటిల్డ్ సాంప్రదాయ, బాగా చూసే, కల్సిపోయే, కమ్మ, రెడ్డి,కాపు, వైశ్యా,రాజు, FC, ST, BC, ముస్లిం, క్రిషియన్, మాల, మాదిగ. I, II, C.N.B. 7993497156 [G-690368]

## K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015 Email: kcreddy43@gmail.com

### వధువు కావలెను

Reddy/ B.Tech / MS/ H1/ USA/V. Smart / 25/6'/160K / 30 Cr (Prop)* 33/ 5'10"/105K / 50 Cr Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech/Big Business / 28/6'/300 Cr + (Prop) * 30/5'8"/ 225 Cr * Cont: K.C. Reddy Mar Bur, B. Hills, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech (VIT) / GMAT/MBA (USA) / V. Smart / 30/5'11"/200K * IIT / B.Tech / M.Tech /PhD / 32/6'/300 K * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ V. Big Business / B.Tech/MS /200 Cr+V. Smart/27/6 Feet * Cont: K.C. Reddy Mar Bur, B. Hills, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ Business / B.Tech / MBA/ 29/5'10"/ 200 Cr * 31/5'10"/150 Cr * 29/6'/200 Cr * 28/5'8"/200 Cr *31/5'9"/200 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ IIT/B. Tech /BITS/MS/USA * 32/ 6'/ 300 K * 30/5'11"/200K *32/6'/150K / 30 Cr * 29/5'10"/105K * 30/5'7"/150 K / 70 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309

Reddy/ MBBS / Res-Doc-USA *30/5'10" * 27/5'7" * 30/5'7" * 31/5'7"* 31/6' * 28/6'/ 50 Cr* Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MBBS / PG/ Doc * 29/5'11"/Gen - Med /Both Govt/ Seats * Ortho/28/5'11" * Eye/31/5'10" * Med 27/5'7 1/2" * Cont: K.C. Reddy. Ph: 9347807015

Reddy/ B.Tech / MS / H1/USA/100Cr / 27/ 5'11" /100K * 25/6'/150 Cr/27/5'10"/75 Cr * 28/ 5'8"/30 Cr * 28/5'11"60 Cr* Cont: K.C. Reddy,Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ USA - Citizen/ * 27/5'8"/50 Cr * 30 /5'11" * BS/MS * 28/5'11" * Doc/ 28/6'/50 Cr * Doc- Div. 36/5'8"/20 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

### వరుడు కావలెను

Reddy/B.Tech /MBA / BIG Industrialist / 27/58"/50 Cr + (Her Share) * 25/5'6" * 27/5'8"/50 Cr *Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/B.Tech /SWE/ (Bagalore) 28/5'5"/ 40 Cr * 27/5'5 1/2"/ 20 Cr *Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/B.Tech /Most Beautiful / 25/ 5'3"/ 50 Cr + * 26/5'3 1/2" / 40 Cr (The Only Daughter) *Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/ Rich / Beautiful/ B.Tech / 24/5'3"/ 50Cr *26/5'3 1/2"/ 40 Cr * 30/5' 2 1/2" /100 Cr * 27/5'3"/40 Cr * 28/5'6"/100 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309

Reddy/B.Tech /MS/H1/USA / 26/5'3 / 50 Cr *26/5'7"/30 Cr * 26/5'3"/40 Cr *Cont: K.C. Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/IIT/ BITS/ USA *30/5'5"/200 K * 29/5'4"/200K * 28/5'4" * 26/5'7"*27/5'2"/ 110K * 27/5'5" * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/MBBS/PG * 22/5'5"/30 Cr * MD (Radiology) / 26/5'5"/10 Cr * DER/27/5'5"/ 5 Cr Gynec/29/5'4"* Cont: K.C. Reddy Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/MBBS / Res-Doc-USA * 26/5'7"/ 50 Cr *29/5'5" *28/5'6" *26/5'5"/100 Cr * Cont: K.C. Reddy Marriage Bureau, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/Divercee/ Most Beautiful & Rich / B.Tech / 28/5'6"/25 Cr * 31/5'2 1/2"/ 10 Cr * Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy/ B.Sc / MBA / Most Beautiful / 28/5'3"/ 40 Cr / Royal Family * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

[D-062]

బ్రాహ్మణ 41 (లేట్ మ్యారేజ్) 5.10, ఫెయిర్ ॥ MA,B.Ed, Pvt టీచర్, 25000pm గల వరునికి 1వ/2వ(పిల్లలు లేని) OC వధువు కావలెను. గుంటూరు. డైరెక్ట్. 8125548125 [G-690420]

Well Settled వికలాంగుడైన యువకునికి తోడు కొరకు అమ్మాయి కావలెను. విడో అయినా / పిల్లున్నా పర్వాలేదు. కుల, కట్న ప్రసక్తి లేదు. 79892 62248. [L- 702990]

ముదిరాజ్ 32 Y, 5'.9", రెడ్ Govt జాబ్, జీ॥ 50,000/- గల వరునకు తగిన వధువు కావలెను. ఆసక్తి గల వారు డైరెక్ట్‌గా సంప్ర॥ ✆ 89190 27454 [O-692981]

## అవినాష్ రెడ్డి మ్యారేజెస్ ( D.V. కోటి రెడ్డి )

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

### వధువు కావలెను

రెడ్డి BE, MS, 27, 6', 200 K, Software, H1 USA, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, IIT, MBA IIM, 29, 5'11", 20 L P/A, 6 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, USA, 27, 6', 120 K, Software, 15 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, CA, 30 Crores, 29, 5'9", Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

### వరుడు కావలెను

రెడ్డి BE, IIIT, 23, 5'4", Sr. SWE, 20 L P/A, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 27, 5' 3", 24 L P/A, Rich, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, (MS), 24, 5'5", Rich Family, Fair, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5'4", 85 K, H1, USA, 4 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.




రెడ్డి Canada, BE, 32, 5'6", 93 K, PR, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి 2nd Marriage, PG Doctor, 29, 5'9" Rich, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, M.Tech, 28, 5'10", 15 L P/A, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, USA, 28, 5'11", Software USA, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5'3", 90 K, H1, USA, Software, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 10 Crores, 24, 5'6", Sr Design Engineer, Fair, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818

రెడ్డి B. Arch, 26, 5'7", Rich Family, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, 28, 5'4", MSc, Hyderabad, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

కాపు (కట్న ప్రసక్తి లేదు)/27/5'10'', B.Tech S/W/E, Wipro 80,000/- PM. అందమైన వెల్ సెటిల్డ్ వరునికి తగిన వధువు కావలెను. Contact : 80080 55675. [V- 681558]

గౌడ్ ఎత్తు 5.2, Age : 34 ఇంటర్, లేట్ మ్యారేజ్, కుల పట్టింపు లేదు. తల్లిదండ్రులు లేని పేద వానికి వధువు కావలెను. 1వ, 2వ ఇల్లరికం అయిన ఓకే డైరెక్ట్ 9010174203 [Y-410862]

కుల,మత, కట్న ప్రసక్తి లేదు. జాబ్, బిజినెస్ / కోటి ఆస్తి/మంచి మనసున్న వరునికి వధువు కావలెను. బ్యూరో కాదు. డైరెక్ట్ సంప్ర॥ Photo Whatsapp పంపండి. 9000223236 [H-675760]

Reddy 30/180 Handsome/ BTech (CSE)/ MBA/ Assistant Manager/ PWC / Bengaluru/ Good Salary / Ph:9342939346,9341444444 [HA-368]

## వరుడు కావలెను



SC మాల/ 23/5'4"/Very Fair / B.Com Computers / వధువుకు Any B.Tech/PG చేసి Any Job Holder అందమైన వరుడు కావలెను. (DIRICT) 9603407855 / 9502498589 [H-675334]

మాదిగ/26y/MBA/ 5'4"/Jr. Asst. Commercial Tax Dept/ /40,000/- PM / వెల్ సెటిల్డ్ అయిన వధువుకి వరుడు కావలెను. 8008050350 [HA-461]

కాపు/24y/5'4"/MBA / B.Tech / SWE / 50,000/- PM / వెల్ సెటిల్డ్ అయిన వధువుకి వరుడు కావలెను. 8008050350 [HA-461]

కుల పట్టింపులేదు/26y/5'4"/MA, BEd/ Govt. Teacher / 50,000/- PM / వెల్ సెటిల్డ్ అయిన వధువుకి వరుడు కావలెను. (2 Cr ప్రాపర్టీ & ఏకైక పుత్రిక) 8142220817 [HA-461]

కుల పట్టింపులేదు/28y/5'5"/B.Com / Andhra Bank / Cashier / 25,000/- PM /(5 Cr ప్రాపరీట) వెల్ సెటిల్డ్ అయిన వధువుకి వరుడు కావలెను. 8142220817 [HA-461]

కమ్మ/26/5'5"/B.Tech/SWE/40 KPM /వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వధువుకి తగిన వరుడు కావలెను. 8790246602 / 9705345003 [HA-675523]

కాపు/డైవర్సీ/28/5'4"/MBA / Employee / వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వధువుకి తగిన వరుడు కావలెను. 9705345003/8790246602 [HA-675523]

వైశ్య/24/5'4"/B.Tech / SWE/ 40 KPM / వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వధువుకి తగిన వరుడు కావలెను. 7673939882/9951022798 [HA-675523]

SC క్రిస్టియన్/25/5'4"/B.Tech / SWE/ 40 KPM / వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వధువుకి తగిన వరుడు కావలెను. 9951049449/9676968974 [HA-675523]

రెడ్డి/విడో/కుల పట్టింపులేదు/ 30/5'2" /మంచి ఆస్తి కలిగిన అందమైన వధువుకు మంచి ఇల్లరికపు వరుడు కావలెను. Ph: 9581690158 [H-675334]

క్రిస్టియన్ మాల / 27/5'4"/B.Tech / DRDO / Hyd / చాలా అందమైన వధువుకు వరుడు కావలెను. 9948136776 [H-675334]

కుల పట్టింపులేదు రెడ్డి/26 Yrs / 5'4"/ ఫెయిర్/ 1st మ్యాచ్/ B.Tech / Govt. జాబ్ /50 K (PM) / సొంత ఇల్లు / కలిగిన అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 7893689763 [H-675026]

గౌడ్స్/ లేట్ మ్యారేజ్/ 29 Y / 5'4" / BHEL ఎంప్లాయి/12 కోట్లు ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. 7287896285 [H-675479]

కుల పట్టింపులేదు/కమ్మ/ 5'4" / 30Y / 2nd మ్యాచ్ MBA/ Govt బ్యాంక్ ఎంప్లాయి/ 60K (PM) సొంత ఇల్లు/ఫెయిర్/పిల్లలు లేని అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 7893744393 [H-675479]

చౌదరి/డైవర్సీ/30Y / 5'4"/ చేపల చెరువులు, కొబ్బరి తోటలు/ 14 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. 8897900922 [H-675479]

మాల/B.Tech / C. Govt. బ్యాంక్ P.O. (సిండికేట్ బ్యాంక్) / 48000/- PM / 5'5"/ ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9703794175 [HA-8638]

క్రిస్టియన్ మాదిగ/B.Tech, MBA/ Govt. AE (ఇరిగేషన్ Dept) / 35000/- PM / 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9885055185 [HA-8638]

రెడ్డి/విడో/కుల, ధన ప్రసక్తిలేదు/34y / 5'5" H/ 10 కోట్ల ఆస్తి/ Qly : PG/వెరీ ఫెయిర్ /నెలకు 5 లక్షల సంపాదనగల అందమైన వధువుకు వరుడు కావలెను. 9515528286 [HA-8638]

కాపు, బలిజ, విడో /40 / 5'2" /Solar & Wind Power Plant Industry/ ఈ మధ్యనే భర్తనుకోల్పోయిన వెల్‌సెటిల్డ్ గల సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. 7396088774 [HA-8638]

రెడ్డి/విడో /30 / 5'5" /ENT / Govt. డాక్టర్/ 75000/- PM / 8 Cr ప్రాపర్టీ / ఈ మధ్యనే భర్తను కోల్పోయిన వధువుకు కుల, ఆస్తి ప్రసక్తిలేని ఇల్లరిక వరుడు కావలెను. 8341289913 [HA-8638]

కాపు/విడో/24 Yrs/ B.Tech/ 22 కోట్ల ప్రాపర్టీ Accidentలో ఫ్యామిలీ కోల్పోయిన అందమైన ఒంటరి వధువుకి వరుడు కావలెను. (ఆస్థి, కుల ప్రసక్తి లేదు). Ph: 81210 16556 [R-606]

రెడ్డి/విడో/29 Yrs./B.Tech/ 22 కోట్ల ప్రోపర్టీ కల్లి పిల్లలు లేని అందమైన ఒంటరి వధువుకి వరుడు కావలెను. (ఆస్థి, కుల, వయస్సు ప్రసక్తి లేదు). Send చేయండి. Ph: 72072 14624 [R-605]

★★

యాదవ 30 సం॥ బి.టెక్, 5.3, S.W JOB & 28సం॥, బి.టెక్, బ్యాంక్ జాబ్ 5కోట్ల ప్రాపర్టి (ఏకైక కుమార్తె) గల వధువులకు వరుడు కావలెను. 9849306274 [G-702005]

KAPU/RICH/5'1"/PG/UM/MEDCO LR/ REQ/42-49/OC-BC/EMP GROOM PHOTO/DTLS MUST WHATSAPP ONLY - 70139 35101 [R-11513]

Reddy 24/162 Beautiful/ BTech/ M.Tech/ Hardware Profession/ CISCO/ RS-120000 PM/ Bengaluru/ Ph:8880088856,9342939343 [HA-368]

## వేదికలు



కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్/ అన్ని కులముల వారికి డైవర్సీస్/ విడోస్/ విడోవర్స్, పెన్షనర్స్‌కు సంబంధములు త్వరగా కుదర్చబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. 7286931144 [H-675511]

కేవలం యాదవ, కురుమలకు మాత్రమే. మా వద్ద 1వ, 2వ, లేటు, అన్ని రకముల సంబంధాలు కలవు. వైష్ణవి మ్యారేజ్ బ్యూరో. Hyd ఫ్రీ రిజిస్ట్రేషన్ 9951817471 వాట్సప్: 7013435274 [HA-8638]

కుల పట్టింపులేని వారికి 2వ లేట్ సంబంధాలకు ప్రతి ఆదివారం 2 PM - 5 PM పరిచయ వేదిక జరుగును. 1000 మంది వధూవరుల లిస్ట ఇవ్వబడును. కుదర్చబడును. Hyd 6301526564 [HA-5616]

అన్ని కులాల, కులాంతర, దేశ, విదేశ, 1వ, 2వ, డా॥ ఇంజినీర్, పీజీ, డిగ్రీ, వధూవరుల సంబంధాలకై సంప్రదించండి. 8497939432 [HA-675901]

సూజిత్ మ్యారేజ్ బ్యూరో అన్ని కులాలవారికి వయస్సుతో నిమిత్తం లేకుండా వ్యక్తిగత శ్రద్ధతో సర్వీస్ చేస్తూ 1 నెలలో సంబంధం కుదర్చబడును. స్త్రీలకు ఫ్రీ. పు॥ సర్వీస్ చార్జ్ ఓన్లీ. 7893688483 [H-684995]

ఫ్రీ రిజిస్ట్రేషన్ బ్రాహ్మణ మరియు అన్ని కులాల వధూవరులకు సువర్ణ అవకాశం. Just Call : bhavanimatrimony.com/ Ph: 9704656103, 9533608887 [HA-20093]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS/IPS/ MBBS/MD/MCA/Abroad & Govt Job Holders సంప్ర॥ శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182. [H-675862]

★★

(మాల క్రైస్తవ, హిందూ), ఉన్నత చదువులతో మంచి ఉద్యోగములు చేయుచున్న సాంప్రదాయక వధూవరుల సమాచారము కొరకు kalyanamala.org ✆ 94405 45049 [B-556978]

డి.పద్మశాలి వెల్ఫేర్ సొసైటి తెనాలి (గుంటూరు జిల్లా)వారు గత 6 సం॥గా అత్యధిక ప్రొఫైల్స్‌తో ఘనంగా వివాహ పరిచయ వేదిక కార్యక్రమము మా సప్తమ వివాహ పరిచయ వేదిక. 29-04-2018 ఆదివారం ఉ.9 గం-సా. 5గం.వరకు నిర్వహించబడును. Cont: 9963924665, 7207057000 [G-702474]

Muslim Rtd Engineer 63/'5"6' young Excelent health Exceptionally well settle family in Deen Duniya in AP, TS, Mah, Seek bride all sons doctor working soudi Ministry. 08446536665. [C-945759]

## ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

| | |
|---|---|
| Combined : 1430/- for 4 Lines 385/- Extra Line | Andhra Pradesh: 990/- for 4 Lines (Incl. Hyd) 275/- Extra Line |
| Telangana : 880/- for 4 Lines (Incl. Hyd) 240/- Extra Line | * Color 25% Extra |

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.

**3+3** 3 ప్రకటనలకు చెల్లించండి 3 ప్రకటనలు ఉచితంగా పొందండి

| | | | | | |
|---|---|---|---|---|---|
| నిజామాబాద్ | : 99122 20764 | తిరుపతి | : 99122 20584 | తాడేపల్లి గూడెం | : 99122 20558 |
| కరీంనగర్ | : 9705933396 | కడప | : 99516 02932 | రాజమండ్రి | : 99122 20358 |
| వరంగల్ | : 99516 02868 | అనంతపూర్ | : 99122 20718 | విజయవాడ | : 9912225442 |
| నల్గొండ | : 95055 08382 | కర్నూల్ | : 99122 20575 | గుంటూరు | : 99122 20349 |
| మహబూబ్‌నగర్ | : 99128 22811 | శ్రీకాకుళం | : 99122 20343 | ఒంగోలు | : 99122 25431 |
| ఖమ్మం | : 99122 20596 | విశాఖపట్నం | : 99122 20550 | నెల్లూరు | : 99122 20736 |

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో సంప్రదించండి.

6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-23256000 Ext: 6230 / 6235 Cell: 9912225456.

# వచ్చేసారి వైఎస్ జగనే సీఎం

- వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
- వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు

పులివెందుల

రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం తథ్యమని వైఎస్సార్ సీపీ తరపున రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో కలిసి వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌ను సందర్శించారు. వారికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారు వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు మహానేత వైఎస్సార్ ఆశీర్వాదం తీసుకోవడానికి వచ్చినట్లు చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సువర్ణ పాలన అందించి మహానేత చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన లక్షణాలను పుణికిపుచ్చుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఎంతో కష్టపడుతూ పాదయాత్ర చేపట్టారన్నారు. ప్రజల కష్టాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నారని చెప్పారు. తండ్రికి మించిన తనయుడిగా వైఎస్ జగన్ పేరు తెచ్చుకుంటున్నారన్నారు. 2019లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో చక్రాయపేట జెడ్పీటీసీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్ సమాధిపై పూలమాల వేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

# డిజైన్లకే నాలుగేళ్లా?

- రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్‌రాజు ధ్వజం
- నిర్మాణాలు ఎప్పటికి పూర్తి చేస్తారని ప్రశ్న



**సాక్షి, అమరావతి:** నాలుగేళ్లకు కూడా రాజధాని డిజైన్లు పూర్తికాలేదని, ఇక నిర్మాణాలు ఎప్పుడు చేస్తారని రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు ధ్వజమెత్తారు. డిజైన్లు చూస్తే ఒళ్లు పులకించిపోతోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కట్టిన అసెంబ్లీ, సచివాలయంలో సరిగా వెలుతురు లేదు, లైటింగ్ లేదని లోపాలను ఎత్తిచూపారు. శనివారం అసెంబ్లీలో అమరావతి అభివృద్ధిపై 344 నిబంధన కింద చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ.. ప్రస్తుతం చదరపు అడుగుకు రూ. 2,500 ఖర్చుచేస్తే అద్భుతమైన నిర్మాణాలు చేపట్టవచ్చని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి చదరపు అడుగుకు రూ. 6 వేలు చొప్పున ఖర్చు చేయడం ఏంటని ప్రశ్నించారు. రాజధాని నిర్మాణానికి రూ. 40 వేల కోట్లు అని, రూ. 50 వేల కోట్లు అని, లక్ష కోట్లు అని కూడా అంటున్నారు. చివరకు అసెంబ్లీ బయటకు వచ్చి చూస్తే ఎక్కడా మరుగుదొడ్డి కూడా లేదన్నారు. ఇవేనా మీ నిర్మాణాలు అంటూ ధ్వజమెత్తారు. చదరపు అడుగుకు రూ. 2,500 చొప్పున అనుకున్నా రాజధాని నిర్మాణానికి రూ. 2 వేల కోట్లకు మించదని దీనికి లక్షకోట్లు ఎందుకు అవుతుందో అర్థంకావడం లేదన్నారు. లక్ష కోట్లు ఎందుకు ఖర్చు అవుతుందని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రజల నోట్లో మట్టికొట్టి పోయారని చెబుతున్నారు, కానీ ఆయన తెచ్చిన గంగాజలంతోనే 33వేల ఎకరాల భూమిని శుద్ధి చేశామని ముఖ్యమంత్రి చెప్పలేదా అని ప్రశ్నించారు. రాజధాని నిర్మాణానికి లక్ష కోట్లో, రెండు లక్షల కోట్లో ఖర్చు చేస్తే.. దానివల్ల సామాన్యుడికి ఉపయోగమేంటో చెప్పాలన్నారు. కేంద్రం నుంచి సాయం ఎప్పుడూ ఉంటుందని, దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై మంత్రి నారాయణ స్పందిస్తూ.. కేంద్రం రాజధాని నిర్మాణానికి రూ. 2,500 కోట్లు ఇస్తామని, ఇప్పటివరకూ రూ.1,500 కోట్లే ఇచ్చిందని అన్నారు. కేవలం 1,450 ఎకరాల పరిధిలో నిర్మించే డిజైన్లకే డీపీఆర్ పంపించామని, ఇప్పటివరకూ ఖర్చు చేసిన వాటికి వినియోగపత్రాలు ఇవ్వలేదనడం కరెక్టు కాదన్నారు. ప్రస్తుతం నిర్మించిన అసెంబ్లీ, సచివాలయం భవనాలపై మరో 7 అంతస్తులు నిర్మించేలా డిజైన్ చేశామన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు.

## కాలనాగు కళ్లలోకి చూస్తూ...



సాధారణంగా చిన్న పామును చూడగానే మనకు పై ప్రాణం పైనే పోతుంది. అలాంటిది ప్రపంచంలోనే అత్యధిక విషపూరితమైన పాముల్లో ఒకటైన 13 అడుగుల కింగ్ కోబ్రా ముందు కూర్చుని దాని కళ్లలోకి చూస్తూ పట్టుకోవడానికి ప్రయత్నించడమంటే ప్రాణాలతో చెలగాటమాడినట్లే. కానీ పాములు పట్టడంతో సుప్రసిద్ధుడైన స్నేక్ కిరణ్ ఏ మాత్రం భయపడకుండా అరగంట పాటు తీవ్రంగా శ్రమించి దాన్ని పట్టుకున్నాడు. కర్ణాటకలో శివమొగ్గ జిల్లా ఓ వక్కతోటలో శుక్రవారం రాత్రి భారీ కింగ్ కోబ్రా ప్రత్యక్షమైంది. సమాచారం అందుకున్న కిరణ్ అరగంట పాటు శ్రమించి ఈ రాచనాగును పట్టుకున్నాడు. దీని పొడవు 13 అడుగులు, బరువు 8 కేజీలని తెలిపాడు. అనంతరం పామును ఆగుంబె అడవిలో వదిలిపెట్టాడు. - శివమొగ్గ

# రూ.250 కోట్లకు కుచ్చుటోపీ

### నాథెళ్ల జ్యువెలరీపై సీబీఐకి స్టేట్ బ్యాంక్ ఫిర్యాదు

**సాక్షి, చెన్నై:** చెన్నై కేంద్రంగా ఉన్న నాథెళ్ల సంపత్ జ్యువెలరీ ప్రైవేట్ లిమిటెడ్ బోగస్ ఆదాయ లెక్కలతో రూ.250 కోట్లు రుణం పొందినట్లు సీబీఐ గుర్తించింది. రుణ ఎగవేతకు పాల్పడుతున్న ఆ సంస్థపై సీబీఐకి స్టేట్ బ్యాంక్ ఫిర్యాదు చేయడం శనివారం వెలుగులోకి వచ్చింది. నీరవ్ మోదీ, కనిష్క్ జ్యువెలరీల స్కామ్‌ల తరహాలోనే ఈ కుంభకోణం కూడా జరిగినట్లు తెలుస్తోంది. ఈ సంస్థ 2010లో బోగస్ ఆదాయ లెక్కలను బ్యాంక్‌కు సమర్పించి రూ.250 కోట్ల రుణం తీసుకున్నట్టు స్టేట్ బ్యాంక్ గత డిసెంబర్‌లో జరిగిన తనిఖీల్లో గుర్తించింది. దీంతో ఆ బ్యాంక్ వర్గాలు సీబీఐకి ఫిర్యాదు చేశాయి. రుణచెల్లింపునకు నోటీసులు జారీచేసినా స్పందన లేని దృష్ట్యా, చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబరులో ఈ సంస్థకు అనుబంధంగా ఉన్న బంగారు షోరూమ్‌లలో బంగారు చీటీల మోసం బయటపడింది. 21 వేల మంది వద్ద నెలసరి బంగారు చీటీల పేరుతో రూ.75 కోట్లు వసూలు చేసి, ఖాతాదారులకు కుచ్చుటోపీ పెట్టడంపై సంబంధిత నిర్వాహకుల మీద కేసులు నమోదై ఉన్నాయి.

# గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా విజయవాడ!

### కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**సాక్షి, అమరావతి:** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఐదారు నెలల్లో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా మారనుంది. ఈ విషయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ శనివారం శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో వెల్లడించారు. ఇందుకోసం కసరత్తు కొనసాగుతున్నదని చెప్పారు. విజయవాడ చుట్టుపక్కల ఉన్న 51 గ్రామ పంచాయతీలను విలీనం చేసి విజయవాడ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. నిజానికి తొలుత అమరావతి పరిధిలోని 29 గ్రామపంచాయతీలను విజయవాడ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని భావించారు. అయినప్పటికీ విజయవాడ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటయ్యేందుకు తగినంత జనాభా ఉండే అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం పంచాయతీల సంఖ్యను 51కి పెంచాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో 59 డివిజన్లు ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం విజయవాడ జనాభా 13 లక్షలు. పెరిగిన శివారు ప్రాంతాల కారణంగా 15 లక్షల వరకు జనాభా పెరిగినట్టు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం విలీనం కానున్న 51 పంచాయతీలతో విజయవాడ గ్రేటర్‌కు ఎన్ని డివిజన్లు ఏర్పాటు చేయాలి, వాటి విలీనం ద్వారా జనాభా ఎంత మేరకు పెరుగుతుంది అనే వివరాలను సేకరిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విశాఖ ఒక్కటే గ్రేటర్ హోదాను కలిగివుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే విశాఖ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటవగా.. రాష్ట్ర విభజన తరువాత విజయవాడ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటవనుంది.

# 'హోదా'పై త్వరలో జనసేన-లెఫ్ట్ భేటీ

### జనసేన పార్టీ ప్రకటన

**సాక్షి, అమరావతి :** బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాయడం, దానికి ప్రతిగా చంద్రబాబు అసెంబ్లీలో సుదర్ఘీంగా మాట్లాడడం చూస్తుంటే బీజేపీ ఎప్పటికీ ప్రత్యేక హోదా ఇవ్వదని.. దానిని సాధించే స్థితిలో తెలుగుదేశం పార్టీ ఏమాత్రం లేదన్న సంగతి ప్రజలకు అర్థమవుతోందని జనసేన పార్టీ శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించింది. 'ఎంతకాలం ఈ దొంగాట.. ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసే పరిస్థితిని కల్పించవద్ద'ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. ప్రత్యేక హోదా తప్ప మిగిలిన వాటి గురించి వినే స్థితిలో ప్రజలు లేరనే యదార్థాన్ని ప్రభుత్వాలు గుర్తిస్తే మంచిదని సూచించింది. బీజేపీ, తెలుగుదేశం పార్టీల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితిపై చర్చించడానికి త్వరలో వామపక్షాల నేతలతో చర్చలు జరపనున్నట్టు జనసేన పార్టీ వెల్లడించింది. ప్రజల అభీష్టాన్ని నెరవేర్చడానికి ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఈ సమావేశంలో నిర్ణయిస్తామని తెలిపింది.

# విశాఖలో మొరాయించిన శ్రీలంక విమానం

### 17 గంటలు ఆలస్యం.. ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం

**గోపాలపట్నం(విశాఖ పశ్చిమ):** విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం శ్రీలంక విమానం మొరాయించింది. ఉదయం వచ్చిన ఈ విమానం రాత్రయినా కదల్లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ విమానం కొలంబో నుంచి శనివారం ఉదయం 9.05కి విశాఖ విమానాశ్రయానికి వచ్చింది. మరో గంటకల్లా ఇది కొలంబోకి తిరిగి వెళ్లాల్సి ఉంది. సుమారు 150 మంది విమానమెక్కారు. అయితే సాంకేతిక లోపాలతో ఇది కదలకపోవడంతో ప్రయాణికులను దించేశారు. విసుగు చెందిన కొందరు ప్రయాణాలను రద్దు చేసుకోగా, మిగతావారు పడిగాపులు కాశారు. అయితే రాత్రి 11 గంటలైనా విమానం కదల్లేదు. ఆదివారం తెల్లవారుజాము మూడు గంటలకు విమానం బయల్దేరుతుందని విమాన వర్గాలు ఎట్టకేలకు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులను శనివారం రాత్రికి హోటల్‌కు తరలించారు. 17 గంటలపాటు విమాన సర్వీసు ఆలస్యమైనా ప్రత్యామ్నాయ సర్వీసు లేక ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

# సాక్షి

విజయవాడ
ఆదివారం | మార్చి | 25 | 2018
www.sakshi.com


# 8

అమెరికాకు చెందిన హాంబర్గర్ హ్యారీ అనే ఈయనకు బర్గర్‌కు సంబంధించిన వస్తువులు సేకరించడం అలవాటు. ఇలా 3,724 బర్గర్ వస్తువులు సేకరించి 2014లో గిన్నిస్ రికార్డులోకెక్కారు.




## కనుల ముందు ప్రతిరూపం



నవమాసాలు మోసే తల్లికి ఏం కోరిక ఉంటుంది? తనకు పుట్టబోయే బిడ్డ ఎప్పుడెప్పుడు భూమ్మీదకొస్తుందా.. ఆ ముద్దులొలికే పాపాయితో ఎప్పుడెప్పుడు ఆడుకుందామా అని ఆలోచిస్తుంటుంది. అయితే ఆ పాపాయిని చూడాలంటే తొమ్మిది నెలల పాటు ఆగాల్సిందేనా? అంతవరకు ఎదురు చూడాల్సిన అవసరం లేదంటోంది రష్యాకి చెందిన ఓ త్రీడీ కంపెనీ. ఇది పుట్టబోయే పిల్లలను కడుపులో ఉండగానే మన కళ్లకు కట్టేలా చూపిస్తుందట. సీటీ స్కాన్‌తో చూపిస్తారా అనుకుంటే పొరపాటే. కడుపులోని బుజ్జాయి త్రీడీ ప్రతిబింబాన్ని ముద్రించి మనకు అందజేస్తుందట. దీంతో కడుపులో పాపాయి మన లోగిళ్లలో ఉన్నట్లే ఫీల్ అవ్వొచ్చన్న మాట. ఆ పాపాయిని చూసుకొని మురిసిపోవచ్చు కూడా. అత్యాధునిక అల్ట్రాసౌండ్ టెక్నాలజీని ఉపయోగించి పాపాయి రూపం స్పష్టంగా కనిపించేలా దీన్ని తయారు చేస్తారు. అందులో పాపాయి ముఖం, కాళ్లు, పాదాలు అచ్చు పాపలాగే ఉంటుంది. మరింత అందంగా కనిపించేలా బంగారం, వెండి వంటి విలువైన లోహాలతో పూత కూడా వేస్తారట. ఈ సాంకేతికతతో ఎంచక్కా మీ పాపాయి పుట్టకముందే త్రీడీ ప్రింటింగ్ ద్వారా మీ పాపాయిని తాకుతున్న అనుభూతిని పొందండి. అమ్మతనాన్ని ఆస్వాదించండి అంటోంది ఆ కంపెనీ.

## ప్రపంచవ్యాప్తంగా నీటి ఎద్దడి




## ‘ఆపరేషన్ ద్రవిడ’ గుట్టు తేల్చండి..

### డీజీపీకి మాజీ మంత్రి మాణిక్యాలరావు ఫిర్యాదు



డీజీపీకి ఫిర్యాదు చేస్తున్న మాజీ మంత్రి మాణిక్యాలరావు

**సాక్షి, అమరావతి:** సినీ నటుడు శివాజీ చెప్పిన ‘ఆపరేషన్ ద్రవిడ’ గుట్టు తేల్చేందుకు విచారణ జరిపించాలని, దాని వెనుక ఉన్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డీజీపీ ఎం.మాలకొండయ్యకు బీజేపీ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. మాజీ మంత్రి మాణిక్యాలరావు నేతృత్వంలో బీజేపీ బృందం శనివారం డీజీపీని కలిసింది. ఈ సందర్భంగా ఈ నెల 22న శివాజీ చెప్పిన ఆపరేషన్ ద్రవిడకు సంబంధించి చేసిన వ్యాఖ్యల వివరాలను డీజీపీకి అందించారు. దక్షిణ భారతదేశంలో పార్టీలను నిర్వీర్యం చేసేందుకు ఆపరేషన్ ద్రవిడ పేరుతో ఒక జాతీయ పార్టీ ప్రయత్నాలు చేస్తోందని శివాజీ చెప్పినట్టు మాణిక్యాలరావు డీజీపీ దృష్టికి తెచ్చారు. శివాజీ చెప్పిన ఆపరేషన్ ద్రవిడ విషయం ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వార్తా చానల్స్‌లో రావడంతోపాటు.. వార్తా పత్రికల్లో ప్రచురితమైందని, సోషల్ మీడియాలోనూ పెద్దఎత్తున ప్రచారం జరగడంతో గందరగోళం నెలకొందన్నారు. ఇలాంటి ఆపరేషన్ ఏ పార్టీ చేసినా రాజ్యాంగ నియమాలకు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

## ఎన్జీటీ తీర్పునకు విరుద్ధంగా రాజధాని నిర్మాణాలు

### వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్ ఆగ్రహం



**సాక్షి, న్యూఢిల్లీ:** అమరావతిలో జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్జీటీ) ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాలు చేపడుతోందని వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్, పర్యావరణవేత్తలు విక్రం సోని, సత్యనారాయణ, అనుమోలు గాంధీ మండిపడ్డారు. శనివారం వారు ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఎన్జీటీ తీర్పు ప్రకారం కృష్ణా నదికి రెండువైపులా రెండు కిలోమీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని చెప్పినప్పటికీ, నదికి సమీపంలోనే సింగపూర్ స్టార్టప్ ఏరియాను ఈ ప్రాంతంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు కూడా చేస్తోందని తెలిపారు. మరోవైపు లంక గ్రామాలు ఉండకూడదన్న రీతిలో కృష్ణా నదిలో భారీగా ఇసుక డ్రెడ్జింగ్‌కు పాల్పడుతోందని, వెంకటపాలెంను పూర్తిగా ఖాళీ చేశారని, ఇలా డ్రెడ్జింగ్ చేయడం వల్ల జీవావరణ వ్యవస్థ నాశనమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్జీటీ తీర్పును ఉల్లంఘించడంపై కోర్టులను ఆశ్రయించినట్టు తెలిపారు.

## తెలుగు వైద్యుడికి అరుదైన గౌరవం

### ఇటలీకి చెందిన సంస్థకు డైరెక్టర్‌గా డా.వికాస్ నియామకం



**సాక్షి, అమరావతి:** హైదరాబాద్‌కు చెందిన దంత వైద్య నిపుణులు డా.వికాస్‌గౌడ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఇటలీలోని ‘యూనివర్సిటీ డెగ్లి స్టడీ ది జెనోవా’ తొలిసారిగా తమ సంస్థకు డైరెక్టర్‌గా నియమించింది. భారతీయ వైద్యుడిని డైరెక్టర్‌గా నియమించడం ఇదే తొలిసారి. దంతవైద్యంలో ఇంప్లాంటాలజీలో అనుభవం గడించిన ఈయనను విద్యాబోధనకు గాను అక్కడ డైరెక్టర్ హోదా కల్పించినట్టు యూనివర్సిటీ తెలిపింది. దంత వైద్యంలో అత్యంత ఆధునిక ఇంప్లాంటాలజీలో కోర్సుల నిర్వహణ, విద్యాబోధనలో చురుకైన పాత్ర పోషించగలరని ఆశిస్తున్నట్టు డా.వికాస్‌గౌడ్‌కు పంపిన లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికే పలు అంతర్జాతీయ సమావేశాల్లో డెంటల్ ఇంప్లాంటాలజీపై పరిశోధనా పత్రాలు సమర్పించడమే కాకుండా, పలువురు విద్యార్థులకు ఆయన ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

# గర్భిణులకు వైద్యం.. అందని ద్రాక్షే!!

- రాష్ట్రంలో 44 శాతం మందే వైద్య పరీక్షలకు..
- గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందుబాటులో లేకపోవడమే కారణం
- అవగాహనా లోపంతో కొందరు దూరం..
- జాతీయ కుటుంబ సంక్షేమ శాఖ సర్వేలో వెల్లడైన నిజాలు

**సాక్షి, అమరావతి**

గర్భస్థ శిశువు, గర్భిణి ఆరోగ్యానికి సంబంధించి ప్రతినెలా వైద్య పరీక్షలు చేయించుకుంటేనే సుఖ ప్రసవం అవ్వడంతోపాటు తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. కడుపులో బిడ్డ ఎలా పెరుగుతోంది, బయటి ప్రపంచం చూడని ఆ బిడ్డకు ఆహారం సరిగా అందుతోందా లేదా.. ఆక్సిజన్ బాగా అందుతోందా లేదా వంటివన్నీ తెలుసుకోవాలంటే మహిళ గర్భం దాల్చిన నుంచి ప్రసవం వరకూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు అవసరం. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఈ వైద్య పరీక్షలు చాలామంది గర్భిణులకు అందని ద్రాక్ష అవుతున్నాయి. అందుబాటులో ఆస్పత్రులు లేకపోవడం, ఒకవేళ ఆస్పత్రులు ఉన్నా సకాలంలో వైద్యులు ఉండకపోవడం వంటి కారణాలతో చాలామంది గర్భిణులు నెలసరి వైద్య పరీక్షలకు వెళ్లలేని పరిస్థితి. రాష్ట్రంలో గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అయ్యేవరకూ కేవలం 44 శాతం మంది మహిళలు మాత్రమే వైద్య పరీక్షలకు వెళుతున్నారు. 56 శాతం మంది గర్భిణులు ప్రసవమయ్యే లోపు ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే వైద్య పరీక్షలకు వస్తున్నట్టు జాతీయ కుటుంబ సంక్షేమశాఖ సర్వేలో తేలింది. దీనివల్ల కాన్పుల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. వైద్య పరీక్షల్లో భాగంగా విటమిన్‌ల లోపం, అయోడిన్ లోపం, షుగర్ స్థాయి అసాధారణంగా ఉండటం, రక్తపోటు ఎలా ఉన్నాయి, అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా పిండం(బిడ్డ) పెరుగుదల, ఇనుప ధాతువు(ఐరన్) లోపం ఉంటే సరిచేసుకోవడం వంటివన్నీ బయటపడతాయి. కానీ వైద్య పరీక్షలకు వెళ్లకపోవడం కారణంగా ఇవన్నీ తెలియకపోవడంతో గర్భస్థ శిశువులకు నష్టం వాటిల్లుతోంది. చాలామంది మహిళలకు వైద్య పరీక్షలపై అవగాహన లేకపోవడం, అవగాహన ఉన్నా వైద్యసేవలు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు వారిని వేధిస్తున్నాయి. ఈ కారణంగా గర్భంలోనే శిశువు మృతి చెందడం, ప్రసవ సమయంలో కష్టాలు వంటివి జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో ప్రభుత్వాసుపత్రుల్లో ఏటా 3 లక్షల వరకూ ప్రసవాలు జరుగుతున్నట్టు అంచనా.



**వివిధ జిల్లాల్లో గర్భిణిగా ఉన్నప్పుడు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలకు వస్తున్న వారి శాతం..**

| | |
|---|---|
| అనంతపురం | 47.0 |
| చిత్తూరు | 45.3 |
| తూర్పుగోదావరి | 44.1 |
| గుంటూరు | 32.6 |
| కృష్ణా | 60.7 |
| కర్నూలు | 37.3 |
| ప్రకాశం | 38.2 |
| శ్రీకాకుళం | 42.1 |
| నెల్లూరు | 55.7 |
| విశాఖపట్నం | 44.8 |
| విజయనగరం | 42.5 |
| పశ్చిమగోదావరి | 44.7 |
| వైఎస్సార్ కడప | 51.5 |

### అత్యల్పంగా గుంటూరు జిల్లాలో..

రాష్ట్రం మొత్తమ్మీద గర్భిణులు వైద్య పరీక్షలకు వస్తున్న వారిలో అత్యల్పంగా గుంటూరు జిల్లాలో ఉండటం ఆశ్చర్యం. రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న గుంటూరు జిల్లాలో కేవలం 32.6 శాతం మంది మాత్రమే పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. అత్యధికంగా 60.7 శాతం మంది గర్భిణులు కృష్ణా జిల్లాలో పూర్తిస్థాయిలో వైద్యపరీక్షలకు వస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో గత నాలుగు మాసాలుగా గర్భిణులకు ఐరన్ ఫోలిక్ మాత్రలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు చెబుతున్నారు.

## సోమవారం యథావిధిగా పదో తరగతి పరీక్ష

**సాక్షి, అమరావతి:** శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సెలవు ప్రకటించినప్పటికీ ఆ రోజున పదో తరగతి పరీక్ష యథావిధిగా జరుగుతుందని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ముందు ప్రకటించిన పరీక్షల షెడ్యూల్‌లో ఎటువంటి మార్పు ఉండదని, ఈ విషయాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో సూచించారు.

## టెట్ రెస్పాన్స్ షీట్ల దరఖాస్తులకు 31 వరకు గడువు

### టెట్ కన్వీనర్ సుబ్బారెడ్డి వెల్లడి

**సాక్షి, అమరావతి:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) మార్కుల్లో వ్యత్యాసం ఉందని భావించిన అభ్యర్థులు రెస్పాన్స్ షీట్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోడానికి ఈనెల 31 వరకు గడువు పొడిగించినట్లు టెట్ కన్వీనర్ ఎ.సుబ్బారెడ్డి తెలిపారు. అభ్యర్థులు రూ. 200 చెల్లించి ఓటీపీ వచ్చిన తరువాత సంబంధిత వెబ్‌సైట్ ద్వారా రెస్పాన్స్ షీట్లు పొందవచ్చన్నారు. ఇప్పటి వరకు 8,114 మంది రెస్పాన్స్ షీట్ల కోసం దరఖాస్తు చేసుకోగా, వారిలో 3,398 మంది వాటిని డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. మార్కుల్లో తేడా ఉందని దరఖాస్తు చేసుకున్న 2,880లో 2,450 పరిష్కరించామన్నారు. కులం, తదితర తేడాలకు సంబంధించి 5,771 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వాటిలో 800 పరిష్కరించామని వివరించారు. http://aptet17reports.apcfss.in వెబ్‌సైట్‌లో రెస్పాన్స్ షీట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## కార్మికుల కనీస వేతనాలను సవరించడం లేదు

### హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం

**సాక్షి, హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్‌లో కనీస వేతనాల చట్టం అమలుకు నోచుకోవడం లేదని, కార్మికుల కనీస వేతనాలను సవరించాల్సి ఉన్నా ఆ పని చేయడం లేదంటూ హైకోర్టులో ప్రజా పిల్ దాఖలైంది. వేతన సవరణలో కార్మికులు తీవ్ర అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారని, ఎటువంటి జాప్యం చేయకుండా వేతనాలను సవరించేందుకు చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఏపీ రాష్ట్ర మల్టీపుల్ కాంట్రాక్టర్స్ లేబర్ యూనియన్ కార్యదర్శి ఎం.శ్రీనివాసమూర్తి ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్‌లను ప్రతివాదులుగా పేర్కొన్నారు. కనీస వేతనాల లో కార్మికుల హక్కుల ఉల్లంఘన జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పిటిషనర్ తెలిపారు. రాష్ట్రంలో చివరిసారి 2005లో కార్మికుల కనీస వేతన సవరణ జరిగిందని వివరించారు. కనీస వేతనాల లెక్కింపులో ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని హైకోర్టు తప్పుపట్టిందన్నారు. వేతన సవరణకు కార్మికులు కాళ్లు అరిగేలా తిరుగుతున్నా ప్రయోజనం ఉండటం లేదన్నారు.

# బీజేపీతో చంద్రబాబు లాలూచీ

- సీఎంకు తెలియకుండానే జైట్లీని సుజనా కలిశారా?: ఎంపీ వైవీ సుబ్బారెడ్డి
- హోదా కోసం ఎవరు అవిశ్వాస తీర్మానం పెట్టినా మద్దతిస్తాం



**సాక్షి, హైదరాబాద్:** టీడీపీ మాజీ మంత్రులను కేంద్ర మంత్రుల వద్దకు పంపి రహస్య మంతనాలు జరుపుతూ సీఎం చంద్రబాబు లాలూచీ రాజకీయాలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి దుయ్యబట్టారు. సుజనా చౌదరిని కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ వద్దకు పంపడం వెనుక రహస్యం ఏమిటని ప్రశ్నించారు. ‘చంద్రబాబుకు తెలియకుండానే సుజనాచౌదరి అరుణ్‌జైట్లీని కలిశారా? నాలుగేళ్లుగా ప్రజలను మోసగించింది చాలక ఇంకా ఈ నాటకాలెందుకు?’ అని నిలదీశారు. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లు ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఏనాడూ ప్రత్యేక హోదా గురించి అడగకుండా ఇప్పుడు నాటకాలాడుతున్నారని విమర్శించారు. ‘రాష్ట్ర ప్రగతికి శ్వాస లాంటి ప్రత్యేక హోదా సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఎవరు అవిశ్వాస తీర్మానం పెట్టినా మద్దతిస్తామని మా పార్టీ మొదటి నుంచి ఒకే మాట చెబుతూ వస్తోంది. పార్టీ తరపున మళ్లీ అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాం. కాంగ్రెస్ కూడా తర్వాత ఇదే అంశంపై నోటీసు ఇచ్చినట్లు తెలిసింది. ఇది మంచి పరిణామమే. ప్రధాన ప్రతిపక్షం కూడా నోటీసు ఇచ్చినందున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుంది. కాంగ్రెస్ ఇచ్చిన అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చినా మేం మద్దతు ఇస్తాం..’ అని వైవీ సుబ్బారెడ్డి ప్రకటించారు.

**అవినీతి లేకుంటే విచారణకు భయమెందుకు?**

చంద్రబాబు స్కీమ్‌లన్నీ స్కామ్‌లుగా మారాయని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ‘పట్టిసీమలో రూ.వందల కోట్ల అవినీతి జరిగిందని, మట్టి మొదలు ఇసుక వరకూ అంతా టీడీపీ నేతలు దోచుకుంటున్నారని మేం రెండున్నరేళ్లుగా చెబుతున్నాం. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధారాలతో సహా అసెంబ్లీలో టీడీపీ అవినీతిని వివరిస్తుంటే సర్కారు నోరు నొక్కింది. పట్టిసీమలో నిధులు పక్కదారి పట్టాయని స్వయంగా ‘కాగ్’ నిగ్గుతేల్చింది. నిజంగా అవినీతి లేకపోతే దీనిపై సీబీఐ విచారణ కోరడానికి చంద్రబాబుకు భయమెందుకు? చివరకు మరుగుదొడ్ల నిర్మాణంలోనూ అవినీతి కంపు కొడుతోంది. అప్పట్లో టీడీపీతో కలిసి ఉన్నందున బీజేపీ నాయకులు ఈ అవినీతి గురించి మాట్లాడలేదు’ అని సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

**చిత్తశుద్ధి ఉంటే రాజీనామాలకు కలిసి రావాలి**

ప్రత్యేక హోదా సంజీవనే అని మొదటి నుంచి చెబుతున్నామని వైవీ సుబ్బారెడ్డి గుర్తు చేశారు. అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చినా ఎన్డీఏ సర్కారు సభలో చర్చకు రాకుండా చేస్తోందన్నారు. ‘తీర్మానానికి మద్దతు ఇచ్చేవారి సంఖ్యను లెక్కించడానికి సభ ఆర్డర్‌లో లేదని సాకులు చెబుతోంది. వందమంది ఎంపీలు ఆందోళన సాగిస్తున్నా ఆర్థిక బిల్లును ఆమోదించుకోలేదా? అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చినా రాకున్నా సమావేశాల చివరి రోజు పార్టీ ఎంపీలంతా రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే టీడీపీ ఎంపీలతో రాజీనామాలు చేయించాలి’ అని సూచించారు.

**రేపు వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ భేటీ**

తాము ఐదుగురు ఎంపీలమే ఉన్నా ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల పక్షాన హోదా కోసం పోరాడుతున్నామని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. మంగళ, బుధవారాల్లో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించడం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్లమెంటరీ పార్టీ సమావేశం కానున్నట్లు చెప్పారు.

## వేలిముద్రలు పడలేదని రేషన్ ఇవ్వరా?

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సభ్యుల ప్రశ్నల వర్షం

**సాక్షి, అమరావతి:** చాలామంది పేదలకు వేలిముద్రలు పడలేదని రేషన్ ఇవ్వడం లేదు.. దీంతో పాటు వలసలు వెళ్లిన వారికి రేషన్ కార్డులు రద్దయితే ఉన్న చోట కార్డులు తెచ్చుకోవాలంటే యుద్ధమే చేయాల్సి వస్తోందని పలువురు సభ్యులు అన్నారు. శనివారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్ కార్డులపై సభ్యులు ప్రశ్నించారు. విశాఖపట్నంలో పలు జిల్లాలకు చెందిన వాళ్లు ఉపాధి, ఉద్యోగాల కోసం వచ్చారు, వారిలో చాలామందికి కార్డులు లేవని రామకృష్ణబాబు అన్నారు. ఆధార్ లింకు లేదని సరుకులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. తక్షణమే ఏజెన్సీ ప్రాంతాల్లో వేలిముద్రల విధానం తీసెయ్యాలని కోరారు. దీనికి పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సమాధానమిస్తూ.. ఎక్కడి నుంచి ఎక్కడికైనా కార్డును బదిలీ చేసుకోవచ్చని, ఎవరికైనా కార్డుల్లో ఇబ్బందులు వస్తే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. సభలో ఇంత మంది ఎమ్మెల్యేలు రేషన్ కార్డుల సమస్యలు చెబుతున్నారంటే అది నిజమై ఉంటుందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పీకర్ కోడెల సూచించారు. ఇలా ఉండగా, 2008లో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఏర్పాటైన ఫార్మా–డీ కోర్సును పూర్తి చేసిన అభ్యర్థులు వీధిన పడ్డారని గద్దె రామ్మోహన్‌రావు, ప్రభాకర్ చౌదరి ప్రశ్నించారు. దీనిపై మంత్రి గంటా స్పందిస్తూ కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**ప్రత్తిపాటి బంధువులున్నారా?:** రాష్ట్రంలో సినిమా థియేటర్లలో ఇష్టానుసారం దోచుకుంటున్నా వాటిపై దాడులు ఎందుకు చేయడం లేదని, మంత్రి ప్రత్తిపాటి బంధువులకేమైనా థియేటర్లున్నాయా? అని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి పుల్లారావు సమాధానమిస్తూ.. కొన్ని తినుబండారాలపై రేట్ల నియంత్రణ తమ పరిధిలో లేదని, లీగల్ మెట్రాలజీ విభాగం చూసుకుంటుందన్నారు. టికెట్ల ధరలపై కూడా కలెక్టర్లు నియంత్రించాలన్నారు. కాగా, సాంస్కృతిక శాఖ ఉత్సవాలు, సంప్రదాయ ఉత్సవాల కోసం విశాఖపట్నంలో రవీంద్రభారతి ఆడిటోరియం కడతామని స్వయానా మంత్రి గంటా చెప్పారని, కానీ ఆ స్థలాన్ని ఏదో పరిహారం కింద లూలూ గ్రూపునకు కట్టబెట్టడం ఏంటని విష్ణుకుమార్‌రాజు ప్రశ్నించారు.

**పరిహారంలో జాప్యమెందుకు?:** అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో మూడేళ్లలో 119 మంది మృతి చెందితే 38 మందే మృతి చెందినట్టు గుర్తించారని, ఇది దారుణమన్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లింపులో ఏడాది పడుతోందని దీనికి కారణమేంటో చెప్పాలని ధూళిపాళ్ల నరేంద్ర కోరారు.

## వాయిదా వేసుకుంటూ పోతే సభ నడపడమెందుకు?

### పీడీఎఫ్ సభ్యుడు విఠపు బాలసుబ్రమణ్యం

**సాక్షి, అమరావతి:** సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వకుండా తప్పించుకునేందుకు ప్రశ్నలను వాయిదా వేసుకుంటూ పోతే సభ నడపడం ఎందుకు అధ్యక్షా? అంటూ శాసనమండలి చైర్మన్ ఎన్.ఎం.డి.ఫరూఖ్‌ను పీడీఎఫ్ సభ్యుడు విఠపు బాలసుబ్రమణ్యం ప్రశ్నించారు. శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిందేనని, మంత్రులు అందుబాటులో లేరనే ఉద్దేశంతో ప్రశ్నలను వాయిదా వేసుకుంటూ పోవడం సరైన చర్య కాదన్నారు. సభ్యుల విజ్ఞప్తి మేరకే ప్రశ్నలను వాయిదా వేశానే తప్ప తాను వాయిదా వేయలేదని చైర్మన్ సమాధానం ఇచ్చారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అచ్చెన్నాయుడు సమాధానం ఇస్తూ పురాతన ఆలయాల నవీకరణ పథకం కింద రాష్ట్రంలో 73 ఆలయాలను నవీకరించినట్లు వెల్లడించారు. ఇందుకోసం రూ. 22.67 కోట్లు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో దేవాలయాలు నిర్మించేందుకు దరఖాస్తు చేస్తే టీటీడీ నిధులతో నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే దేవాలయాల నిర్మాణానికి రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలో 10 శాతం, మిగిలిన జిల్లాలో 25 శాతం కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీపీఎఫ్ ఖాతాలను ప్రారంభించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి పి.నారాయణ వెల్లడించారు.

### 2022 నాటికి ప్రతీ ఇంటికి నీటికి కుళాయి

2022 నాటికి రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కుళాయిని ఏర్పాటు చేయడమే కాకుండా ఒక్కొక్కరికి రోజు 70 లీటర్ల నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. శనివారం మండలిలో గ్రామీణ నీటి సరఫరాపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి మాట్లాడారు. రూ.22,000 కోట్ల వ్యయంతో 16,000 కి.మీ. పైపులైన్లు, ఏడు వేల ఓవర్‌హెడ్ ట్యాంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ప్రధాని కోర్టులను ప్రభావితం చేస్తున్నారు

### టీడీపీ ఎమ్మెల్యేల ఆరోపణ

**సాక్షి, అమరావతి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోర్టులను ప్రభావితం చేస్తున్నారని తెలుగుదేశం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆరోపించారు. శనివారం మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. ప్రధానిని విజయసాయిరెడ్డి కలిసి వచ్చిన తర్వాత ఈడీ రెండు కేసులను కొట్టివేయడమే దీనికి నిదర్శనమని అన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు అడుగుతున్నారని, ఎమ్మెల్సీ స్థానానికి తక్షణం రాజీనామా చేయాలని బుద్ధా వెంకన్న డిమాండ్ చేశారు. దేశంలో జరుగుతున్న అవినీతిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరిపించే దమ్ము బీజేపీకి ఉందా? అంటూ బీద రవిచంద్ర ప్రశ్నించారు.

## రాష్ట్ర సమస్యలు అమిత్‌షాకు తెలియవు

### ఆయన లేఖకు సమాధానమిస్తాం: నారా లోకేశ్

**సాక్షి, అమరావతి:** రాష్ట్ర సమస్యలపై భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు అవగాహన లేదని, ఆయన రాసిన లేఖలోని అంశాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమిత్‌షా రాసిన లేఖపై శనివారం అసెంబ్లీ లాబీల్లో ఆయన తనను కలసిన మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఇస్తున్న నిధులకు వినియోగ పత్రాలు (యూసీ) ఇవ్వలేదనడం సరికాదని, ఎప్పటికప్పుడు వాటిని కేంద్ర ప్రభుత్వానికి అందిస్తూనే ఉన్నామన్నారు. ప్రత్యేక హోదా కోసం పోరాడుతుంటే యూసీలు లింక్ పెడుతున్నారని, అసలు ప్రత్యేక హోదాకు, యూసీకు సంబంధం ఏమిటన్నారు. ప్రత్యేక హోదాతో సహా విభజన చట్టంలోని అన్ని అంశాలను నెరవేర్చాల్సి ఉందని, అందుకు యూసీలు అవసరమా అని ప్రశ్నించారు. ఎన్డీఏ నుంచి బయటకు రావాలని ఆవేశంగా నిర్ణయం తీసుకున్నారంటూ తమ పార్టీని అమిత్‌షా తప్పుబట్టడం సరికాదన్నారు. ప్రత్యేక హోదాతో సహా విభజన హామీలను కేంద్రం నెరవేర్చకపోవడంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు వీలుగా మంత్రి పదవులకు తమ వాళ్లు రాజీనామాలు చేసినా స్పందన కనిపించలేదన్నారు. ఆ తరువాత ఎన్డీఏలోనే కొనసాగామన్నారు. ఎన్డీఏ నుంచి బయటకు రావడం ఆవేశంతో తీసుకున్న నిర్ణయం కాదన్నారు. అమిత్‌షా లేఖకు త్వరలోనే పూర్తిస్థాయి ఆధారాలతో సీఎం చంద్రబాబు సమాధానమిస్తారని లోకేశ్ చెప్పారు.

## సంక్షేమానికి పెద్దపీట

### మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, పరిటాల సునీత, అచ్చెన్నాయుడు

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, కె.అచ్చెన్నాయుడు, పరిటాల సునీత పేర్కొన్నారు. శనివారం శాసనసభలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా శిశు సంక్షేమంపై స్వల్పకాలిక చర్చలో వారు మాట్లాడారు. నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సంక్షేమ కోసం సబ్‌ప్లాన్‌లను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. పరిటాల సునీత మాట్లాడుతూ అంగన్‌వాడీ వ్యవస్థను మరింతగా బలోపేతం చేసి పిల్లలు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. మహిళా సాధికారత కోసం డ్వాక్రా సంఘాలను పటిష్టం చేస్తున్నామని.. ఒక్కో మహిళకు పసుపుకుంకుమ కింద ఇప్పటికే రూ.8 వేల వంతున ఇచ్చామన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కులవృత్తుల వారికి ఆదరణ కింద రూ.750 కోట్లతో అధునాతనమైన పనిముట్లను పంపిణీ చేస్తామన్నారు. చేనేత కార్మికులకు రూ.వంద కోట్ల మేర రుణమాఫీ చేస్తున్నామన్నారు. 50 ఏళ్లు నిండిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు పెన్షన్ పంపిణీ చేస్తున్నామని వివరించారు.

## కాళోజీ వర్సిటీ, నిమ్స్‌లో పీజీ మెడికల్ కోర్సులు

తెలంగాణలోని కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (కేఎన్ఆర్‌యూహెచ్ఎస్), నిజామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎన్ఐఎంఎస్), అనుబంధ కళాశాలల్లో 2018-19కి గాను కాంపిటెంట్ అథారిటీ కోటా మెడికల్ పీజీ సీట్ల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన విడుదలైంది. కోర్సులు: పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ/డిప్లొమా. అర్హతలు: సంబంధిత విభాగాల్లో ఎంబీబీఎస్‌తోపాటు నీట్ పీజీ-2018 క్వాలిఫై స్కోర్. దరఖాస్తు విధానం: ఆన్‌లైన్. చివరి తేదీ: మార్చి 28, 2018.
వెబ్‌సైట్: knruhs.in, http://tspgmed.tsche.in



మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com




# ఎంఎన్‌సీ బ్యాంకులు..

## మెరిసే కెరీర్‌కు వేదికలు!

**పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఉద్యోగం అంటే ఎంట్రీ లెవల్లో క్లరికల్ లేదా పీఓ స్థాయితో కెరీర్ ప్రారంభించొచ్చు. కానీ..ఎంఎన్‌సీ(మల్టీ నేషనల్ కంపెనీ) బ్యాంకులు, ఇతర ప్రైవేటు బ్యాంకుల్లో కొలువు కోసం ఆయా బ్యాంకులు వేర్వేరుగా చేపట్టే నియామక ప్రక్రియల్లో విజయం సాధించాల్సిందే. అంతేకాకుండా పబ్లిక్ సెక్టార్ బ్యాంకులతో పోల్చితే.. ఎంఎన్‌సీ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకుల్లో జాబ్ ప్రొఫైల్స్, కెరీర్ అవకాశాలపై అభ్యర్థులకు సందేహాలు అనేకం. ఇటీవల కాలంలో దేశంలో ఎంఎన్‌సీ బ్యాంకుల విస్తరణతోపాటు ఉద్యోగావకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో.. ఎంఎన్‌సీ బ్యాంకుల్లో కొలువు సాధన గురించి తెలుసుకుందాం..**



### విభిన్న హోదాలు

ఎంఎన్‌సీ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకుల్లో ఎంట్రీ లెవల్లో విభిన్న హోదాలతో ఖాళీలు ఉంటున్నాయి. పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో క్లరికల్ కేడర్(క్లర్క్ కేడర్)గా పేర్కొనే పోస్టులను.. ఎంఎన్‌సీ బ్యాంకులు కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్/కస్టమర్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పేర్కొంటున్నాయి. ఈ పోస్టుల్లోకి నియామకాల కోసం సొంతంగా తమ వెబ్‌సైట్స్‌లో ప్రకటనలివ్వడంతోపాటు జాబ్ పోర్టల్స్‌తో ఒప్పందాల ద్వారా తమకు సరిపడే అభ్యర్థులను గుర్తిస్తున్నాయి. వారికి కొంతకాలం శిక్షణనిచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి.

### స్పెషలైజ్డ్ ఉద్యోగాలు

ఎంఎన్‌సీ బ్యాంకులు బ్యాక్ ఎండ్‌లో కీలకంగా భావించే స్పెషలైజ్డ్ ఉద్యోగాలకు తరచూ నియామకాలు జరుపుతున్నాయి. ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్, ట్యాక్సేషన్ మేనేజర్, మేనేజర్-న్యూప్రొడక్ట్స్ వంటి హోదాలతో జాబ్ ఆఫర్స్ ఇస్తున్నాయి. ఈ కొలువులు సొంతం చేసుకోవాలంటే.. అభ్యర్థులు సంబంధిత విభాగాల్లో అకడమిక్‌గా కనీసం పీజీ పూర్తిచేసుండాలి. అలాగే ట్యాక్సేషన్, ఇంటర్నల్ ఆడిట్ తదితర విభాగాల్లో మేనేజర్స్ వంటి పోస్టుల కోసం సీఏ కోర్సు ఉత్తీర్ణతను అదనపు అర్హతగా పరిగణిస్తూ వారికి పెద్దపీట వేస్తున్నాయి.

### టెక్నికల్ జాబ్స్

ఎంఎన్‌సీ బ్యాంకులు నిర్వహణకు సంబంధించిన ఉద్యోగాలతోపాటు టెక్నికల్ జాబ్స్‌ను కూడా అందిస్తున్నాయి. అధిక శాతం బ్యాంకులు నెట్ వర్కింగ్ లీడ్, జావా లీడ్, ఐటీ మేనేజర్స్ వంటి కొలువులను సంబంధిత విభాగాల్లో బీటెక్, ఎంటెక్ ఉత్తీర్ణులతో భర్తీ చేస్తున్నాయి. వీటిల్లో చేరిన ఉద్యోగులు బ్యాంకు అనుసరిస్తున్న సాఫ్ట్‌వేర్ విధానాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. వాటి అప్లికేషన్ ప్రాసెస్‌పై బ్యాంకు సిబ్బందికి అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఎంఎన్‌సీ బ్యాంకులు కేవలం కస్టమర్ సర్వీస్, ఐటీ సర్వీస్ వంటివే కాకుండా.. బిజినెస్ కార్యకలాపాల విస్తరణ పరంగా అనలిస్ట్‌లకు సైతం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాయి. డేటా అనలిస్ట్, బిజినెస్ అనలిస్ట్, టెక్నికల్ అనలిస్ట్ వంటి ఉద్యోగాలు కీలకంగా మారాయి.

### మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్లకు పెద్దపీట

క్షేత్ర స్థాయిలో కార్యకలాపాల పరంగా బ్యాచిలర్ డిగ్రీ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తున్నప్పటికీ.. కీలకమైన విభాగాల్లో ఎంఎన్‌సీలు మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇటీవల కాలంలో పలు ఎంఎన్‌సీ బ్యాంకులు ఐఐఎంలు, ఐఐటీల్లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహించి.. సగటున రూ.15లక్షల వార్షిక వేతనంతో ఆఫర్ లెటర్స్ అందిస్తున్నాయి.

### ఆకర్షణీయ వేతనాలు

ఎంఎన్‌సీ బ్యాంకుల్లో వేతనాలు ఆకర్షణీయంగా ఉంటున్నాయి. క్లరికల్ కేడర్‌లో సగటున రూ.ఐదు లక్షల వార్షిక వేతనం లభిస్తోంది. ఇంగ్లిష్ స్పీకింగ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ ఉండి.. ఫోన్ బ్యాంకింగ్ రిలేషన్స్ విభాగంలో చేరిన వారు కనీసం రూ.మూడు లక్షల వార్షిక వేతనం అందుకోవచ్చు.

### ప్రైవేటు బ్యాంకుల్లో

దేశంలోని పలు ప్రైవేట్ బ్యాంకులు తమదైన సొంత ప్రక్రియ ద్వారా నియామకాలు జరుపుతున్నాయి. ముఖ్యంగా ప్రొబేషనరీ ఆఫీసర్ స్థాయి పోస్టుల భర్తీ కోసం కొన్ని ఇన్‌స్టిట్యూట్‌లతో ఒప్పందాలు కుదుర్చుకొని ప్రత్యేక కోర్సులు నిర్వహిస్తున్నాయి. పోటీ పరీక్షలో ఉత్తీర్ణత ద్వారా ఆయా కోర్సులకు అభ్యర్థులను ఎంపికచేసి.. సమర్థవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్న వారికే పీవో హోదాలో అవకాశం కల్పిస్తున్నాయి. ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంకు సహా పలు ప్రైవేటు బ్యాంకులు ఈ విధానంలోనే పీఓ స్థాయి ఉద్యోగాల ఎంపిక చేపడుతున్నాయి.

### విధి నిర్వహణ

ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోల్చుకుంటే.. ఎంఎన్‌సీ బ్యాంకుల్లో విధి నిర్వహణలో ఒత్తిడి కొంత ఎక్కువే అని చెప్పొచ్చు. నిరంతరం బృంద సమావేశాలు, లక్ష్యాలు నిర్దేశించడం, వాటిని పూర్తి చేసే క్రమంలో ఒత్తిడి సర్వసాధారణంగా మారిందని పలువురు ఉద్యోగులు పేర్కొంటున్నారు. కొన్ని బ్యాంకుల్లో టార్గెట్స్ చేరుకోలేని వారికి ఎప్పుడైనా ఉద్వాసన పలికే పరిస్థితి కూడా ఉందని చెబుతున్నారు.

### ప్రతిభ ఉంటే

ఎంఎన్‌సీ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకుల్లో విధి నిర్వహణ పరంగా చురుగ్గా వ్యవహరిస్తూ, మంచి ప్రతిభ చూపితే వేగంగా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు. అదే పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో పదోన్నతుల పరంగా నిర్దిష్టంగా విధి విధానాలు అమలవుతున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పీఓగా కెరీర్ ప్రారంభించిన వారు ఏజీఎం/జీఎం స్థాయికి చేరుకోవడానికి సుదీర్ఘకాలం పడుతుంది. కానీ..ఎంఎన్‌సీ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో కెరీర్ ప్రారంభించిన నాలుగైదేళ్లలోనే పనితీరు ఆధారంగా చీఫ్ మేనేజర్ స్థాయికి చేరుకునే వీలుంది.

### నైపుణ్యాలివే

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎంఎన్‌సీ బ్యాంకులు ఔత్సాహిక ఉద్యోగార్థుల నుంచి కొన్ని ప్రత్యేక నైపుణ్యాలను కోరుకుంటున్నాయి. అవి..
- సాఫ్ట్ స్కిల్స్
- ఇంటర్ పర్సనల్ స్కిల్స్
- మల్టీ కల్చరల్ స్కిల్స్
- ఇంగ్లిష్ స్పీకింగ్
- టీమ్ లీడింగ్
- స్ట్రెస్ మేనేజ్‌మెంట్
- డెసిషన్ మేకింగ్
- ట్రబుల్ షూటింగ్

### స్వీయ అన్వేషణే సాధనం

ఎంఎన్‌సీ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకుల్లో అవకాశాల కోసం స్వీయ అన్వేషణపైనే ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుంది. కొన్ని ఎంఎన్‌సీ బ్యాంకులు క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించినా... కింది స్థాయి పోస్టులకు మాత్రం ఆ విధానం అమల్లో లేదు. కాబట్టి ఖాళీల సమాచారం కోసం ఔత్సాహిక అభ్యర్థులు ఆయా బ్యాంకుల వెబ్‌సైట్లలోని కెరీర్స్/రిక్రూట్‌మెంట్స్ లింక్స్‌ను నిరంతరం చూస్తుండాలి. అదే విధంగా ఎంఎన్‌సీ బ్యాంకు ఉద్యోగాలను ప్రాథమ్యంగా పేర్కొంటూ జాబ్ సెర్చ్ పోర్టల్స్‌లో పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఆయా అవకాశాల గురించి తెలుసుకోవచ్చు. ఆ తర్వాత సంబంధిత బ్యాంకు నియామక విధానానికి అనుగుణంగా సన్నద్ధమై ఎంపిక ప్రక్రియలో పాల్గొనొచ్చు.

### ఎంఎన్‌సీ బ్యాంక్ జాబ్... సానుకూలాంశాలు

- కెరీర్ పరంగా ప్రతిభ చూపితే వేగంగా ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంది.
- సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్ పర్సనల్ స్కిల్స్‌తో విధుల్లో మెరుగ్గా రాణించి ఉన్నతాధికారులను మెప్పించే అవకాశం.
- కెరీర్ ప్రారంభంలో ఎంట్రీ లెవల్ హోదాల్లో సగటున రూ.5లక్షలు.. టెక్నికల్, మేనేజీరియల్ స్థాయి పోస్టులకు సగటున రూ.15 లక్షల వార్షిక వేతనం అందుకునే వీలుంది.
- బ్యాంకింగ్ రంగంలో ఎఫ్‌డీఐలకు అనుమతి నేపథ్యంలో పెరుగుతున్న ఎంఎన్‌సీ బ్యాంకుల కార్యకలాపాలు.
- ప్రతి ఏటా ఇరవై వేలకుపైగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న ఎంఎన్‌సీ, ప్రైవేటు బ్యాంకులు.

### ఎంఎన్‌సీ బ్యాంకుల ఉద్యోగాలు.. ప్రతికూలతలు

- ఒత్తిడితో కూడిన పని వాతావరణం.
- నిరంతర సమావేశాలు.. టార్గెట్స్, డెడ్‌లైన్స్.
- 24×7 పనివాతావరణంలో విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి.
- ఉద్యోగ అభద్రత
- ప్రభుత్వ బ్యాంకులతో పోల్చితే ఇతర సదుపాయాలు, అలవెన్స్‌లు కొంత తక్కువ.

### ఈ నైపుణ్యాలుంటే

ప్రస్తుతం ఎంఎన్‌సీ బ్యాంకులు విస్తరిస్తూ నిరుద్యోగులకు ఉపాధి వేదికలుగా మారుతున్నాయి. ఉద్యోగ భద్రత, విధి నిర్వహణ పరంగా కొన్ని అపోహలు కూడా నెలకొంటున్నాయి. సాఫ్ట్ స్కిల్స్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్(ఒత్తిడి నిర్వహణ) నైపుణ్యాలుంటే సుస్థిర కెరీర్‌కు బాటలు వేసుకోవచ్చు. ముఖ్యంగా ఒత్తిడి నిర్వహణ నైపుణ్యం ద్వారా ఎంతటి సంక్లిష్ట పరిస్థితుల్లోనైనా సునాయాసంగా పనిచేసుకుపోవచ్చు. ఈ నైపుణ్యం ఉన్నత స్థానాలు చేరుకునేందుకు ఒక సాధనంగానూ ఉపయోగపడుతుంది. అంతేకాని..ఎంఎన్‌సీ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకుల్లో రాణించడం కష్టం అనే అభిప్రాయం సరికాదు.

**– ఎస్.రాధాకృష్ణారెడ్డి, క్లస్టర్ హెడ్–రిటైల్ అగ్రి బిజినెస్, హెచ్‌డీఎఫ్‌సీ**

---

**ఏపీపీఎస్సీ గ్రూప్-1 (2016) టాపర్స్ సక్సెస్ స్పీక్స్**

# తల్లి మాటలే ప్రేరణ



**ఏడో తరగతిలో ఉన్నప్పుడే తండ్రి మరణం. తల్లి ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తూ చాలీచాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకురావడం.. బాగా చదువుకొని పైకి రావాలని తరచూ చెప్పడం.. ఆ అబ్బాయి మనసుపై బలమైన ముద్ర వేశాయి. అమ్మ మాటలు వింటూ.. ఆ తల్లి పడుతున్న కష్టం చూస్తూ ఎదిగిన ఆ కుర్రాడు.. జీవితంలో ఎలాగైనా పైకి రావాలని, అందుకు ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగమే మార్గమని భావించాడు. సివిల్స్, గ్రూప్1 వంటి అత్యున్నత లక్ష్యం నిర్దేశించుకొని.. పట్టుదలతో శ్రమించి.. ఏపీపీఎస్సీ తాజాగా విడుదల చేసిన గ్రూప్-1(2016) ఫలితాల్లో ఏపీ టాప్ ర్యాంకర్ (522.5 మార్కులు)గా నిలిచిన అప్పెచెర్ల నిషాంత్ రెడ్డి సక్సెస్ స్పీక్స్ తన మాటల్లోనే..**

మాది అనంతపురం జిల్లా, బుక్కారాయ సముద్రం మండలం, బి.కొత్తపల్లి గ్రామం. నాన్న ఆదిశేఖర్‌రెడ్డి. అమ్మ పార్వతి, ప్రైవేటు స్కూల్లో టీచర్‌గా పనిచేస్తూ నన్ను, చెల్లి దివ్యారెడ్డిని చదివించింది. పదో తరగతి వరకు ఎల్ఆర్‌జీ స్కూల్లో, ఇంటర్ విజయవాడ గౌతమ్‌లో.. ఆ తర్వాత కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కర్నూల్‌లోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో పూర్తిచేశా.

### ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా

అమ్మ మా చిన్నప్పటి నుంచే మేం చదువుకొని పైకి రావాలని తరచూ చెప్పేది. అమ్మ చెప్పిన మాటలు, కుటుంబం నెట్టుకురావడానికి అమ్మ పడుతున్న కష్టం నాపై బలమైన ప్రభావమే చూపాయి. అందుకే చదువుకునే రోజుల్లోనే పెద్ద ప్రభుత్వం ఉద్యోగం సాధించాలనే కసి, పట్టుదల పెరిగింది. ఆర్థిక వెసులుబాటు లేని కుటుంబం కావడంతో ఇంజనీరింగ్ పూర్తయ్యాక ఏడాదిన్నరపాటు ఇఫ్కో టోకియా ఇన్సురెన్స్ కంపెనీలో పనిచేశాను.

### సివిల్స్ ప్రిపరేషన్‌తో

సివిల్స్ కోచింగ్ తీసుకుంటే.. గ్రూప్స్ వంటి పరీక్షలకు కూడా ఉపయోగపడుతుందని ఢిల్లీకి వెళ్లి వాజీరాం అండ్ రవి ఇన్‌స్టిట్యూట్‌లో జీఎస్ కోచింగ్ తీసుకున్నా. సివిల్స్ ప్రిలిమ్స్ రెండుసార్లు దాటాను. ఒకసారి మాత్రమే మెయిన్స్ రాశాను. 2011లో గ్రూప్-1 నోటిఫికేషన్ రావడంతో దానికి హాజరయ్యా. దీంతోపాటు ఎస్ఎస్‌సీ, ఆర్‌బీఐ, బీమా సంస్థల్లో ఉద్యోగాల ప్రకటనలు విడుదలైనప్పుడు అవీ రాసా. అలా ఎస్ఎస్‌సీ సీజీఎల్‌లో రెండుసార్లు నాన్ ఇంటర్వ్యూ పోస్టులు వచ్చాయి. 2013లో యునైటెడ్ ఇన్సూరెన్స్‌లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టుకు ఎంపికై ఉద్యోగంలో చేరాను.

### రోజువారీ షెడ్యూల్

బీమా కంపెనీలో ఏవో ఉద్యోగం చేస్తూనే గ్రూప్-1కు సన్నద్ధమయ్యాను. గ్రూప్-1కు గంటల ప్రకారం కాకుండా.. రోజువారి షెడ్యూల్ పూర్తయ్యే విధంగా చదవడం అలవాటు చేసుకున్నా. సిలబస్ ప్రకారం ప్రతి రోజు చదువుతూ నోట్స్ రాసుకోవడం వల్ల ప్రిపరేషన్ సులువుగా జరిగింది. ప్రిపరేషన్‌లో భాగంగా అన్ని సబ్జెక్టులకు ఒకే ప్రాధాన్యం ఇచ్చా. సైన్స్ అండ్ టెక్నాలజీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్ పేపర్లు.. స్కోరింగ్‌కు ఎక్కువ అవకాశం ఉండటంతో వాటిపై ప్రత్యేకంగా దృష్టిసారించా. ఇండియన్ ఎకనామిక్ సర్వే, ఏపీ ఎకనామిక్ సర్వే, మృణాల్ వెబ్‌సైట్ ద్వారా ఎకానమీపై అవగాహన పెంచుకున్నా.

### వేగంగా రాయడం

పాలిటీకి లక్ష్మీకాంత్ పుస్తకం, హిస్టరీకి శీనయ్య మెటీరియల్, కరెంట్ ఎఫైర్స్ కోసం విజన్ ఐఏఎస్ కరెంట్ అఫైర్స్ మేగజైన్‌పై ఆధారపడ్డాను. తెలుగు అకాడమీ పుస్తకాలు చదువుతూ, వాటికి సమకాలీన అంశాలను జోడిస్తూ సొంత నోట్స్ సిద్ధం చేసుకున్నా. ఉదాహరణకు సిలబస్‌లో జీఎస్ఎల్వీ, పీఎస్ఎల్వీ, స్పేస్ టెక్నాలజీ అని ఇస్తారు. మనం దానికి సంబంధించిన చంద్రయాన్, మంగళ్‌యాన్‌లు తెలుసుకోవాలి. మెయిన్‌లో వినూత్నంగా రాయడానికి ప్రయత్నించాను. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు ఎక్కువ వచ్చినా.. మొత్తంగా 20–30 మార్కులు ఎక్కువ వచ్చేలా ప్రయత్నించా. గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు లోతుగా అన్ని కోణాల్లో ఆయా అంశాలను చదవడంతోపాటు వేగంగా రాయడం కూడా అలవాటు చేసుకోవాలి.

### ఇంటర్వ్యూ ఇలా

ఇంటర్వ్యూలో వ్యక్తిగత ప్రొఫైల్, జాబ్‌ప్రొఫైల్, జిల్లా సమాచారంతోపాటు జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రీయ కరెంట్ ఎఫైర్స్‌పై ప్రశ్నలు అడిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, వాటిపై నా అభిప్రాయాన్ని తెలుసుకునేలా ప్రశ్నలు ఎదురయ్యాయి.

### అడిగిన కొన్ని ప్రశ్నలు

ఇంజనీరింగ్ తర్వాత ఏం చేశారు?, అనంతపురంలో పోస్టింగ్ ఇస్తే ఎలాంటి చర్యలు చేపడుతారు?, రాష్ట్రానికి రూ.2లక్షల కోట్ల బడ్జెట్, పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి కదా.. ఏపీకి కేంద్ర సహాయం అవసరమా?, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను ఎందుకు పెంచారు?, పీఎన్‌బీ స్కామ్‌లాంటివి ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలోనూ జరిగే అవకాశం ఉందా?,తదితర ప్రశ్నలతో పాటు చంద్రబాబు బీమా యోజన, ఇజ్రాయిల్-పాలస్తీనా సమస్యలు, గుంటూరు కలరా సంఘటనకు ఎవరు బాధ్యులు, మ్యూచువల్ ఫండ్స్ కంటే ఎల్ఐసీలో పెట్టుబడులు ఉత్తమమా?, దేశంలో ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు ఉన్న అవకాశం ఎంత? వంటి ప్రశ్నలు సంధించారు.

### నా విజయంలో వీరూ:

నేను ప్రిపరేషన్‌లో మునిగిపోయినప్పుడు నా సోదరి దివ్య కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచింది. నా భార్య సాయిదీప్తి నాకు అవసరమైన పుస్తకాలు సేకరించి పెట్టేది. మా పెద్దనాన్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శంకర్‌రెడ్డిని చూసి నేను స్ఫూర్తి పొందేవాడిని. వీరితోపాటు సాక్షి భవితలో వచ్చే సక్సెస్ స్టోరీలు, కరెంట్ ఎఫైర్స్, సాక్షి ఎడిటోరియల్ కథనాలు నా విజయంలో భాగస్వాములు !!

---

# అమ్మే నడిపించింది



**'లక్ష్య సాధనలో ఎన్నో అడ్డంకులు. 2011 గ్రూప్1 పరీక్ష సందర్భంగా ప్రిలిమ్స్, మెయిన్స్ దశలు దాటి ఇంటర్వ్యూ పూర్తయ్యాక రద్దు కావడంతో ఆందోళన చెందా. ఆ సమయంలో అమ్మ నన్ను అడుగడుగునా ప్రోత్సాహిస్తూ వచ్చింది. నా విజయం తథ్యమని బలంగా విశ్వసించింది. ఆ ప్రోత్సాహమే నాలో ఉత్సాహాన్ని నింపింది. అమ్మ నాపై పెట్టుకున్న నమ్మకమే నన్ను ముందుకు నడిపించింది' అంటున్నారు ఏపీపీఎస్సీ గ్రూప్-1(2016) తొమ్మిదో ర్యాంకర్ (488 మార్కులు), మహిళా విభాగంలో రెండో ర్యాంకు సాధించిన సింధూప్రియ. తాజాగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో విజయం సాధించిన సింధూ సక్సెస్ స్టోరీ తన మాటల్లోనే..**

మాది కడప. నాన్న చింతకుంట నారాయణ రెడ్డి, రిటైర్డ్ డిగ్రీ కాలేజీ లెక్చరర్. అమ్మ ప్రేమలత, గృహిణి. నేను ఐదో తరగతి వరకు రాజంపేట దగ్గర్లో నందలూరులోని సెయింట్ జోసెఫ్ స్కూల్లో.. ఆ తర్వాత ఆరు నుంచి పదోతరగతి వరకు ప్రొద్దుటూరులో చదివాను. నెల్లూరు నారాయణలో ఇంటర్, 2011లో శ్రీ విద్యానికేతన్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ పూర్తి చేశాను. చెల్లెలు జ్యోతి, ఎంటెక్ పూర్తి చేసి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతోంది.

### ఐటీ జాబ్.. ఆర్నెల్లే

2011లో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్‌లో ఉండగానే క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో రూ.4 లక్షల ప్యాకేజీతో కన్వర్జీస్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం వచ్చింది. ఉద్యోగంలో చేరిన ఆరు నెలలకే ఉద్యోగ జీవితం మెకానికల్‌గా అనిపించింది. అదే సమయంలో 2011లో గ్రూప్–1 నోటిఫికేషన్ రావడంతో ఉద్యోగానికి రాజీనామా చేశాను. అప్పటికి నాకు గ్రూప్స్ పరీక్ష విధానం గురించి తెలియదు. హైదరాబాద్‌లో ఉండే బాబాయ్ విజయ కృష్ణారెడ్డి నన్ను అన్ని విధాలా మార్గనిర్దేశం చేశారు. కోచింగ్ సెంటర్‌లో చేర్పించారు.

### మధ్యలో వదిలేద్దామనుకున్నా

కోచింగ్‌లో చేరాక.. సిలబస్ చూసి నా వల్ల కాదేమో, ఇక వదిలేద్దాం అనుకున్నా. కానీ అమ్మ ప్రోత్సాహం, బాబాయ్ గైడెన్స్‌తో ప్రిపరేషన్ కొనసాగించా. 2011 గ్రూప్1 నోటిఫికేషన్‌కు ఇంటర్వ్యూ పూర్తయ్యాక పరీక్ష రద్దు కావడంతో నిరాశ చెందాను. మధ్యలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నించి.. ఎస్ఎస్‌సీ నిర్వహించే కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షలో 2016లో ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యా. ప్రస్తుతం బెంగళూరులో విధులు నిర్వర్తిస్తున్నాను. ఇటీవల విడుదల చేసిన గ్రూప్–1(2011) రీఎగ్జామ్ ఫలితాల్లో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యాను.

### పేపర్ చదివే అలవాటు వల్లే

నేను గ్రూప్1 ప్రిపరేషన్‌లో భాగంగా దినపత్రికలు ముఖ్యంగా 'ది హిందూ' పేపర్‌కు అధిక ప్రాధాన్యం ఇచ్చా. గత ఏడేళ్లుగా వార్తా పత్రికలు లోతుగా చదువుతుండటం నా ప్రిపరేషన్‌ను సులువు చేసింది. 2011లో కోచింగ్ తీసుకోవడం వల్ల నాకు ఆయా సబ్జెక్టుల ప్రాథమిక అంశాలపై అవగాహన వచ్చింది. బేసిక్స్‌పై పట్టుతోపాటు కరెంట్ అఫైర్స్‌ను లోతుగా చదవడం వల్ల గ్రూప్–1 ప్రిలిమ్స్‌ను సులువుగా దాటగలిగాను.

### సొంత నోట్స్‌తో మెయిన్స్

మెయిన్స్‌కు సంబంధించి అన్ని సబ్జెక్టులకు విడివిడిగా సొంతంగా నోట్స్ ప్రిపేర్ చేసుకున్నా. పాలిటీకి లక్ష్మీకాంత్ పుస్తకం, హిస్టరీకి ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలు, బిపిన్ చంద్ర పుస్తకంతోపాటు ఆర్‌సీ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ నోట్స్, సైన్స్‌కు ఆరో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలు చదివాను. ఎకానమీకి దినపత్రికలు చదువుతూ సొంతంగా నోట్స్ రాసుకున్నా. కీలకమైన కరెంట్ ఎఫైర్స్ కోసం దినపత్రికలతోపాటు రాజ్యసభ టీవీ డిస్కషన్స్ చూడటం ఉపకరించింది. డేటా ఇంటర్‌ప్రిటేషన్, ఇంగ్లిష్ పేపర్లకు ఎస్ఎస్‌సీ సీజీఎల్ ప్రిపరేషన్ ఉపయోగపడింది. నాకు చిన్ననాటి నుంచి మ్యాథ్స్‌లో మంచి మార్కులు వచ్చేవి. దీంతో డేటా ఇంటర్‌ప్రిటేషన్ పేపర్ పెద్దగా కష్టంగా అనిపించలేదు.

### జాబ్ ప్రొఫైల్‌పై ప్రశ్నలు

ఇంటర్వ్యూలో పూర్తిగా ప్రస్తుత నా జాబ్ ప్రొఫైల్ మీద ప్రశ్నలు అడిగారు. పన్నుల విధానానికి సంబంధించిన సాంకేతిక పదజాలంతోపాటు, జీఎస్టీపై నా అభిప్రాయం తెలుసుకునే విధంగా ప్రశ్నలు అడిగారు. అలాగే ప్రత్యేక హోదా, పెద్ద నోట్ల రద్దు, పంజాబ్ నేషనల్ బ్యాంకు మోసం, మహిళా రిజర్వేషన్ బిల్లు తదితర అంశాలపై ఇంటర్వ్యూ బోర్డ్ ప్రశ్నలు సంధించింది.

### సహనానికి పరీక్ష!

గ్రూప్–1 వంటి పరీక్షల్లో విజయం సాధించాలంటే.. హార్డ్‌వర్క్‌తోపాటు ఎంతో సహనం ఉండాలి. కష్టపడి చదువుతూ పూర్తిగా ప్రిపరేషన్‌లో లీనమైతే తప్ప విజయం సాధించడం కష్టం. ఇతరులతో పోల్చుకుంటూ ఆత్మవిశ్వాసం కోల్పోకూడదు. కొన్నిసార్లు ఒత్తిడి అనిపించినా 'నెవర్ గివప్' అటిట్యూడ్‌తో చదవాలి. కోచింగ్ తప్పనిసరి కాకున్నా.. గైడెన్స్, సిలబస్ పరిధి, ఎంతవరకు చదవాలి, ఏయే అంశాలపై దృష్టి సారించాలో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. నాకు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్(సీటీవో) పోస్టు వచ్చే అవకాశముంది. ముమ్ముందు డిప్యూటీ కలెక్టర్ పోస్టు లక్ష్యంగా ప్రిపరేషన్ సాగించాలనుకుంటున్నా!!

### ప్రొఫైల్

- **పదో తరగతి మార్కులు:** 543
- **ఇంటర్:** 945
- **బీటెక్:** 82 శాతం(జేఎన్‌టీయూ అనంతపురం నుంచి గోల్డ్ మెడలిస్ట్)

# మళ్లీ భూములు లాక్కునేందుకు సిద్ధం

- భూసమీకరణలో ఇవ్వని భూములే రాజధానిలో టార్గెట్
- లింగాయపాలెం రైతులకు సమాచారం ఇవ్వకుండా భూముల పరిశీలన
- అత్యవసరంగా 22 ఎకరాలను సేకరించడమే లక్ష్యం
- పునరావాసంపై చర్చించకుండానే వెనుదిరిగిన అధికారులు

సాక్షి, అమరావతి బ్యూరో/తుళ్లూరు రూరల్

రాజధానిలో భూముల వ్యవహారం మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. కొద్దికాలంగా స్తబ్దుగా ఉన్న అధికారులు మళ్లీ కొరడా ఝుళిపించేందుకు సిద్ధమవుతున్నారు. ల్యాండ్ పూలింగ్‌కు భూములివ్వని రైతులే లక్ష్యంగా.. భూసేకరణ నోటిఫికేషన్ ద్వారా బలవంతంగానైనా వారి భూములను లాక్కునేందుకు సమాయత్తమవుతున్నారు.

### అభ్యంతరాలు స్వీకరించకుండా..

భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత రైతులతో గ్రామ సభ ఏర్పాటుచేసి వారి నుంచి అభ్యంతరాలను స్వీకరించాలి. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఆమోదయోగ్యమైన ప్యాకేజీ ఇచ్చి పునరావాసంపై భరోసా కల్పించాలి. కానీ, ప్రభుత్వం అలాంటి చర్యలేమీ చేపట్టలేదు. రాజధాని గ్రామం లింగాయపాలెంలో భూములు ఇవ్వని రైతులెవ్వరికీ సమాచారం ఇవ్వకుండా శనివారం కొంతమంది అధికారులు గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసేందుకు యత్నించారు. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో సభను ఏర్పాటుచేయకుండా భూములను పరిశీలించి వెళ్లిపోయారు. గ్రామంలో మొత్తం 1,150 ఎకరాల భూమి ఉంది. ఇందులో 1,052 ఎకరాలను ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చారు. మిగిలిన 98 ఎకరాలను రైతులు ఇవ్వలేదు. ఇందులో 22 ఎకరాలను సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. అనుమోలు తిరుచంద్ గాంధీ, విజయలక్ష్మి, శ్రీముఖి, బిపిన్‌కుమార్, నాగహర్ష, ఘట్టం రోజానమ్మకు చెందిన 114/4, 115/ఏ, 116/1, 117/1 సర్వే నంబర్లలోని 22 ఎకరాలను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఏ బి.శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి, తుళ్లూరు తహసీల్దార్ ఎం.పూర్ణచందర్‌రావు, డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి పవన్, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో అంకయ్య పాల్గొన్నారు.

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు


ఏడాదికి మూడు పంటలు పండే భూములను ఇచ్చేందుకు రైతులు మొదటి నుంచి ఇష్టపడలేదు. ఈ భూముల్లో దొండ, మొక్కజొన్న, అరటి సాగవుతున్నాయి. ప్రభుత్వ హామీలకు ఆశపడి కొంతమంది భూములివ్వగా మరికొంతమందిని బెదిరించి లాక్కొన్నారు. ఈ రెండింటికి బెదరని రైతులు భూములు ఇవ్వకుండా కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకుని పంటలు పండించుకుంటున్నారు. ఇప్పటికే రైతుల నుంచి 33 వేల ఎకరాలను సమీకరించిన ప్రభుత్వం 29 గ్రామాల్లో మిగిలిన భూములను సేకరించేందుకు పావులు కదుపుతోంది. ప్రభుత్వ చర్యలపై భూములివ్వని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఇచ్చిన హామీలనే అమలు చేయని ప్రభుత్వం

భూసమీకరణ సమయంలో రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క దాన్నీ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదు. రాజధాని ప్రాంత రైతులకు కౌలు, కూలీలకు రూ.2,500 పింఛన్ అందడం లేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు, మూడు నెలలకు ఒకసారి పింఛన్ ఇస్తున్నారని వాపోతున్నారు. ఉచిత వైద్యం, విద్య వంటి హామీలకు ప్రభుత్వం ఎప్పుడో మంగళం పాడింది. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని మంత్రులు చెప్పిన మాటలు నీటి మీద రాతల్లా మారాయి.



భూ వివరాలను ఆర్డీఏ శ్రీనివాసులుకు తెలియజేస్తున్న సర్వేయర్ పవన్




## ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీ పాలకమండలి భేటీ

అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 284వ పాలక మండలి సమావేశం లాంఫాం వ్యవసాయ పరిశోధనా కేంద్రం లోని వర్సిటీ ఫ్యాకల్టీ భవనంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్సిటీ ఉప కులపతి డాక్టర్ వి.దామోదర్‌నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ నిర్వహించారు. అనంతరం నూతన వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారుల ఎంపిక నిర్వహించారు. ఈనెల 19 నుంచి 23 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, ప్రతిభ కనబరచిన వారిని ఉన్నతాధికారులుగా ఎంపిక చేశారు. డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్‌గా డాక్టర్ ఎన్వీ నాయుడు, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్‌గా డాక్టర్ పి.రాంబాబు, డీన్ ఆఫ్ అగ్రికల్చర్‌గా డాక్టర్ జె.కృష్ణప్రసాద్, వర్సిటీ రిజిస్ట్రార్‌గా డాక్టర్ డి.భాస్కర రావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్‌గా డాక్టర్ ఎస్ఆర్ కోటేశ్వరరావు, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్‌గా డాక్టర్ కె. బాలగురవయ్య, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీగా డాక్టర్ ఎల్లారెడ్డి, డీన్ ఆఫ్ హోంసైన్స్‌గా డాక్టర్ ఉమారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్‌గా డాక్టర్ ఎ.శివశంకర్‌ను నియమించారు.



# సిమెంట్ క్రికెట్ లీగ్ విజేత భారతి జట్టు

### ఫైనల్లో దాల్మియా జట్టుపై విజయం

కమలాపురం: సిమెంట్ క్రికెట్ లీగ్ కడప క్లస్టర్ విజేతగా భారతి సిమెంట్ జట్టు నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దాల్మియా సిమెంట్ జట్టుపై 39 పరుగులతో విజయం సాధించింది. వైఎస్సార్ జిల్లా కమలాపురం మండలం నల్లింగాయపల్లెలో భారతి పరిశ్రమ ఆవరణలో నూతనంగా నిర్మించిన స్టేడియం ప్రారంభం సందర్భంగా ఈ క్రికెట్ లీగ్ ఏర్పాటు చేశారు. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారతి జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 145 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దాల్మియా జట్టు 7 వికెట్లు కోల్పోయి 106 పరుగులు మాత్రమే చేసింది. భారతి జట్టుకు చెందిన అనిల్‌కుమార్‌రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. భారతి జట్టు కెప్టెన్ మహమ్మద్ యూసుఫ్ బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఎంపికయ్యాడు. దాల్మియా జట్టుకు చెందిన రామాంజులరెడ్డి బెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. ఇరు జట్లను డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు, బీసీసీపీఎల్ సీనియర్ వీపీ సాయిరమేష్ అభినందించారు. ఫ్యాక్టరీల మధ్య స్నేహ వాతావరణం నెలకొల్పడానికి ఈ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో దాల్మియా, ఐసీఎల్ చిలంకూరు, ఐసీఎల్ ఎర్రగుంట్ల, భారతి పాలిమర్స్, జువారి ఫ్యాక్టరీ హెడ్‌లు అనిల్ బజాజ్, మునిరెడ్డి, ఎంఆర్ సింగ్, వి.శ్రీనివాస్, పి. శ్రీనివాస మూర్తి, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ జగదీశ్వర్‌రెడ్డి, బీసీసీపీఎల్ ప్రతినిధులు మధుసూధన్ రావు, రవీంద్ర కుమార్, భార్గవ్‌రెడ్డి, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



కప్‌తో విజేత భారతి జట్టు



## రంగనాథస్వామిని దర్శించుకున్న హైకోర్టు మెంబర్ సెక్రటరీ



స్వామివారిని దర్శించుకుంటున్న న్యాయమూర్తులు

నెల్లూరు(బృందావనం): ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మెంబర్ సెక్రటరీ, జస్టిస్ పీవీ రాంబాబు, నెల్లూరు ఏసీబీ జడ్జి, నెల్లూరు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ పీజే సుధ శనివారం రాత్రి నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీతల్పగిరి రంగనాథస్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు, ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి జనార్దన్‌రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి జగన్నాథాచార్యులు, నిశింద సుదర్శనాచార్యులు ఆలయ విశిష్టతను వివరించి స్వామి ఆశీస్సులు అందజేశారు.

## శ్రీకాకుళం జిల్లాలో పేలుడు సామగ్రి స్వాధీనం

### 791 స్లరీలు, 650 డిటోనేటర్లు లభ్యం

టెక్కలి: శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం గూడేం సమీపంలో ఆంధ్రా-ఒడిశా మార్గానికి ఆనుకుని ఉన్న రోడ్డు సమీపంలో శనివారం భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక ఎస్సై బి.సురేష్‌బాబు తెలిపారు. గడ్డి వాముల్లో 4 బాక్సుల్లో 791 స్లరీలు, ఒక బాక్సులో 650 డిటోనేటర్లు ఉన్నట్లు చెప్పారు. ఆర్ఐ రామారావు, వీఆర్ఓ నర్సింహులు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులతో పాటు వివరాలు సేకరించారు. ఈ ప్రాంతంలో అధికంగా గ్రానైట్ క్వారీలు, స్టోన్ క్రషర్లు ఉన్నాయి. లభించిన విస్ఫోటక పదార్థాలు క్వారీల్లో రాళ్లను పేల్చడానికి తీసుకువచ్చారా లేక విద్రోహక చర్యలు సృష్టించడానికి తీసుకువచ్చారా అనే విషయం తెలియాల్సి ఉంది. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

# దోపిడీ కోసం కాంట్రాక్టర్లను మార్చారు

### వెలిగొండ ప్రాజెక్టులో అవినీతిపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే సురేశ్ ధ్వజం



విజయవాడ సిటీ: రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలు టీడీపీకి అవినీతి సామ్రాజ్యాలుగా మారాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆదిమూలపు సురేశ్ ఆరోపించారు. విజయవాడలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రకాశం జిల్లా వెలిగొండ ప్రాజెక్టు అంచనాలు పెంచి ప్రభుత్వం రూ.వందల కోట్ల అవినీతికి తెరలేపిందని ధ్వజమెత్తారు. దోచుకునేందుకు ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్లను 60సీ క్లాజ్ చూపించి తొలగించారని విమర్శించారు. రూ.416 కోట్లతో పూర్తి చేయాల్సిన పనులను రూ. 1,012 కోట్లకు పెంచుతూ జీవో 21ని విడుదల చేసిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టులో ప్రస్తుతం టన్నెల్-1కు సంబంధించి రూ.116 కోట్లు, టన్నెల్-2కు రూ. 299 కోట్ల పనులకు మిగిలి ఉన్నాయన్నారు. కానీ ఈ పనుల్లో వందల కోట్లు దోచుకునేందుకు వీలుగా అంచనాలను రూ.1,012 కోట్ల పెంచారని వెల్లడించారు. మరో పక్క ప్రాజెక్టు నిర్మాణం పూర్తవ్వడానికి రూ. 2,844 కోట్లు వ్యయం అవుతుందని ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమా అసెంబ్లీలో ప్రకటించారని, కానీ బడ్జెట్‌లో రూ. 334 కోట్లే కేటాయించి చేతులు దులుపుకున్నారని సురేశ్ విమర్శించారు.

# ఆర్టీసీని బలహీనపరిచే కుట్రను అడ్డుకుంటాం

### వైఎస్సార్ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి

పాత గుంటూరు: ఆర్టీసీ ఆస్తులను పరిరక్షించాలని వైఎస్సార్ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీని బలహీనపరిచేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామన్నారు. శనివారం గుంటూరులో జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరు, గన్నవరం, అనకాపల్లిలో ఆర్టీసీకి చెందిన ఆస్తులను ప్రైవేటుపరం చేసేందుకు రాష్ట్ర సర్కార్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికే ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టిన ఆస్తులను వెంటనే తిరిగి ఆర్టీసీకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా రాష్ట్రంలో కూడా తగిన బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఆర్టీసీకి చెల్లించాల్సిన రూ.250 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇది దృష్టిలో ఉంచుకొని వైఎస్సార్‌సీపీకి తగిన సహకారం అందించాలని కార్మికులను కోరారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు అద్దె బస్ డ్రైవర్లకు టిమ్ డ్యూటీలు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు.




పి.రవీంద్రనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా



కాంటాస్ అనే విమానయాన సంస్థ ఆస్ట్రేలియాలోని పెర్త్ నుంచి లండన్‌కు(14,498 కి.మీ దూరం) తొలిసారి డైరెక్ట్ సర్వీసును ప్రారంభించి రికార్డు సృష్టించింది. రెండు వేర్వేరు ఖండాలను కలుపుతూ ఈ ప్రయాణం 17 గంటలు కొనసాగింది.





# దత్తతకు తాజ్

## రేసులో జీఎంఆర్, ఐటీసీ

**న్యూఢిల్లీ:** ప్రపంచ వింతల్లో ఒకటిగా భాసిల్లిన అపురూప నిర్మాణమది. చుట్టుముట్టిన కాలుష్యం దెబ్బకు నానాటికీ ప్రభ కోల్పోతున్న తాజ్‌మహల్ కట్టడాన్ని పరిరక్షించడానికి దత్తతకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత ఏడాది ప్రవేశపెట్టిన వారసత్వ కట్టడాల దత్తత పథకంలో తాజ్‌మహల్‌ను చేర్చింది. ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేసినట్లుగానే ఇప్పుడు తాజ్ మహల్‌ని దత్తత తీసుకోవచ్చు. అలా తీసుకున్న వారు తాజ్ నిర్వహణ, పర్యాటకులకు సదుపాయాల కల్పన, భద్రత , తాగునీరు, పార్కింగ్ సౌకర్యం, పరిశుభ్రత వంటి చర్యలన్నీ తీసుకోవాలి. ఇప్పటికే తాజ్‌మహల్‌ని దత్తత తీసుకోవడానికి ఎన్నో కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చాయి. వాటిలో జీఎంఆర్ గ్రూప్, ఐటీసీ లిమిటెడ్‌లు రేసులో ముందున్నాయి.


**కార్పొరేట్ కంపెనీల ఉత్సాహం..**

తాజ్‌మహల్‌కి ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మొదట దాన్ని వారసత్వ కట్టడాల దత్తత పథకంలో చేర్చలేదు. ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్ డెవిల్స్ జట్టు యజమాని జీఎంఆర్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తాజ్‌మహల్‌ని దత్తత తీసుకుంటామంటూ ముందుకొచ్చి పర్యాటక శాఖకు దరఖాస్తు చేసుకుంది. పరిరక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటామో వివరిస్తూ డాక్యుమెంట్‌ను రూపొందించింది. బహుళజాతి సంస్థ అయిన ఐటీసీ కూడా తాజ్‌ని దత్తత తీసుకుంటామని ప్రతిపాదించింది. పర్యాటక శాఖ కార్యదర్శి నేతృత్వంలోని కమిటీ వారి నివేదికలను పరిశీలించి నిర్ణయిస్తుంది. తాజ్‌తో పాటు ఎర్రకోట, ఇతిమాద్-ఉద్-దౌలా దత్తతకివ్వాలని జీఎంఆర్ కోరుతోంది. మొత్తంమీద దేశవ్యాప్తంగా 75 వారసత్వ కట్టడాలను దత్తత తీసుకోవడానికి వివిధ కార్పొరేట్ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి.

**సీఎస్ఆర్‌లో 'దత్తతా' భాగమే..**

నిర్వహణాలోపం కారణంగా మన దేశంలో ఎన్నో వారసత్వ కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటిని కాపాడటం పురావస్తు శాఖకు భారంగా మారింది. అందుకే మన వారసత్వ సంపదని పరిరక్షించుకోవడానికి ఎన్డీయే ప్రభుత్వం గత సెప్టెంబర్‌లో 'వారసత్వ కట్టడాల దత్తత' పథకాన్ని ప్రారంభించింది. కార్పొరేట్ కంపెనీలన్నీ ఈ కట్టడాల సంరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కేంద్రం సూచించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్)లో భాగంగా కార్పొరేట్ కంపెనీలు తమ లాభాల్లో 2 శాతాన్ని సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలి. సీఎస్ఆర్ బడ్జెట్‌ను చారిత్రక కట్టడాల పరిరక్షణకూ వినియోగించుకోవచ్చని కేంద్రం స్పష్టతనిచ్చింది.

## 'అపోలో' ప్రతాప్ రెడ్డికి గుండెపోటు



**సాక్షి, చెన్నై:** అపోలో ఆసుపత్రుల వ్యవస్థాపక చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డికి శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటు వచ్చింది. చెన్నైలోని థౌజండ్ లైట్స్‌లో ఉన్న అపోలో ఆస్పత్రిలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు. చెన్నై తేనాంపేటలోని నివాసంలో శుక్రవారం రాత్రి ఆయనకు శ్వాస సమస్య తలెత్తింది. వెంటనే గుండెపోటు రావడంతో స్పృహ తప్పారు. కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో చికిత్స అందించారు. యాంజీయోగ్రామ్, బీపీ, మధుమేహం తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యం కాస్త కుదుటపడడంతో ఐసీయూ నుంచి వీఐపీ వార్డుకు మార్చారు. ప్రతాప్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

## నీరవ్‌కు చెందిన రూ.26 కోట్ల ఆస్తుల జప్తు

**ముంబై/న్యూఢిల్లీ:** పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో రూ.13,000 కోట్ల కుంభకోణానికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సీబీఐ అధికారులు మళ్లీ సోదాలు నిర్వహించారు. ముంబైలో మోదీకి చెందిన సముద్ర మహల్ లగ్జరీ రెసిడెన్షియల్ ఫ్లాట్లలో ఇప్పటివరకూ రూ.26.4 కోట్ల విలువైన ఆభరణాలు, చేతి గడియారాలు, పెయింటింగ్‌లను జప్తు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిలో ఎంఎఫ్ హుస్సేన్, కె.కె.హెబ్బర్ తదితరుల పెయింటింగ్స్ ఉన్నాయి. ఆభరణాల్లో ఓ ఉంగరం విలువే రూ.10 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.

## బాలికపై గ్యాంగ్‌రేప్.. ఆపై సజీవదహనం

**గువాహటి:** అస్సాంలోని నాగామ్ జిల్లాలో మృగాళ్లు రెచ్చిపోయారు. స్కూల్ నుంచి ఇంటికొచ్చిన ఓ బాలిక(12)పై అత్యాచారానికి పాల్పడ్డ కామాంధులు తర్వాత కిరోసిన్ పోసి నిప్పంటించారు. 90 శాతం కాలిన గాయాలైన బాధితురాలిని నాగామ్‌లోని ఆస్పత్రికి తరలించగా శనివారం ఆమె చికిత్స పొందుతూ కన్నుమూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధనియభెటి లలున్‌గాన్ గ్రామంలో ఐదో తరగతి చదువుతున్న బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఐదుగురు కామాంధులు ఆమెను గ్యాంగ్‌రేప్ చేసి తర్వాత కిరోసిన్ పోసి నిప్పంటించారు. నిందితుల్లో ఇద్దరు మైనర్లు బాధితురాలితో కలసి చదువుకుంటున్నవారే. బాలిక వాంగ్మూలం ఆధారంగా ఈ ఇద్దరిని పోలీసులు అరెస్టుచేశారు.

## కూటమిపై ఓటమి ప్రభావం ఉండదు: మాయావతి

**లక్నో:** సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)తో తమ పొత్తు కొనసాగుతుందని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) అధినేత్రి మాయావతి స్పష్టం చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి ఓటమి పొత్తుపై ఎటువంటి ప్రభావం చూపబోదన్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు మరింత పట్టుదలతో కలిసి పనిచేస్తామన్నారు. ఇటీవలి లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఎస్పీ- బీఎస్పీ కూటమి అభ్యర్థుల గెలుపును అధికార బీజేపీ జీర్ణించుకోలేక పోతోందన్నారు. అందుకే రాజ్యసభ ఎన్నికల్లో తమ అభ్యర్థిని ఓడించేందుకు బీజేపీ కుట్రపన్నిందని ఆరోపించారు.

## ఉగ్రవాదంలోకి రాజకీయ నేత కొడుకు




**శ్రీనగర్:** కశ్మీర్‌లోని తెహ్రీక్-ఎ-హురియత్ అనే రాజకీయ పార్టీ చైర్మన్ కొడుకు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలో చేరాడు. పార్టీ చైర్మన్‌గా అష్రఫ్ శెరాయ్ ఇటీవలే ఎన్నికయ్యారు. 26 ఏళ్ల వయసున్న ఆయన కొడుకు జునైద్ శుక్రవారం అదృశ్యమయ్యాడు. దీనిపై అష్రఫ్ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఏకే-47 తుపాకీ పట్టుకుని ఆయుధాలు ధరించిన జునైద్ ఫొటో శనివారం సోషల్‌మీడియాలో కనిపించింది.



విమానంలో ప్రయాణిస్తున్న ఈ పిల్లలు చెన్నైలోని అనాథాశ్రమ విద్యార్థులు. ఒక్కసారైనా విమానం ఎక్కాలన్న వారి కోరికను రాజస్తాన్ యూత్ అసోసియేషన్ మద్రాస్ మెట్రో ట్రస్ట్ శనివారం ఇలా తీర్చింది. 70 మంది విద్యార్థులను చెన్నై నుంచి బెంగళూరుకు తీసుకెళ్లి కొన్ని దర్శనీయ ప్రదేశాలు చూపించింది.

# లాలూకు మరో 14 ఏళ్ల జైలు

## దుమ్‌కా ఖజానా కేసులో రాంచీ కోర్టు తీర్పు



- రూ. 60 లక్షల జరిమానా
- మరో 18 మందికీ శిక్షలు ఖరారు

రాంచీ

దాణా కుంభకోణం కేసులు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. 1990ల్లో దుమ్‌కా ఖజానా నుంచి అక్రమంగా రూ.3.13 కోట్లు తీసుకున్న కేసులో శనివారం రాంచీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు లాలూకు 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. దీంతోపాటుగా రూ.60 లక్షల జరిమానా విధించింది. ఐపీసీతో పాటుగా అవినీతి నిరోధక చట్టం కింద 2 వేర్వేరు కేసుల్లో ఏడేళ్ల చొప్పున జైలు శిక్షను సీబీఐ జడ్జి శివ్‌పాల్ ప్రకటించారు. ఈ రెండు శిక్షలు ఒకదాని తర్వాత మరొకటి అమలు చేయాలని ఆదేశించారు. ఈ తీర్పును ఉన్నతన్యాయస్థానంలో అప్పీల్ చేయనున్నట్లు లాలూ తరఫు న్యాయవాది తెలిపారు. దియోగఢ్ ఖజానానుంచి అక్రమంగా డబ్బులు తీసుకున్నారనే కేసులో డిసెంబర్ నుంచి రాంచీలోని బిర్సాముండా జైలులో లాలూ శిక్షననుభవిస్తున్నారు.

**420 సహా పలు సెక్షన్ల కింద..**

'భారతీయ శిక్షాస్మృతిలోని 420 (మోసం), 409 (ప్రజాప్రతినిధిగా విశ్వాసద్రోహం), 467 (విలువైన పత్రాల ఫోర్జరీ), 471 (ఫోర్జరీ పత్రాలను వినియోగించటం), 477 (విలువైన పత్రాలను అక్రమంగా రద్దుచేయటం), 120బీ (నేరపూరిత కుట్రలకు శిక్ష) సెక్షన్ల కింద 7ఏళ్ల శిక్షతోపాటు రూ.30లక్షల జరిమానా విధించారు. అవినీతి నిరోధక చట్టం ప్రకారం మరో ఏడేళ్ల జైలు, రూ.30 లక్షల జరిమానా విధించారు' అని సీబీఐ తరఫు న్యాయవాది విష్ణుశర్మ పేర్కొన్నారు. జరిమానా చెల్లించని పక్షంలో మరికొన్నేళ్లు జైల్లో ఉండాల్సి వస్తుందన్నారు. ఈ కేసులో మరో 18 మంది దోషులకూ న్యాయమూర్తి శిక్షలను ఖరారు చేశారు. పశుసంవర్ధక శాఖ మాజీ ప్రాంతీయ సంచాలకుడు ఓపీ దివాకర్‌కు కూడా లాలూతో సమానమైన శిక్షనే విధించారు. మాజీ ఐఏఎస్ అధికారి ఫూల్‌చంద్ సింగ్ సహా తొమ్మిది మంది అధికారులకు ఏడేళ్ల జైలు, రూ. 30 లక్షల జరిమానా చెల్లించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఏడుగురు దాణా సరఫరాదారులకు మూడున్నరేళ్ల జైలు, రూ.15లక్షల జరిమానాను ఖరారు చేశారు. దాణా కుంభకోణానికి సంబంధించిన ఐదు కేసుల్లో లాలూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గత వారం ఛాతీనొప్పి కారణంగా ప్రస్తుతం లాలూ రాంచీలోని రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

### ఆర్జేడీ, బీజేపీ మాటల యుద్ధం

తాజా కోర్టు తీర్పు నేపథ్యంలో బీజేపీపై ఆర్జేడీ తీవ్రంగా మండిపడింది. బీజేపీ రాజకీయ కుట్ర కారణంగానే ఈ కేసులన్నీ నమోదయ్యాయని ఆరోపించింది. అటు బిహార్ అసెంబ్లీలో లాలూ చిన్న కుమారుడు తేజస్వీ యాదవ్ 'బీజేపీ నుంచి లాలూ ప్రసాద్ ప్రాణాలకు ముప్పు ఉంది. ఆయన అమాయకుడు. ఉన్నత న్యాయస్థానంలో మాకు అనుకూలంగా తీర్పు వస్తుంది' అని పేర్కొన్నారు. కాగా ఆర్జేడీ ఆరోపణలను బీజేపీ ఖండించింది. 'చట్టం తనపని తాను చేసుకుపోతోంది. దాణా కుంభకోణంలో ఇదేమీ మొదటి కేసు కాదు. లాలూ ప్రాణాలకు ముప్పుందనటం అవాస్తవం. ఆయనకు జైల్లో సంపూర్ణమైన భద్రతను ఏర్పాటుచేశాం' అని బిహార్ డిప్యూటీ సీఎం, దాణా స్కాం పిటిషనర్లలో ఒకరైన సుశీల్ మోదీ పేర్కొన్నారు.

## జర్మనీ అధ్యక్షుడితో మోదీ చర్చలు



సుందర్ నర్సరీలో వాల్టర్‌తో మోదీ

**న్యూఢిల్లీ:** జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్‌తో భారత ప్రధాని మోదీ విస్తృత చర్చలు జరిపారు. ఐదు రోజుల భారత పర్యటనలో ఉన్న వాల్టర్‌ను ఢిల్లీలోని సుందర్ నర్సరీలో మోదీ కలిశారు. 'సుందర్ నర్సరీకి జర్మనీ అధ్యక్షుణ్ని తీసుకెళ్లే గౌరవం నాకు దక్కింది. అనేక అంశాలపై మేం విస్తృత చర్చలు జరిపాం' అని తర్వాత మోదీ ట్వీట్ చేశారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు ఉన్న మార్గాలపై మోదీ, వాల్టర్‌లు చర్చించారు. అంతకు ముందు వాల్టర్ ఉప రాష్ట్రపతి వెంకయ్య, విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్‌ను కలిశారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లు, సమస్యలపై భారత్, జర్మనీల వైఖరి ఒకేలా ఉందని వెంకయ్య అన్నారు. వెంకయ్యను కలవడానికి ముందు రాష్ట్రపతి భవన్‌లో వాల్టర్‌కు ఘన స్వాగతం లభించింది.

## బీజేపీకి 69, కాంగ్రెస్‌కు 50

**రాజ్యసభలో ప్రధాన పార్టీల బలాబలాలు**



**న్యూఢిల్లీ:** రాజ్యసభలో అధికార పార్టీ బీజేపీ బలం పెరిగింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో 11 సీట్లు అదనంగా గెలుచుకుని తన సంఖ్యను 69కి పెంచుకుంది. కాంగ్రెస్ నాలుగు సీట్లు చేజార్చుకుని 50కి పడిపోయింది. శుక్రవారం 58 ద్వైవార్షిక రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించక ముందు బీజేపీకి 48, కాంగ్రెస్‌కు 54 సీట్లున్నాయి. వచ్చే వారం 17 మంది బీజేపీ సభ్యులు, 14 మంది కాంగ్రెస్ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో తాజాగా బీజేపీ నుంచి 28 మంది, కాంగ్రెస్ నుంచి 10 మంది ఎన్నికయ్యారు. అందులో రెండోసారి ఎన్నికైన వారూ కొందరున్నారు. కొత్త సభ్యులు ప్రమాణం చేసిన తరువాత రాజ్యసభలో బీజేపీ సభ్యుల సంఖ్య 69కి, కాంగ్రెస్ బలం 50కి చేరుకుంటుంది. ఎన్డీయేలో భాగం కాని అన్నా డీఎంకే, టీఆర్ఎస్, వైఎస్సార్సీపీ, బీజేడీ లాంటి పార్టీలు బీజేపీకి సభా కార్యకలాపాల్లో మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. లోక్‌సభలో ఆమోదం పొందిన పలు బిల్లులు..బీజేపీకి సరిపడా బలం లేకపోవడంతో రాజ్యసభలో పెండింగ్‌లో పడిపోతున్నాయి.

## ఒకే శ్లాబు జీఎస్టీ తెస్తాం



**మైసూర్:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)లో ఒకే శ్లాబు తెస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే కర్ణాటకలో ప్రచారం నిర్వహిస్తున్న రాహుల్ మైసూర్‌లోని మహారాణి కాలేజీ విద్యార్థులతో ముచ్చటించారు. ఏడు శాతంగా ఒకే శ్లాబు కలిగిన సింగపూర్‌లో ఆరోగ్య సంరక్షణ ఉచితంగానే లభిస్తుండగా, 28 శాతం పన్ను వసూలు చేస్తున్న భారత్‌లో ఆ సౌకర్యం ఎందుకు లేదని రాహుల్‌ను ఓ విద్యార్థిని ప్రశ్నించింది. ప్రశ్నకు సమాధానం చెప్పాల్సింది మోదీయేనని రాహుల్ అన్నారు. 28 శాతం పన్నుకు తాము వ్యతిరేకమని పునరుద్ఘాటించారు. మైసూర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ..నోట్లరద్దు, జీఎస్టీ ద్వారా ప్రజల నుంచి వారి సొమ్మును దూరం చేసిన బీజేపీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని అన్నారు. 'పెండింగ్ కేసులతో న్యాయ వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టులో 55 వేలు, హైకోర్టుల్లో 37 లక్షలు, దిగువ కోర్టుల్లో 2.6 కోట్ల కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. న్యాయమంత్రి మాత్రం నకిలీ వార్తలను జోరుగా ప్రచారం చేస్తున్నారు' అని రాహుల్ ట్వీట్ చేశారు.

## కావేరికి నీరిస్తాం

### కేంద్ర మంత్రి గడ్కారీ



**సాక్షి, బెంగళూరు:** ఆంధ్రప్రదేశ్‌లో 60 వేల కోట్ల రూపాయలతో పోలవరం ఆనకట్టను నిర్మించడం ద్వారా గోదావరి ఉప నది అయిన ఇంద్రావతిలో ప్రవాహానికి అడ్డుకట్ట వేయనున్నామని జల వనరుల శాఖ మంత్రి గడ్కారీ చెప్పారు. ఆ తర్వాత 1,300 కిలో మీటర్ల పైపులైను నిర్మించి 450 టీఎంసీల నీటిని తమిళనాడు చివరి వరకు తీసుకెళ్లొచ్చన్నారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) బెంగళూరులో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఆయన ప్రసంగించారు. గోదావరిని, కృష్ణా, పెన్నా నదుల మీదుగా కావేరితో అనుసంధానం చేయడం ద్వారా కర్ణాటక రాష్ట్రానికి కూడా తాగు, సాగు నీరు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామనీ, త్వరలోనే నదుల అనుసంధాన ప్రక్రియ ప్రారంభమవుతుందని గడ్కారీ పేర్కొన్నారు. భారత్ నుంచి పాకిస్తాన్‌లోకి ప్రవహిస్తున్న నదుల్లోని జలాలను వాడుకోవడం ద్వారా పంజాబ్, హరియాణ, రాజస్తాన్ రాష్ట్రాల్లో నీటి సమస్యను తీర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు గడ్కారీ చెప్పారు.

## ఐఐఎంలో పీజీ ఫీజు రూ.22 లక్షలు

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం-ఏ)లో పోస్టుగ్రాడ్యుయేషన్ ఫీజు పెరిగింది. 2018–20 బ్యాచ్‌కు గాను రూ.21లక్షల నుంచి రూ.22 లక్షలకు పెంచుతున్నట్లు ఐఐఎం డైరెక్టర్ డీసౌజా తెలిపారు. శనివారం ఐఐఎం బోర్డు సభ్యులు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. గతేడాది రూ.19.5 లక్షలున్న ఫీజును 21 లక్షలకు పెంచారు. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని ఫీజును ఏడాదికి 5 శాతం చొప్పున పెంచుతున్నట్లు తెలిపారు. పోస్టుగ్రాడ్యుయేట్ ప్రోగ్రాం ఫర్ ఎగ్జిక్యూటివ్స్ ఫీజులో 5శాతం పెరుగుదల ఉంటుందన్నారు.

## 'ఆధార్' లీకేజీ కలకలం!

**న్యూఢిల్లీ:** ఆధార్ భద్రతపై వెల్లువెత్తుతున్న అనుమానాలకు మరో రుజువు దొరికింది. ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ విభాగానికి చెందిన ఓ కంప్యూటర్‌లో ఆధార్ కార్డు ఉన్న వారి వ్యక్తిగత సమాచారం, పేర్లు, 12 అంకెలుండే ఆధార్ నంబర్‌తోపాటు బ్యాంక్ అకౌంట్ల వివరాలు కూడా లభ్యమయ్యాయని బిజినెస్ టెక్నాలజీ న్యూస్ వెబ్‌సైట్ జెడ్‌డీ నెట్ తెలిపింది. అయితే, ఏ సంస్థ కంప్యూటర్లలో ఇలా ఆధార్ సమాచారం దొరుకుతోందో జెడ్‌డీ నెట్ వెల్లడించలేదు. అయితే, ఈ పరిణామం ఆధార్ భద్రతను ప్రశ్నార్థకం చేస్తోందని నిపుణులు అంటున్నారు. ఆధార్ వివరాలు తెలుసుకునేందుకు ముందుగా యూనిఫాం రిసోర్స్ లొకేటర్‌ను గుర్తించాల్సి ఉంటుంది..దీనిని కేవలం 20 నిమిషాల్లోనే కనిపెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ప్రభుత్వ సంస్థల కంప్యూటర్లలో ఇటువంటివి జరుగుతున్నట్లు తెలిసినా వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదన్నారు. అయితే, ఆధార్ సమాచారం లీకవుతోందంటూ వచ్చిన వార్తలను యూఐడీఏఐ ఖండించింది. ఆధార్ వివరాలకు పూర్తి భద్రత, రక్షణ ఉందని తెలిపింది. లీకేజీ వాస్తవమనుకున్నప్పటికీ వెల్లడైన సమాచారం ఆ రాష్ట్ర ప్రభుత్వ విభాగానికి చెందినదై ఉంటుందనీ, దానికి ఆధార్‌తో ఎటువంటి సంబంధం లేదని తెలిపింది. ఆధార్ సంఖ్య తెలిసినా పూర్తి వ్యక్తిగత సమాచారం లీకయినట్లు కాదని పేర్కొంది.

# భారత్‌పై సీఏ కుట్ర!

**2014 ఎన్నికల్లో డేటా అమ్ముకునేందుకు యత్నం • సీఏకు నైతికత కన్నా డబ్బు సంపాదనే ముఖ్యం**

*ఫేస్‌బుక్ డేటా లీకేజీ ఘటనతో తెర పైకి వచ్చిన పేరు కేంబ్రిడ్జ్ అనలిటికా (సీఏ). ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల ఎన్నికల ఫలితాలను తమ సర్వేలు, వ్యూహాలతో తారుమారు చేసిన రికార్డు ఈ సంస్థకుంది. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో, కెన్యా సహా పలు ఆఫ్రికా దేశాల ఎన్నికల్లో, బ్రెగ్జిట్ రెఫరెండంలోనూ వేలుపెట్టిన సీఏ 2014లో భారత సార్వత్రిక ఎన్నికల ఫలితాలనూ మార్చేందుకు ప్రయత్నించింది. ఆనాడు అసలేం జరిగింది? ఎందుకు వీరి ప్రయత్నం బెడిసికొట్టింది? ఆనాటి బృందంలో సభ్యుడైన ఎలక్షన్ కన్సల్టెంట్ అవ్నీశ్ కుమార్ 'ద ప్రింట్' సంస్థకు వెల్లడించిన వివరాలు..*

**భారత ఎస్‌సీఎల్ కంపెనీ ఏర్పాటు**

కేంబ్రిడ్జ్ అనలిటికా మాతృ సంస్థ స్ట్రాటజిక్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఎస్‌సీఎల్) భారత్‌లో కాలుమోపేందుకు ఎస్‌సీఎల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను ప్రారంభించింది. ఇందులో అలెగ్జాండర్ జేమ్స్, అష్బర్నర్ నిక్స్, అలెగ్జాండర్ ఓక్స్ (ముగ్గురూ బ్రిటీషర్లు) అమ్రీశ్ త్యాగి, అవ్నీశ్ కుమార్ రాయ్ (ఇద్దరు భారతీయులు) డైరెక్టర్లుగా ఉన్నారు. జేమ్స్, నిక్స్ ఇద్దరూ ఎస్‌సీఎల్ (యూకే) వ్యవస్థాపకులు. అమ్రీశ్ త్యాగి జేడీయూ నేత కేసీ త్యాగి కుమారుడు, ప్రస్తుతం సీఏతో కలిసి పనిచేస్తున్న ఓవ్లినో బిజినెస్ ఇంటెలిజెన్స్ (ఓబీఐ) యజమాని. రాయ్ 1984నుంచీ దేశంలోని వివిధ రాజకీయ పార్టీలకు ఎన్నికల కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారు.

**ఓటర్ల మనసును చదివి..**

2009లో యూపీలోని గౌతమబుద్ధ నగర్ పార్లమెంటు స్థానం ఎన్నికలకు సంబంధించి బీజేపీ ఎంపీ అభ్యర్థి మహేశ్ శర్మ (ప్రస్తుత కేంద్ర మంత్రి)కు రాయ్ సహకరించినా 16వేల ఓట్లతో శర్మ ఓడిపోయారు. ఫలితాన్ని సమీక్షించుకుంటున్న నేపథ్యంలో ఎస్‌సీఎల్-యూకే హెడ్ డాన్ మురేసన్‌తో రాయ్‌కు పరిచయమైంది. రాయ్ కోరిక మేరకు ముగ్గురు బిహేవియరల్ డైనమిక్స్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులతో భారత్ వచ్చిన మురేసన్.. తనదైన శైలిలో సర్వే నిర్వహించి శర్మ ఓటమికి కారణాలు వెల్లడించారు. దీనికి ముచ్చటపడిన రాయ్.. దేశవ్యాప్తంగా ఇలాంటి సర్వేలు నిర్వహించేందుకు మురేసన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధమయ్యాడు. 2010 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులకు రాయ్ సహకరించారు. ఈ అభ్యర్థులంతా ఘన విజయం సాధించారు.

**డేటాను అమ్ముకుంటేనే!**

రాయ్ విజ్ఞప్తి మేరకు లండన్ నుంచి ఎస్‌సీఎల్ నిపుణుల బృందం (అలెగ్జాండర్ నిక్స్ సహా) భారత్‌కు వచ్చింది. అప్పటికే రాయ్ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని జనాభా వివరాలను సేకరించి (కుల, మత, లింగ తదితర) వారి రాజకీయ అభిప్రాయాలను క్రోడీకరించే పనిలో ఉన్నారు. డేటాను మరింత శాస్త్రీయంగా రూపొందించి 2014 పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అమ్ముకోవాలని ఎస్‌సీఎల్ బృందం సూచించింది. ఇందుకోసం నిక్స్, మురేసన్, త్యాగి, రాయ్‌లు వివిధ పార్టీల నేతలను కలిశారు. పార్టీలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బీజేపీ మొదట్లోనే దీనిపై అసంతృప్తి వ్యక్తం చేయగా.. కాంగ్రెస్ చూద్దాం అన్నట్లు వ్యవహరించింది.

**నైతికత కాదు.. డబ్బే ముఖ్యం: నిక్స్**

అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో జతకలిస్తే ఎక్కువ డబ్బులొస్తాయని నిక్స్ వీరందరినీ ఒప్పించారు. కాంగ్రెస్ నేతలను ఒప్పించేందుకు మరింత పకడ్బందీగా శాంపిల్ డేటా సిద్ధం చేయాలని నిర్ణయించారు. అయితే ఓటర్లను అడగాల్సిన ప్రశ్నలు.. ప్రజానాడిని తెలుసుకునే బదులు కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారంలాగా కనిపించటంతో రాయ్ అవాక్కయ్యారు. ఈ నేపథ్యంలోనే అమెరికాలో ఉండే ఓ గుజరాతీ ఎన్నారై ఒకరు రాయ్ బృందాన్ని కలిసి.. కాంగ్రెస్ ఓడిపోయేందుకు డీల్ కుదుర్చుకున్నారు. కాంగ్రెస్ నుంచి కాంట్రాక్ట్ తీసుకుందామనుకుని వారికి వ్యతిరేకంగా ప్రచారం చేయటం అనైతికమని రాయ్ చెప్పినా నిక్స్ వినలేదు. భారత్‌కు వచ్చింది డబ్బులు సంపాదించుకునేందుకేనని నిక్స్ చెప్పాడు. సర్వే వివరాలన్నీ భారత సర్వర్లలో దాచిపెట్టాలని రాయ్ చెప్పినా వినకుండా కావాలని నిక్స్ యూఎస్ సర్వర్లలో భద్రపరచటంతో రాయ్ అసంతృప్తితో టీమ్ నుంచి బయటకొచ్చారు. జనాభా లెక్కల ప్రకారం వివరాల విశ్లేషణలో రాయ్ పాత్ర కీలకం కావటంతో ప్రాజెక్ట్ ఆగిపోయింది. అప్పటినుంచి రాయ్ సొంతంగా పనిచేస్తుండగా సీఏ టీం త్యాగితో పని చేస్తోంది. ఈ మధ్యలోనే కెన్యా ఎన్నికల పనికోసం నైరోబీ వెళ్లిన మురేసన్ అనుమానాస్పద స్థితిలో మరణించారు. కేవలం డబ్బుకోసమే పనిచేసే నిక్స్ కావాలనే మురేసన్‌ను చంపించాడని సీఏ యూకే ఉద్యోగులు అభిప్రాయపడ్డారు.

– సాక్షి నేషనల్ డెస్క్

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.

## రేపు అసెంబ్లీకి సెలవు

**సాక్షి, అమరావతి:** శ్రీరామ నవమి సందర్భంగా రాష్ట్ర శాసనసభ, శాసన మండలికి సోమవారం సెలవు ప్రకటించారు. ఆరోజు సభా కార్యక్రమాలను నిర్వహించడం లేదని శాసనసభ సచివాలయ వర్గాలు తెలిపాయి.

## రేపు ఏపీడబ్ల్యూజేఎఫ్ 'చలో విజయవాడ'


**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ గృహవసతి, అక్రిడిటేషన్లు, పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) సోమవారం 'చలో విజయవాడ'కు పిలుపిచ్చింది. ఫెడరేషన్ పదో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు సంఘం నేతలు పి.పరమేశ్వరరావు, జి.ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ లెనిన్ సెంటర్ నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు ర్యాలీ జరుగుతుందని వివరించారు.

# పీఎఫ్ కాదు జీపీఎఫ్ కావాలి

### మున్సిపల్ టీచర్ల ఫెడరేషన్ డిమాండ్

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలోని మున్సిపల్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరి జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ టీచర్ల ఫెడరేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మున్సిపల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారి భవిష్యత్తు అవసరాల కోసం దాచుకుంటున్న సొమ్మును ఒక్కో మున్సిపాలిటీలో ఒక్కొక్క విధంగా నిర్వహిస్తున్నందున నష్టపోతున్నారని ఎంటీఎఫ్ అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పీఎఫ్ సౌకర్యం లేనందున, వాటి లెక్కల నిర్వహణలో తప్పిదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించే పీఎఫ్ వడ్డీని కూడా యాజమాన్యాలు సరిగా చెల్లించడం లేదన్నారు. 2010 పీఆర్సీ నుంచి ఉద్యోగుల డీఏ బకాయిలు, పీఆర్సీ బకాయిలను ట్రెజరీలలో కంపల్సరి సాలరీ సేవింగ్స్ అకౌంట్లలో జమ చేయడం వల్ల, ఆపై వాటిని తిరిగి పీఎఫ్ అకౌంట్‌లోకి జమ చేయనందున, గత 8 సంవత్సరాల నుండి వడ్డీని కోల్పోతున్నారని చెప్పారు. మున్సిపల్ టీచర్లకు ఉద్యోగులకు జీపీఎఫ్ సౌకర్యం కల్పించి ఏజీ వారికి అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం, 25-3-2018




ఎవరైనా వాళ్ల జీవితం గుట్టుగా ఉండాలి అనుకుంటారు.
ఎంత పాపులర్ అయినా పర్సనల్ లైఫ్‌ని ప్రైవేట్‌గా ఉంచుకోవాలనుకుంటారు.
ఎంత పెద్ద హీరో అయినా.. ఎంత పెద్ద హీరోయిన్ అయినా గుట్టుగా ఉంచకూడదనుకునేది ఒకటి ఉంటుంది.
అదే ఫ్యాన్స్.
ఎంతమంది ఫ్యాన్స్ ఉంటే ఇండస్ట్రీలో అంత సక్సెస్‌ఫుల్.
షకీలాకి చాలామంది ఫ్యాన్స్ ఉన్నారు.
కానీ ఒక్కరూ బయటపడరు.
అందుకే 'సీక్రెట్ స్టార్'.

# సీక్రెట్ స్టార్

సాక్షి ఎక్స్‌క్లూజివ్

**దేవుడి మీద కోపంగా ఉందా?**

అప్పుడప్పుడు. ఈ ప్రపంచంలో నాకున్న ఏకైక బంధువు ఆ దేవుడే. అందుకే కోపం, ప్రేమ.. రెండూ తన పైనే. 'నన్ను చూసుకో దేవుడా' అని మొరపెట్టుకుంటుంటాను.

- **ఇలాంటి ప్రొఫెషన్ ఇచ్చినందుకేనా దేవుడంటే కోపం?**

ఆ విషయంలో దేవుడి మీద కోపం లేదండి. నేను డాక్టర్ అయినా కూడా నంబర్ వన్ డాక్టర్ అయ్యుండేదాన్నేమో. నేనేం చేసినా నంబర్ వన్‌గా ఉండాలని ముందే బలంగా మైండ్‌లో ఫిక్స్ అయ్యాను. నాకు డబ్బు కావాలి. పాపులార్టీ కావాలి. ఈ రెండూ సంపాదించుకోవడం కోసం ఆ దేవుడు ఒక రూట్ ఇచ్చాడు. దానికి నేను చాలా హ్యాపీ. నా బాధంతా ఫ్యామిలీ కోసం ఇంత చేశామే, వాళ్లెందుకు నన్ను ఓన్ చేసుకోలేదని. 'షకీలా ఏం తప్పు చేసింది' అని వాళ్ల కళ్లు ఆ దేవుడు తెరిపించలేదు ఎందుకు? అనుకుంటాను.

- **చాలా రోజుల తర్వాత 'శీలవతి' సినిమా చేస్తున్నారు. ఇది మీకు 250వ సినిమా. వెనక్కి తిరిగి చూసుకుంటే గర్వంగా చెప్పుకోవడానికి ఒక్క మూవీ కూడా లేదేమో?**

ఎగ్జాట్లీ. ఇన్ని సినిమాలు చేసినా ఆర్టిస్ట్‌గా నాకు తృప్తి లేదు. నటిగా నేను చాలా కేపబుల్. మంచి అవకాశాలిస్తే బాగా చేయగలను. కానీ రాలేదు. ఇలా చెబితే కొంతమంది డైరెక్టర్స్ ఫీలవుతారేమో. 'మేం మంచి చాన్సులే కదా ఇచ్చాం' అని వాళ్లనుకోవచ్చు. కానీ చేసినప్పుడు, భవిష్యత్తులో నా క్యారెక్టర్స్ చూసుకున్నప్పుడు నాకు శాటిస్‌ఫ్యాక్షన్ ఉండాలి కదా. 'శీలవతి'లో మంచి పాత్ర చేశా. ఈ చిత్రదర్శకుడు సాయిరామ్ దాసరిని ఒక ఆడియో ఫంక్షన్‌లో కలిశాను. 'మంచి రోల్ కోసం వెయిట్ చేస్తున్నా' అని చెబితే 'వెయిట్ చేయండి. మంచి స్క్రిప్ట్‌తో వస్తా' అన్నాడు. అన్నట్లుగానే మంచి పాయింట్‌తో వచ్చాడు.

- **అసలు సినిమాల్లోకి ఎందుకు వచ్చారు?**

ఉన్నది ఉన్నట్లు చెబుతున్నా. నేను డబ్బు సంపాదించడానికే వచ్చాను. నా ఫ్యామిలీ కోసం ఆర్టిస్ట్ అయ్యాను. సంపాదించాను.

- **ఫ్యామిలీ అంటే ఎంతమంది?**

ఇద్దరు అక్కలు, ఆ తర్వాత ఇద్దరు అన్నయ్యలు, ఆ తర్వాత మరో అక్క (ఆవిడ చిన్నప్పుడే చనిపోయింది), తర్వాత నేను, నా తర్వాత తమ్ముడు, చెల్లెలు. అమ్మానాన్న. లార్జ్ ఫ్యామిలీ. మా అక్క పెళ్లి చేసుకున్నాక కూడా మా ఇంట్లోనే ఉండేది. ఒక అన్న డ్రగ్ అడిక్ట్. తమ్ముడు టెన్త్ ఫెయిల్. ఎవరూ సెటిల్ అయ్యే పరిస్థితి లేదు. మా కష్టాలు పోగొట్టడానికి ఇంటి బాధ్యతను మోశాను.




- **మీకన్నా పెద్దవాళ్లు ఉండగా మీరే ఎందుకు బాధ్యత తీసుకున్నారు?**

నాకు ఫుడ్ అంటే బాగా ఇష్టం. ఒకసారి అమ్మ పప్పుచారు పలచగా చేస్తే.. 'ఏంటి? ఇలా ఉంది' అనడిగాను. 'నువ్వు సరిగ్గా చదువుకుని ఉంటే నర్స్ అయ్యేదానివి. ఇదిగో ఇలా కష్టపడుతున్నాం' అనేసరికి బాధగా అనిపించింది. నిజానికి నాకు చదువు అబ్బలేదు. కష్టాలన్నీ నా వల్లే అని అమ్మ అనడంతో ఏదైనా చేయాలనుకున్నాను. ఆ టైమ్‌లో ఎదురింటి వాళ్ల ద్వారా సినిమా ఆఫర్ వచ్చింది. డబ్బులు ఇస్తారా అని అడిగితే? 'సెలెక్ట్ అయితే ఇస్తాం' అన్నారు. సెలెక్ట్ అయ్యాను. అప్పట్లో (1990లలో) ఏడువేల ఐదువందల రూపాయలు ఇచ్చారు. మా ఇంటి అద్దె 700. అప్పటికి ఇంటి అద్దె కట్టి 23 నెలలైంది. అంత కష్టాల్లో ఉండేవాళ్లం.



- **షూటింగ్‌లో ఇచ్చే డ్రెస్సుల గురించి అభ్యంతరం చెప్పిన సందర్భాలున్నాయా?**

నాన్న నాతో పాటు షూటింగ్‌కి వచ్చినా, లొకేషన్లోకి వచ్చేవారు కాదు. నేను లోపలికి వెళ్లగానే కాస్ట్యూమ్స్ ఇచ్చేవారు. 'ఇదేంటి ఇలా ఉన్నాయ్?' అని అడిగితే.. 'మీ నాన్నతో మేం మాట్లాడాంలే' అనేవారు. డాడీతో మాట్లాడాక నేను మాట్లాడ్డానికి ఏముంటుంది? నోరు మూసుకుని ఆ బట్టలేసుకుని వాళ్లెలా చెబితే అలా చేసేదాన్ని. షూటింగ్ ఫినిష్ చేసి ఇంటికెళ్లేటప్పుడు 'డాడీ.. మీతో వాళ్లు హిందీలో మాట్లాడుతున్నారు. మీరేమో అర్థం కాకుండా అన్నింటికీ తలూపుతున్నారు. నా దగ్గరేమో మీతో మాట్లాడానంటున్నారు. ఒకసారి నా కాస్ట్యూమ్స్, క్యారెక్టర్ గురించి అడగండి' అనేదాన్ని. 'సరే' అనేవారు. అయితే మళ్లీ మామూలే. చివరికి 'ఇది తప్పదు' అని నా మైండ్ ప్రిపేర్ అయిపోయింది.

- **పోనీ మీకు వచ్చిన 'ఇమేజ్' తెలిశాక 'సినిమాలు మానెయ్' అని మీ అమ్మానాన్న అనలేదా?**

అమ్మ ఎప్పుడూ అనలేదు. డాడీ మాత్రం రెండు సందర్భాల్లో అన్నారు. 'కడవుళ్' అనే తమిళ సినిమా కోసం ఓ మామిడి తోటలో పాములతో డ్యాన్స్ చేస్తున్నా. 'ఒకవేళ ఆ పాములు కరిస్తే ఆ అమ్మాయి పరిస్థితి ఏంటి?' అని ఎవరో డాడీతో అన్నారట. షూటింగ్‌కి ప్యాకప్ చెప్పాక డాడీ, నేనూ వెళుతున్నప్పుడు 'ఇక సినిమాలు వద్దమ్మా' అన్నారు. అప్పటికి నా సిస్టర్స్‌కి పెళ్లయింది. 'నీక్కూడా పెళ్లి చేస్తాను. నువ్వూ సెటిల్ అయిపో' అన్నారు. ఇది జరిగిన నెలకు మరో సాంగ్ షూట్‌లో పాల్గొంటూ పై నుంచి జారి పడ్డా. అప్పుడు కూడా డాడీ సినిమాలు మానేయమన్నారు. అయితే అప్పటికే ఇంట్లోవాళ్లకు కొన్ని కంఫర్ట్స్ చూపించేశాను. మళ్లీ వాళ్లను కష్టాల్లోకి దించడమా? అనిపించింది. అదే రోజు రాత్రి డాడీకి హార్ట్ ఎటాక్ వచ్చింది. దాంతో సినిమాలు 'వదలకూడదు' అని స్ట్రాంగ్‌గా నిర్ణయించుకున్నాను.

- **మీ ఫ్యామిలీ కోసం చాలా కష్టపడ్డారు. మరి వాళ్లు మీ ప్రొఫెషన్‌ని ఎంత రెస్పెక్ట్ చేస్తారు?**

కుటుంబం కోసమే కష్టపడుతున్నాను కాబట్టి నన్నెంతో అభిమానిస్తారని నమ్మాను. కానీ నా నమ్మకాన్ని వమ్ము చేశారు. ఒక మలయాళం మేగజీన్ కోసం ఫ్యామిలీ ఫొటో అడిగితే.. మా అక్క వాళ్ల పిల్లలు వద్దని రాలేదు. మా తమ్ముడూ రాలేదు. నాకు దగ్గరగా ఉండే నా చెల్లెలూ రాలేదు. ఫొటోగ్రాఫర్ ఇంటికొచ్చిన పరిస్థితిలో నాకెలా ఉంటుందో ఊహించండి. ఫ్యామిలీ ఫొటో అంటే చివరికి నేను, మా అన్నయ్య కూర్చున్నాం. వాళ్లకు అవసరం ఉన్నప్పుడు నేను, నా పేరు కావాలి. కానీ నాకు ఫొటో అవసరం అయినప్పుడు వాళ్లు రాలేదు.

- **మీవాళ్లు మిమ్మల్ని ఓన్ చేసుకోకపోవడంతో పాటు మనీ వైజ్‌గా మోసం చేశారా?**

అవును. ఒకానొక దశలో సినిమాలు మానేసి, హ్యాపీగా సెటిలవుదామనుకున్నా. మా అమ్మగారు సరిగ్గా చదువుకోలేదు. చిన్నప్పుడు నన్ను స్కూల్లో చేర్పించింది మా అక్కే. తనంటే నమ్మకం. నా ఆర్థిక లావాదేవీలన్నీ మా అక్క చూసుకునేది. ఇక బ్రేక్ తీసుకోవాలనుకున్నాక డబ్బు గురించి అడిగితే.. 'నో బ్యాలెన్స్' అంది. నా డబ్బులన్నీ ఎవరికో ఇచ్చిందట. వాళ్లు ఇవ్వలేదట. అలా అనే చెప్పింది. అప్పుడు మళ్లీ జీరోతో స్టార్ట్ అయ్యాను. ఇప్పుడైతే దయనీయ స్థితిలో లేను కానీ, కొన్నేళ్లు పడిన శ్రమ మొత్తం బూడిదలో పోసిన పన్నీరైందని నా బాధ.

- **షకీలాను ట్రెడిషనల్‌గా చూపించాలని ఒక్కరూ అనుకోలేదా? లేదా మీరూ రెడీగా లేరా?**

నేనెప్పుడూ రెడీ. ఫుల్ ట్రెడిషనల్ క్యారెక్టర్ ఇచ్చి చూడమనండి. అప్పుడు తెలుస్తుంది.. ఆర్టిస్ట్‌గా నేనేంటో. అందుకే నేను 'శీలవతి', 'కొబ్బరిమట్ట' సినిమాల రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నా. షకీలాని గ్లామర్‌గానే చూస్తామని ఆడియన్స్ ఎప్పుడైనా అన్నారా? వాళ్లు ఏ పాత్ర చేసినా చూస్తారు. నా ఇండస్ట్రీయే నన్ను వేరే రకంగా చూస్తే నేనేం చేయాలి?

- **ఇప్పటివరకూ చాలాసార్లు ప్రేమలో పడ్డారట. షకీలాని లవర్‌గా చూస్తారు కానీ వైఫ్‌గా అంగీకరించడానికి ఎవరూ ఇష్టపడటంలేదా?**

తప్పంతా నాదే. నన్ను ప్రేమించినవాళ్లంతా ఫ్యామిలీని వదిలేసి నాతో వచ్చేయ్ అనేవారు. కానీ మా ఫ్యామిలీలో సంపాదించేవాళ్లు లేరు. నా స్వార్థం చూసుకుంటే మావాళ్లను ఎవరు చూస్తారు? ఇదొక్కటే నాకు ప్రాబ్లమ్‌గా ఉండేది. ఒకటే చెప్పేదాన్ని 'ఐ లవ్ మై మదర్' అని. అందుకోసం ఇప్పటికీ సెటిల్ అవ్వలేదు. అమ్మ చనిపోయాకా సెటిల్ కాలేకపోయాను. ఎంతమంది పిల్లలు తల్లిదండ్రుల కోసం ఇంతగా ఆలోచిస్తారు? నేను ఆలోచించానని గర్వంగా చెప్పుకుంటాను. నేను తల్లి కాలేదు. నా తల్లిని బాగా చూసుకున్నాను. తోడబుట్టినవాళ్లను అమ్మలా చూసుకున్నా.

- **అందరు అమ్మాయిల్లాగా పెళ్లి చేసుకొని భర్త, పిల్లలతో హాయిగా ఉండాలని మీకు ఉండదా?**

ఎందుకుండదండి? నేను ఆడదాన్ని కాదా? ముఖ్యంగా మూడేళ్లుగా చాలా ఒంటరితనం ఫీలవుతున్నా. ఇప్పుడైతే డిప్రెషన్‌లోనే ఉన్నాననాలి. ఒంటరిగా నిద్రపోవాలంటే భయమేస్తోంది? ఏదైనా జరిగితే ఎవరుంటారు? హాస్పిటల్‌కి వెళ్లాలంటే తోడు ఎవరొస్తారు? అని ఆలోచన వస్తుంది. నాకు ఓదార్పు కావాలి. తనివి తీరా ఏడవడానికి ఒక 'భుజం' కావాలి. ఒక భరోసా కావాలి. ప్రేమను షేర్ చేసుకోవటానికి ఒక పార్టనర్ కావాలి. నేనెవర్నీ మోసం చేయలేదు. అబద్ధాలు ఆడలేదు. నేనే నేరం చేయలేదు. నాకెందుకీ ఒంటరితనం? నా బాధలో న్యాయం ఉంది కదండీ.

- **ఎగ్జాట్లీ.. మీ నుంచి ఇంత విన్నాక మీకో 'సోల్‌మేట్' దొరికితే బాగుండు అని మాకూ అనిపిస్తోంది. మీ లైఫ్‌లో ఎవరో ఉన్నారట.. మిగతా ప్రేమల్లా ఇది కూడా రహస్యమేనా?**

అది జరిగితే అంతకన్నా ఆనందం ఏముంటుంది?

**- డి.జి. భవాని**

- **మీవైపు నుంచి ఆలోచిస్తే మీరు చేసిన క్యారెక్టర్స్ మీకు కరెక్ట్‌గా అనిపించవచ్చు. కానీ గతంలో మీరు చేసిన కొన్ని సినిమాలు యంగ్‌స్టర్స్ చెడిపోయే విధంగా ఉన్నాయి. ఏమంటారు?**

ఇలాంటి సినిమాలు స్టార్ట్ చేసిన మొదటి ఆర్టిస్ట్‌ని నేను కాదు కదా. సెక్స్ అన్నది ఎవరండి మొదలుపెట్టారు. షకీలాతో మొదలైందా? భూమి పుట్టినప్పటి నుంచి ఉంది కదండి. గ్లామర్ సినిమాలు నాతోనే మొదలయ్యాయా? అంతకుముందు లేవా? నా చిన్నప్పుడు నేను కూడా చూశాను. ఇప్పుడు ఇంటర్నెట్ వచ్చాక కొన్ని చోట్ల ఎక్స్‌ట్రా డబ్బులు తీసుకొని అలాంటి సినిమాలు చూపించడంలేదా? నా తమ్ముడు చూశాడని తెలిసి, ఒక్కసారి తన్నాను కూడా? నేనేం ఓపెన్‌గా చూపించలేదు కదా. నేను న్యూడ్‌గా కనిపించానా? నేను మెసేజ్ ఇచ్చానని చెప్పి ఎవరినైనా మోసం చేశానా? ఇప్పుడు నేనలాంటి సినిమాలు చేస్తున్నానా? మరి.. యూట్యూబ్‌లో ఎన్నో ఉన్నాయి. చాలా దరిద్రంగా ఉన్నాయి. నేను యంగ్‌స్టర్స్‌ని చెడగొట్టానని ఎలా అనగలరు? నేను నా కోసం చేసుకున్నాను. నా ఖర్మ ఏంటంటే నాకన్నీ అలాంటి సినిమాలే ఇచ్చారు. నాకు సినిమాకు లక్ష రూపాయలు ఇస్తుంటే మా అమ్మానాన్న గురించి స్వార్థంగా ఆలోచించాను తప్పితే సమాజం గురించి ఆలోచించే పరిస్థితిలో లేను. నా కడుపు నింపుకుని, మావాళ్ల కడుపు నింపాలనుకున్నాను.

- **కష్టాలు పోగొట్టుకోవడానికి 'శృంగార తార' అని పేరు తెచ్చుకునే క్యారెక్టర్స్ చేయాల్సిన అవసరంలేదు కదా.. వేరే పాత్రలు చేసి ఉండొచ్చేమో?**

ఫస్ట్ మూవీ 'ప్లే గర్ల్స్' చేసినప్పుడు నేను టీనేజ్‌లో ఉన్నాను. ఆ సినిమా పేరు, నా క్యారెక్టర్ నాకు చెప్పలేదు. సిల్క్ స్మిత చెల్లెలి క్యారెక్టర్ చేయించారు. ఫలానా క్యారెక్టర్ చేస్తే కెరీర్ ఇలా టర్న్ అవుతుంది, ఇలాంటి ఇమేజ్ వస్తుందని ఊహించేంత వయసు లేదు. పరిస్థితులూ ఆలోచించనివ్వలేదు. అమ్మానాన్న చేయమన్నారు. చేశాను.

- **శరీరాన్ని బయటపెట్టే దుస్తులు వేసుకుని నలుగురిలో నటించడం, శృంగార సన్నివేశాలు చేయడం బిడియం అనిపించలేదా?**

ఇలా చెబితే 'ఛ.. నిజమా?' అని నమ్మరేమో. నాకిప్పటికీ సిగ్గేనండి. శరీరాన్ని ప్రదర్శించాలని ఏ ఆడదీ అనుకోదు. నా దురదృష్టమో ఏమో నాకలాంటి చాన్సులే వచ్చాయి. అందుకే నేను సెకండ్ టేక్ తీసుకోను. ఒకేసారితో సీన్ బాగా చేసేస్తే 'పీడ వదిలిపోతుంది' అనుకుంటూ కెమెరా ముందుకెళ్లేదాన్ని. ఒక్క టేక్‌లో చేయడం కోసం నేను గంటలు గంటలు ప్రాక్టీస్ చేసే దాన్ని. రెస్ట్ ఉండేది కాదు. నేను పని చేసిన డైరెక్టర్స్, కెమెరామేన్ ఎవరినైనా అడగండి.. నా లైఫ్‌లో నేను రెండో టేక్ తీసుకున్నానా? అని.



## చెట్టు నీడ

# అర్ధజ్ఞానం... అర్ధజ్ఞానం

> "ఓయీ మానవా... నేను మరణ దండన దేవతను. నిజం చెప్పు. రాణిగారి సంపదను కొల్లగొట్టింది నువ్వే కదా" అని భయంకరంగా గర్జించింది. దొంగ గజగజ వణికిపోయాడు.

ఓ దొంగ తన దారిన తను పోతున్నాడు. ఆ దొంగ వెళుతున్న దారిలో ఎవరిదో స్వామీజీ ప్రవచనం వినిపిస్తోంది. 'మంచి మాటలు వింటే మనం చెడ్డ పనులు చెయ్యలేం' అనుకుంటూ గట్టిగా చెవులు మూసుకున్నాడు. అలా నడుస్తూ వెళ్తుండగా కుడి కాలిలోకి కసుక్కున ముల్లు దిగింది. 'అబ్బా' అనుకుంటూ కిందికి వంగి, కుడిచేత్తో ముల్లును లాగేసుకున్నాడు. ఈలోపు కుడి చెవిలోకి స్వామీజీ మాట ఒకటి దూరిపోయింది. ''... దేవుళ్లకు, దేవతలకు నీడలు ఉండవు ...'' అంటున్నారాయన. దొంగ గబుక్కున చెయ్యి తీసి మళ్లీ తన చెవి మీద పెట్టుకున్నాడు. ఆ తర్వాత స్వామీజీ మాటలు ఏమీ దొంగకు వినిపించలేదు కానీ, విన్న ఆ ఒక్కమాట మనసులో ఉండిపోయింది. అలా కొన్ని సంవత్సరాలు గడిచాయి. ఓసారి అంతఃపురంలో రాణిగారి ఆభరణాలు దోచుకుంటూ పట్టుబడ్డాడు. రాజభటులు తీసుకెళ్లి కొట్లో బంధించారు. నిజం ఒప్పుకుంటే శిక్ష తగ్గుతుందన్నారు. దొంగ లొంగలేదు. 'నేను దొంగతనం చేయలేదు' అన్నాడు. చివరికి ఇలా కాదనుకుని, ఓ అర్ధరాత్రి రాణిగారు మారువేషంలో దొంగ ఉన్న బందీఖానా దగ్గరకు వచ్చారు. ''ఓయీ మానవా... నేను మరణ దండన దేవతను. నిజం చెప్పు. రాణిగారి సంపదను కొల్లగొట్టింది నువ్వే కదా'' అని భయంకరంగా గర్జించింది. దొంగ గజగజ వణికిపోయాడు. నిజం ఒప్పుకోబోయాడు. కానీ అంతలోనే అతడికి స్వామీజీ మాట గుర్తుకువచ్చింది. దేవుళ్లకు, దేవతలకు నీడలు ఉండవు కదా! మరి ఈ వెన్నెల కాంతిలో మరణ దండన దేవత వెనకే ఆమె నీడ కూడా ఉందేమిటి? అనుకున్నాడు. నీడ ఉంది కాబట్టి ఈమె దేవత కాదు, మనిషే అనుకున్నాడు. అలా అనుకోగానే అతడికి ధైర్యం వచ్చింది. ''ఈ దొంగతనం నేను చేయలేదు'' అని ధైర్యంగా అన్నాడు. రాణిగారు మౌనంగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. దొంగ నిర్దోషి అని విడుదల చేయించారు. దొంగ తన జ్ఞానానికి సంతోషించాడు. అనుకోకుండా చెవిన పడిన మాటలే తనను శిక్షనుంచి తప్పిస్తే, నిజంగా జ్ఞానులు చెప్పే మాటలు తనకెంత ఉపకరించేవో అనుకున్నాడు.

సినిమా
విజయవాడ
ఆదివారం
25-3-2018
సాక్షి ఫ్యామిలీ

## ఈ పాటకు ట్యూన్ తెలుసా?



వెడలెను కోదండపాణి
అడవులబడి మునివెంబడి
వెడలెను కోదండపాణి

నడచినంత మేర వనము నందన వనమాయెను
స్వామి అడుగులిడిన పుడిమి మురిసి హర్షము వర్షించెను
పతిత పావనుని పదము భవబంధ వినాశము
పాతకాన బండరాయి పడతి రూపునొందెను
వెడలెను కోదండపాణి

పురవీధిని నడిచేది నరుడు కాదు హరియే
హరుని విల్లు ఎత్తేది తరుణిని చేపట్టేది
ఈ వరుడే సుందరుడేయని పౌరులు డెందంబుల
పరిపరివిధముల ప్రస్తుతించి తిలకించగ పులకించగ
వెడలెను కోదండపాణి

నిండు జాబిలి కదా నెలత జానకి వదనము
పండు వెన్నెల వాడ పడతి శ్రీసదనము
దారెంట పోయేటి దశరథ రామయ్యా
క్రీగంట చూడ వలపుల జేగంట మ్రోగే

వెడలెను కోదండపాణి
వడివడిగా ముని వెంబడి
వెడలెను కోదండపాణి

వెడలెను కోదండపాణి
కడలి మీద క్రోధముతో
వెడలెను కోదండపాణి

సాగరుడే శరణాగతుడాయెను
వేగముగా వారధి రూపొందసాగెను
రాముడే తలచుకున్న రాళ్లు తేలవా
రామయ్యను తలచ ఆరళ్లు తీరవా

జయజయ రాం రాం జానకి రాం
సీతా రాం రాం శ్రీరఘురాం
రామరామరామసీతా రామరామరాం
రామరామరామసీతా రామరామరాం

రామదండు కదిలింది లంక గుండె చెదిరింది
రమణి సీత ఎడమ కన్ను పదే పదే అదిరింది
కడలి నడిచి కదనానికి వెడలెను కోదండపాణి

**చిత్రం: సంపూర్ణ రామాయణం ; రచన: ఆరుద్ర**
**సంగీతం: కె. వి. మహదేవన్ ;**
**గానం: పి.బి. శ్రీనివాస్, పి. సుశీల, బృందం**

కట్‌చేయ్...దాచేయ్...

## కాసుకో సుడోకు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | | 5 | | | | | 9 |
| 9 | 5 | 2 | | | | | | 8 |
| | 3 | | 7 | 9 | 2 | | | 1 |
| 1 | | | | 5 | 4 | | 8 | |
| | 4 | 3 | | | | 5 | 2 | |
| | 2 | | 8 | 3 | | | | 7 |
| 7 | | | 9 | 4 | 5 | | 3 | |
| 3 | | | | | | 1 | 9 | 4 |
| 2 | | | | | 8 | | 6 | |

**నిబంధనలు:** ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3x3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

**నిన్నటి జవాబు**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 1 | 6 | 9 | 3 | 4 | 5 | 8 | 2 |
| 9 | 5 | 2 | 1 | 6 | 8 | 4 | 3 | 7 |
| 4 | 3 | 8 | 5 | 7 | 2 | 9 | 6 | 1 |
| 1 | 6 | 5 | 4 | 9 | 3 | 2 | 7 | 8 |
| 3 | 2 | 4 | 6 | 8 | 7 | 1 | 9 | 5 |
| 8 | 7 | 9 | 2 | 5 | 1 | 6 | 4 | 3 |
| 2 | 8 | 1 | 3 | 4 | 9 | 7 | 5 | 6 |
| 6 | 9 | 3 | 7 | 1 | 5 | 8 | 2 | 4 |
| 5 | 4 | 7 | 8 | 2 | 6 | 3 | 1 | 9 |

## కాబోయే భర్తకు ధన్యవాదాలు



● విఘ్నేష్, నయనతార

నయనతార, విఘ్నేశ్ శివన్ ఇద్దరూ ప్రేమలో మునిగి తేలుతున్నారన్న విషయం తెలిసిందే. కలిసి ఫారిన్ ట్రిప్స్‌కి వెళ్లడం, అక్కడ దిగిన సెల్ఫీలను విఘ్నేశ్ తన ట్విట్టర్ అకౌంట్‌లో షేర్ చేయడం, బర్త్‌డేలను, పండగలను బాగా సెలబ్రేట్ చేసుకోవడం... ఈ సెలబ్రేషన్స్ వీళ్లు ఎంత క్లోజో తెలియజేస్తున్నాయి. కానీ ఇద్దరూ తమ ప్రేమ గురించి ఎక్కడా పెదవి విప్పలేదు. అయితే ఇటీవల చెన్నైలో జరిగిన ఒక అవార్డు ఫంక్షన్‌లో అవార్డు తీసుకున్న నయనతార ''నన్ను ఎల్లవేళలా సపోర్ట్ చేస్తున్న అమ్మా, నాన్న, సోదరుడు అలాగే నా ఫియాన్సీ వీళ్లందరికీ థ్యాంక్స్'' అన్నారు. నయనతార ఫియాన్సీ ఎవరో కాదు.. 'విఘ్నేష్ శివన్'. ఇప్పటివరకూ రిలేషన్‌షిప్ గురించి నోరు విప్పని నయన డైరెక్ట్‌గా ఫియాన్సీ అన్నారంటే.. త్వరలో ఈ జంట పెళ్లి పీటల మీద కూర్చుంటారేమో.

## రెండు రాష్ట్రాల ప్రేమ మొదలు



● శివాని, అడివి శేష్, రాజమౌళి

హిందీ హిట్ మూవీ '2 స్టేట్స్' తెలుగు రీమేక్ మొదలైంది. '2 స్టేట్స్' పేరుతోనే రూపొందుతోన్న ఈ చిత్రం ద్వారా జీవితారాజశేఖర్‌ల తనయ శివానీ హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. వెంకట్‌రెడ్డి కుంచం దర్శకత్వంలో లక్ష్య ప్రొడక్షన్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి నటుడు కృష్ణంరాజు కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి క్లాప్ ఇచ్చారు. దర్శకుడు కె. రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. ''అడివి శేష్ మంచి నటుడు. శివానీని హీరోయిన్‌గా పరిచయం చేయడం హ్యాపీగా ఉంది. అనూప్ ఇప్పటికే మూడు బ్యూటిఫుల్ ట్యూన్స్ అందించారు'' అన్నారు వెంకట్ కుంచం. ''తెలుగులో బెస్ట్ మూవీస్‌లో ఒకటిగా నిలుస్తుందనే నమ్మకం ఉంది'' అన్నారు నిర్మాత ఎం.ఎల్.వి. సత్యనారాయణ (సత్తిబాబు). ''నేను నటించడానికి అంగీకరించిన నా తల్లిదండ్రులకు థ్యాంక్స్'' అన్నారు శివానీ రాజశేఖర్. ''ఎప్పటి నుంచో మంచి లవ్‌స్టోరీలో నటించాలనుకుంటుంటే ఈ సినిమాతో కుదిరింది'' అన్నారు అడివి శేష్. ఈ చిత్రానికి సహనిర్మాత: వివేక్ కూఛిబొట్ల, సమర్పణ: విశ్వప్రసాద్.

## వేసవిలో అల్లుడొస్తాడు!



● నాగచైతన్య

సంక్రాంతి పండక్కి కొత్త అల్లుడు అత్తింటికి వెళ్తాడు. కానీ మా సినిమాలోని అల్లుడు మాత్రం వేసవిలో వస్తాడు అంటున్నారు డైరెక్టర్ మారుతి. నాగచైతన్య హీరోగా మారుతి దర్శకత్వంలో పీడీవీ ప్రసాద్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై నాగవంశీ ఓ సినిమా నిర్మిస్తున్నారు. ఇందులో అనూ ఇమ్మాన్యుయేల్ కథానాయిక. ఈ చిత్రానికి 'శైలజారెడ్డిగారి అల్లుడు' అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. రమ్యకృష్ణ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆల్రెడీ ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ అయ్యింది. ''అందరూ నాగచైతన్య మూవీ గురించి అడుగుతున్నారు. అతను 'సవ్యసాచి' సినిమాతో బిజీగా ఉన్నాడు. నేనూ మీలాగే (ఫ్యాన్స్) తనకోసం వెయిట్ చేస్తున్నాను. మేలో ఫస్ట్ లుక్ రిలీజ్ చేయడానికి ట్రై చేస్తాం. డోంట్ వర్రీ.. ఫ్యాన్స్‌కు ఎలా కావాలో అలానే ఉంటుంది సినిమా'' అని మారుతి పేర్కొన్నారు. సో.. వేసవికి అల్లుడొస్తాడన్నమాట. ఈ సంగతి ఇలా ఉంచితే... చందు మొండేటి దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 'సవ్యసాచి' మేలో విడుదల చేయాలనుకుంటున్నారు.

## అందుకే 'ఎంఎల్ఏ' కథ ఎంచుకున్నా



● ఉపేంద్ర మాధవ్

''నా పేరు ఉపేంద్ర రెడ్డి. మా బ్రదర్ పేరు మాధవ్ రెడ్డి. ఆయన రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నారు. ఆయన నన్ను బాగా ఎంకరేజ్ చేశారు. ఆయన లేకుంటే ఇండస్ట్రీలో నేను ఇన్నేళ్లు ఉండేవాణ్ని కాదు. అందుకే నా పేరుకి మా బ్రదర్ పేరు యాడ్ చేసుకుని ఉపేంద్రమాధవ్ అని పెట్టుకున్నా'' అని ఉపేంద్ర మాధవ్ అన్నారు. కల్యాణ్ రామ్, కాజల్ అగర్వాల్ జంటగా ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఎంఎల్ఏ'. టి.జి.విశ్వప్రసాద్ సమర్పణలో కిరణ్ రెడ్డి, భరత్ చౌదరి నిర్మించిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా ఉపేంద్ర మాధవ్ మాట్లాడుతూ– ''మాది గుంటూరు జిల్లా అమరావతి రోడ్డులోని జొన్నలగడ్డ. దర్శకుడు కావాలనే హైదరాబాద్ వచ్చా. ప్రియదర్శిని రామ్‌గారి వద్ద 'మనోడు, టాస్' చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా, అసోసియేట్ డైరెక్టర్‌గా చేశా. ఆయన వద్దే యాడ్స్, కార్పొరేట్ ఫిల్మ్స్ చేసేవాణ్ని. నా ఫ్రెండ్ సాయి ద్వారా 'దూకుడు' సినిమాలో స్క్రిప్ట్ విభాగంలో అసోసియేట్‌గా పనిచేసే చాన్స్ వచ్చింది. 'పాండవులు పాండవులు తుమ్మెద, యాక్షన్ త్రీడీ, బాద్‌షా, ఆగడు, బ్రూస్‌లీ' చిత్రాలకు రచనా విభాగంలో పనిచేశా. 'బ్రూస్‌లీ' తర్వాత సొంతంగా కథలు రాసుకోవడం మొదలుపెట్టా. శ్రీనువైట్లగారితో బాగా ట్రావెల్ అయ్యేవాణ్ని. ఓ కమర్షియల్ సినిమాతోనే లాంచ్ కావాలని 'ఎంఎల్ఏ' కథ ఎంచుకున్నా. 'పటాస్' సినిమా టైమ్‌లో అనిల్ రావిపూడి ద్వారా కల్యాణ్‌రామ్‌తో పరిచయం అయింది. మంచి కథ తీసుకురా సినిమా చేద్దామన్నారు ఆయన. రెండేళ్ల తర్వాత 'ఎంఎల్ఎ' కథ ఆయనకు వినిపించడం, నచ్చడం, సినిమా మొదలవడం జరిగిపోయాయి. ఈ కథ బాగుందని శ్రీనువైట్లగారు కూడా అభినందించారు. సినిమా విడుదలయ్యాక చాలామంది దర్శకులు ఫోన్ చేసి 'మంచి కథ. బాగా తీశావ్' అని మెచ్చుకున్నారు. మా సినిమాను ఇంత బాగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు. నా రెండో సినిమా కూడా పీపుల్ మీడియా, బ్లూ ప్లానెట్ బ్యానర్స్‌లోనే ఉంటుంది'' అన్నారు.



'ట్యాక్సీవాలా'లో
విజయ్ దేవరకొండ

## పూరి-దిల్- ఓ మెహబూబా



● ఆకాష్ పూరి

తనయుడు ఆకాష్ పూరి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ తెరకెక్కించిన చిత్రం 'మెహబూబా'. ఇందులో నేహా శెట్టి కథానాయిక. ఇండో–పాక్ బోర్డర్ నేపథ్యంలో సాగే లవ్‌స్టోరీగా తెరకెక్కింది. ఈ చిత్రాన్ని మే 11న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ''మెహబూబా' చిత్రం ద్వారా ప్రొడ్యూసర్ 'దిల్' రాజుగారి శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్‌తో అసోసియేట్ అవ్వడం చాలా ఆనందంగా, గర్వంగానూ ఉంది. 'మెహబూబా' మా పూరీ కనెక్ట్స్ గర్వించే సినిమా. 'ఇడియట్, పోకిరి' వంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత మళ్లీ శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్‌తో కలుస్తున్నాం. మంచి హిట్ సినిమాల తర్వాత మరోసారి 'దిల్'రాజుగారితో చేతులు కలపటం ఆనందంగా ఉంది. మే11న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నాం'' అని చిత్రబృందం పేర్కొన్నారు. ఈ సినిమాకు సంగీతం: సందీప్ చౌతా, కెమెరా: విష్ణు శర్మ కో–ప్రొడ్యూసర్: పూరీ కనెక్ట్స్.

## నలుగురి కథ



● వరప్రసాద్, రామమోహన రావు

నందు, సౌమ్య వేణుగోపాల్, పూజ రామచంద్రన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'ఇంతలో ఎన్నెన్ని వింతలో'. వరప్రసాద్ వరికూటి దర్శకత్వంలో హరహర చలన చిత్ర సమర్పణలో ఎస్. శ్రీకాంత్ రెడ్డి, రామమోహన రావు ఇప్పిలి నిర్మించిన ఈ సినిమా ఏప్రిల్ 6న విడుదలకానుంది. ఈ సందర్భంగా వరప్రసాద్ వరికూటి మాట్లాడుతూ– ''ఇది నా మొదటి సినిమా. ఈ చిత్రం మొదలుపెట్టినప్పుడు ఎలాంటి కాన్ఫిడెన్స్ ఉందో ఇప్పటికీ అదే కాన్ఫిడెన్స్‌తో ఉన్నాం. కథ, స్క్రీన్‌ప్లే హైలైట్. ఆరోగ్యకరమైన గార్డెన్ నుంచి ఒక ఫ్రూట్ బయటకు వస్తే ఎలా ఫీల్ అవుతారో ఆ ఫ్రెష్ ఫీల్‌ను మా సినిమా చూసిన ప్రేక్షకులకు కలుగుతుంది'' అన్నారు. ''నలుగురి మధ్య ఉత్కంఠభరితంగా సాగే కథ ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. ఇటీవల పాటలు విడుదల చేశాం. 3 పాటలు చాలా బాగున్నాయని అందరూ అభినందిస్తున్నారు'' అని రామమోహన రావు అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: ఎస్. మోహన్‌రెడ్డి, సంగీతం: యాజమాన్య, సహనిర్మాత: డి. శ్రీనివాస్ ఓంకార్.

## పరి పరిశోధన

### తిండి తగ్గిస్తే వయసుతోపాటు వచ్చే వ్యాధులు తగ్గుతాయి!

లంఖణం పరమౌషధం అని పెద్దలు ఊరకే అనలేదు. అప్పట్లో అందరూ ఈ విషయాన్ని కొట్టిపారేసినా.. తాజా పరిశోధనలు ఇంకోసారి ఉపవాసం లేదా తక్కువ ఆహారం తీసుకోవడంతో వచ్చే ప్రయోజనాలను రూఢి చేస్తున్నాయి. విషయం ఏమింటే.. అమెరికాలోని పెన్నింగ్టన్ బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనం ప్రకారం కేలరీలు తగ్గిపోతే వయసుతోపాటు వచ్చే వ్యాధుల నుంచి కొంత రక్షణ లభిస్తుంది! దాదాపు రెండేళ్లపాటు జరిగిన ఈ అధ్యయనంలో ఊబకాయులు కాని వారి ఆహారపు అలవాట్లను పరిశీలించారు. వీరిలో కొందరికి ఆహారం ద్వారా అందే కేలరీలను 15 శాతం తక్కువ చేశారు. రెండేళ్ల తరువాత పరిశీలిస్తే.. వీరందరి బరువు సగటున తొమ్మిది కిలోల వరకూ తగ్గింది. తిండి తగ్గినా ఎలాంటి దుష్ప్రభావాలూ కనిపించలేదు. బదులుగా వీరందరూ ఉల్లాసంగా ఉన్నారు. కేలరీలు తగ్గినప్పుడు శరీర ఉష్ణోగ్రత తగ్గించడంతోపాటు జీవక్రియల వేగం కూడా మందగించినట్లు తెలిసింది. జీవక్రియల వేగం తగ్గడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని.. శరీరం అందుబాటులో ఉన్న శక్తిని అత్యంత సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా వయసు తొందరగా మీదపడదని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త రైడ్‌మన్ తెలిపారు. కేలరీలు పెరిగినప్పుడు ... కొవ్వులు, ప్రొటీన్లు, డీఎన్ఏలకు ఆక్సిజన్ చేరడం ద్వారా ఫ్రీరాడికల్స్ ఉత్పత్తి ఎక్కువవుతుందని, వీటివల్ల కేన్సర్, మధుమేహం, గుండెజబ్బులు, కీళ్లవాతం వంటివి వస్తాయని ఇప్పటికే కొన్ని పరిశోధనలు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.



### పశువ్యర్థాలతో కాగితం..

కాగితం తయారీ కోసం చెట్లు నరికేస్తున్నారంటే అందరూ అయ్యో అనుకుంటారు. మరో గత్యంతరం లేదు కాబట్టి సరిపుచ్చుకుంటాం కూడా. వియన్నా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల పుణ్యమా అని ఇప్పుడు ఈ సాకూ లేకుండా పోతోంది. ఎందుకంటే.. వీరు పశువ్యర్థాల నుంచే తెల్లటి కాగితాన్ని తయారు చేసేందుకు ఓ వినూత్న టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ''పశువులు సెల్యులోజ్‌తో కూడిన గడ్డిగాదం తింటూ ఉంటాయి. ఈ ఆహారం వాటి కడుపుల్లో ఎంజైమ్‌లు, ఆమ్లాలతో చేరి.. వ్యర్థాలుగా విసర్జితమవుతూంటాయి. ఈ వ్యర్థాల్లో కాగితం తయారీకి ఉపయోగపడే సెల్యులోజ్ దాదాపు 40 శాతం వరకూ ఉంటుంది. దీన్ని తేలికగా వేరు చేయవచ్చు కూడా'' అని వివరించారు ఈ టెక్నాలజీని అభివద్ధి చేసిన శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఆలెగ్జాండర్ బిస్మార్క్. ఆవు పేడతోపాటు ఏనుగులు, గుర్రాల వ్యర్థాలతోనూ తాము ప్రయోగాలు చేసి.. కాగితం తయారీకి చౌకైన పద్ధతిని అభివద్ధి చేశామని వివరించారు. సోడియం హైడ్రాక్సైడ్‌తో కలిపినప్పుడు వ్యర్థాల్లోంచి అవసరం లేని వాటిని తీసేయవచ్చునని మిగిలిన పదార్థాన్ని సోడియం హైపోక్లోరైట్‌తో బ్లీచ్ చేస్తే తెల్లదనం వస్తుందని.. దాన్ని కాగితం తయారీకి వాడుకోవచ్చునని అంటున్నారు ఈయన. ఈ పద్ధతిలో మిగిలినపోయిన పదార్థాన్ని ఎరువు, ఇంధనంగా వాడుకునే అవకాశమూ ఉందని.. అంతేకాకుండా.. బయోగ్యాస్ ఉత్పత్తి చేసుకున్న తరువాతే కాగితం తయారీ చేపట్టేందుకూ వీలుందని వివరించారు.



## సెల్ఫ్ చెక్

### మైండ్ చెప్పినట్లు నడుచుకుంటారా? హార్ట్‌తోనా...

సెంటిమెంట్స్ ఎక్కువగా ఉండటం, స్పందించే తత్వం ఎక్కువగా ఉండటం, ఎమోషన్స్‌కు త్వరగా లోనవటం... ఇలా హృదయపూర్వకంగా కొందరుంటారు. దీనికి భిన్నంగా చిన్నప్పటినుంచి ప్రతిదానినీ పరిశీలిస్తూ వాస్తవికతతో నడిచేవారు మరికొందరు వీరు వివేకంతో ఉంటారు. అంటే హృదయం ప్రకారం నడుచుకొనేవారు కొందరు, మైండ్ ప్రకారం నడుచుకొనేవారు కొందరు. మీరు ఎలా స్పందిస్తారు? మీలో జ్ఞానదృష్టి ఎక్కువా? ఎమోషన్స్ ఎక్కువా?

1. భావోద్వేగాలు ముఖ్యమే, కాని అంతకన్నా తెలివితేటలు ముఖ్యమనుకుంటారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
2. కేవలం జ్ఞానముంటే సరిపోతుందనుకుంటారు. మనిషిని తీర్చుదిద్దటంలో ఎమోషన్స్ కీలకపాత్ర వహిస్తాయనే దానితో మీరు ఏకీభవించరు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
3. ఎవరినైనా క్షమించేముందు ఎదుటివారు అలా చేయటానికి గల కారణాలను విశ్లేషిస్తారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
4. మిమ్మల్ని బాధపెట్టిన సందర్భాన్ని చాలా రోజులవరకు తలచుకోరు. త్వరగా మరచిపోవటానికి ప్రయత్నిస్తారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
5. సినిమాలు చూసి ఏడ్వటం మీ దృష్టిలో ఫూలిష్ థింగ్.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
6. 'తెలివితేటలు లేకే కొందరు బాధలు పడుతుంటారు' దీనితో మీరు ఏకీభవిస్తారు. మీ అభివృద్ధికి ఇతరులు అడ్డంకి అనే సాకుతో మీరు ఏకీభవించరు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
7. వృత్తిలో సరిగా పనిచేయలేనివారు దాని నుంచి తప్పుకోవాలనే దానితో మీరూ ఏకీభవిస్తారు. స్కిల్ లేనివారికి ఇంకా అవకాశం ఇవ్వటం అనవసరమని మీ ఉద్దేశం.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
8. ఇతరుల జాలి, దయల మీద ఆధార పడటం కంటే ఎవరిపై వారు నమ్మకంతో ఉండటమే ముఖ్యం.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
9. అవకాశాల కోసం ఎదురుచూసి, సమయం వచ్చినప్పుడు ఎదగటం కంటే చొరవతో ముందుకెళ్లటమే మీకిష్టం.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
10. అన్నివిషయాలకీ స్పందించరు. ప్రాక్టికాలిటీనే నమ్ముతారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐

మీకు 'ఎ' లు ఎక్కువ వస్తే మీరు మీ మైండ్‌ను నమ్ముతారు. అంటే తెలివితేటలపై



ఆధారపడతారు. అలాగని మీలో భావోద్వేగాలు లేవని అర్థం కాదు. 'బి' లు మీకు ఎక్కువ వస్తే మీరు మీరు మీ హృదయం ప్రకారం నడుచుకుంటారు. జాలి, దయ పాళ్లు మీలో ఎక్కువగా ఉంటాయి.

సాక్షి ఫ్యామిలీ
సన్నిధి
విజయవాడ
ఆదివారం
25-3-2018

## ధర్మజిజ్ఞాస

### ఒక మంత్రం పట్టునివ్వాలంటే ఆ మంత్రాన్ని జపించవలసిన విధానం ఏమిటి?



ఈ విషయాన్ని భగవద్గీత బాగా వివరించి చెప్పింది. మనసుకి ఏ ఆందోళనా, తొందరా లేని కాలాన్ని నిర్ణయించుకుని, మనం జపం చేస్తున్నంతసేపూ మననెవరూ పలకరించ(లే)ని తీరు ఏర్పాట్లున్న ప్రదేశంలో ఎంతసేపు మననాన్ని చేయగలమో అంతసేపు మననం చేయడం సరైన పద్ధతి. అలా మంత్రమననం చేసినదే లెక్కకి వస్తుంది. ఇటు అక్షమాలని తిప్పుతూ అన్నిటినీ పరిశీలిస్తూ ఎదుటివారి మాటలకి కళ్లతో నవ్వుతో ప్రతిస్పందిస్తూ మౌనంగా చేస్తూన్న జపం– మంచి కాలక్షేపానికి (సమయాన్ని వ్యయం చేయడానికి) పనికొస్తుంది. (శుచౌ దేశే...)

### ఏ దేవుణ్ణి ఎప్పుడు స్మరించాలి?

ఉదయం వేళలో మనం శ్రీహరి శ్రీహరి అంటూ విష్ణువునే స్మరించాలి. మన పోషకత్వాన్ని నిర్వహించేది విష్ణువు గనుక ఉదయం లేవగానే ఆయన్ని స్మరిస్తే మన నిత్యజీవితం సాఫీగా సాగిపోతుంది. సూర్యాస్తమయ సమయంలో శివుని స్మరించాలి. అలాచేస్తే మన నిత్యజీవితంలో సమతుల్యత లభిస్తుంది. హర శబ్దానికి హరించువాడని అర్థం ఆయన్ని సాయం సమయాల్లో ధ్యానిస్తే మన పాపాల్ని అన్నింటినీ హరింపచేస్తాడు. ''ప్రదోషే హరిం న పశ్యాత్ నృసింహం రాఘవం వినా'' విష్ణువు నృసింహావతారం ఎత్తింది సాయం సంధ్యా సమయంలోనే గనుక నృసింహునకు మినహాయింపు. ఇక రాముని విషయానికొస్తే 'రమయతీతి రామః'' –ప్రజలను రంజింప చేసే వాడు కనుక రాముని ఎల్లవేళలా స్మరించవలసిందే.

పక్షానికి ఒకసారి సంభవించే మహాప్రదోష కాలంలో శివదర్శనం, శివనామ జపం మనకు అమిత ప్రయోజనకరం. సాయంసంధ్యసమయంలో ఉన్న త్రయోదశి తిథినాటి ప్రదోష కాలమే మహాప్రదోషమవుతుంది. ఆనాడు ఉదయం ద్వాదశి తిథి ఉన్నా ఇబ్బంది లేదు. కనుక ప్రదోషకాలం అన్ని విధాలా శుభప్రదమైంది, పవిత్రమైనది అని ఎంచి అర్ధనారీశ్వరుని ధ్యానించి మనం తరించాలి.

## పర్వదినం

# అందుకే రామాయణం జీవన పారాయణం



మానవ సమాజ గతినే ప్రభావితం చేసిన ఒక మహత్తర కావ్యం రామాయణం. ఈ నాటికీ ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా పారాయణ చేసే గ్రంథం రామాయణం. ఎందుకంటే, రామాయణంలోని ప్రతి సంఘటన, ప్రతి పాత్రా సమాజంపట్ల, సాటి మానవుల పట్ల మన బాధ్యతని గుర్తు చేసేవిగానే వుంటాయి.

రామాయణంలో ముందుగా చెప్పవలసింది సీత గురించే. భర్తపై ఒక స్త్రీకి ఎంతటి ప్రేమానురాగాలు ఉండాలో, భార్యగా భర్త పట్ల ఏ ధర్మాన్ని అనుసరించాలో సీత నుంచి తెలుసుకోవచ్చు. రేపే తన భర్తకు అయోధ్యానగరానికి రాజుగా పట్టాభిషేకం. తానేమో మహారాణి. తెల్లారేసరికి భర్త వచ్చి, 'నేను రాజును కావడం లేదు, పైగా నా తండ్రి నన్ను అడవులకి వెళ్లమన్నాడు, అదీ కూడా ఒకటి కాదు, రెండు పద్నాలుగేళ్ల పాటు వనవాసం చేయాలి' అని చెప్పాడు. అయినా సరే, సీతమ్మ పెదవి విప్పి ఒక్క పొల్లుమాట మాట్లాడలేదు. ఆధునిక కాలంలో లాగా 'నువ్వు ఉట్టి చేతగాని భర్తవి' అంటూ ఆడిపోసుకోలేదు. ఒక దేశానికి రాకుమార్తె అయి వుండి కూడా పుట్టింటికి వెళ్ళిపోతానని అనలేదు. వద్దు వద్దు అంటున్నా కానీ, తన భర్తనే అనుసరించింది. ఆయనతో కలిసి అరణ్యవాసం చేసింది, అనేక కష్టాలు పడింది. ఎన్ని కష్టాలు, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే, భార్యాభర్తలు ఒకరికి ఒకరు తోడుగా, నీడగా నిలవాలని చెప్పకనే చెప్పింది. అదే సీత ఇచ్చే సందేశం.

లక్ష్మణుడి వంటి సోదరుడిని మనం చరిత్రలో ఎక్కడా చూసి ఉండం. చరిత్ర ప్రారంభం నుంచి పరిశీలిస్తే రాజ్యం కోసం సొంత సోదరుల్నే కడతేర్చిన వారిని చూసి ఉంటాము. కన్నతండ్రినే ఆస్తికోసం కిరాతకంగా హతమార్చినవారిని ఇప్పుడు మనం చూస్తున్నాం. అటువంటిది అన్నగారి కోసం రాజభోగాల్ని వదిలి, కూడా వెళ్ళిన లక్ష్మణుడి గురించి మనం ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మిగతా ఇద్దరు సోదరులు భరతుడు, శతృఘ్నుడు కూడా అన్నగారు లేని రాజ్యం తమకెందుకని సింహాసనంపై పాదుకలు వుంచి పరిపాలన చేశారు. ఇటువంటి అన్నదమ్ముల అనుబంధం ఎక్కడయినా వుంటుందా?

ఇక స్వామి భక్తికి సిసలైన నిదర్శనం హనుమంతుడు. కాస్త ఎక్కువ జీతం ఇస్తే చాలు వెంటనే వుద్యోగం మారిపోయే ఈ రోజుల్లో హనుమంతుని వంటి నిస్వార్థ పరుడు, స్వామిభక్తి పరాయణుడి గురించి ఆలోచించే వాళ్ళు ఎంతమంది వుంటారు? ఒకసారి తన ప్రభువుగా అంగీకరించిన తరువాత, తనకు రాముడు అప్పజెప్పిన పనిని పూర్తి చెయ్యలేకపోయానే మరలా నా స్వామికి నా ముఖం ఎలా చూపించను? అని ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడతాడు హనుమ. అంతేగాని యజమాని చూడడం లేదు కాబట్టి ఈ పని పూర్తి చేసేసాను అని అబద్ధం చెప్పలేదు. రామ రావణ యుద్ధం జరిగినప్పుడు కూడా యుద్ధమంతా తానే అయి నడిపించాడు హనుమ. అంతటి శక్తిమంతుడయి ఉండి కూడా ఎప్పుడూ తన వల్లే ఇదంతా జరుగుతుందని గొప్పలు చెప్పుకోలేదు. తన హృదయంలో కొలువయి వున్న రామనామం వల్లనే తనకింత బలం వచ్చిందని వినమ్రంగా చెపుతాడు హనుమ. అటువంటి సేవకుడిని మనమెప్పటికయినా ఎక్కడైనా చూడగలమా?

ఒక పరాయి స్త్రీని ఆశపడితే ఎంతటి విషమ పరిస్థితులని ఎదుర్కోవలసి వస్తుందో అన్నదానికి ఉదాహరణ రావణుడు. అవడానికి అసురుడైనా ఎంతో విద్వాంసుడు, మహా శివభక్తుడు. అయినా ఒక స్త్రీని బలాత్కరించబోయి యావత్ లంకానగరానికే ముప్పుని కొని తెచ్చుకున్నాడు. చివరికి తన ప్రాణాలనే కోల్పోయాడు. కామాన్ని అదుపులో పెట్టుకోలేకపోతే మనిషి ఎంత పతనమవుతాడో చెప్పడానికి రావణుడే ఒక ఉదాహరణ.

**రాముడు పుట్టడం మానవుడుగానే పుట్టాడు. కానీ, పెరగడం దైవిక లక్షణాలతో పెరిగాడు. ఆయన అనుసరించిన ఆదర్శాలన్నీ మానవ సాధ్యమైనవి కావు. మహిమలు చూపకపోతేనేం, మనిషిగా మన్ననలు అందుకున్నాడు. శత్రువుల నోట కూడా ధర్మస్వరూపుడన్న ప్రశంసలు పొందినవాడు. ఆయన అనుసరించింది ధర్మం కాదు, ధర్మమే ఆయనను అనుసరించింది అన్నట్లుగా ప్రవర్తించాడు. తన నడవడికతో పరాక్రమంతో, ధర్మానుసరణతో, సుపరిపాలనతో దేవుడిగా జనం గుండెల్లో గూడు కట్టుకున్నాడు.**

సీతాదేవి నగలమూట దొరికినప్పుడు రాముడు నీళ్ళు నిండిన కళ్ళతో 'లక్ష్మణా, ఇవి మీ వదినగారి నగలేనా చూడవయ్యా' అని అడిగితే, దానికి లక్ష్మణుడు ''నేను వీటిలో వదినగారి కాలి మట్టెల్ని మాత్రమే గుర్తుపట్టగలను'' అని చెప్పాడు. అంటే ఎప్పుడూ తన తల్లి లాంటి వదినగారి పాదాల వంక తప్ప పైకి కూడా చూడలేదన్న మాట. అదీ ఒక వదినకీ, మరిదికీ వుండవలసిన గౌరవం.

ఇక రాముడి గురించి చెప్పాల్సి వస్తే ఒక పెద్ద గ్రంథమే అవుతుంది. తండ్రికి మంచి తనయుడిగా, ఇల్లాలికి మంచి భర్తగా, సోదరులకి మంచి అన్నయ్యగా, సేవకుడికి మంచి యజమానిగా, స్నేహితుడికి మంచి స్నేహితుడిగా, శతృవుకి తగ్గ ప్రత్యర్థిగా... ఇలా రాముడి ప్రతి మాట, ప్రతి కదలిక, ప్రతి సంఘటన మనకి ఒక సందేశాన్నిస్తూనే వుంటాయి. స్ఫూర్తిని నింపుతూనే వుంటాయి. వ్యక్తిగా ఆయన అనుసరించిన మార్గం మానవ సమాజంలో వున్న ప్రతీ వ్యక్తికీ దేశ, కాల, మత, కుల ప్రసక్తి లేకుండా అనుసరణీయం.

ఎన్ని కష్టాలు ఎదురయినా తాను నమ్మినదాన్ని ఆచరణలో పెట్టినవాడే చరిత్రలో ధీరోదాత్తుడిగా మిగిలిపోతాడు. రాముడి జీవితంలో ఆయన ఆచరించి చూపిన సద్గుణాల్లో కొన్నయినా ఆచరించగలిగితే ఈనాడు మానవాళి ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యల నుంచి బయట పడగలుగుతుంది. అందుకే రామాయణం ఒక మహత్తర కావ్యం అయింది.

## అతిథి దేవోభవ

# ఆతిథ్యం ఎంత శక్తిమంతం అంటే...



అతిథిరూపంలో ఆ పరమేశ్వరుడికన్నా గొప్పవాళ్ళు రావచ్చు. అందుకే పూజలో కూర్చున్నప్పుడు... శాస్త్రం మినహాయింపు ఇచ్చింది. పూజ చేస్తుంటే లేవకూడదన్నది నియమం. కానీ పూజచేస్తుండగా గురువుగారొచ్చినా, మహాత్ములు వచ్చినా పూజ విడిచిపెట్టి వెళ్ళి వారిని ఆదరించాలి. ఎందుకొచ్చారో కనుక్కుని పంపించి తరువాత పూజచేసుకోవాలి. అంతేతప్ప 'నేను పూజలో ఉన్నాను కాబట్టి వారిని చూడను' అని అనకూడదు. అతిథిరూపంలో వచ్చినవాడు మహాత్ముడయితే వారిని సేవించకుండా తనదగ్గర కూర్చోవడాన్ని పరమేశ్వరుడు కూడా సహించడు. గజేంద్రమోక్షం కథామూలం అదే కదా!

ఒకానొకప్పుడు ద్రవిడదేశంలో ఇంద్రద్యుమ్నుడనే రాజు అంతఃపురాన్ని విడిచిపెట్టి ఒక కొండమీదున్న ప్రశాంత ప్రదేశంలో కూర్చుని జపం చేసుకుంటున్నాడు. ఆ సమయంలో మహాత్ముడయిన అగస్త్యుడొచ్చాడు. ఇంద్రద్యుమ్నుడు లేచి నమస్కరించి అర్ఘ్యపాద్యాలిచ్చి ఉంటే తరించిపోయి ఉండేవాడు. కానీ ఆయన వస్తే నాకేంటన్నట్లు ఉండిపోయాడు. 'నీవు తమోగుణంతో ప్రవర్తిస్తున్నావు కాబట్టి వచ్చే జన్మలో ఏనుగువయి పుడతావు' అని శపించాడు అగస్త్యుడు. అయితే ఈ జన్మలో జపతపాదులు చేసావు కాబట్టి నీ ప్రాణంమీదికి వచ్చినప్పుడు పరమేశ్వరుడు గుర్తొచ్చి శరణాగతి చేస్తావని వరమిచ్చాడు. అందుకని ఏనుగుగా పుట్టిన తరువాత మొసలికి చిక్కి ప్రాణం పోతున్న దశలో శరణాగతి చేసి విష్ణువుని పిలిచాడు. అతిథి దేవోభవ అని శాస్త్రం అన్నదంటే అంత మర్యాదతో కూడుకున్న వాక్యం అది. అమర్యాద అంటే–అతిథి పూజ చేయకుండుట–అంటే... ఇంటికొచ్చిన వాళ్ళకు అన్నం పెట్టకుండా ఉండడం అని కాదు. నువ్వు అన్నం పెట్టావా, ఫలహారం పెట్టావా ... అన్న లెక్క ఉండదు. నీ మర్యాద ఎటువంటిదన్నదే ప్రధానమయి ఉంటుంది. కుటిల బుద్ధులయిన వారి ఇండ్లకు పోవద్దంటూ దక్షయజ్ఞం ఘట్టంలో పరమేశ్వరుడు పార్వతీ దేవితో చెప్పిందదే... ''వారేం నష్టపోతున్నారో వాళ్ళకు తెలియదు పార్వతీ... దుర్మార్గులైన వారేం చేస్తారో తెలుసా...పరమ భాగవతోత్తములు, పూజనీయులు ఇంటికొస్తే ఆదరబుద్ధితో తలుపు తీయరు. 'రండిలోపలికి' అని పిలవరు. తలుపుకొద్దిగా తీసి కనుబొమలు ముడేస్తారు, ఎందుకొచ్చారన్నట్లు చూస్తారు, నిన్ను పలకరించరు, నువ్వలా బయటే చాలాసేపు కూర్చుని ఉంటే... వస్తున్నా ఉండండి.. అని ... ఆ తరువాత ఎప్పుడో వచ్చి పలకరిస్తారు. ఆ తరువాత వారు నీకు అన్నం పెట్టినా, పరమాన్నం పెట్టినా... నీ మనసుకు తగిలిన గాయాన్ని తట్టుకోలేవు పార్వతీ! నా మాట విను. ఆదరబుద్ధి లేనివారి ఇంటికి వెళ్ళవద్దు.'' అని పరమశివుడంతటివాడు చెప్పాడు.



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

నీకు శక్తి ఉంది. అతిథికి మర్యాదలు ఘనంగా చెయ్యవచ్చు. శక్తిలేదు. అసలు చెయ్యలేకపోవచ్చు. చెయ్యలేకపోతే వచ్చిన నష్టం లేదు. చెయ్యలేకపోతున్నానన్నమాట పరమ మర్యాదతో చెప్పాలి. 'అయ్యా! నన్ను మన్నించండి. మీవంటి మహాత్ములు వస్తే ఇవ్వాళ నేను ఆతిథ్యం ఇవ్వలేకపోతున్నా. ఫలానా నిస్సహాయ పరిస్థితిలోఉన్నా. క్షమించండి'' అని ఒక్కమాట చెబితే వారు పరవశించి వెళ్ళిపోతారు. ఆతిథ్యం అనేది అంత శక్తిమంతం.

## ఉపశమనం

### జీవితం సాఫీగా సాగిపోవాలంటే...

జాతకంలోని గ్రహాల బలాబలాల మేరకు కొన్ని కొన్ని దశలలో, కొన్ని కొన్ని గోచార పరిస్థితుల్లో సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. ఇలాంటి సమస్యలు బాధించకుండా ఉండాలంటే...

- రోజువారీ విధి నిర్వహణ కోసమే కావచ్చు లేదా ఏదైనా ప్రత్యేకమైన పనిమీదనే కావచ్చు... ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు ఖాళీ చేతులతో రావద్దు. ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు పండ్లు లేదా పూలు లేదా మిఠాయిలు వంటివి తీసుకురావడం మంచిది.
- చిన్న రాగినాణేన్ని ఎర్రని వస్త్రంలో చుట్టి, దానిని వీధిగుమ్మం దగ్గర తోరణానికి వేలాడదీయండి. ప్రతికూల శక్తుల నుంచి రక్షణగా ఉంటుంది.
- ప్రతిరోజూ ఉదయాన్నే పక్షులకు తృణధాన్యాలను ఆహారంగా వేయండి. ఆర్థిక సమస్యలు శీఘ్రంగా తొలగిపోతాయి.
- గురువారం రోజున ఇష్టదైవానికి చెందిన గుడికి వెళ్లడం మాత్రమే కాదు, ఆ రోజున గురువులను, గురు సమానులను కలుసుకొని వారికి మీ శక్తి మేరకు దక్షిణ తాంబూలాదులను సమర్పించి, ఆశీస్సులు తీసుకోండి.
- పూజ కోసం వినియోగించే అగరొత్తులు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలను శుక్రవారం లేదా ఆదివారం రోజుల్లో కొనుగోలు చేయండి.

**- పన్యాల జగన్నాథదాసు**

## మీకు తెలుసా?

### పానకం, వడపప్పే ఎందుకు?

శ్రీరామనవమి వేసవి కాలం ప్రారంభంలో వస్తుంది కాబట్టి శ్రీరాముడిని పూజించిన తరువాత కొత్తకుండలో మిరియాలు, బెల్లంతో చేసిన పానకం, వడపప్పు నైవేద్యంగా పెట్టి పంచి పెడతారు. ఈ ప్రసాదాల వెనుక ఆయుర్వేదిక పరమార్థం కూడా ఉంది. భగవంతుడికి నివేదించే ప్రసాదాలు అన్నీ సమయానుకూలంగా, ఆరోగ్యాన్ని బట్టి నిర్ణయించినవే. పానకంలో ఉపయోగించే మిరియాలు, ఏలకులు వసంత రుతువులో వచ్చే గొంతు సంబంధిత వ్యాధులకు ఉపశమనాన్ని ప్రసాదిస్తూ, ఔషధంలా పనిచేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అదే కాకుండా పానకం శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది.

అలాగే పెసరపప్పు శరీరంలోని ఉష్ణాన్ని తగ్గించి, చలవ చేస్తుంది, జీర్ణశక్తిని వృద్ధి పరుస్తుంది, దేహకాంతినిస్తుంది. పెసరపప్పునే వడపప్పు అంటారు ఇది మండుతున్న ఎండలలో 'వడదెబ్బ' కొట్టకుండా వేడి నుంచి కాపాడుతుంది. పెసరపప్పు బుధగ్రహానికి ప్రీతిపాత్రమైనది కాబట్టి, దీనిని తీసుకోవడం వల్ల బుద్ధి వికసిస్తుందని పండితుల మాట.

#### వడపప్పు తయారీ

కావలసినవి: పెసర పప్పు – ఒక కప్పు; **కొబ్బరి తురుము** – 2 టేబుల్ స్పూన్లు; **కొత్తిమీర తరుగు** – 2 టీ స్పూన్లు; **క్యారట్ తురుము** – ఒక టేబుల్ స్పూను; **పచ్చి మిర్చి తరుగు** – 2 టీ స్పూన్లు; **నిమ్మరసం** – 2 టీ స్పూన్లు; **ఉప్పు** – కొద్దిగా

తయారీ: ● ముందుగా పెసరపప్పును సుమారు మూడు గంటల సేపు నానబెట్టి, నీళ్లు ఒంపేసి ఒక పాత్రలోకి తీసుకోవాలి ● కొబ్బరి తురుము, కొత్తిమీర తరుగు, క్యారట్ తురుము, పచ్చి మిర్చి తరరగు, నిమ్మరసం, ఉప్పు వేసి బాగా కలిపి, సుమారు అర గంట తరవాత తింటే రుచిగా ఉంటుంది.

* * *

#### పానకం తయారీ

కావలసినవి: **నీళ్లు** – 4 కప్పులు; **బెల్లం పొడి** – రెండు కప్పులు; **ఏలకుల పొడి** – టీ స్పూను; **మిరాయల పొడి** – రెండు టీ స్పూన్లు.

తయారీ: ● ముందుగా ఒక పెద్ద పాత్రలో నీళ్లు, బెల్లం పొడి వేసి బెల్లం కరిగేవరకు బాగా కలపాలి ● ఏలకుల పొడి, మిరియాల పొడి జత చేసి మరోమారు కలపాలి ● గ్లాసులోకి తీసుకుని తాగాలి.

## జెన్‌పథం

# ఒకటి వదులుకుంటేనే మరొకటి పొందగలం

నిర్వహణ: డి.వి.ఆర్. భాస్కర్

అదొక అడవి. అక్కడ రెండు పెద్ద బండరాళ్ళు పక్క పక్కనే చాలాకాలంగా ఉంటున్నాయి... ఈ అడవికి సమీపంలో ఓ నగరం ఉంది. ఆ ఊరి ప్రజలు ఓరోజు సమావేశమై ఓ ఆలయం కట్టాలని తీర్మానించుకున్నారు. కొత్తగా నిర్మించదలచిన ఆలయానికి మూలవిరాట్టు, మరిన్ని దేవతా విగ్రహాలను చెక్కించడానికి శిల్పులను నియమించారు. ఆ శిల్పులు బండరాళ్ళ కోసం వెతకడం మొదలుపెట్టారు. అడవిలోకి ప్రవేశించారు. తలో దిక్కు వెళ్ళారు. వారిలో ఓ శిల్పి అడవిలో చాలాకాలంగా ఉంటున్న ఈ రెండు బండరాళ్ళను చూశాడు. వెంటనే అతను వెళ్ళి తన తోటి శిల్పులకు ఈ బండరాళ్ళ గురించి చెప్పాడు. అందరూ కలిసి ఆ బండరాళ్ళ వద్దకు చేరుకున్నారు. వాటిని మరొక కొత్త చోటుకి తరలించడానికి మాట్లాడుకున్నారు. రేపు మళ్ళీ వచ్చి చూసుకుందామనుకుని వెళ్ళిపోయారు.

వాళ్ళు అటు వెళ్ళారో లేదో ఓ రాయి మరో రాయితో 'అమ్మయ్య ఇంతకాలానికి మనకీ అడవి నుంచి విముక్తి కలగబోతోంది... దీర్ఘకాలంగా కంటున్న కల నెరవేరబోతోంది.'' అని సంబరపడింది.

మొదటి రాయి మాటలకు రెండో రాయి ''నీకసలు బుద్ధుందా, వాళ్ళు మనల్ని తీసుకుపోయేది నగర విహారానికి కాదు. ఉలితో చెక్కి నరకం చూపబోతున్నారు. మనం ఎన్ని దెబ్బలు భరించాల్సి వస్తుందో ... ఆ విషయం ఆలోచించు''అంటూ రుసరుసలాడింది.

''ఏం చేస్తాం. కొత్త రూపం పొందాలంటే పాత రూపం కోల్పోక తప్పదు. ఇది సర్వసహజం. వాళ్ళు ఏమైనా చేసుకోనివ్వు; ఎన్ని దెబ్బలైనా వేయనీ... నేను భరిస్తాను...'' అని చెప్పింది మొదటిరాయి.

''అమ్మో నా వల్ల కాదు. నేను భరించలేనా దెబ్బలను. రేపు ఆ శిల్పులు వచ్చేసరికి నేను ఇక్కడే మరింత లోతుగా పాతుకుపోతాను... చెప్పింది రెండో రాయి. తెల్లవారింది. మరుసటి రోజు శిల్పులు మళ్ళీ ఈ రాళ్ళున్న చోటుకి చేరుకున్నారు. మొదటి భారీ రాయిని అందరూ కలిసి ఓ వాహనం మీదకు ఎక్కించారు. రెండోరాతిని అంగుళం కూడా కదల్చలేకపోయారు. దాంతో వారు దాన్ని అక్కడే విడిచిపెట్టి, ఉన్న ఒక్క రాతితోనే నగరానికి చేరుకున్నారు. ఆ మొదటి బండరాతితో దైవవిగ్రహాలు చెక్కారు. ఆ విగ్రహాలను ఆలయంలో ప్రతిష్ఠించారు. శిల్పుల ఉలి దెబ్బలను భరించి వివిధ విగ్రహాలైన మొదటి రాతిని ఊరి ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజించారు. ఆరాధించారు. నగరంలోకి రానని భీష్మించుకుని ఉండిపోయిన రెండోరాయి అడవిలోనే ఉండి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ అక్కడే ఎల్లకాలమూ మిగిలిపోయింది.



అందుకే జెన్ గురువులనేదొక్కటే... ఒకటి కోల్పోయినప్పుడే మరొకటి పొందగలమని. అలా కాదని మొండికేస్తే రెండో రాయిలా ఒకే చోట ఉండిపోక తప్పదు.

**- యామిజాల జగదీశ్**

## సువార్త

# దేవుని పని విశ్వాసులందరిదీ



నిజమైన భక్తి అడుగంటినపుడు మూఢభక్తి రాజ్యమేలుతుంది. ఇశ్రాయేలీయులకు ఫిలిష్తీయులకూ మధ్య తరతరాలుగా బద్ధ వైరం. అప్పట్లో షిలోహు అనే పట్టణంలో ఏలీ అనే ప్రధాన యాజకుని నేతత్వంలోని దేవుని మందిరంలో దేవుని 'నిబంధన మందసం' ఉండేది. కానీ ఏలీ అసమర్థత యాజకత్వంలో ఇశ్రాయేలీయులు దేవుణ్ణి మర్చిపోయి విచ్చలవిడిగా జీవిస్తున్న కారణంగా దేవుడు వారి మధ్య నుండి తన సన్నిధిని తీసివేశాడు. యాజకులున్నారు, మందిరముంది, మందసముంది కాని అక్కడ లేనిదల్లా దేవుడే! ఫిలిష్తీయులతో జరిగిన యుద్ధాల్లో ఆ కారణంగా ఇశ్రాయేలీయులు వరుసగా ఓడిపోయారు. మందసం తమతో పాటే యుద్ధ భూమిలో ఉంటేనైనా గెలుస్తామేమోనన్న మూఢ విశ్వాసంతో మందసాన్ని మందిరంనుండి తొలగించి ఇశ్రాయేలీయులు తమ వెంట ఒకసారి యుద్ధానికి తీసుకెళ్లారు. అయితే ఈసారి మరీ భయంకరంగా ఓడిపోయారు. పైగా ఫిలిష్తీయులు ఆ మందసాన్ని వారివశం నుంచి తప్పించి చేజిక్కించుకు వెళ్లారు. ఇశ్రాయేలీయుల మధ్య, దేవుని మందిరంలో దేవుని సన్నిధికి సాదృశ్యంగా ఉండాల్సిన 'నిబంధన మందసం', దాన్ని కాపాడలేకపోయిన ఏలీ అనే ప్రధాన యాజకుని అసమర్థత వల్ల, ఇశ్రాయేలీయుల విచ్చలవిడి జీవితంవల్ల శత్రువుల వశమైంది. నిజానికి ఇశ్రాయేలీయులకు కాదు, వారి దేవునికే శత్రువులు భయపడేవారు. కాని ఇప్పుడు దేవుడు వారితో లేడన్నది రుజువుకావడమేకాక, పవిత్రమైన నిబంధన మందసాన్ని కూడా కాపాడుకోలేక పోయిన నిష్ప్రయోజకులు, దుర్బలులు ఇశ్రాయేలీయులన్న అపవాదు కూడా ఇపుడు దేవుని ప్రజలకొచ్చింది.

నాటి మందిరం ఈనాటి చర్చికి, నాటి యాజకులు నేటి పాస్టర్లకు సాదృశ్యం. విశ్వాసుల్లో దైవభయాన్ని నింపి సన్మార్గంలో నడపాల్సిన బాధ్యత పాస్టర్లది, ఇతర దైవ పరిచారకులది వారి ఆధ్వర్యంలోని చర్చిలది. దైవపరిచారకులు దారితప్పిపోతే చర్చికొచ్చే విశ్వాసులు ఆత్మీయంగా భ్రష్టులవుతారు. ఆవు చేనిలో మేస్తే దూడ గట్టున మేస్తుందా? దేవుని పని పూటగడవడానికి, జీవనోపాధికి, ఆస్తులు సంపాదించుకోవడానికి చేసే వత్తి కాదు. తొలినాళ్లలో కూడా దేవుడు తన ప్రజల్లోని లేవీయులనే ఒక గోత్రీకులను తన సేవకోసం ప్రత్యేకించుకొని వారికి అన్ని గోత్రాలవారికిచ్చినట్టు వాగ్దానభూమిలో భాగాలివ్వకుండా 'నేనే మీ స్వాస్థ్య భాగమన్నాడు'. వారికి కావాలనే భూములు, ఆస్తులివ్వలేదు. ఆ లేవీయులైన యాజకులు పవిత్రంగా, నిబద్ధతతో పని చేసినంతకాలం అక్కడి మందిరం కూడా పవిత్రంగా నిలిచింది, ప్రజల్లో దేవుని భయాన్ని నింపి వారిని సన్మార్గులను చేసింది. ఆ తర్వాత ఏలీ లాంటి అసమర్థులు, అపవిత్రులు, దేవునికన్నా తమ సంతానాన్నే ఎక్కువగా ప్రేమించే యాజకుల హయాంలో ఆలయం తన ప్రాభవాన్ని కోల్పోయింది, ప్రజలు మార్గం తప్పి భ్రష్టులయ్యారు. పరిస్థితి అప్పుడూ ఇప్పుడూ అంతే. ఏ చర్చి చూసినా ఏమున్నది గర్వకారణం? అన్నట్టుగా ఉన్న నేటి పరిస్థితుల్లో అక్కడి అవినీతిని, అపవిత్రతను రూపుమాపేందుకు విశ్వాసులే పూనుకోవాలి. ప్రేమ, క్షమ, నిబద్ధత, నిస్వార్థతకు నిలయంగా ఉండాల్సిన పాదిర్లు, చర్చిలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ ఉంటే దేవుడు లేని, నిబంధన మందసమూ లేని నాటి షిలోహు మందిరం లాగా ప్రాభవం కోల్పోయిన శిథిలాలే మిగులుతాయి. పుష్కలంగా, కష్టపడకుండా డబ్బు దొరికే రంగాల్లోని వారు తమ పిల్లల్ని కూడా ఆవే రంగాల్లోకి వారసులుగా తెస్తుంటారు. ఈనాడు దేవుని సేవలో కూడా అదే చూస్తున్నాం. అయితే డబ్బే ప్రధానమైన ఏ రంగంలోనైనా దేవుడుండడన్నది వేరుగా చెప్పాలా?

దేవుని పని ఒక్క యాజకులది మాత్రమే కాదు విశ్వాసులందరిదీ. చర్చిల్లో, దైవపరిచర్యల్లోని పరిస్థితుల్ని చక్కదిద్దే బాధ్యత కూడా దేవుని ప్రేమించేవారందరిదీ.

**- రెవ.డా.టి.ఏ.ప్రభుకిరణ్**

## ఇస్లాం వెలుగు

# రెండు ముఖాల మనిషి...



చిన్న చిన్న విషయాలకే అబద్ధాలు చెప్పడం, చాడీలు చెప్పడం, నిందలు వేయడం, ఆడినమాట తప్పడం ఇలాంటివన్నీ చిన్న చిన్న విషయాలనుకుంటాం. 'విషం' కొద్దిగా అయినా అది తన ప్రభావం చూపిస్తుంది. ఇలాంటి చెడులను గురించే పవిత్రఖురాన్ ఇలా చెప్పింది. 'మీరు చాలా చిన్నవిషయమని, మామూలు విషయమని భావించే దైవం దృష్టిలో గొప్పవిషయం, చాలాతీవ్రమైన విషయం'.

ద్వంద్వ వైఖరి అన్న ఈ దురలవాటు కూడా ఆ కోవకు చెందినదే. చాలామంది దీన్ని చాలా చిన్నవిషయమని భావిస్తూ ఉంటారు. దీనికి దూరంగా ఉండాలని గాని, దీన్నుండి రక్షింపబడాలని గాని ధ్యాసే ఉండదు. కాని ఇది ఎంతటి భయంకరమైన తప్పిదమో, ప్రవక్త ప్రవచనాలను బట్టి మనకు అర్థమవుతోంది.

ఇద్దరు వ్యక్తుల మధ్య మనస్పర్థలు తలెత్తినా, లేక ఇరుపక్షాల మధ్య ఏదైనా వైరంగాని, వైరుధ్యం గాని ఏర్పడినా, ఇరుపక్షాలకూ నచ్చజెప్పి పరిస్థితిని చక్కదిద్దడం వారిమధ్య సఖ్యత కుదర్చడం గొప్పసత్కార్యం. కాని కొంతమంది రెండువైపులా వ్యవహారం నడిపిస్తూ ఒకరికి వ్యతిరేకంగా ఒకరి దగ్గర మాట్లాడుతుంటారు. కొంతమందికి ఇది అలవాటు. మరికొంతమంది ఒకరితో కలిసిమెలిసి ఉంటూ, వారితో సత్సంబంధాలు కొనసాగిస్తూ, వారిపరోక్షంలో వారికి వ్యతిరేకంగా చెడు ప్రచారం చేస్తూ ఉంటారు. ఇలాంటి మనిషిని సహజంగా రెండుముఖాల మనిషి అని, ఏ ఎండకా గొడుగు పట్టేరకమని అంటూ ఉంటారు. ఇది చాలా ప్రమాదకరమైన దురలవాటు. అందుకే ముహమ్మద్ ప్రవక్త(స)ఇలాంటి ద్వంద్వవైఖరి మహాపాపమని, ఇలాంటి వైఖరి గలవారు ఘోరమైన నరక శిక్షను చవిచూడవలసి ఉంటుందని హెచ్చరించారు.

'మీరు ప్రళయదినాన అందరికంటే నీచమైన స్థితిలో ఒక మనిషిని చూస్తారు. అతనుకొంతమంది దగ్గరకు వెళ్ళేటప్పుడు ఒక ముఖంతో, మరికొందరి దగ్గరకు వెళ్ళేటప్పుడు మరొక ముఖంతో వెళ్ళేవాడై ఉంటాడు.'

అంతేకాదు,'ఇహలోకంలో రెండునాలుకలు కలిగి ఉన్న మనిషి నోటిలో ప్రళయ దినాన రెండు అగ్ని నాలుకలు ఉంటాయి.'


మంచి పనులకు, సత్ ప్రవర్తనకు ఏవిధంగా బహుమానం లభిస్తుందో, దైవకారుణ్యం తోడుంటుందో అలాగే దుష్కార్యాలకు, ద్వంద్వవైఖరికి కూడా తగిన ప్రతిఫలం లభిస్తుంది. సత్కర్మలైనా, దుష్కర్మలైనా వాటి వాటి స్థాయీభేదాన్ని బట్టి శిక్షలు, బహుమానాలు నిర్ణయించబడతాయి. అందుకే రెండు నాలుకలు కల ద్వంద్వస్వభావికి ప్రళయ దినాన అతడి నోట్లో రెండు అగ్ని నాలుకలు ఉండే శిక్ష నిర్ణయించబడింది. దైవం అందరినీ ఇలాంటి దుష్టవైఖరినుండి, దురలవాట్లనుండి సురక్షితంగా ఉంచాలని కోరుకుందాం.

**- ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్**

సినిమా
సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం
25-3-2018

మచ్చీ... 'రోబో' అప్‌డేట్ అయ్యి వస్తున్నాడు.... భారతీయుడు విశ్వరూపం చూపిస్తాడట.
ఈసారి పందెంకోడి మళ్లీ బరిలోకి దిగాడు... సామి దూకుడు పెంచాడు... మారి మమ్మమ్మాస్...
సీక్వెల్ మచ్చీ సీక్వెల్... ఈ ఏడాది తమిళంలో సీక్వెల్స్ జోరు సాగుతోంది... '2.0', 'విశ్వరూపం 2'
ఆల్రెడీ రిలీజ్‌కు రెడీ అయ్యాయి.... ఆన్ సెట్స్‌లో పదికి పైగా సీక్వెల్స్ ఉన్నాయి. సీక్వెల్స్ మావా సీక్వెల్స్.

# సీక్వెల్ మచ్చీ సీక్వెల్


భారతీయుడు

## మరోసారి ఇండియన్ విశ్వరూపం

కొడుకు మీద ఉన్న ప్రేమకన్నా, దేశభక్తే మిన్న అని చెప్పాడు భారతీయుడు. శంకర్ దర్శకత్వంలో కమల్‌హాసన్, ఉర్మిళ, మనీషా కోయిరాల ముఖ్య తారలుగా తమిళ్, హిందీ భాషల్లో రూపొందిన చిత్రం 'భారతీయుడు' (1996). ఆల్మోస్ట్ ఎనిమిది కోట్లతో నిర్మించిన ఈ సినిమా 30 కోట్లను అప్పట్లోనే కొల్లగొట్టింది. ఈ సినిమాకు బెస్ట్ యాక్టర్ విభాగంలో కమల్‌హాసన్ స్టేట్ అండ్ నేషనల్ అవార్డులు అందుకున్నారు. అంతేనా బెస్ట్ ఫారిన్ లాంగ్వేజ్ విభాగంలో ఈ సినిమాను ఆస్కార్ నామినేషన్‌కు పంపించారు. అంత క్రేజ్ ఉండబట్టే... ఈ సినిమాకు సీక్వెల్‌ను తెరకెక్కించే పనిలో పడ్డారు దర్శకుడు శంకర్ అండ్ కమల్‌హాసన్. సీక్వెల్ ఎనౌన్స్ చేసిన వెంటనే సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. ముందు ఈ చిత్రాన్ని 'దిల్' రాజు నిర్మించాలనుకున్నారు. ఆ తర్వాత తప్పుకున్నారు. దాంతో ఫస్ట్ పార్ట్‌ని నిర్మించిన ఏయం రత్నం సీక్వెల్ తీయడానికి ముందుకొచ్చారు. ప్రముఖ రచయిత జయమోహన్‌తో కలసి ప్రముఖ రచయిత వైరముత్తు తనయుడు, యువరచయితల్లో మంచి పేరు తెచ్చుకున్న కబిలన్ వైరముత్తు రెండో భాగానికి కథ రెడీ చేసే పనిలో ఉన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ స్టూడియోలో ఈ చిత్రం కోసం భారీ సెట్ వేయిస్తున్నారట. ఆగస్ట్‌లో ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లనుంది.

విశేషం ఏంటంటే.. రానున్న రోజుల్లో కమల్ రెండు సీక్వెల్స్‌లో కనిపించనున్నారు. ఆల్రెడీ 'విశ్వరూపం 2' రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఆల్మోస్ట్ ఐదేళ్ల క్రితం రిపబ్లిక్‌డే టైమ్‌లో 'విశ్వరూపం' విడుదలైంది. కమల్‌హాసన్, రాహుల్ బోస్, పూజా కుమార్, ఆండ్రియా, జై దీప్ ముఖ్య తారలుగా నటించారు. కమల్‌హాసన్ స్వీయ దర్శకత్వంలో ఆల్మోస్ట్ 90 కోట్లతో రూపొందిన ఈ సినిమా 200 కోట్ల క్లబ్‌లో చేరింది. సో.. 'విశ్వరూపం 2' పై అంచనాలు నెలకొన్నాయి. ఆల్రెడీ షూటింగ్ కంప్లీట్ అయ్యింది. త్వరలోనే ట్రైలర్‌ను రిలీజ్ చేసి, చిత్రాన్ని ఈ ఏడాదిలో విడుదల చేయాలనుకుంటున్నారు.


విశ్వరూపం ఫస్ట్‌లుక్

సదరన్ స్పైస్

## ఇదిగో వస్తా.. అదిగో వస్తా!


రోబో



'2.0'

రజనీకాంత్ '2.0' రిలీజ్ డేట్ చాలాసార్లు మారింది. కానీ అంచనాలు మాత్రం మరింత పెరిగాయి. శంకర్ దర్శకత్వంలో రజనీకాంత్, అక్షయ్‌కుమార్, అమీ జాక్సన్ ముఖ్య తారలుగా దాదాపు 450 కోట్ల బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. ఆల్మోస్ట్ ఎనిమిదేళ్ల క్రితం వచ్చిన 'ఎందిరన్' (తెలుగులో 'రోబో') సినిమాకు ఇది సీక్వెల్. ఆల్మోస్ట్ 130 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన 'రోబో' భారీ వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు '2.0' అయితే... రిలీజ్‌కు ముందే ఆల్మోస్ట్ 150 కోట్ల బిజినెస్ చేసింది. అంతేకాదు ఈ సినిమాను త్రీడీ వెర్షన్‌తో పాటు, ఆల్మోస్ట్ 14 భాషల్లో రిలీజ్ చేయాలనుకుంటున్నారట. కొందరైతే ఇప్పటివరకు ఇండియాలో అత్యధిక వసూళ్లు చేసిన మొదటి సినిమా 'బాహుబలి' రికార్డులను '2.0' బద్దలు కొడుతుందని అంచనా వేస్తున్నారు. జనవరిలో రావాల్సిన ఈ సినిమా ఏప్రిల్‌కి వాయిదా పడింది. అదీ జరగలేదు. ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టులో రిలీజ్ చేస్తారని కొందరు, లేదు లేదు దీపావళికి రిలీజ్ చేస్తారని మరికొందరు అంచనాలు వేస్తున్నారు. మరి.. ఇదిగో వస్తా.. అదిగో వస్తా అంటున్న '2.0' ఎప్పుడు వస్తుందో కాలమే చెప్పాలి.

## రంజాన్‌కు సామి స్క్వేర్ !

పద్నాలుగేళ్లు పట్టింది.. 2003లో వచ్చిన 'సామి' సినిమాకు సీక్వెల్ సెట్స్ పైకి వెళ్లేందుకు. విక్రమ్, త్రిష, వివేక్ ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'సామి'. దోచుకున్న వారిని దోచుకునే పోలీస్ పాత్రలో విక్రమ్ నటించారు. అప్పట్లో ఐదు కోట్లతో రూపొందిన ఈ సినిమా 30కోట్లను కలెక్ట్ చేసింది. ఈ సినిమాను తెలుగులో 'లక్ష్మీనరసింహా' పేరుతో బాలకృష్ణ రీమేక్ చేశారు. తెలుగులో కూడా మంచి స్పందన లభించింది. 'సామి' సెన్సేషనల్ హిట్ సాధించడంతో 'సామి స్క్వేర్‌పై అంచనాలు పెరిగాయి. స్క్రిప్ట్ పరంగా ఇద్దరు హీరోయిన్లకు చాన్స్ ఉన్న ఈ సినిమాలో కీర్తీ సురేశ్ లీడ్ రోల్ చేస్తున్నారు. ప్రాజెక్ట్ స్టార్టింగ్‌లోనే క్రియేటివ్ డిఫరెన్స్‌తో హీరోయిన్ త్రిష తప్పుకున్న విషయం తెలిసిందే. ఆల్రెడీ 80శాతం షూటింగ్ కంప్లీట్ చేశారు. ఈ సీక్వెల్‌లో కూడా విక్రమ్ పోలీస్ ఆఫీసర్ రోల్ చేస్తున్నారు. రంజాన్‌కు రిలీజ్ చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోందని సమాచారం.


సామి స్క్వేర్ ఆన్‌లోకేషన్


సామిలో విక్రమ్

## మళ్లీ రేస్ మొదలైంది


మారిలో ధనుష్


మారి2 వర్కింగ్ స్టిల్

డిఫరెంట్ యాంగిల్ రౌడీయిజాన్ని 'మారి'లో చూపించారు దర్శక-నటుడు-నిర్మాత ధనుష్. ఆయన హీరోగా బాలాజీ మోహన్ దర్శకత్వంలో కాజల్ కథానాయికగా రూపొందిన చిత్రం 'మారి'. ఈ సినిమా తెలుగులో కూడా రిలీజ్ అయ్యింది. పావురాల రేసింగ్ కాన్సెప్ట్ ఈ సినిమాలో హైలెట్. ఈ ఏడాది ఈ సినిమాకు సీక్వెల్‌ను ఎనౌన్స్ చేశారు ధనుష్. బాలాజీ మోహన్ దర్శకత్వంలోనే తెరకెక్కనున్న ఈ సినిమాలో సాయి పల్లవి, వరలక్ష్మీ శరత్‌కుమార్ నటిస్తున్నారు. ఇంకో ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే.. పదేళ్ల క్రితం ధనుష్ నటించిన 'యారుడా నీ మోహిని'కి సంగీతం అందించిన యువన్ శంకర్ రాజా ఇన్నేళ్ల తర్వాత ధనుష్ 'మారి 2'కి సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ 40 శాతం కంప్లీట్ అయ్యింది. ఈ ఏడాది ద్వితీయార్థంలో చిత్రాన్ని రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

## కాంచన కమింగ్ సూన్


కాంచన3 వర్కింగ్ స్టిల్


'ముని'లో రాజ్‌కిరణ్, లారెన్స్

'ముని' సినిమాను తెరకెక్కించేటప్పుడు రాఘవ లారెన్స్ ఊహించారో లేదో.. ఈ సినిమాకు మూడు సీక్వెల్స్ వస్తాయని. స్వీయ దర్శకత్వంలో రాఘవ లారెన్స్ నటిస్తూ వేదిక, రాజ్ కిరణ్ ముఖ్య తారలుగా 2007లో రూపొందిన సినిమా 'ముని'. తక్కువ బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద దాదాపు 15 కోట్ల కలెక్షన్లు కొల్లగొట్టింది. అంతేకాదు. ఆ తర్వాత ఈ సినిమాకు సీక్వెల్‌గా 2011లో వచ్చిన 'కాంచన', నాలుగేళ్ల తర్వాత 2015లో వచ్చిన 'కాంచన 2' చిత్రాలు భారీ విజయాలు సాధించాయి. ఇప్పుడు 'కాంచన 3 రూపొందుతోంది. ఈ సినిమాని కూడా స్వీయ దర్శకత్వంలో రాఘవ లారెన్స్ నటిస్తూ, నిర్మిస్తున్నారు. ఇందులో ఓవియా, వేదిక నటిస్తున్నారు. ఇక్కడ ఇంట్రెస్టింగ్ మేటర్ ఏంటంటే.. ఎనిమిదేళ్ల క్రితం 'ముని' ఫస్ట్ పార్ట్‌లో నటించిన వేదిక మళ్లీ 'కాంచన 3'లో నటిస్తున్నారు. అంతేకాదు ఈ ప్రాజెక్ట్ నుంచి ఓవియా తప్పుకున్నారన్న వార్తలు వచ్చాయి. కానీ ఓవియా 'కాంచన 3' షూట్‌లో జాయిన్ అవ్వడంతో ఆ వార్తలు అవాస్తవం అని తేలిపోయాయి. 'కాంచన 3' సినిమాను ఈ ఏడాదిలోనే రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

## నవ్వుల పందిరి

'పెళ్లాం ఊరెళితే' ఏం జరిగిందో థియేటర్‌లో చూశాం. ఇది తమిళ 'చార్లీ చాప్లిన్'కి రీమేక్. శక్తి సుందర్ రాజన్ దర్శకత్వంలో ఆల్మోస్ట్ 16 ఏళ్ల క్రితం ప్రభుదేవా, ప్రభు, లివింగ్‌స్టన్, అభిరామి, గాయత్రి ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'చార్లీ చాప్లిన్'. థియేటర్స్‌లో నవ్వులతోపాటు, బాక్సాఫీసు వద్ద మంచి కలెక్షన్స్ రాబట్టింది ఈ సినిమా. ప్రస్తుతం 'చార్లీ చాప్లిన్ 2' తెరకెక్కుతోంది. శక్తి సుందర్ రాజన్ దర్వకత్వంలోనే ప్రభుదేవా, ప్రభు, ఆదా శర్మ, నిక్కి గల్రానీ నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఆల్రెడీ 70 శాతం కంప్లీట్ అయ్యిందని సమాచారం. పెళ్లి బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం ఉంటుందట. పెళ్లి మండపంలో మా నవ్వుల పందిరి ఏంటో సిల్వర్ స్క్రీన్‌పై చూడండి అంటున్నారు చిత్ర బృందం.

## సుడిగాడి సందడి

సినిమా రిలీజ్‌కి ముందే లీకయ్యే పరిస్థితి ఇప్పుడు. అయితే కొన్ని కొన్ని సీన్లు లీకవుతుంటాయి. అయితే రిలీజైన మర్నాడు మొత్తం సినిమా ఆన్‌లైన్‌లో దర్శనమిస్తోంది. దీన్ని ఉద్దేశించే 'తమిళ్ పడమ్ 2.0' చిత్రబృందం 'మా సినిమా మే 25న విడుదలవుతుంది. 26న ఆన్‌లైన్‌లో ఉంటుంది. చూసుకోండి' అని సెటైరికల్‌గా అన్నారు. అన్నట్లు ఇది కూడా సెటైరికల్ మూవీనే. సీయస్ అముదాన్ దర్శకత్వంలో డిఫరెంట్ పేరడీలతో శివ, దిశా పాండే జంటగా రూపొందిన చిత్రం 'తమిళ్ పడమ్'. ఈ సీక్వెల్ సేమ్ హీరో, సేమ్ డైరెక్టర్‌తో తెరకెక్కుతోంది. 'తమిళ్ పడమ్' సినిమా తెలుగులో 'సుడిగాడు' టైటిల్‌తో రిలీజైన సంగతి తెలిసిందే.


అదా శర్మ

### మరికొన్ని...

ఈ సినిమాలే కాకుండా త్రిష, అరవిందస్వామి జంటగా 'చదురంగ వేట్టై 2' తెరకెక్కుతోంది. ఇది 'చదురంగ వేట్టై' కి సీక్వెల్. అలాగే సముద్రఖని దర్వకత్వంలో 2009లో రూపొందిన 'నాడోడిగల్' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతోంది. ఫస్ట్ పార్ట్‌లో నటించిన శశికుమార్‌నే రెండో పార్ట్‌లో నటిస్తున్నారు. అంతేకాదు ఎస్.ఆర్. ప్రభాకరన్ దర్శకత్వంలో శశికుమార్ హీరోగానే 'సుందరప్పాండియన్ 2' తెరకెక్కనుందని కోలీవుడ్ సమాచారం. రామ్‌బాలా దర్శకత్వంలో సంతానం హీరోగా రూపొందిన హారర్ చిత్రం 'దిల్లుకు దుడ్డు'. ఇప్పుడు సీక్వెల్‌ను రూపొందిస్తున్నారు. మరి కొందరి స్టార్ హీరోలతో పాటు, చిన్న హీరోలు కూడా సీక్వెల్ స్వింగ్‌లో రావడానికి చర్చలు జరుగుతున్నాయట. ఆల్రెడీ ఈ ఏడాది ఫిబ్రవరిలో 'కలకలప్పు'కి సీక్వెల్‌గా సుందర్. సి రూపొందించిన 'కలకలప్పు 2' విడుదలైంది. ఇప్పటికి పదికి పైగా సీక్వెల్స్ ఆన్ సెట్స్‌లో ఉన్నాయి. చూడబోతుంటే ఇది 'సీక్వెల్ నామ సంవత్సరం' అనాలేమో.

..::: ముసిమి శివాంజనేయులు :::..

## బరిలోకి అదే పందెంకోడి


కీర్తి సురేశ్, విశాల్

విశాల్‌ని మంచి మాస్ హీరోగా నిలబెట్టిన సినిమా 'పందెం కోడి'. లింగుస్వామి దర్శకత్వంలో విశాల్, మీరా జాస్మిన్ జంటగా తమిళ్‌లో రూపొందిన చిత్రం 'సండైకోళి' (2005) తెలుగులో 'పందెం కోడి'గా రిలీజైన విషయం తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'పందెం కోడి 2' నిర్మిస్తున్నారు. స్టార్టింగ్‌లో కాస్త స్లోగా ఈ చిత్రం షూటింగ్ సా..గిం..ది. ఇప్పుడు 'పందెం కోడి' మంచి ఊపుమీద ఉంది. ఈ సీక్వెల్‌లో విశాల్ సరసన కీర్తి సురేశ్, వరలక్ష్మీ శరత్‌కుమార్ నటిస్తున్నారు. చిత్రీకరణ తుది దశకు చేసుకుందని సమాచారం. ఈ ఏడాదిలోనే రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

## నల్ల హీరోలు!


సూర్య


కార్తీ

ఇప్పుడు తమిళ సినిమా అభిమానులంతా సూర్యను 'నల్లహీరో' అనే పిలుస్తున్నారు. అదేంటీ సూర్య మంచి కలర్‌తో హ్యాండ్‌సమ్‌గా ఉంటాడు కదా. మరి నల్ల హీరో అని పిలవటం ఏంటీ? అని ఆశ్చర్యపోకండి. తమిళంలో 'నల్ల' అంటే మంచి అని. ఇలా పిలుచుకోవటానికి కారణం ఏంటంటే.. తమిళనాడులో థియేటర్స్ బంద్ కారణంగా ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజినెస్ అనేదే జరగడం లేదు. వీటికి తోడు బడ్జెట్ అదుపు దాటడం, ఏదైనా స్ట్రైక్‌తో షూటింగ్ రద్దు కావడం, యూనిట్‌లో ఎవరితోనైనా మనస్పర్థలు ఏర్పడటం, ఇన్నీ చేసి రిలీజ్ టైమ్‌కి థియేటర్స్ దక్కించుకునే విషయంలో టెన్షన్.... ఇలా నిర్మాతలు బోలెడన్ని సమస్యలతో సతమతమౌతున్నారు. ఈ విషయాన్ని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కూడా పలు సందర్భాల్లో ప్రస్తావిస్తూ వచ్చింది. అందుకే నిర్మాతలకు కొంచెం భారం తగ్గించే విధంగా ఓ నిర్ణయం తీసుకున్నారు సూర్య. జనరల్‌గా హీరో, హీరోయిన్ పర్సనల్ స్టాఫ్ శాలరీ కూడా నిర్మాతలే భరిస్తారు. ఇప్పుడు తన స్టాఫ్ అందరికీ తన సొంత డబ్బులనే చెల్లించదలిచారు హీరో సూర్య. ఈ విషయంపై సూర్య 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ సహ నిర్మాత రాజశేఖర్ పాండియన్ మాట్లాడుతూ–''ప్రస్తుతం ఇండస్ట్రీలో జరుగుతున్న ఉద్యమం, నిర్మాతల కష్టాలను గమనించి బాధ్యతగల సీనియర్ నటుడిగా, షూటింగ్ సమయాల్లో తనతో ఉండే స్టాఫ్ జీతాలను తానే స్వయంగా చెల్లించాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు సూర్య. ఈ ఖర్చు సుమారు 30–40 లక్షల మధ్య ఉంటుంది. షూటింగ్ డేస్‌ని బట్టి పెరగొచ్చు తగ్గొచ్చు కూడా'' అని పేర్కొన్నారు. నిర్మాతల కష్టాల గురించి ఆలోచించి, ఇలా వాళ్ల భారం తగ్గిస్తున్నారంటే సూర్య నిజంగా రొంబ (చాలా) నల్ల హీరోనే కదా. విశేషం ఏంటంటే.. సూర్య బాటను ఆయన తమ్ముడు, హీరో కార్తీ కూడా ఫాలో కానున్నారు. హీరో విశాల్ కూడా ఈ లిస్ట్‌లో జాయిన్ అయ్యారు. కోట్లు తీసుకునే హీరోలు ఇలా తమ స్టాఫ్‌కు జీతాలను పే చేస్తే నిర్మాతకు కొంచెం భారం తగ్గుతుంది. ఇది ఇండస్ట్రీకి శుభపరిణామమే.